SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

సత్యనాదము, ఒంతలి

శ్యామాసుందరము

చెన్నపురి, 1922

Record no. 423

Satyanādamu, Oṃtali

Śyāmāsundaramu

Cennapuri, 1922

Record no. 423

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

సత్యనాదము, ఒంతలి.

శ్యామాసుందరము / ఒంతలి సత్యనాదముచే రచియింపఁబడినది.- 1. కూర్పు.- చెన్నపురి : ఆంధ్రపత్రికా ముద్రాలయము, 1922.

3, 178 p. ;22 cm.

Record no. 423

Satyanādamu, Oṃtali.

Śyāmāsundaramu / Oṃtali Satyanādamucē raciyimpaṁbaḍinadi.- 1. kūrpu.- Cennapuri : Āṃdhrapatrikā Mudrālayamu, 1922.

3, 178 p. ;22 cm.

Record no. 423

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

సారస్వత నికేతనము
వేటపాలెం

పుస్తకము పేరు...సౌన్దర్య సుందరము....
గ్రంధకర్త...బెం.త.శ్రీ.స.త్య.ప్రా.ద.ము..
పుస్తకము సంఖ్య....3377

రాజా రామమోహనరాయ్ లైబ్రరీ ఫౌండేషన్
కలకత్తావారి గ్రాంటుతో బైండింగ్ చేయబడినది.

3377

సారస్వత నికేతనము, వేటపాలెం.

గ్రంథసంఖ్య. 3377 సత్యసార [illegible]

ఈ గ్రంథమును యిందు క్రింద కడపటిదిగా యుంచిన తేదీలోపల వాపసు యివ్వవలెను.

DEC 4 - 1939	29.9.42	[illegible]
DEC 9 1939	7-11-42	15.9.43
APR. 2 1940	12.11.42	23.9.43
[illegible]	22.12.42	28.10.43
[illegible]	13-1-43	24.12.43
11-1-42	[illegible]	19.1.44
16.1.42	11.2.43	23.1.44
4.2.42	23-2-43	15.4.48
5.3.42	[illegible]	15.7.48
[illegible]	14-5-43	8.8.48
19.4.42	4.6.43	5-1-49
30.4.42	7.6.43	19.6.49
14.6.42	18.6.43	23.6.49
4.7.42	21.6.43	29.6.49
10.8.42	5-7.43	23.10.49
[illegible].9.42	10.7.43	9.11.49
	16.7.43	22.12.49
	3.8.43	12.3.50

శ్రీరస్తు

3377

శ్యామాసుందరము

ఒంతలి సత్యనాదముచే
రచియింపఁబడినది

మొదటికూర్పు ౨౦౦౦ ప్రతులు

చెన్నపురి
ఆంధ్రపత్రికా ముద్రాలయమున ముద్రితము

Printed and Published by

K. Nageswara Rao

at the "Andhra Patrika" Press

No. 7, Thambu Chetty Street, George Town, Madras

విజ్ఞాపన

[illegible] బందరు, సి. యం. యస్. నార్బుల్ను [illegible] చదువు [illegible] చున్నప్పుడే, నవల నేదే [illegible] కదాన వ్రాసి ఆంధ్రభా[illegible] [illegible] నామకల్లిక నేనును [illegible] యువారలలో నొకఁడ నని, [illegible] [illegible] గోరియు, సచ్చిత్రార్థుఁడు [illegible], తుద [illegible] [illegible] లభించినందుకు [illegible] సంతసిలుచున్నాఁడను.

తొలుత నే నధైర్యపడితిని. ఇందులకుఁ గారణము, నా అస[illegible] [illegible]తయే కాని మఱి వేఱు కాదు. వయస్సా? పందొమ్మిదేండ్లకు [illegible] లేవు. చదువా? ఏడవతరగతిని మాత్రమే గెలిచితిని. భాషయా [illegible] దొడిదియ భాష. ఇట్టి నే నన్నివిధముల అధైర్యపడినను, నేను [illegible] నాఁడే ఆంధ్రమకు దత్తతఁ జేయఁబడినందున, ఆయమనే నేను [illegible] తల్లినిగా భావించి, నాకుఁగల ఉడుతభక్తిని జాటుకొన [illegible] [illegible] అందుచే నిందుఁ బెక్కుతప్పు [illegible]. వాటి నన్నిటిని జదువరులు [illegible] ప్రార్థితులు.

ఈ [illegible]లను వ్రాయుటలో నాకుఁ గల ముఖ్యోద్దేశమే గాని [illegible] గారు. క్రైస్తవులు కొంద రందురు: "మనము క్రైస్త[illegible] [illegible] మతాభిమాన మొక్కటి తక్క, ఇతరాభి[illegible] [illegible] త్యము లేదు" అని. అట్టివారికి నేను "ఓ క్రైస్తవ [illegible]! [illegible] మతాభిమానమే కాదు. సర్వాభిమానములును [illegible] ముండవలయును. మతావలంబకుల మైనంతమాత్రమున, విదేశీ[illegible] [illegible]లము కాలేదు. చదువుకొని ఇంగ్లీషుభాషను నేర్చుకొనినం[illegible] [illegible]త్రమున, మన మాంధ్రులలామను పదులము కాము. మానవుఁడై[illegible] [illegible] పిదప, దేశభాషాభిమానములును ముఖ్యములే. నేనును మీ[illegible] [illegible] క్రైస్తవుఁడను" అని అనియును, "వారు క్రీస్తువులు. వారి[illegible] [illegible]నము లుండవు" అని అను క్రైస్తవులకు, "స్నేహితులారా!

మేము మీ రసుకొనినట్లు అభిమానశూన్యులము కాము. ఇందులకు నేనే నిదర్శనము. నేను క్రీస్తువుఁడను. మీవలెనే మాయందును [illegible] తరక్తము ప్రవహించుచున్నయది. మీవలెనే మేమును, ఆంధ్ర [illegible] కన్న [illegible]లము. మన మందఱము నేకీభావమున, మాతృదేశ [illegible] చేసి, "ఇప్పుడు భారతీయులు మునుపటివంటి భార [illegible] మన [illegible] నట్లు వారిలో భేదములు లేవు. [illegible] సంఘీభావము బల' మనునీతి [illegible]లామలక మయ్యెను. వారి [illegible] పూర్వమువలెనే చూచి నవ్వుటకు వీలు లేదు" అని ఇతర [illegible] ము [illegible]ట్లు చేయుట మన విధి" యనియును చెప్పుటయే.

[illegible] యంతయుఁ గథానాయిక యగు, సుందరితో సంబంధించి యుండుటచేత, ఈపుస్తకమునకు సుందరి యనుపేరే, తగి [illegible], మా మందఱను సమభావముతోఁ జూచువారము గావునను, [illegible] ఈ శ్యామాసుందరమునకు, శరీరములు రెండైనను, [illegible]యే గనుకను, విశేషించి మా శ్యామాసుందర [illegible] దుఁడే నాయకుఁ డగుటచేతను ఇట్టి మనోహరసుందర [illegible] [illegible]టగ [illegible]టయే యుక్తమని ఎంచి, ఈ[illegible] పేరును [illegible].

[illegible]ద్వారా, బాల్యవివాహము, స్త్రీల దౌర్బల్య [illegible], 'పరోపకార మిదంశరీరం' దేశ, రాజ, దైవభక్త్యావేశములు, [illegible] కి [illegible]లాధార మగు విధేయత, మనుజేశ్వరానురాగ [illegible] [illegible]వటికుండ' లనుసూచన - అన్నిటికంటె ము [illegible] [illegible] చాటుచున్నందునఁ గొంతవఱకిదియును, [illegible] [illegible], భావించుచున్నాఁడను.

అభిమానమే ముఖ్యముగాఁ గలవాఁడ నగుటచే, తొలుఁదొల్త [illegible] గురించి వ్రాసిన బాగుండునా యని, చరిత్రలు వెదకితిని. [illegible] చరిత్రము [illegible] మనసున కెక్కలేదు. ఒక్కొక్కటియు నెవరివలననో ఒకరివలన వ్రాయఁబడినవిగానే యుండెను. ఎవరును వ్రాయనిదిగా నుండవలయు నని నా యభిప్రాయము. అటుపై నవలలోఁ గొన్ని [illegible]ఖండమునకే చేరినవైనను, ఆంధ్రేతరదేశచారిత్రల నుదాహరించ

ఆంధ్రనవలలు ఆంధ్రదేశమును గూర్చియే వ్రాయుట యుక్తమని తలంచితి. ఆంధ్రదేశభావలఁగూర్చియే వ్రాయుట నా కధికాభిలాష. అందుచేత, ఇతరులచే వ్రాయఁబడని ఆంధ్రచారిత్రము [illegible] దేశచారిత్రములం దింకను ఉదాహ[illegible]బడకున్నను, ఇప్పటికి నలువదేండ్లకు ముందు జరిగిన రంపయుద్ధమును గూర్చి పెక్కుమాటలు పెద్దలవలన వినియున్నాఁడ గావున [illegible]ది వ్రాయ [illegible]ంచితిని, ఈ సంవత్సరము ఏప్రిల్ 1-వ తేదీని ఆరం[illegible] యిదే సంవత్సరము జూన్ పదునేనవ తేదీని ముగింపవలసియుండియు దేహాస్వస్థతచే ముప్పదియవ తేదీని ముగింపవలసివచ్చెను. [illegible]పయుద్ధమునఁ బరాక్రమించిన శూరులు రెడ్డికులజులు. వీరిది గో[illegible] వరి జిల్లాలోని రంపతాలూకా మాత్రమే గాక, విశాఖపట్టణము జిల్లాలోని మలకనగిరి మొదలగు కొన్ని ప్రాంతములును నివాసస్థలములే. అందుచేతను అందు ప్రప్రథముఁడును, విశేషించి కథానాయిక యగు శ్యామసుందరికి జనకుఁడును అగు చంద్రారెడ్డి జన్మస్థలము విశాఖపట్టణముజిల్లాయే కావునను, రంపయుద్ధ మనఁదగు నీ చారిత్రములోని కథకు విశాఖపట్టణముజిల్లానే గమ్యస్థానముగా నొనర్చితిని. అయిన ననంతపురవరము రణభూమియే సుఁడీ.

[illegible]త్రమును వ్రాయుటకై నాకు ప్రోత్సాహ మిచ్చిన మత్ప్రియ [illegible] [illegible] లగు, [illegible] యేసురత్నము గారికిని, [illegible] వందనములు. మఱియు, నీవిషయమున [illegible] ప్రోద్బల [illegible]యే గాక, నా తప్పు లన్నిటిని మన్నించిన మహాశయులును ఆంధ్రపత్రికాకార్యాలయాధి[illegible]లు నగు, మ-రా-రా-శ్రీ, కాశీనాథుని నాగేశ్వరరావు గారికి కృతజ్ఞుఁడనై, నా నిండువందనము లాచరించుకొనుచున్నాఁడను.

చదువరులను, ఇందుఁగల తప్పిదము లన్నిటిని సవరించుకొని, [illegible] విషయమున నా కింకను ప్రోత్సాహ మొసఁగవలయు నని [illegible]డుకొందును.

[illegible]-6-1919,
[illegible]న్నపురి.

ఒంతలి - సత్యనాదము,
గ్రంథకర్త.

శ్యామాసుందరము

విషయసూచిక

మొదటి భాగము - ప్రకరణములు

1	వాగ్వాదము	1	8 నిశీథము	27
2	సుందరబృందసందర్శనము	3	9 శాంతం భావనం	33
3	కార్యాలోచన	7	10 ప్రియలేఖ	38
4	ప్రసన్న సింగ్	13	11 కాననతలము	43
5	సుందరవిలాపము	16	12 సఫలీకృతము	47
6	అన్వేషణము	19	13 పూర్తిల్లు	52
7	ఉపాయనము	23	14 భోజనశాల	57

రెండవ భాగము - ప్రకరణములు

1	పటుపటీకము	65	10 సుందర్; సుందర్;	105
2	వివాహము	70	11 సుందరి	109
3	చరిత్ర	75	12 అశ్వ...సుందరము	114
4	కమల	79	13 ...మలమ్ము	118
5	ఆలోచనాగారము	82	14 ముట్టడి	[illegible]
6	గుసగుసలు	86	15 వధ	[illegible]
7	కల	89	16 సభ	[illegible]
8	అబల	94	17 శ్యామాసుందరము	[illegible]
9	యుక్తి	99	18 ముగింపు	177

శ్యామాసుందరము

మొదటి ప్రకరణము

వాగ్వాదము

ఉ. ఆహవకేళి వేడుకను బృహన్నల చిత్తమునం దెలిర్చినన్
సాహసవృత్తి నుత్తరుడు సారథిగాఁ గొనిపోయి కౌరవ
వ్యూహము నోర్చి నీపసుల నొక్కఁడుఁ దెక్కొనె యుండె సత్వరో
త్సాహతఁ దెచ్చెఁ గావలయుఁ దప్పదు నాపలు కల్ల చూడుమా.

—మహాభారతము

శుకపిక శారికా మయూరాది విహంగములు తమతమ అవ్యక్త మధురధ్వనులచే మానవుల నానందపారవశ్యమున ముంచివేయుచుండ రేనికియుందు వేలెంచు దండధరుని పగిది వేగుచుక్క తూర్పుదిక్కున నిక్కను మిణుకుమిణుకుమనుచుండ దొంగనుజూచి ... మొగమింతఁ జేసికొని వెలవెలఁబారుచుండెనో యన తేరాజు కుచుండ సహస్ర... హానాకారయగు కోమలాంగి నొకదానిని వరింపఁబోవు వరునిరీతి బాలభానుఁడు తన యరుణకిరణ తేజఃపుంజములఁ బ్రసరింపఁజేయుచుఁ బ్రాగ్దిశ నుదయించుచుండెను. ఎల్లెడల నుండు వివిధ పుష్పగుచ్ఛములనుండుఁ ఘుమఘుమ్మను నెత్తావులఁ దస్కరించి ...గులతో జల్లని మందమలయానిలుఁడు ద్రిమ్మరుచుండెను. ఝుంఝుమ్మను నాదఁజేయుచు ...కములు పువ్వుపువ్వున కెగయుచుండెను. పలువిధములగు లతావితానముల ... గూయుచుండి, కమ్మని లేఁజిగుళ్లను మెక్కి కోయిలు సగర్వముగఁ ...డెను. మనోహరమై యుపవనంబుల రంజింపఁజేయు వసంతర్తువునం దానాటి ఉదయమున అనంతపల్లెయను నొకగ్రామము మహాజనసంరంభసంకులమై యొప్పుచుండెను. తరువాతనే మేల్కని నిద్రాభావముచేఁ గన్నులు నలిపుకొనుచుఁ ... ముంగురుల సవరించుకొనుచు, పయ్యెదలఁ జక్కఁగా సవరించి, చీపురుకట్టలఁ బట్టి, దేహభారముల మెల్లగా వామహస్తముల ద్వారా మోకాళ్లపై నునిచి అంగణలు చిమ్ముచిమ్ము... మంద మందగమనంబులఁ జిట్టి చిట్టి యడుగుల నొప్పుచుండిరి. మఱొకవంక ... కొందఱు సుందరాంగనలు. గుమ్ములు గూడి బుజములపై బిందెల నిడికొని హస్తముల...

విలువంపుగా నొసచ్చి, నడుములపై వైచి ముచ్చటలాడుకొనుచు, జలాహారవార్తల[illegible] కే తెంచుచుండిరి. గోపబాలురు గోవుల నొక్కచోటఁ గట్టి పాలుపితుకుచుండి, [illegible] చుండిరి. ఆ జనావళియందెటఁ జూచినను పాటలే! ఎచ్చోటఁ జూచినను కేకలే! [illegible] గాంచినను నేరింతలే! ఏవంక వీక్షించినను బాలుర చమత్కార హాస్యరస ప్రవా[illegible] ఏప్రక్కఁ దిరిగినను నవ్వులే. గారడీల తమాషాల కిక లెక్కయే లేదు. [illegible] టము లంతకంతకు నెక్కుడై మిన్నుముట్టుచుండెను. ఇంతటి జనసందడి గలిగి యా[illegible] మింకెదొకపట్టణమై యొప్పుచుండెనన్న నందాశ్చర్య మేమి?

అందొక చోట నొక యింటివసారాయందొక మంచముపై నిరువురు, [illegible] కూరుచుండి ఏమేమియో మాటలాడుకొనుచుండిరి. ముఖరూపములచే వా[illegible] దమ్ములుగా నుందురని మాత్రమే కాక, రూప రేఖాదులచే వారు మున్నొకప్పుడు [illegible] యుండురని కూడ తోచుచుండెను. కాని కాలవిధిచే వా రింతటి దౌర్భా[illegible] రావలసివచ్చెను. అయ్యో కాలమా! ఎట్టి వారికైనను నీవిధి తప్పదు కాదే? [illegible] ధములై, రాచనగరులయందు వసించు వారికైనను, గుడువనుకూడు కట్ట బట్టలే[illegible] చేసి పొట్టబోసికొను నిరుపేదలకైనను; నిస్సారమగు సంసారాశలఁ దిగవిడచి[illegible] మిత్రాదుల పైఁగల నెయ్యంబులఁ ద్రెంపివైచి, కట్టుపుట్టములతో కానలంబుల [illegible] తరము భగవద్ధ్యానపరాయణులైన సర్వోత్తములగు సాధులకైనను కామక్రోధా[illegible] ణంబుల కాలవాలమై తిరుగు గోముఖ వ్యాఘ్రములకైనను, నీవిధి తప్పదు కదా!

ఆ యిరువురలో, ప్రథముఁ డిట్లనుచుండెను: "[illegible]గు తమ్ముఁడా! నా [illegible] మాటలను దయయుంచి లక్ష్యపెట్టుము. కార్యాకార్యములను, ముందు వెనుకల [illegible] చింపక, చేసితిమేని తప్పక ముప్పువాటిల్లును సుమా"

"అన్నా! మనకేల యీ వాగ్వాదము? జయాపజయములు మేలుకీడులు భగవదధీనములు. శౌర్య కార్య ధురంధరులమై పూనినకార్యమును నెఱవేర్పక [illegible] మనేగాని పిరికిపందలమై యింటనాడుదానిరీతిని కాళ్లుముడుచుకొని- కూరు[illegible] ధీరోదాత్తులమై సాహస కార్య విక్రీడలను సలిపి విజయలక్ష్మిని చేగొని, దిగంత యశఃకణముల జిమ్మనొకో మఱకిదితగునా?" యని గంభీరముగా వాకుచ్చెను. నొక పనికత్తెవచ్చి "అయ్యా! అమ్మగారు పిలుచుచున్నారు." అని అనుటచే ని[illegible] లోనికిఁ జనిరి. ఉత్తమపాత్రములగు నీపురుషు లెవ్వరో కదా!

రెండవ ప్రకరణము

సుందర బృంద సందర్శనము

[illegible]లితాంగియందు (హృదయంబుబుద్ధీ ద్రష్టులు దిల్పి పాండుభూ
[illegible] తనూజ పంచకము బుచశ రాహాతిఁ| బొందె నొక్క తెన్
[illegible]లిక| గొల్లి యే పురకు| భామినిగా| సృజియించియున్నదు|
[illegible]వ్యాలరి బ్రహ్మదేయ్యు| పరమార్థముఁగా కది యేలయొండగున్.

—మహాభారతము

[illegible]ఖండ మాంగ్లేయుల స్వాధీనమైన పిమ్మట దానిని వారు నైదుభాగములుగా నేర్పఱచిరి. అందొక భాగమును చెన్నరాజధాని యందురు. దీనికి చెన్నపట్టణము ముఖ్యపట్టణమగుటచే దీని కీ పేరు కలిగెను. ఇందు నుత్తరసర్కారు లనఁబరగు [illegible] కలవు. అందు విశాఖపట్టణము జిల్లా ద్వితీయము. ఈ జిల్లాకు ముఖ్యపట్టణ[illegible]ము. ఈ జిల్లాయే పూర్వకాలపు చక్రవర్తులలో నిక్కలి పొగడ్త [illegible] వీరాగ్రగణ్యులకు వాసస్థానమై యొప్పుచుండెను. ఈ జిల్లాయే [illegible] కళింగదేశప్రభువుల కాటపట్టయి తనరారుచుండెను. ఇంకను తెనుఁగు రాజు[illegible]చున్న విజయనగర మీ జిల్లాలోనిదే. చరిత్రాంశములలో నుత్తర హిందూస్థాన[illegible]కల్యమై - బొబ్బిలి విజయ నగరాధీశులకు యుద్ధభూమియై - నిక్కలి[illegible] [illegible]ప్రభావ కాలవాలమై, పుట్టినపుట్టిన బుద్ధి పుడకలతో నైననుఁ బోదను [illegible] మహాశోషులగు జనంబులకు జన్మభూమియై, వన్నెకెక్కిన దీజిల్లాయే. [illegible] దించుక విస్తారమై ఉత్తరమున గంజాము జిల్లాయును, దక్షిణమున గోదావరి [illegible] పడమర బీజర్ లేక బీరార్ రాజ్యమును, తూర్పున బంగాళా ఖాతమును, [illegible] గలిగి, నిస్సారవంతమగు భూమి యించుకైనను లేనిదై, శీతోష్ణాదుల సుఖ[illegible]మై, చెన్నరాజధానిలోని యిరువదిమూడు జిల్లాలలోను మొదటి దని పేరెక్కిన [illegible] జిల్లాయే. ఆజిల్లాలో పారునదులలో శబరి (మైలేరు) యను పేర నొప్పుచు, గోదావరి [illegible] గొప్పనదికి ఉపనదియగు నీ నదీ ముఖద్వారమునందు, కూనవరమను నొక [illegible] విశాఖ [illegible]

ఈ ప్రకరణ మంతయు, భూగోళాంశములతో నింపి, మీదు పెక్కులి యొక్క గ్రామమును కథకు గవ్యస్థానముగా నొనర్చి, మాచదువరులకు, విసుకు గలిగించినందులకు క్షమింపఁ బ్రార్థితులు. చదువరీ! చిన్నదని చిన్నవోయిన మేమేమి చేయఁగలము! కాల విధిని దప్పింప నెవరికి దరము? చిన్నవి పెద్దవి కావుడదా? పెద్దవి చిన్నవి కావుడదా? అల్పులు ఘనులగుట లేదా? ఘనులల్పులగుట లేదా? అయినను కాలము [illegible] మని గదా పెద్దలు చెప్పుదురు. కొంచెమోర్పు వహించిన నది యెట్లగునో కనుగొనఁగలరు. భగవత్సృష్టిని బరికించిన లోకమం దెన్నియో రాజ్యములు కూలుచున్నవి. పుట్టుచున్నవి. నిర్జనారణ్యములు జనాకీర్ణము లగుచున్నవి. జనాకీర్ణములు నిర్జనములై సాంద్రారణ్యము లగుచున్నవి. పట్టణములు పల్లె లగుచున్నవి. పల్లెలు పట్టణము లగుచున్నవి కాదా! అదృష్టమునకు రెక్కలున్నవి. అది తన యిచ్ఛవచ్చిన చోటికి నెగిరిపోఁగలదు. రాఁగలదు. అదృష్ట దురదృష్టములు లీశ్వరాధీనములు. పాపము. పైని చెప్పఁబడిన అనంత పల్లియు కిదేగతి పట్టినది. అటునటు నింకను తల యెత్తుకొని పాడై శిథిలములై యున్న గోపురశిఖరములు- ప్రాకారపురాతిగోడలు- మేడలు- రచ్చకొట్టములు నివి మున్నెన్నఁడో అది యొక గొప్పపట్టణమై యుండె ననుటకు ప్రజల నిదర్శనములుగా నున్నవి. కావున మన మిఁక దానిని బల్లెయని చెప్పక పట్టణముయొక్క మొదటి పేరునుఁ బట్టి దానిని అనంతపుర మనియే పిలిచెదము. అనంతపురమున నీశాన్యమున ననంత పద్మనాభుని యాలయ మొండుఁ గలదు. బహుశః తన్మూలముననే తత్పురమున కాపేరు గలిగియుండునని మా నమ్మకము. పూర్వ మాదేవాలయము చాల ప్రసిద్ధికెక్కి యాడంబరముగానుండి చూచువారి కనులకు మిరుమిట్లుఁ గొలుపుచుండెను. అట్టి యాళ్వంగారదేవాలయము కొలఁది దినముల క్రిందట జరిగిన యొక పితూరీవలన నాశముఁ గావింపఁబడెను. క్రీస్తుశకము 1879 సం॥ శ్రావణమాసాంత చతుర్దశినాఁడు మన కథాప్రారంభ మగుచున్నది. ఆదేవాలయోత్సవమునం దొకనాటియుదయమున దేవాలయమునం దొక భాగమునం దిరువురు స్త్రీలు నిలుచుండియుండిరి. అం దొకర్తుక మేల్ముసుంగు వైచికొని నిలుచఁబడియుండెను. రెండవయామె పైరేలాకో ముసుఁగు వైచుకొనలేదు. కాని ఆమెయు నావిడ కెదురుగా నిలుచుండి తన కెదురుగా నిలుచుండియుండిన మొదటియామెనుఁ జూచి ఏమియో చెప్పుచుండెను. ఇంతలో బైటిపారాలో ఎవ్వరో నడిచినట్లు కాలిచప్పుడు విని, వెనుకకుఁ దిరిగిచూడ జగన్మోహనాకారుఁ డగు నొక సుందరపురుషుఁడు కన్పట్టుటచే మేల్ముసుంగునను న్న బాలిక పరమ్మెద నించుక సవరించుకొనుచుఁ గొంచె మావలకు జరిగి వాల్జూపుల నాతని మైమఱచున ట్లొనర్చెను. అతఁడును సంపూర్ణ కళా పరిపూర్ణయగు నామె ముఖామృతాంశుబింబమునం దుద్భవం బగు నవ్య వసంతర్తు సురుచిర స్ఫురణంబులో యన నొప్పు వికసిత మల్లికా ప్రసూనముల సెల

[illegible] ననిమిషలోచనుండై ఆ సుందరామృతబిందువుల నపహరించు కొనుచు కొంతవడి కట్టుల నే నిచ్చవడియుండెను. ఆమె యిప్పుడు కట్టుకొన్నది గుంటూరులో నేయఁబడిన సరిగంచుగల తెల్లని చీర. అటునటు చిన్నచిన్న ముత్యములచే పొదుగఁబడిన రవిక తొడుగుకొని యుండెను. మొలకు బంగారుగజ్జెలవడ్డాణమును కాళ్లకు పసిఁడియందెలును కంకణములును హస్తలతద్వయమునందు తెలంగాణా దేశస్థులు ధరించు పగిది నాలుగు నాలుగు తెల్లని గాజులను సాహాయ్యముగాఁ జేసికొని రెండు బంగారు మురుగులును కంఠసీమను నానాసంకలితమై నొక హేమలతయును కాసులపేరును అలంకరించు చుండెను. ముక్కున కెరుపు తెలుపురా శ్లేషర్పఁబడిన బంగరుపుటుక ద్వయమున ఆ సన్నని బట్టనుండి బైటికి కానఁబడుచున్న రత్నఖచితమగు పాపిడిబిళ్ల గీ[illegible] పైనున్న స్వచ్ఛ స్వర్ణరేఖనుఁ బోలి తిన్ననై దేదీప్యమానముగా నున్న యా పాపి[illegible] గానఁబడు చుండెను. పండవన్నెల చిలుకయాకృతి నొక కొప్పుతిరుగుడు పూవు [illegible] స్థానము నధిష్ఠించి అనివారిత లేని యొక క్రొత్తశోభను గల్పించుచుండెను. రవల కమ్మలు చెవులయందు దాల్పఁబడి పలువని చెక్కుటద్దముల ముద్దిడుచుండెను. అనుపమ [illegible] నున్నత భుజాగ్రుఁడు న్నివురుఁ గప్పిన నిప్పుచందమున అరవిందోదరమూర్తి [illegible] సాక్షాత్కరించిన మన్మథుఁడో యన విశాలఫాలలోచనుఁడైన యాతఁడన్నవో [illegible] ముఖమండలముపై లక్ష్మి తాండవమాడుచుండె నని వేరుచెప్పఁబనిలేదు. కొంచెము [illegible] నై గరుడునినాసికకరణిఁ దూవ నించుక వంగినై మలయపర్వతాకృతిం బోలిన నాసికయును అప్పు డప్పుడే మొలక నుద్భవించుచున్న నూనూఁగుమీసములును దీర్ఘ బాహువులును నతఁడు కలిగియుండెను. అతఁడు మిగుల విలువగలవసనముల ధరింపలేదు. నీలవర్ణ సన్నిభంబగు ఆ పల్లని దీర్ఘకేశములు మాత్రము సొగసుగఁ గత్తిరింపఁబడి [illegible] నుండి చక్కఁగా వంచఁబడిన యినుపకడ్డీ రీతిని శ్రోత్రద్వయమధ్యంబున [illegible] ఊయెల లూగుచు ఎదుటివారినిఁ బరీక్షింపఁ దొంగి చూచుచున్నవో యన [illegible] క్రింది భాగమున వక్రములై చూపట్టుచుండెను. దానిపై నొక పట్టు తలపాగ ఆరంభమున కుచ్చుగా నేర్పడి పోను పోను ఒకటి రెండు కుచ్చులతోనే తృప్తి నొంది సన్ననై అట్టె పొడుగు లేకయుండు కుచ్చు నొక దానిని [illegible] తల్లపై నిలిపి సుమారు పదునెనిమిదంగుళముల పొడుగుఁ గలిగిన మఱియొక కుచ్చును వీపు నానుకొనుచుండునట్లు వెనుకకుఁ బంపి కుడిపార్శ్వమున నించుక ఎత్తును వట్టుపముఁ బొంది ధవళగిరి పోడిఁ గనుపించు చుండెను. రెండవభాగ మంత ఎత్తులేనిదై మొదటి దానికి లోఁబడియుండుటచే నతిశయాస్పద మగు నొక క్రొత్తయందము నిచ్చుటయే గాక ఒకటి [illegible] లోఁబడియుండుటను విధేయతావశ్యత్వంబులు నిరుపమాన సౌందర్యాదుల [illegible] నింపించుచు [illegible] నను నొక సునీతిని జక్కఁగా బోధించుచుండెను.

కొదమ సింగముల గేలిసేయుచు విశాలోన్నత వక్షముఁ గలిగి మాంసలమై సమున్నతౌన్నత్యముఁ గలిగి సుమా రిరువదొక్క యేండ్ల వయస్సు గల యాసుందరపురుషుని దేహమును వెండి గుండీల శృంగారితమై గలుపుకొని హస్తముల తుదఁ గనఁబడియు గనఁబడనట్లుండు తెల్లని కమీజును తొడుఁ జేసికొని మస్లిను చొక్కా యొకటి అలంకరించుచుండెను. చదువరులారా! చూచితిరా ఈ పురుషుని బుద్ధి? "చను విచ్చినంతనే చంక నెక్కె"నన్నట్టు లితఁ డాయువతీమణిని వాలుజూపులఁ గల దానిగాఁ జేయుట మాత్రమే గాక కేవల మామె నధోముఖినిగా నొనర్చెను. ఆచూపులలో నేమున్నదో ఎవరికి తెలియును? ఆ స్త్రీమూర్తు లొక పావుగంట నిర్ఘాంతపడి యుండిరి. కాని ధైర్యముఁగల ఈ వీరసత్త్వముఁ దూరుకొనక అమ్మా! మీ రెవ రని యడిగెను. కాని యీ ప్రశ్నకు బదు లిచ్చువా రెవరు? ఇద్దరును యువతీమణులే! ఇద్దరును లజ్జోన్ముఖులే. ఆహా! ఈతఁ డెంతటి మహాత్ముఁడో గాని ఆ బాలికరీతి నీసుందరియు నిప్పుడు ముసుగు వైచుకొనెను. అతఁడట్లు ముమ్మారడిగి జవాబును రాఁబట్టుకొనలేక విసుగు జనింప నటు నిటు చూడసాగెను. గర్భాలయముం దొక్క అర్చకుఁడు మాత్రము స్వామిసామానుల సర్దుచుండెను. అతఁ డావంకకుఁ బోయి అర్యా! ఈ యువతు లెవ్వరు? నే నడుగవచ్చునా యనెను. అర్చకుఁ డాతని నెగాదిగఁ జూచి మీరెవరు? ఎందుండి వచ్చినారు? రని యడిగెను. అతఁడు నే తీర్థము చూడవచ్చిన వారిలో నొకఁడ ననెను. అతఁడు మాట్లాడుచుండెనే గాని యతని మనసంతయు నా మంటపమునందే యుండెనని చదువరులకు వేఱె చెప్ప నక్కఱలేదు. అతఁడు త్వరత్వరగ "నే నడిగిన ప్రశ్నకు జవాబులేదా?" అని యడిగెను. పథికుఁడా! ఏల ఈ లీల తొందరపడియెదవు? వారు దాటిపోవుదు రనియా నీభయము? నీ కీ మూగ అర్చకునితోఁ బని యేమి? జవా బెక్కడ రావలయునో అక్కడ వచ్చును. అన్ని చోట్లను వచ్చునా? అర్చకుఁడు గ్రహించెనో లేదో కాని వారినిఁ దెలుసుకొనుటచే నీకు వచ్చులాభ మేమని యడిగెను. పాంథుఁ డామాట విని విసుకయే ఇక నిక్కడ నుండు చేసినఁ గాలవిలంబ మగునని యెంచి అయ్యా! క్షమింపుఁ డిదె వచ్చెద నని బయటికి వచ్చెను. అతఁడు వాలుగడుగులు వేయుచునే సుమా రిరువదేండ్లవయస్సు గల యువతీరత్నమొక్కర్తె బయటనుండి లోనికిఁ జూచుచు "సుందరీ! శ్యామలా! ఉన్నారా? రండు" అని పిలిచెను. ఆమె యువకునిఁ జూడలేదు. కాని యువకుఁ డామెనుఁ జూచి పిలుపునుబట్టి వారి పేరులు శ్యామలాసుందరు లని తెలిసికొని అం దారంభమున ముసుగు వైచుకొనియున్న బాలికతో మాటలాడుచుండిన సుందరి ముఖమునకును ఈ క్రొత్త ముఖమునకును ఇసుమంతేనియు భేదము గనఁబడనందున వీ రిద్ద రక్కచెల్లెండ్రుగా నుండ నోపుదు రని యూహించెను. కాని యీ మఱియొక యువతి పే రతనికిఁ దెలియలేదు. ఆముగ్గురు సాగిపోవుచుండిరి. బాలిక ఒక్కసారి వెనుకకు ఓరగఁ జూచెను. ఈతఁ

డును జూచెను. ముందుకు అడుగిడెను. వారి వెనువెనుక నే పోవుచుండెను. పాప మతఁడు వారి నెటులఁ గని పెట్టవలయునని కాబోలు నంతత్వరపడి నడుచుచుండెను. కాని యింతలో నొకఁ డెదురై "అయ్యా నమస్కారము" అని సలాముఁ జేసి 'సెలవైనది రావలయు' ననెను. పాప మాతఁడు హా యని యొక వెఱ్ఱికేక వైచి నిలువఁబడియెను. వచ్చినవాడు వెనుకకుఁ దిరిగి చూడ నా విశాలమగు కనుగొలుకులనుండి నీరు కారుచుండెను. అతఁడు దగ్గరకు రాఁగలిగె నేగాని యందులకుఁ గారణ మేమని అడుగ సాహసింపలేదు.

అతఁడు కన్నులనీరుఁ దుడుచుకొనుచు అటునిటుఁ జూచెను గాని యా సుందరీబృంద మప్పుడే జనార్ణవమున మునిఁగిపోయెను. పాఠకులారా! హతాశుఁడైన యాదీనుని ప్రస్తుతావస్థను వర్ణింప మాకలనఁ గానికార్య మనుటచే దానిని మీకే వదలివేయుచున్నారము. దుఃఖసాగరమగ్నుఁడైన యా బాటసారి జంత్రపుబొమ్మచందమున ఆ వచ్చినవాని వెంటను జనుచుండెను. మఱల నెప్పటికోగదా ఈ సుందరీబృంద సందర్శనము?

మూఁడవ ప్రకరణము

కార్యాలోచనము

ఉ. ఈవిధి నద్దురాత్ము వధియింపక పోవుదు నేని దేవకీ
దేవికిఁ బుణ్యమూర్తి వసుదేవునకున్ దనయుండఁ గానికన్.
ధీవినుత ప్రభావు లగు దేవర కే ననుజుండఁ గానికన్
పావనమైనయట్టి యదువంశమునం జనియింప లేదికన్.

—చి. ల. గయోపాఖ్యానము.

హిందూదేశమున కారంభమున నుత్తర దిశనుండి శ్వేతముఖులు కొందఱు గుంపులుగుంపులుగా వచ్చి ఆదికాపు లగు తమిళులను (ద్రావిడులను) తరిమివేయఁ దొడఁగిరి. నవనాగరికులును బలవంతులు నగు నా యార్యులధాటి కోర్వఁజాలక అల్ప నాగరకు లగు ఈనల్లని దేహములు గలవారై దేశమంతటను వ్యాపించియున్న అడవి తెగలవారగు కోలులు (కోయలు కోదులు గోండులు) తోడాలు మొదలగు వారిని ఇంకను దక్షిణమునకుఁ ద్రోసికొనివచ్చుచు, దక్కను కాపురస్థు లయినాఁటన వనవాసులను కొందఱి సాఫుగ దక్షిణమునకుఁ దోలివేసిరి. నేటికి నటునటు దృశ్యమానులగుచున్నారు. అందుఁ గొందఱు నీలగిరులమీఁదను, మరికొందఱు గంజాము, విశాఖపట్టణము, గోదావరి

జిల్లాలలోను గనఁబడుదురు. అయినను వీరితో మనకుఁ బనిలేదు. ఇట్టి తెగలలో నొక తెగవారు గోదావరి జిల్లాలోని రంపతాలూకా కొండలమీదను విశాఖపట్టణము జిల్లాలోని మలకనగిరితాలూకా ప్రాంతములలోను విస్తరించియున్నారు. అయినను వీరా హైవారంత అనాగరకులు కారు. ఆ ప్రదేశస్థులు వీరిని కొండరెడ్లనిగాని తెలగాలనిగాని పిలుతురు. ఇప్పుడు వీరు నాగరకతావలంబను లగుచున్నారు. అయినను వీరిలోఁ గొందఱు అతిక్రమముగ నాగరకులై విద్యాబుద్ధులఁ గఱచుకొని సామాన్య నాగరకులను సహితము నిరాకరించుచున్నారు. భూమిని ద్రవ్వి విత్తనములు వేయుదురు. వంట వండుదురు. కావున వీరి నిఁక ననాగరకులనక నాగరకులనియే అనవలయును. వారు అక్కడక్కడ చిన్న చిన్న గుడిసెలఁ గట్టుకొని అందు నివసించుచు వేటాడుచు అందందు దొరకుపండ్లు దుంపలు (గడ్డలు) తినుచు నా కొండలలో పుట్టి పారుచుండు సెలయేటి నీళ్లను ద్రావి క్షుత్పిపాసాదిబాధలను నివారించుకొని సాయంకాల మగుసరికి ఇలు సేరుచుందురు. వచ్చునప్పుడు తాము వేటాడిన దానిని, ఆ ప్రదేశమున విస్తారముగాఁ బెరుగు జీలుగు చెట్లనుండి తీయఁబడు మద్యమును (కల్లును) ఆనప (సొరకాయ) బుఱ్ఱల (డిప్పల)తో నింటికిఁ దెచ్చుకొని ఆ మాంసాదులను పక్వము చేసి కల్లుఁ ద్రావి ఒడలెఱుఁగక తెల్లవారు వఱకు హాయిగా గుండియలమీఁద చేతుల వైచుకొని పరుండుదురు. వారు పక్వాదుల్ల జుపుకొనుటకు ఉప్పు మిరపకాయ లెక్కడివి? కట్టుబట్ట లెట్లు చిక్కును? అని మీ రడుగ వచ్చును. వాని నన్నిటిని తెలియుటకు గ్రంథవిస్తరభీతిచే వదలివేయుచున్నారము. ఆ గ్రామాదులలోనే నివసించుచుండు నాగరకులు (పంచములు క్రైస్తవులు) మొదలగువారి కీకొండరెడ్లు బహుభంగుల సాయపడుచుందురు. సమస్తపనులను వీరే చేసి యిచ్చుచుందురు. వారును నిష్కపటులగు నీ మృగప్రాయులను స్నేహించి కూలినిచ్చెదమను నెపమున ననేకములగు కఠినములగు పనులను జేయించుకొనుచు నా యిచ్చుటయందును చాల నన్యాయము చేయుచుందురు. చేసిన కష్టమున కొక రూపాయి రావలసియుండిన యెడల వానిచేత పావలా (నాలుగణాలను) పెట్టి ఇంక వాడేమైన సణిగినయెడల నే డెనిమిది ఎండుమిరపకాయలను అరపిడికెడు ఉప్పును ఆకులోఁ బెట్టి మూటఁగట్టి చేత బెట్టి తృప్తిపరచి పంపివేయుచుందురు. వాడును పెన్నిధిఁ గన్న పేద చందమున సంతుష్టస్వాంతుఁడై అట్లు వచ్చిన డబ్బును ఆహారమున కుపయోగించక వస్త్రము కొఱకో కుటుంబసామగ్రిఁ గొనుటకొఱకో దాచిపెట్టును. ఇట్లు దాఁచఁబడిన ధనము నేతస్కరుఁడో యొకఁడు ఆరుతేక ఎనిమిదణాల కిమ్మతుఁ గల గుడ్డనుఁ దెచ్చి దీని ఖరీదు రూపాయి అని చెప్పి దాని కంటఁగట్టి పోవుచుండును. పాఠకులారా! ఇట్టి చారిత్రముఁ గల ఆ వనచరులను గూర్చి ఇంచుక యోచింపుఁడు. అట్టి వారిని మచ్చికపఱచి విద్యాబుద్ధులఁ గరపి లోకమున దిట్టరులుగా నొనర్చువా రెవరు? ఎవరను నీ ప్రశ్న

నితరుల నడిగిన వారు మీరే యని సంశయింపక వ్రాయుచ్చెదరు. వారును హిందువులే. మీవారినే. వారియందును భారతరక్తము ప్రవహించుచున్నది. వారును ఆంధ్రులే. ఆంధ్రభాషాయోషామతల్లికి వారును పుత్రులే. అభిమానశాలులు, మతాభిమానము, భాషాభిమానము దేశాభిమాన మనునివి కలవున కధికమాస మనునట్లు. ఇట్టి వీరికి కందమూలాదులే ఆహారముగాఁ గల ఈ నరమృగములకుఁ గూడ గవర్నమెంటువారు శిస్తును కట్టించవలయు నని యున్నారనున ట్లొక ప్రస్తావనను వినిరి. పోలీసు డిపార్టుమెంటు ప్రజలపాలిటి దొంగలో? దొరలో? ఆ ప్రదేశమున నుండు పోలీసు వారు బీటుకు గ్రామాదులకు వచ్చి కల్లు కోళ్లు ఇయ్యవలయునని బాధించుచున్నప్పుడు పాప మా మందభాగ్యులు కుయ్యో మొఱ్ఱో యనినను వారిబాధలఁ గను వా రెవరు? ప్రజలపాలిటియు భాగ్యదేవతలో యన నొప్పు పోలీసువారిని వీరు చూచినంతనే కాళ్లకు బుద్ధిఁ జెప్పుచుందురు. ఎవఁడైన నే వేళనైన నాకస్మికముగాఁ గంటఁ బడినచో వాఁడా పనిని జేసి రా తీరవలయును. ఎట్టిజీవియైనను మనము హింసింపఁబోవుతఱి నది తన యావచ్ఛక్తిని వినియోగించి తప్పించుకొనఁ జూచును. కాని యెంతప్రయత్నించినను తుద కది తనకిక మరణమే గాని వేరొండు గతిలేదని తలంచి నిశ్చయించుకొన్నచో ఎదిరిని యెట్టివాఁడైనను నెదిరించియే తీరును. అట్లే పై జెప్పఁబడిన ఈ నరమృగములు యమకింకరులకంటె పోలీసువారి బాధల కోర్వఁజాలక దగ్గఱ నున్న తదితరులుఁ జేయు నిర్బంధములకుఁ దాళఁజాలక ప్రతిచోట నున్న కొండరెడ్డియును కోపానలజ్వాలితుఁ డయ్యెను. రెడ్డికులజులు ధైర్యము వహించిరి. కానున్నది కాకమానదు. ఏది ఎట్లుగా కానున్నదో కానిండు. పగఁదీర్చుకొనక తప్పదు. రెడ్లలోఁ గల ప్రముఖు (ముఠాదారు) లందఱును ఒక్కచోఁ బోగైరి. ఆలోచించిరి. "ఈ పనికై మనము ముందుగా కొంతడబ్బును ప్రోగు చేయవలసి యున్నది. లేనియెడల కార్యము జయము కానేరదు." అని యం దొకఁ డనెను.

"మన మేకార్యము నైననుఁ జేయఁ గడఁగితిమేని దాని లెస్సగా నాలోచించి మఱి చేయవలయును. అను లోకోక్తిని మఱవఁబోకుఁడు. ఇంగ్లీషు గవర్నమెంటువారు మనవంటి అల్పులు కారు. వారి శక్తి యుక్తులకును మన శక్తి యుక్తులకును హస్తిమశకాంతర భేదముఁ గలదు. నోరెఱుఁగని ఆ శకుంతసంతానాదులఁ జంపు నీవిలంబులే చాలవా? శ్వేతుల పీఁచమడంచుటకు నక్క యెక్కడ? నాగలోక మెక్కడ?" అని వేరొక ముఠాదా రనెను.

"అట్లయిన నీయభిప్రాయమే" మని ఇంకొకఁ డడిగెను.

"వ్యర్థముగా నింతమంది యుసురుల నేల ధారపోయవలయు?" ను.

"నీవు రావా యేమి?"

"రాక యేమి?"

"అయినా సరే కానియెడల నీవు రాకపోయినను పరవాలేదు.'' అని లేచాలని లేచి వీపుమీఁద చేయి వేసిన బోదులూరు మునసబుని గాంచి ఆ పెద్దమనిషి మాట్లాడుట కిది యదను కాదనుకొని యించుక వెనుకఁ దీసి "అన్నా! నే నేమంటిని నీవంత గాఁ గోపించుట?" కని సమాధానముచెప్పి యూరకొనెను. లంగరాయి మునసబగు చంద్రారెడ్డి, బోదులూరు మునసబగు అమ్ములురెడ్డి, కుట్రువాడ మునసబగు శంభురెడ్డి అను నీ ముగ్గురు ప్రముఖుల యాధిపత్యముక్రింద నీ ప్రయత్నము సంపూర్ణముగా నారు లల్లో నెఱవేరెను. రంప, మలకనగిరి తాలూకాలకు సరిహద్దుగానున్న కాకనూరను గ్రామమున కావలనున్న రెండు కొండలకు మధ్యఁ గూడుకొన్న ఈ వీరసప్తములు పదిగంటలకు పైగా నుండిరి. అది నిశీథసమయము. వెన్నెలయో పిండియారఁబోసిన ట్లుండెను. కీచకీచుమను కీచుతాల నిస్వనంబులును గాలికి ఒకదాని కొకటి రాసికొను వృక్షశాఖల ఫెళఫెళారావములును పండి రాలిపోయిన ఎండుటాకుల మర్మరధ్వనులును క్షుద్బాధచే నఱచు వ్యాఘ్రాది క్రూరజంతువుల హుంకారంబులును, కూ కూ యని గుంపులు గుంపులుగా కూడి కూయు గోమాయువుల కూతలును, ఈ సందడుల విని మేలుకాంచు శకుంతసంతానముల సలకలాకలారావములును తప్ప ప్రపంచము యావత్తును మాటు మడఁగి నిశ్శబ్దమై యుండెను. అట్టి సమయమున గుంపునకుఁ గొంతదూరమున నొక వృక్షముక్రింద ముగ్గురు మనుష్యులు నిశ్శబ్దముగానున్న ఈ గుంపునుగూర్చి రా నారంభించిరి. వచ్చుచు వారిలో వా రిట్లు మాటలాడుకొనుచుండిరి.

"చంద్రా! గుంపునంత నొకేపోటికి ద్రోలుట బుద్ధిహీనత. నా అభిప్రాయము, దీనిని మూడుభాగములుగాఁ దీసి నీ వొక భాగమును దీసికొని జాడికి (మలకనగిరి తాలూకాకు) బొమ్ము. ఇంతలో మేమును చెరి యొకభాగమునుఁ దీసికొని నేను రంప చోడవరపు ప్రాంతముల నడియఁగొట్టి వచ్చుచుండగా, నీ శంభురెడ్డి మన కిద్దఱకు మధ్యగా వచ్చుచు, కంటఁబడినవారిని రూపుమాపుచు, మనలో కావలసిన వారికి వలసి యున్నప్పుడు సమయోచితముగా సహాయ మంపుచుండును. ఇట్టి గరుడ వ్యూహమును విడఁదీయుట యేవారికిని నసాధ్యము. చివర మనము సూచీముఖరీతి నొక్కచోఁ గూడ వచ్చును. ఈ కూడుటయు నా కూనవరమున నే కూడినచో అటుపిమ్మట తదనంతర కర్తవ్య మాలోచింపవచ్చును. ఎప్పటి కప్పుడే సమాచారము లొకరి కొకరముఁ దెలుపుకొను చుండవలయును." అని అంబులురెడ్డి చెప్పినదానికి చంద్రారెడ్డి, "బావా! నీవు చెప్పుచున్నది వాస్తవమే కాని మన మిందు చాలజాగరూకులమై మెలఁగనిచో మన పని పాటంతయును వ్యర్థమై అగును. చూడుము. చక్కని బట్టల కట్టుకొనిన ఏ మనుష్యునైనను విడువరాదు. క్రైస్తవులను నిర్మూలింపవలెను. తదితరులను ముట్టఁజెట్టిగాని నగలగూడదు. సమ్మ మెంటుమనుజుఁ డెవ్వఁడైనను సరే కనఁబడినను బలిచేయకఁ దప్పదు.

అప్పుడు గాని నా కోప మారదు. పోస్టు రన్నరుల (అంచెకూలీల)ను మాత్రము కాయుట మఱచిపోవద్దు సుమా. ఇంక రెండు దినములలో జరుగఁబోవు అనంతపురోత్సవమునకు నేను పోజాలనియెడల దిక్కదిక్కులనుండి వచ్చు జనము నొక్కమారు మ్రింగఁగలను. కాని బావా! ఒక సంగతి వింటివా? నిజముగా మన యీ పన్నుగడనంతయు ఏదుర్మార్గుఁడో తెలిపినట్లున్నది. మొన్న సంగతులఁ దెలిసికొని వచ్చుటకై మేఘనాథుని పంపినందుల కాతఁడు "అనంతపుర సామీప్యమున సుందరశూరసింగములను రెండు సింహకిశోరము తిరుగుచున్నవనియును, వారిధైర్యంబున ఉత్సవార్థమే తెంచిన జనంబులన్నియు నిర్భయంబులై యున్నవనియును, వా రెవరో ఎక్కడివారో ఎవరిపంపున నెక్కడికివచ్చిరో తెలియకున్నను వార్తమాత్రము నిజమనియును" భీమునిచేఁ జెప్పిపంపెను.''

అంబులురెడ్డి భయాశ్చర్యంబులతో "ఈవార్త నెవ్వారి కెవరెఱుకపరచియుందురు? ఎవ రంతసమర్థులు? ఉత్సాహులగు క్రైస్తవులా? కాక మరెవ్వరైయుందురు? ఎవ రంతసమర్థులు? ఇతరులయం దంతబుద్ధికుశలతలఁ జూడమే? నిజముగా ఇది క్రైస్తవుల పనియైయుండును. వేఱెట్టివారైన నుండనీ. వారు క్రైస్తవులయినచో, రాజభక్తిని మాత్రము విడువరు. ఒకవేళ ఈ పనినిఁ జేసినవాడు బాలేసో? ఆఁ. అయ్యో అతఁ డట్టివాడు కాడు. అతఁడు మంచివాడు. నిష్కపటుడు. నమ్మకస్థుఁడు.''

చంద్ర "సరి. మన మిట్టుఁ దడవుఁజేసిన కార్య మొనఁగూడుట కష్టము. బాలేసు నటకే రమ్మనుము. నేనింకను నాగుంపును దీసికొని సెలవైనయెడల, బయలుదేరెదను. పలువిధములగు వేగులవారిని, అన్ని దిక్కులకుఁ బంపి, ఎప్పటిసంగతుల నప్పుడే తెలియఁ జేసికొనుచుండవలయును. ప్రతి చిన్న సంగతిని బాలేసునకుఁ దెలుపుచు నతని యాలోచనను, దీసికొనుచుండవలయును. ఒకరి కొకర మేమఱక హెచ్చరికచేసికొనుచు, అతని మూలమున, వచ్చువారి నొక్కుమ్మడిమీదఁ బడి నాశనముఁ గావింపవలయును. అతఁ డేనుగునకు మావటీడు. పడవకు చుక్కాని. మనుష్యునకు తల. అట్టి ఈ బాలేసే గదా మనకు ముఖ్యుఁడు ?"

అంబు— "చంద్రారెడ్డి! నీ ధైర్యము నీ తెగువ నే నెఱుఁగనిది కాదు. కార్యభారమంతయు నీయదే సుమా? నీ వప్రమత్తుఁడవై యుంటివేని, మొదలు నఱికిన వృక్షము పోలె, మన యీ బలమంతయుఁ బటాపంచలై వికలించును సరేగదా మఱెప్పటికైన లేవఁగలుగుదు మను నాశయుఁ దుదముట్టును. ధైర్యము వహింపుము.''

ధైర్యసాహసములకుఁ బుట్టినిల్లనఁదగు నా చంద్రారెడ్డి, ఈమాటలు వినినంతనే పకపక [illegible], "హా! బావా, ఏమంటివి? ఏది ఎట్లు వచ్చినను నేను వెనుదీయువాఁడను [illegible] అస్మదీయచంద్రాయుధ మీచేత నున్నంతవఱకు, నేను కల

క్టరునుగాని గిలక్టరునుగాని, లెక్కఁజేయువాఁడనుగాను. మిత్రరత్నమా! కురంగముపై సింగముపగిది దుమికి నా కలెక్టరుమెడ నిట్లు ఖండింపనియెడల, ఇదియే, నా మెడనుఁ బడుగాక, అని మధ్యందినమార్తాండునిమాడ్కి కర్ణునిపాలిటి మృత్యువోయన, పాండవమధ్యముని నిరాకరించు నాకోదండహస్తుఁడగు, సుందర చంద్రారెడ్డి, తన చంద్రాయుధమును ఝుళిపించుతరి నది చేజేజారి క్రింద పడెను. తత్క్షణమే "అయ్యో చంద్రా; ఆదియే అశుభము." అను మాటలు వెనుకనుండి మెల్లగా వినఁబడెను. రెడ్డి వెనుకకు దిరిగిచూడ సుమారిరువదైదేండ్లప్రాయముగల నొక పురుషుఁడు గోచరించెను. అతఁడు తొడుగుకొనినది, నల్లనిబొచ్చుకోటు. తలపై నొక సామాన్యపు తెల్లని తలపాగా యుండెను. అట్టె దీర్ఘము గాకున్నను, చిక్కనై నల్లగానుండు మీసములు దువ్వఁబడి, వక్రములై వెనుకకు వంగియుండి, కోరమీసము లనఁబడుటకుఁ దగియుండెను. తెల్లగా జలువచేయఁబడిన మల్లు నొక దానిని ధోవతిగా ధరించి, వెనుకకు విజ్జెచిక్కబెట్టెను. ముఖము కాంత ప్రపూర్ణముగా నుండెను. నుదుట నుదయించు స్వేదబిందువులచే నాతఁ డేదో దీర్ఘాలోచనపరవశుఁడై యున్నట్లుఁ దప్పకఁ దోచుచుండెను. కాని అతఁ డిట్టివాడని యెంచఁదలఁచుట లోతెరుఁగక నీటఁ జొరఁబారుటవంటిదిగా నుండెను. రెడ్డి నిర్ఘాంతపడి, బాలా! యని అరచి, ఆతనిపైఁబడి ముద్దుఁగొనెను. బాలే సామిత్రత్రయమునుఁ జూచి "మిత్రవర్గమా! ఇంక నేటికి జాగుచేయుచున్నారు? లెండు పయనముగండు. నే నీసమయమున మిమ్ముల హెచ్చరించుటకే వచ్చినవాఁడను. భద్రము, భద్రము. మన యీ కార్యము నెవఁడో తెలిపిన ట్లున్నది. ఈదీనిని జెప్పిపోవుట నేఁటికు వచ్చెదనంటి ననిచెప్పి వాకిని వీడ్కొని స్వేచ్ఛఁజనెను.

నాలుగవప్రకరణము

ప్రసన్నసింగ్

క. కుందనపుఁ బ్రవలుగులి కెసు
తుందిలపుం జన్నుఁగవయుఁ దోలఁదేనెలకున్
విందు లొనరించు పలుకులుఁ
జందురుని బోలుమోము సకియకె యమరున్.

—హేమాంగివిలాసము.

"హా, ప్రాణేశ్వరి! సుందరీ! ఇందుముఖీ! ఆనాఁడు ప్రకాశింపఁజేసిన ఆ దేదీప్యమాన సుందరకిరణము లిప్పు డెచ్చటఁ బ్రకాశింపఁ జేయుచున్నవో గదా? ప్రియా! నీ కాటుకకండ్లతో చూచిన, ఆవాఙ్మాధుర్యముల నింక నేనెట్లు మఱవఁగలను? సఖీ! మదపుటేనుఁగు నడకవంటి యా నీమందగమనము నింక నే నెట్లు మఱవఁగలను. చెలీ! సంసారసాగరమునఁ దేలియాడుట నీ కిష్టములేదో? హా! నే నెంతటిదౌర్భాగ్యుఁడను! అట్టి భాగ్యరాశినిఁ జేపట్టుభాగ్య మీ మందభాగ్యునికా కలుగుఁ దీ? అయ్యో! ఇఁక చేయునదేమి గలదు? చేతికి దొరకినది తప్పించుకొనెనుకాదే? ఔరా! ఆసౌందర్యరాశి నాకేల కంటఁబడవలయును? కంటఁబడెనుపో అది తన చూపుల నమ్ముల నాపైఁ బర్వవలెను? పర్వినఁ బర్వుఁగాక. నేఁ బలుకరించినప్పు డామె యేల పలుకకుండవలయును? పలుకకుండినఁ బోవుగాక. నేను వారిబస నంటఁబోవుతటి కలెక్టరు నన్నేల పిలిపింపవలయు? హా! దైవమా! ఎట్టివారి కెట్టివిపత్తులు కలుగఁజేయుదువు? నిజముగా ననూయాపరు లెవ్వరైన నున్నవారు నీతర్వాత నే. ఇంకలోనే నీకండ్లు కుట్టెనా? ఛీ. ఇక నాపాపపు బ్రహ్మనుఁ దలఁచినంత నే దరిద్రత కలుగును." అని పరిపరివిధములఁ బలవరించుచు నొకనాఁ డొకయువకుఁ డొకరసాలవృక్షచ్ఛాయఁ బండుకొని, పొన్నుపై నటునిటు పొగలుచుండెను. పాప మాతని కలువరింతలఁ బట్టి యాతఁ డిప్పుడు మన్మథావస్థలఁ బడుచుండెనని వేఱచెప్పవలయునే? చదువరు లాతని పేరేదో తెలియక తబ్బిబ్బుపడుచుందురు. కాని పేరెవరికి మాత్ర మెట్లు తెలియును? మీ రీతని గుర్తించియుందురనియే నా యభిప్రాయము. ఔ నానూతనపురుషుఁ డాఁ సాడాదేవాలయమునఁ బ్రత్యక్షమైనది మొదలు.. మిదప నాతడగపడుట కిదియే మొదటిసారి. అతఁ డట్లే విచారమగ్నుఁడై

యుండ, "దేవాలయమునకు వెళ్లియాపూజారినేల యడుగరా" దనుమాటలు వెను నుండి మెల్లగా వినవచ్చెను. పురుషుఁడు ఏపూజారి నని వెనుకకుఁ దిరిగి చూచెను. కాని యట నెవ్వరునుఁ గానరాలేదు. పురుషుఁడించుక యోచించి, తుదకొకచిఱునవ్వునవ్వి, "ఔరా! నే నెంతటివెఱ్ఱివాఁడను? నాలో పుట్టినతలంపు నే ఎవరో చెప్పినట్లు భ్రమించి, అటు నిటుఁ జూచుచున్నాఁడను. నిజమే. నే నటకేల పోరాదు? ఆ పూజారికి వారినిఁ గూర్చి తెలిసియే యుండును. ఇంతవఱకు నా కాతలంపే పుట్టలేదుగదా? ఇప్పుడే వెళ్లి కనుఁగొనెదను" అనుకొనుచు చివాలునలేచి దేవాలయమువైపునడువసాగెను. పూజారి దేవాలయపు వసారామీఁదఁ బద్మాసనము వేసి కూర్చుండియుండెను. పురుషుఁ డెదురుగాఁ బోయి నిలుచుండి సలాముఁజేసెను. అతఁడాసలాము నందికొని ప్రక్కనువచ్చి కూర్చుండుమని చేసైగఁ జేసెను. అతఁ డట్లే యొనర్చెను. పిదప వారియిరువురి కిట్లు సంభాషణము జరిగెను.

పూజారి—"నిన్నవచ్చినవారు మీరేగదా?"

"అవును."

"ఎందుకు వచ్చితిరి?"

"ఆ దినము మిమ్ము నడిగితిని గదా?"

"కొంచె మాలోచించి, "మీ పేరేమి?"

"నన్ను ప్రసన్నసింహుఁడని యందురు"

"వారినిఁ గూర్చి తెలిసికొనుటచే మీకు వచ్చులాభ మేమి?"

ఇంచుక యోచించి "వారి నిదివఱలో నెక్కడో చూచినట్లున్నది ఆచేతనే నే నడుగుచున్నాఁడను"

"ఉత్సవమింక నైదుదినము లుండఁగలదు. వారు ఆ అయిదుదినములవఱకు ఉండి పిమ్మట వెళ్లెదరు. అల్లదే కనఁబడుచున్నది ఆ మామిడితోపు? ఆ తోపున కావలిప్రక్క నొక చెఱువు గలదు. దాని యవ్వలి గట్టున నొక పూరిల్లుఁ గలదు. అందే వారు విడిసి యున్నారు. వా రెవరో నే నెఱుఁగను. కాని యొకపురుషుఁడు వారి నాదినము తీసికొని వచ్చి 'అయ్యా! దయచేసి వీ రిచ్చట నిటఁ గొంతసేపుండనివ్వుఁడు. మఱి కొంతసేపటికి నే నెవరినైన నొకరిఁ బంపెద. వారితో వారు వచ్చెదరు." అని యన్నందున నే నాయబలలలోనికి రానెలవొసంగితి. ముసుగువేసికొని ఆరంభమున నీకుఁ గనిపించిన ఆబాలిక పేరు సుందరి యని ఆ వచ్చినపురుషుఁడు పిలువగాఁ దెలిసికొంటిని గాని ఆ రెండవబాలిక పే రేమియో తెలియదు. అత డిట్లు చెప్పుచున్నంతసేపును పురుషుఁడు కాకినోటనుఁ గల మాంసఖండమునుఁ జూచునక్కవలెఁ గున నుండెనన్న నం దాశ్చర్య మేమున్నది? పాప మాతఁ డాపూజారి నే సుందరినిగా భావించెనో ఏమో గదా? కావున్న నతని కంత ఉత్సాహ మెక్కడిది? ప్రసన్నసింగు వెంటనే లేచి ఆర్యా! నే నొకపనిమీఁద మిక్కిలి యవసరముగా పోవలసినవాఁడనై యున్నాను. సెలవిచ్చిన పోయివచ్చెద నని నమస్కారముఁ గావించి ఎటకో కదలిపోయెను.

అయిదవప్రకరణము

సుందరవిలాపము

క. ఏయెడఁ జూచిన ధరణీ
నాయకు శ్రీపాదయుగము నాచిత్తములో
బాయ దని విన్నవింపుము
వాయుతనూజుండ పుణ్యవంతుఁడ తెలియన్

—మొల్ల రామాయణము

"సుందరీ! సుందరీ! ఏమమ్మా? పిలిచిన మాటు పలుకనే పలుకవు. తిండి తినవే తినవు. తిన్నను మునుపంటి నాలుగుమెతుకులు కొఱికి, తోడనే మానెదవు. రేయి నిద్దురయే లేదు. నిదురించినను బలుమాఱు కలవరింతవే. ఆటలాడవు. పాటలు పాడవు. చెలికత్తియలఁ గన్నెత్తియైనఁ జూడవు. వాయించు వారు లేక వీణాదులు మూలకొరగినవి. నీళ్లు పోయువారు లేక చెట్లెండిపోవుచున్నవి. ముద్దుముచ్చటలఁ గొలుపు నీ చిలుకఁ జూడుమా! నీపలుకరింపులు లేక అదియెట్లు కలవరపడి యున్నదో? ఇఁకను దానికి మాటలఁ గఱపువా రెవరు? వచ్చి నెలదినములు కాలేదు విశాఖపట్టణమునుండి. అప్పుడే మంచ మెక్కితివి. మాకు కన్నులపండువుఁ గావించి మమ్మందఱ నానందాంబుధి నోలలాడింతువని యెంచుకొంటిమే కాని, ఇట్లగునని కలలోనైన ననుకొనలేదు. ఇంకను నాయన కీసంగతి తెలియనే తెలియదు. వచ్చిన మేమేమని చెప్పవలయును? నే నెన్నియో మందులు పోసితిని. కార్యము కాకపోయెను." హా! దైవమా! ఇ దెట్టివైపరీత్యము? నక్షత్రఖచితాలంకృత మగు పవడంపు తీవయో, పద్మరాశియో అప్సరసయో, దేవభామినియో కామినియో యనఁ నీ వేజవరాలిని సృజించి కడకిట్టి వెతలపాల్సేయు నావంటాలదైవమున నుండు నసూయయే కాని వేఱు కాదు. హా! పాపపువిధీ! నిన్నేమనినను పాపములేదు కదా! అని యనుచు, కన్నీరు మున్నీరుగా గాఱ నేత్రముఁ దగ్గఱకుఁ జనుదెంచిన నాయకపతినిఁ జూచి జీవచ్ఛవమై హంసతూలికా తల్పమునఁ బడి ఆఱిపోనున్న దీపమురీతి అస్తమింపనున్న చంద్రుని పగిది కాంతి విహీనమై స్వచ్ఛందవికారమై, చూపఱుల కెట్టివారికైన దుఃఖసాగరమున ముంపఁజాలు సుందరి "రుక్మిణీ" అని పిలిచి మెల్లగా "నావిషయమై ఏటికి కేడ్చెదవు? దుఃఖింపు

షము. నేఁ బోవుచున్నాను. మీ రిచ్చు మందులన్నియు వ్యర్థములేయని నాకు బాగుగా తెలియును. మనోవ్యాధికి మందెక్కడిది యనునట్లు ఈవ్యాధికిఁక మందు పనికిరాదు...శ్యామల నడు...నాన్న...అని యింక నేమేమో చెప్పఁజూచెను. కాని లోపలినుండి పొంగి పొరలి వచ్చు దుఃఖ మామెను చెప్పనీయలేదు. ఆమె గద్గదకంఠయక్కయ్యెను. ఇఁక నొకమాటనైనను జెప్పలేకపోయెను. దుఃఖము నామె మ్రింగివేయఁజూచెను కాని అది యామె వశము కాకపోయెను.

రుక్మిణి యామె తలగడ నంటి చూచెను. అది యంతయు దడిసి యుండెను. సుందరి యేడ్చుచుండెను... అయ్యో పాప మామె యేమి చేయఁగలదు? అనాథ. మందభాగ్య. అందునను నబల. తలంపో రిత్తకోరిక. అందనిపండ్లకై యఱ్ఱులు చాచుట వంటిదిగా నుండెను. స్థితియో కడు దుర్భరముగా నుండెను. రుక్మిణి వేఱొకగదికి పోయి, శ్యామలా యని పిలిచెను. శ్యామల ఆ, యని మాఱుపలికి దగ్గఱకు వచ్చెను. రుక్మిణి యడిగెను.

"మీ రాదినము దేవాలయమున నున్నప్పుడు వచ్చిన దెవరు?

"ఆదిన మొక యువకుఁడు వచ్చినమాట నిజమే" అనెను శ్యామల

"వచ్చి అతఁ డట నెంతసే పుండెను?

"వచ్చి యెంతసేపో నుండలేదు. సుమా రొకపావుగంట ఉండెనేమో" అనెను. శ్యామల.

"అతఁ డేమని యడిగెను? "

మీ రెవరని యడిగెను. నే నతనిముఖమును పరికించిచూడలేదు. నీవును అతఁ డుండినప్పుడే వచ్చితివి." అనెను శ్యామల.

రుక్మిణి క్రోధితయై..."శ్యామలా! అసత్యము లాడకు. ఎక్కడ నేర్చుకొంటి విట్టి మాటలను? నేను వచ్చినప్పు డతఁడుండె నేని, యేల కనఁబడకుండును?"

శ్యామల ప్రశాంతముఖియై...అక్కా! లేదు. నాగుణము నీకు తెలిసియుండియు నిట్లేల చెప్పెదవు? నీవాదినము మమ్మి ద్దరిని సుందరీ! శ్యామలా! యని పిలిచినప్పుడు, అతఁడు నీయెదుటనే యుండెను. నీ వాతనిని చూడలేదు.

రుక్మిణి కొంచె మాలోచించి, "శ్యామలా! అతఁ డక్కడ ఉండెనా నేను వచ్చినప్పుడు? ఔను. నే నెప్పుడు తలయెత్తనే లేదనుకొంటాను. అదిపోనీ గాని, నిజముగా సుందరి ఆయువకునే మోహించెనో? లేక మఱెవ్వరినైననో? కానో [illegible] నడుగుమని యెట్లు చెప్పను. అందుచేత నే అట్లూహింపవలసివచ్చు [illegible]

హించుటకు ఆధారమే లేదు. అంతియగాక ఆమె వచించువచనములు స్థిత్యాదులబట్టిచూడ మోహసంబంధమైనదే యని యూహింపక తప్పదు. లేకున్న నట్లామె నాఁ డెన్నిమందులు పోసినను లాభము లేదని యేల అనును? నేను తలగడఁ దడవిచూచినప్పు డౌరా అదెట్లు తడిసియుండెను? నిజముగా అది జబ్బులో కలిగినబాధకై యేడ్చుఏడ్పు కాదు. అది కేవలము మనస్సంబంధమైనది. కావున నేఆమె అంతగా నేడ్చెను. కనుక నే ఆమె మాటలాడఁదలఁచినను, దుఃఖ మామెను మాటలాడనియ్యలేదు. అందుచేత నే ఆమె కెన్నిమందులు పోసినను లాభము లేకుండుట. ఆచేత నే ఆమెమనోవాక్కాయకర్మలయందును జతగాను, కష్టసుఖములందు సహభాగినిగాను, ఉండుచెలికత్తియగుశ్యామలనడుగుమనుచుండెను. స్సూ... ఔరా! ఏమి ఈ కలికాల మహిమ? ఈ కాలమున ఘోరపాపద్ధతు లంతరించుటయు, స్వాతంత్ర్యపరములు విస్తరించుటయుఁ జూడ ముందు కేదో, వైపరీత్యము కలుగనున్నట్లున్నయది. అయినను వాస్తవమునుఁబట్టి చూడ, స్వాతంత్ర్యమునకు నుత్తమమైనది వేఱొకటిఁ గానము. [illegible] లగు నీకఱకుతుఱకలధాటి కోర్వఁజాలక విధింపఁబడిన యీవిధులచే ఈదేశమున కెంత కీడు గలిగినది? అట్టిమరవస్థయగు నీబాల్యవివాహముచేఁగాదే మేమీవిధి ననుభవించుట. అయ్యో దైవమా! మాదురదృష్టముఁ గూర్చి ఎవరితో నేమని చెప్పిన ఎట్లు తీఱును? అయినను దైవము దీనదయాపరుఁడనిగాదే విందుము? అట్టిదురవస్థనుండి క్రమక్రమముగా నీదేశమునుఁ దప్పించుచుండు [illegible] మందభాగ్యులమగు మమ్మును అబలయగు సుందరిని దరిఁజేర్చు టొకలెక్కయా? అని రుక్మిణి బహుభంగుల దుఃఖించుచు, చీర చెఱఁగుతోఁ గన్నీటిఁ దుడుచుకొనుచు దుఃఖమును దిగమ్రింగి నా ధీగలక్ష్మి మఱల నిట్లని యోచింపఁ దొడంగెను. "ఏమిది? అట్లయిన సుందరిచిత్తంబు నపహరించిన మోహనాంగుఁ డెవరై యుండును? అద్దేవాలయమున దృశ్యుఁడైనవాఁడో కాక మఱెవ్వడో ఆమె యటనుండి వచ్చినదాదిగా అక్కడికిఁదప్ప నెక్కడికిఁ బోలేదే. ఒకవేళ ఆవిశాఖపట్టణమునందు ఎవనినైనఁ గామించియుండెనో? అదే నిజమైన గుడికిఁ బోవు ఆదినమువఱకు మాతో సంతోషముగా నెట్లు కాలము గడపఁగలుగును? అదివఱ కావంతయైనను విచారము ద్రోప లేదే? గుడినుండి వచ్చినదినమునుండియేగదా ఆమె కన్నపానాదులపై నసిష్టము గల్గెను? నిశ్చయముగా నాలయమునఁ బ్రత్యక్షమైనసామియే కావలయును. అట్లయిన నతఁడు చేకూఱు టెట్లు? కాకున్న సుందరి బ్రతుకు టెట్లు? అతఁ డెవరో? ఊరేమో? పేరేమో? అతని మన మెట్లు సంధింపఁగలము? ప్రస్తుత మతఁ డెట నున్నాఁడో? వీని నన్నిటి నాలోచింప నిది వట్టిగొంతెమ్మకోరికగా నున్నయది. కార్యమిది సాధింపరానిదిగా నున్నయది. ఇంతవఱ కతని నామె మోహించినట్లు అతఁ డీమెను మోహించెనో లేదో కదా? మోహించిన [illegible] ఏలయన పురుషుల నమ్మరాదు. ఎవ లైయైని [illegible] డు వెంటనే ప్రియుఁ డగును. కాని

యా మోహామునకు చలనముఁ గలదు. అస్థిర మైనది. అట్టి చంచలమనస్సును నమ్ముకొని పోవుట ఎండమావులను నమ్ముకొని పోవుటవంటిది కాదే? అట్టిదే కానియెడల నతఁ డేల మాచెలిని వెదుక సాహసింపఁడు? ఏది ఎట్లయిన నారంభమున సుందరి నీ విషయమై యడిగెద. ఆమెచే వాస్తవమునంతను గ్రహించి, అనంతరము కార్యనిర్వాహణార్థ మాలోచించెద. కాని నే నడిగిన నామె చెప్పునో చెప్పదో కదా! చెప్పినను నే నెట్లా కార్యమును సాధింపఁగలను? నాకతఁ డెట్లు చిక్కును? చిక్కినను అతని కిష్టము లేనిచో- ఇష్టమున్నను నాతఁడు వివాహితుఁ డైనచో- అ దెట్లు పొసఁగును? నాపడిన కష్టమంతయు వ్యర్థమే గదా? అట్లుండియు నతఁడు సమ్మతించినచో, కడకు సుందరియే, వివాహితుఁడైన యాతని నంగీకరించునో అంగీకరింపదో! ఏల అంగీకరింపదు? మొదటినుండియుఁ గడవఱకు నాతనిమీఁదనే, పంచప్రాణములు నిలుపుకొనియున్న మా సుందరియా తృణీకరించును? ఆమె తృణీకరింపకున్నను, విధియే తృణీకరించును. జనకునకు సమ్మత మగునేని అది యెట్టి కార్యమైన నవలీలగా నెఱవేఱును. కాని ఆయనయు నట్టివాఁడు కాఁడు. కాకున్న నతఁడు తన ప్రాణముతో సమానముగాఁ జూచుకొనుచున్న కుమారిత మరణించుట కిష్టపడునా? కట్టా నాయనచిత్తము నే నెఱుఁగనిదాననా? అతఁడు ప్రాణమైనను పోవ సమ్మతించునుగాని మానముపోవ సమ్మతింపఁడు. నాకు బాగుగా తెలియును అతఁ డందులకు సమ్మతింపఁడు. ఓసీ! నే నెంతపిచ్చిదానను? ఎవరు సమ్మతింప కున్నను దైవసమ్మత మైనయెడల నప్పుడో? కాఁగా నా కేటి కీభయానుమానములు? ప్రయత్నింపవలసినది మానవభారము నెఱవేర్పవలసినది దైవభారము కదా? ఇంతటికి ఏది ఎట్లు కానున్నదో, ఎవరి కేమి తెలియును? అన్నిటికి నతఁడే ఉన్నాఁడు. సుందరీ! ఇఁకను దుఃఖింపకుము. రొట్టె నేతిలో పడె ననుకొనుము. కార్యము ఫలించె ననుకొనుము. రుక్మిణిని రుక్మిణియే అనుకొనుము. నే నిప్పుడ పోయి సుందరి నడిగెదను...... రుక్మిణి వెళ్లిపోయెను. అట నెవరును లేరు. గది ఖాళీగా నుండెను. కాని రుక్మిణి పోయిన కొంచెము సేపటికి, శ్యామలయువచ్చి రుక్మిణిని గానక, అక్కా! యని పిలువఁబోయి, మఱల తనలోఁ దానే మనుకొనెనో గాని ఊరకుండి తిరుగా, “సుందరి యాతనిని మోహించెను, అందులకు సందియములేదు. కాని యాతఁడు నన్నే చూచెనో ఆమెనే చూచెనో ఎవ రెఱుఁగుదురు? అనితనలోఁ దానే గొణఁగుకొనుచు, పెదవులు చప్పరించి, ఏటి విలాపములు నిజము నిలుకడమీఁద తెలియును” అనుచు వెడలిపోయెను.

ఆఱవ ప్రకరణము

అన్వేషణము

గీ. రామునకు మ్రొక్కి యక్కపిరాజుకరుణఁ
దక్షిణంబున వెడలిరి దక్షిణంబు
వెదకువారగు వానరవీరవరులు
పంక్తిములతోడ నెంతయు సంతసమున.

—మొల్ల రామాయణము.

ఆనంతపుర పురోభాగమున, విశాల మగు తటాక మొకటిఁ గలదు. దాని చుట్టు ప్రక్కలను చింత మఱ్ఱి ఏనుగ అశోకము మున్నగు వృక్షరాజములు, ఆకాశపటమునఁ జిత్రింపఁబడిన ట్లుండును. వినిర్మలమై, తేటయైన తత్తటాకోదకమున నొకనాఁటి మధ్యాహ్నము సుమారు పన్నెండుగంటల కొక బైరాగి, అప్పుడే స్నాన మొనర్చి, గట్టెక్కి అటునున్న కాషాయాంబరముల ధరించి, అదే రంగుగల తలపాగ నొక దానిని జుట్టుకొని, ఒక తాటాకుపుస్తకమును సంచినుండి పైకిఁదీసి, చంకకుఁ బెట్టి, క్రిందఁ బడియున్న చేతికఱ్ఱను చేతఁబట్టి, ప్రాఁతగిలి చినిఁగిపోయిన పట్టుగొడుగును, వామహస్తమునఁ బట్టి నడువసాగెను. నడుచుచు జయీభవ విజయీభవ అని యనుచుండెను. అతఁడు మెల్లగా ఆమామిడితోపుఁ బ్రవేశించి చివఱకు వెళ్లెను. అట నతఁడు తలయెత్తి నల్దిక్కుల వీక్షించెను. ఎవరును గన్పింపలేదు. అతఁ డట్లే పరీక్షించుచుఁ బోవుసంతలో- మల్లెలు మొల్లలు జాజులు విరజాజులు సంపెంగలు మున్నగు పూలచెట్లును, వాని నాధారముఁ జేసికొని తక్కిన పువ్వులత బిల్లిబిల్లిగా నల్లుకొని, గుబురుగా నుండు కొన్ని పూఁబొదలును అవ్వాటినడుమ నొక చిన్నపూరిల్లును దృగ్గోచరమాయెను. పథికుఁ డాఁగెను- నందనవనమునకు దీటువచ్చునంతటి చక్కని పూఁదోఁటయును దానిమధ్య నెందుకును బనికిరాని చిన్నపూరింటిని జూచి విస్మితుఁ డయ్యెను. అది యెవరిదో? అట్లేల విడ్డూరముగానుండవలయునో? అని కాఁబోలు నాతనియోచనాశ్చర్యములు? అతఁడాతోఁటఁ బ్రవేశించెను. జయీభవా భవతీ భిక్షాం దేహి అని అఱచెను. తోడనే ఇరువురుపడుచులు లోపలనుండి బయలకు వచ్చిరి. యోగి వారిని బాగుగా పరీక్షించిచూచి అమ్మా నేను జ్యోతిషము బాగుగా

చెప్పఁగలను. మీ కిష్టమయ్యేనేని చెప్పుఁడు. చెప్పెదను. మిమ్ముఁ జూడ నాకు జాలి వొడమచున్నది. శ్యామలా! మీచెలి వ్యాకులచిత్తయై యున్నట్లున్నది. నెల వొకం దరేని వర్తమాన భూతభవిష్యత్కాలములయందుఁ గల. కాలమానములను గుణించి, మీ విషయమును విశదముగాఁ దెలిపి, దానికిఁ దగిన విరుగుడు నిచ్చెదను. తమ దయ మాత్ర మీబీదవానిపైఁ గలుగవలెను."...... శ్యామలా సుందరు లీమాటలను విని, విస్మయానందభరితులై ఒకరి మొగము నొకరు చూచుకొనసాగిరి. శ్యామల సుందరిచెవిని "ఈతని కెట్లు మన పేరు తెలిసెను? చూడఁగ మహాత్మునివలెనున్నాఁడు. అయినను నితఁడు మనలను యాచించువాఁడుగాఁ గన్పట్టుచున్నాఁడు. ఏదైన నిచ్చి మన కార్యముల నెఱవేర్చుకొనవచ్చును. నీకేమి తోఁచుచున్న" దనెను. ఆమె యెంత నెమ్మదిగాఁ జెప్పినను ఆ పాముచెవులవాఁడు అప్పుడే ఒక నిమిషమున గ్రహించెను బైరాగి. "సుందరీ! ఏమందు" వనియెను. సుందరి "తాతా! నీకు మాపేరు లెట్లు తెలిసెను?" అని అడిగెను. అతఁడు "అమ్మా! మేము ఋషులము. మాకు మఱుఁగైన దొక్కటియు నుండదు. సమస్తమును మా కన్నుల కాటుపట్టయి తనరుచుండును. ఏదీ నీచేతి నిటుఁ జూపుము."...ఇంతలో నొకయువిద చేటలతోఁ గొన్ని బియ్యమును-కొన్ని రాగిడబ్బులును పట్టుకొని- బయటికి వచ్చి వాటి నాతనిముందఱ నిడెను. రుక్మిణి వాటి నొకదాసిచే నితనికిఁ బంపెను. అతఁడు అమ్మా ఇవి యెందులకు?" అని అడిగెను. వారు "నీకొఱకే" యన నాతఁడు నవ్వుచు, మీ యుపకారమునకు సంతోషించితిని. వందనములు. ఏదీచేయి!" అని సుందరిపాణిగ్రహణ మొనర్చెను. చెలికత్తె శ్యామల యేమి చెప్పునో యని విన నాతురపడుచుండెను. అతఁడు పైకిఁ జూచి కొంతసేపు ఆలోచించి కొంతసేపు క్రిందికిఁ జూచియు, మఱికొంతసేపు వ్రేళ్లు మడచియు ఏమేమో లోలోన గొణుగుకొనుచు మడచిన వ్రేళ్లను లెక్కించుకొనుచు నిట్లు చెప్పఁదొడఁగెను. కాని యతఁడు చెప్పుటకుముం దేకారణముననో ఇంచుక నవ్వుకొనెను. సుందరిశ్యామల లిది గుర్తింపలేదు. "అమ్మా! సుందరీ! నీప్రియుఁ డిక్కడికి అనతిదూరమునందే ఉన్నాఁడు. ఆతనిది ఉత్తరదిక్కు. రాజ్యలక్ష్మీవైభవ మెం దాతని వరింపనున్నది. ఇంక నిన్నుఁ గూర్చి చెప్పవలయునన్న, [illegible]. నీవు కొలఁదిదినముల క్రిందటనే నీ వాతనిఁ జూచి, మఱులుఁ గొనియున్న దానవని నేను చెప్పుచున్నందులకు సిగ్గుపడకుందువు గాక. అయినను నిరాశపడవలసినదిం దేమియునులేదు. ధైర్యముతో కొన్ని నాళ్లోర్పువహించితివేని భగవత్సంకల్ప మొకవిధముగా నెఱవేఱవచ్చును. ప్రస్తుతయోగబలము ననుబట్టి నీ కీ విషయమున సంపూర్ణ మగునదృష్టము పట్టియున్నది. అని సంచినుండి ఒక తాయెతును దీసి యామెచేతికిఁ గట్టి భిక్షముకొఱకుఁ జూచి అమ్మా! వీటిని తీసికొని పొండు. నే నిట్టివి యాచించువాఁడనుగాను. అట్లనవలసియున్నది కావున నంటిని. మావంటి మహాత్ములకు కక్కఱ యేమి? నేను మఱల కొన్ని నాళ్లకు వచ్చెదను. అప్పుడే నాచెప్పినది నిజమయి నెఱవే

ఱునేని, చూచుకొనవచ్చును" అనెను. బైరాగినుదుట స్వేదము కడుదట్టముగ నుదయించుచుండెను. ఆతఁ డేదియో అతిదీర్ఘాలోచనలో నున్నాఁడు.

అతఁడు తటాలున లేచి, "అమ్మా! సెలవైన పోయివచ్చెద" నని సుందరీముఖమును తదేకదీక్షతో నించుక సేపు తిలకించి గిఱుక్కున మఱలి నడువసాగెను. సుందరీశ్యామలలతోఁ గూడ రుక్మిణియు నాతనిచర్యాదులఁ జూచి దిగ్భ్రమఁ జెందె దన్న వింత యేమి? అతఁడు కనుచూపుమేర దాటువఱకు ఆ మోహిదత్న్యత్రయము నిలువఁబడి చూచుచుండెను. కాని కొంతసేపటికి రుక్మిణి ఆ యువతీద్వయమునుఁ జూచి "రండు లోపలి" కని తాఁ జనెను. రుక్మిణి పోయినకొంతసేపటికి, జబ్బుచే బడలికఁ జెంది, జలోనస్థితిలో నున్నందున మూర్ఛిల్లి క్రిందఁ బడెను. ఇది చూచి శ్యామల యొక్క అఱచుచు నేలపైఁ జతికిలఁబడి సుందరీ! సుందరీ! యని ఏడ్వసాగెను. రుక్మిణి ఈ సందడిని విని తిరిగి వచ్చి, జరిగినదానిని జూచి భయభ్రాంతచిత్తయై ఏమియుఁ దోఁపక, సుందరీ! సుందరీ! యని పిలిచెను. కాని సుందరి మాఱుపలుకలేదు. రుక్మిణికి దుఃఖభయము లేకమై, యొక్కుమ్మడి నామెపైఁ బడి, యామెమనస్సును కలఁచివైచినవి. కాని యామె అట్టివానిని జయించుటలో అతినిపుణురాలు. ఇంచుక ధైర్య మవలంబించి శ్యామలా! ఏమిటి కీయేడ్పు? శీఘ్రముగా నావెంట రమ్మని లోనికిఁ బిలుచుకొనిపోయి క్షణకాలములో మఱల బయటికివచ్చి సుందరికి శీతలోపచారములు చేయ నారంభించిరి. అంత కొంతతడవునకు ఆమెకు స్మృతి కలిగి "హా, నాథా!" యని హీనస్వరమునఁ బలికెను. రుక్మిణీశ్యామలలు, సుందరీ యని పిలిచిరి. కాని ఆమె యేమియుఁ బలుకలేదు. ముఖము నించుక యెత్తి చూచిరి. కనుదమ్ము లింకను మూతవడియే ఉండెను. ఉష్ణాశ్రుధారలు మాత్రము కాఱుచుండెను. రుక్మిణి యొక్క నిట్టూర్పువిడిచి, గద్గదస్వరముతో, "అమ్మా! నీ కీనాలుగుదినములనుండి నోటిమాటయే లేదు కదా? ఈదినమైనను కొంచెము నయమైనదని సంతోషించు సమయమున తిరిగి పడిపోతివి. ఇకను మే మేమిచేయుదుము?" అని ఆమెను భుజముపై కెత్తుకొని, లోనికిఁ గొంపోయెను. శ్యామలయు నామెవెంటఁ జనియెను. సుందరి యొక్కగదిలోఁ బడుకొని నెమ్మదిగా గొణుగుకొనుచుండెను. "ఆహా! ఆ మహాత్ముఁ డెవరై యుండును? అతనిపే రేమో? ఆతఁ డాదేవాలయమున కెందులకై వచ్చియుండెనో? హా! ఆ నెయ్యంపుసఖునిమోము లెట్లు గంభీరములై యుండెను? కట్టా నే నెట్టిపాపాత్మురాలిని? ఆ ధైర్యనిధి మమ్మును మీరెవరు? మీరెవరని యడిగినప్పుడు నే నేల మాటాడనైతిని? పోనీ నేను మాటాడకున్నను, చెలి శ్యామలయైనను ఏటికి మాటాడఁగూడదు? ఇసీ! నే నెంత పిచ్చిదానను? శ్యామలమాత్రము యువతి కాదా? నేను లజ్జాన్వితురాల నైనప్పు డామె మాత్ర మెట్లు కాకుండును? ఏమి యిది? నేను కలఁ గనుచున్నానా? కాదు కాదు. నిజము...... అతఁడు మా యిద్దఱిలో నెవతెను వలచెనో గదా? కట్టా నే నేమందును?

నాచిత్తమే నాలో లేనట్లున్నదే? నిస్సంశయముగ నతనిచూపులన్నియును నాపైని ఉండెను. నేను ముసుగు నాధారముగాఁజేకొని అతనినే రెప్పవాల్పక చూచుచుంటినే అతఁడు తనచూపుల నొక్క మారైన నా పిల్లపైఁ బఱపినదిలేదు...సుందరి యించుక సిగ్గుపడెను...... అటునిటుఁ జూచెను...... మఱల, "ఛీ... నేను నిజముగా వెఱ్ఱిదానను. అతఁడు వివాహితుఁడో కాఁడో? అతనివంశమేమో? స్థితియేమో? దేశమేమో? అతఁడు నాపై నింకను మోహముఁ గొనియున్నాడో లేదో. అదిమాత్ర మెవ రెఱుఁగుదురు? మగవారిమనస్సును నమ్మరాదు. అయ్యది అస్థిరము. క్షణభంగురము. అంతసేపు ఎదుటనున్న స్త్రీ యదృశ్య యయ్యెనేని, అతని యామోహమును అదృశ్యమగును అట్టి యా అస్థిర చిత్తంబుల నాకర్షించు టేల? కడపట నాశాభంగ మొందుటేల? దురూహ్యమగు నీమోహాశలఁ దగుల్కొని దుర్జనులు మోహమునకు దూరు లగుదురు."...... తూర్పున నున్న పూఁదోఁటనుండి చల్లనిమలయమారుత మిప్పుడావచ్చి నీలమేఘసదృశంబు లగు, చికురజాలములతో నాడుకొనుచుండగ పున్నమచందురుఁ డామెముద్దుమోమును గని, ఆబాల పడు విరహరూప మగు దుఃఖమును తాను నింతపంచుకొని, యోదార్ప నేతెంచెనో! లేక సుందరయువతీజనగర్వభంజనవార్త మగు నా యువతీత్రిజగన్మోహనాకారవిలసితంబగు ముద్దుమొగమును జూచి యించుక సిగ్గుపడి, "చెలీ! నీసౌందర్యముచే నన్నింకను, పరాభవింపకుమా? నిజముగ నీవంటిసౌందర్యవతి, ఏలోకమునను లేదు." అని నే నొప్పుకొనుచున్నానని వేఁడుకొనుచు సమాధానపఱుప నేతెంచునో, యన తన చల్లని మనోజ్ఞకిరణము లామెపైఁ బ్రసరింపఁ జేయుచుండ, సుందరి మోహావేశపరవశయై తన్నుఁ దామఱచి, "ఛీ... త్రాఁచుఁబాముకోఱలతో నాటాడుచుండు విషపుగాలీ! నన్నంటకే...... ఓసీ! నీ కెంతగర్వమే? విచ్చుకొనుచునే నిఁకను నీకిరణావళుల చిమ్ముచన్ నోర్వఁగలనటే?" అని గట్టిగా అఱచెను. ఇంతలో బయట వ్రేలాడుచున్న పంజరములోనుండి, "అక్కా! అక్కా! చక్కెరనానుబాలు పెట్టవే" యని ముద్దులు మూటఁగట్టఁ బలికిన చిలుకపలుకుల కలర్కి, "ఛీ... చండాలీ!... నీకు నిప్పుడే సందు దొరకెనటే నన్ను గేరించుట?" కని విసుగుకొనెను...... ఇంతదనుక నిర్భయురాలై పలుకుచుండిన సుందరి కిప్పుడు సిగ్గుమాత్రమే తోడయ్యెను. ఆమె యాపాన్పుపైఁ గూరుచుండి, నలుగడలఁ బరికించెను. ఎవ్వరును గానరాలేదు. రుక్మిణియో శ్యామలయో, లేక పనికత్తెలలో మఱెవ్వరైననో వినిపోవుదురని యామెయనుమానము. కాని, చాటున నొక్కచోఁ గూరుచుండి, ప్రియాలాప మను నీ సుందరివిలాప మనఁబడు మధువును గ్రోలుచుండిన, అన్వేషిణి యగు రుక్మిణి అటు చెంతనే కూరుచుండియున్నదని ఆమె యెఱుఁగదు.

ఏడవ ప్రకరణము

ఉపాయనము

ఉ. కానక చేరఁబోల దతికష్టుఁడు దమ్మిక లెన్ని చేసినం
దా నది నమ్మి వాని కడ ద్రాయఁగఁబోయిన హానివచ్చు న
చ్చో నది యెట్లనం గొఱకుఁ జూపుచు నొడ్డిన బోనుమేలుగా
బోనని కానకాసపడి పోపుచుఁ గూలదె కొక్కు భాస్కరా.

—భాస్కరశతకము.

గోదావరి జిల్లాయందుండు రంపతాలూకాలో చేరిన పుల్లంగి యను నొక గ్రామమున నొకనాటిసాయంకాలమున నొక యింటి వసారాతిన్నెమీఁద నొక యువకుఁ డొకతుంగచాపపైఁ గూరుచుండి దీర్ఘాలోచనపరుఁడై యుండెను. పురుషుఁ డించుక గభీరుఁడు కాకున్నను శాంతప్రఫుల్లవదనుఁడు మాత్రము కాఁడను టసత్యము. ఫాలభాగ మించుక విశాలముగా నుండెను. చిక్కనై ఒండొంటిఁ దావేసికొన నుద్యమించుచున్నవో యనునట్లొప్పుచున్న కనుబొమలును, అట్టే పొడుగగు మీసములును, దీర్ఘబాహువులునుఁ గలిగి, ఎదుటివా రెంతటివారై యుండియు వంగి నమస్కరింపవలె నను తలంపుఁ గలుగఁజేయు, రాచఠీవియుఁ గలిగి యుండినను, రాజ చిహ్నములను వేటినిఁ దాల్చియుండలేదు. మర్యాదాపరుఁడుగాఁ గనబడుచుండెను. అతఁడు చాలసేపాలోచించి, తనలోఁదా నేమేమో చెప్పుకొనుచుండెను. పైకి చూచెను. తల యూఁచెను. ఎదురుగా చూచెను. మీసముపై చేయివైచెను. "మఱికొంతసేపటికి శాంతుఁడై చిఱునవ్వునవ్వి ఒరే! పుల్లా! అని గొంతెత్తి ఎవనినో పిలిచెను. లోపలినుండి, "అయ్యా!" అనునొక మాఱుపలుకు వచ్చెను. అతఁడు తయారైనవా? అని యడిగెను. పుల్లఁడు అఁ ఇదో, అయివి బాబు తెత్తున్నా కొంచెముండు"డు అన పురుషుఁ డామాటకు కొంచెము కోపముతో విసుగుకొనుచు—

"ఇంతసేపటినుండి ఏమి చేయుచున్నాఁడవు? చేతులు కాలినపిదప ఆకులు పట్టుకొన్న లాభమేమి? కుంకేలు పోయినపిదప బావురుకొట్టుకున్నట్లుండును. కాలము మించిపోవుచున్నది. వర్షముకూడ రానున్నట్లున్నది. వచ్చినను రాకున్నను ఆయన అటనుండి

నాటిపోవును. లేక విరిగినను వత్తురు. కష్టము వ్యర్థమగును. ఈసమయము తప్పిపోయినా మఱియొక సమయ మింతవీలుగా నుండదని కూడ నాయభిప్రాయము- అని చెప్పి, ఏమిరో ఆలోచించి వ్రేళ్లు లెక్కించి- జేబునుండి ఏదో యొక చిన్న కాగితపు ముక్కను బయటికి దీసి, విప్పి తనలో తానే చదువుకొనెను. తల ఆడించెను. మడతబెట్టి తిరుగా జేబున బెట్టుకొనెను. ఇంతలో నొకపనివాడు మసిగుడ్డలతో ఒడలంతయు చెమటలు పోయ, నొక చిన్నగంప నెత్తుకొనివచ్చి ఆయనముం దిడెను. దానినిండను, అరిసెలు (రొట్టెలు) ఉండెను. ఆపురుషుడు* "ఏవీ? నేను చేయుమన్నది చేసినావా? ఏదీ? త్వ, చూతాము" అని సంతోషముతో ఇంచుక చిఱునగవు దోపబలికెను. పుల్లడాలస్యముచేయక వెంటనే అందుండి ఒకరొట్టెను బైకిదీసి, "ఏటిదిదే ఒక విద్దెమా? ఇకో సూడుడు మీరు సెప్పినట్టేరని సేస్తిని గాని, లేకపోతే... ఇనా మిస్తునంటిరిగదా? ఎంత ఇస్తురో సూడాల" పురుషుడు దాని నందికొని క్రిందును మీదను, బరీక్షించుచు, భేష్. బాగా చేసినావు. చేసిన నిట్లు చేయవలయును. నీ కొక్కనాటికిని బహుమానము తక్కువచేయను. లే పుల్లా" అనెను. ఆ పెట్టె అన్నిటివలెను గాక సంచివలె రెండు పొరలు గలిగి, ఒకవైపున ద్వారము కూడ కలిగియుండెను. కాని రొట్టెను అరచేత బెట్టుకొన్న ద్వారము మూయబడి, చూపరుల కది, రెండుపొరలరొట్టె యని గాని, దాని కొక ద్వారమున్నదని గాని, ఇంచుకేనియు సందేహము పుట్టదు. కనుకనే పురుషుడంతగా పుల్లయ్యను శ్లాఘించెను. అతడతనిఁగని పుల్లా నీవలన నింకొకపని కావలసియున్నది. దానికికూడ నీవు బహుమానమును పొందగలవు. ఇక్కడనే ఉండు. ఇప్పుడే వచ్చెదనని లోనికిజని తోడనే వచ్చి ఏదీ దీనికన్న చిన్నగంప నొకదానిని దీసికొనిరా అనెను. పుల్లఁడొకగంపనుఁదెచ్చెను. పురుషుఁడింతవరకుఁ జేత పట్టుకొనియుండిన, ఆసంచిరొట్టెను అందుఁబెట్టుము కలెక్టరుగారి కీరొట్టెలను, నీవును మల్లడును అందఁజేయవలయును. ఇచ్చునప్పుడు మొదట ఆయనచేతి కీసంచి రొట్టెను ఇవ్వవలయును. దీనిని నీవే ఎత్తి ఇవ్వవలయును. భద్రము మఱచిపోవద్దు. ఇచ్చునప్పుడు శివు పంపినాఁడని నా పేరుఁజెప్పి ఇచ్చివచ్చాలు నని అం దారొట్టెను పెట్టి తక్కినవాటి నన్నిటిని దానిపైగా పెట్టి ఆ పెద్దగంపనే దానికి మూతగానిడి మల్లడను వేఱొకనిఁబిలిచి, అతనికి తోడుగానొసర్చి పంపెను. కాని యాపుల్లడునువాని సహచరుఁడును పోఁబోవుతఱి, నొక పెద్దగుంపొకటివచ్చి వారి నాపురుషునితో కూడ ముట్టడించెను. అందొక డాపురుషునికి సలామొనర్చి, ఏమండీ ఏమిటివి? ఎక్కడికీ బరువులు? అని యడిగెను. దానికి పురుషుఁడు బదులుసలామొనర్చి రండు. దయచేయుఁడు. మీకు తెలియనిదేమున్నది? కలెక్టరుగారికి ప్రసాదపురస్సరముగా గొంత కానుకనుపంపుచున్నాఁడను. అట్లుండినను కాని మన ఉద్దేశ్య మెట్లు నెఱవేఱును?

* ఈ గుర్తు గలది లంబ, మలకనగిరి తాలూకాలో చదువుకొనని మోటువారు ఉపయోగించుభాష యని గ్రహింపవలయును (గ్రామ్యము)

"ఆ కనుబొమలు పైకి మీటి చిఱునవ్వు నవ్వెను. తత్క్షణమే యావచ్చిన మనుజుఁడు "మేఘనాథా! మేఘనాథా!" యని పిలువ గుంపునుండి యొకపడుచువాడుచేత విల్లంబులు ధరించి, సాక్షాత్కిరీటికైన యగుచు, సమున్నతపుష్ట్యాదులం గలిగి, దానికిం దగిన సౌందర్యమును, విశాలమగు నొసలును, కనుబొమలును, నేత్రములును, తుదలం జిగురు రాయంబడి, గట్టిగా ఒకదాని కొకటి పెనవేయంబడి, బల్లితోఁకలవలె గనుపించు సూదిమీసములును, సమున్నతవిశాలవక్షస్థలమును, దీర్ఘబాహువులును, గలిగి, రిపులకరంభీకరుండుగాఁ గనంబడుచుండెను. అతఁడు "చిత్తమిదే వచ్చినాఁడ. నేమిసెలవు?" అనెను. నీవీ గుంపునంతను వేగమే అద్దరికిలుసుకుఁ గొనిపొమ్ము. నేనిదేవచ్చెద. నేను వచ్చిన పిదపనే జరుగవలసినకార్యము లారంభమగును. నిశ్శబ్దముగా నుండవలయును. జాగ్రత్త. గుంపునకు ముందుగా నిద్దరేసి చొప్పున పది పండ్రెండు జందిని పంప మఱవకుము. గుంపు యొక్క భారమంతయు నీయందే. చూడ చిన్నవాఁడవు ఇంతభార మెట్లు వహింపఁగలవో?" అనియా మనుజుఁడుచెప్ప, మేఘనాథుఁడు "అయ్యా! మీరు నన్నెఱుగరే? నే నేటికి నన్నుఁ జెప్పుకొనవలయును? మునుముందు మీకే తెలియఁగలదు. సెలవు తీసికొనియెద" నని యా కార్ముకబాణహస్తుఁడు, సపరివారుఁడై వారిరువురకును సలామొనర్చి తరలిపోయెను. అతఁడు పోయినపిదప వచ్చినవారు పురుషునిఁ జూచి, మరి మీ రీపుల్లమల్లయ్యల నేల నిలుపుకొనుచున్నారు? వీరినిఁ బంపివేయుఁడు. మీతోఁ గొంత మాటలాడవలసిన పనియున్నది" అన పురుషుఁడు వల్లెయని, "ఏమి! పుల్లా! తెలిసినదా? యడుగున పెట్టిన పెద్ద అరిసెనే, ఆయనచేతికి మొదట నియ్యవలెను సుమా" యన, నా 'వల్లే' యని సలామొనర్చి వెడలిపోయిరి. వచ్చినవాఁ డాపెద్ద అరిసెనుగూర్చి, నిని ఇంచుక అనుమానమునొంది, దానిఁగూర్చి విపులముగాఁ దెలిసికొనఁగోరి, "ఏమిటి? ఆ పెద్ద రొట్టెలోఁ గల విశేషము లేమి" అని యడిగెను. పురుషుఁడు నవ్వుచు, అతనిపై ప్రత్యేకదృష్టుల నిలిపి, "ఏమి? మఱచితిరా? మిత్రమా? నేనెవఁడను? యుద్ధమున నరుఁ డెట్టివాఁడైనను సరే వాఁడీతనిమాయలకు లోబడవలసినదే. కానియెడల ఈ కంఠమా కంఠార్థ మేల యొప్పుకొనును? చూచెదరు. కాని, కడపటికార్య మెట్లగునో? ఈ హస్త మెప్పుడు నజేయుమేయని మీకును తెలియునుగదా? సామదండోపాయ భేదములని నాలుగు తెఱఁగులు శత్రువుల రణమునఁ దెగటార్చుటకునని యెఱుఁగవలయును... యథావిధిగా మనము డీయని ఎదురుకొనఁజాలినవారము గాము. కావుననే పగతురను తంత్రముచేతనే నఱుమాడవలయును. చూడుఁడు. శరీరబలముకన్న, బుద్ధిబలము గొప్పదికాదే? కుంజర మెంత బలముగలది యైనను, మావటీఁడు నకది యణఁగి లోఁబడుటలేదే? ఆ దినము నేను "ముందు వెనుకల నాలోచించి మఱియే కార్యమునైనను జేయవలయు నన్నమాటను, అంబలురెడ్డి నాపైఁ గినుకవహించి, మీసముపైఁ జేయివేసెను. కాని ఇదెట్టిమాటయో యని యోచిం

చనుచుండు వాఁడు. నాచాకచక్యము - నా వాక్చమత్కృతి - నా నిరుపమానబుద్ధికుశలత - సమయోచిత మగు నాశౌర్యపరాక్రమాదు లేటికి నన్ను నేఁ జెప్పుకొనుట? తన్నుఁ దా బొగడుకొనఁగూడదు. నాకుఁ దెలియును. అతఁడేమో నేనామాట నన్నంతమాత్రమున, నే నావైరిపక్షము వహించితినని యూహించెను. అట్లనుమానపడఁదగునా? నే నెవఁడను? నేను మీ భూమినిఁగాదే బ్రతుకు చున్నాఁడను? మీ సాయమునఁగాదే ఈ నాస్థితి ఇంతగా హెచ్చింపఁబడుట? నేను కృతఘ్నుఁడనో? కృతజ్ఞత నాలో ఇంచుకైనను లేదో? నే నెవరికొఱకై పోట్లాడుచున్నాఁడను? మన యీ జన్మభూమికొఱకు కాదా? గవర్నమెంటువారును తదితరులును చేయు క్రూరకృత్యములు మీకువలె నాకును ఎక్కుసము క లేదో? నేస్తమా! ఆ పెద్దగొట్టెయందు విషము పెట్టించితిని. ఐరోపీయులకు ఓయ్యపృథక్త్వములఁ గూర్చి ఎక్కువగా తెలియదు. అదియుఁగాక నేను క్రైస్తవుఁడనని, మా పాదిరిదొరచే ఆయన కెవలకే వినియున్నాఁడు. మీఁద మిసమిసలోన లసలస యనున ట్లుండు ఈజాతివారిఁ బరికించిన నా కధికకోపము. వారు జోల పాడినట్లే పిఱ్ఱగిల్లుచుందురు. కనుక నే యట్లు నమ్మించి నాలుకఁ గోయువారి నరికించియే కొందఱఁ గొట్టించియును. వారెప్పుడును క్రైస్తవు లించుక పాపభీతి గలవా రనియే ఎంచుకొనుచుందురు. మా విషయమై వా రెట్టి యనుమానమునుఁ బొందరు. మిత్రమా! ఇది మంచి యుపాయము కాదా? కలెక్టరు చనిపోయినయెడల కోఱ లుడిగినపాములవలె నున్న యీ సిబ్బందిని మన మేయాటంకమును లేక పడఁగొట్టవచ్చును. మఱల ఎవ్వరైనను, వారి తరపున వచ్చినయెడల, నీ యాయుధములు మనపాలై యుండును గావున మన కేమియు భయము లేదు. తెల్లవారి కున్న బుద్ధిసూక్ష్మత మన నల్లవారికి లేదుకదా? శంభూ! మఱొక సంగతి నిన్ను నడుగవలసియున్నది. ఏమందు వేని రెండు దినములక్రిందట మన వేగులవారిలో ఎవరినో కొంతమందిని సర్కారువారు పట్టుకొన్నారఁట. నిజమా? పట్టుబడినవారిగతి కడకేమైనని? నా కాసమాచారము వినఁబడినది మొదలు గుండెలో రాయి పడిన ట్లున్నయది ఎలయన వేగులవారే పట్టుపడిన వారిమూలమున ఇంక ననేకసమాచారములు లోగుట్లు తెలిసికొందురు." అని విచారగ్రస్తుఁడై ఒక్క నిట్టూర్పు విడిచి హామ క్రిందికి వంచుకొనెను. చదువరులారా! మూడవ ప్రకరణమునఁ జెప్పఁబడిన ఆ కార్యాలోచన సభయం దితఁడే "ముందువెనుకల నాలోచింపక మన మేకార్యమునుఁ జేయరాదని హెచ్చరించిన పెద్దమనుష్యుఁడు అతఁ డింతవరకుఁ జెప్పుచుండిన కథనంతను, రెప్పవాల్పక, నోరుతప్పువఁ దెఱచి, ఆలకించుచున్న శంభురెడ్డి "హా! మంచిపని చేసితివి. ఇట్టి కార్యములందు నిన్ను మించినజ్ఞాని లేఁడు లేఁడని ముమ్మాటికిని జెప్పఁగలను. బోదులరారు ముతాదారు కేమి తెలియును? అతఁడు బుద్ధిహీనుఁడు. అతనికడ కోపము తక్క వేఱేమియు లేదు. మఱొక్కటికి వివేచనావివేచనము లెక్కడివి? ఇక నెందులకు? నే నిప్పుడు నతనికడకుఁ బోయి, అతని గద్దించి, ఈసంగతు లన్నియుఁ బూసగ్రుచ్చినట్లు చెప్పెదను. అతఁడు నీ వేమో కొంతకాలముకను, పంపఁబోవుచున్నావని విని, ఆసంగతి ఏమో పరీక్షించి అందుకు మాత్రమైనను నాతఁడు వైరిపక్షము వహించినట్లు శంక వొడమెనేని, సంశయింపక వెంటనే రెండు తుండెములు గావించి, రమ్మని నన్ను మీవద్దకుఁ బుత్తెంచెను. కాని మీ రింతటి మహనీయు లని నాకింతవఱకును దెలియ నేలేదు సుమా; సరే నేను పోయివచ్చెదను. మీ రడిగినట్లు పంపఁబడిన వేగులవారు పదిమంది అనియు, అం దేడ్గురు పట్టువడినట్లును, ఇద్ద ఱాదారిలోనే పోలీసువారిచేతన్నులకే చంపఁబడినట్లును, ఒకఁడో యిద్దఱో తప్పించుకొన్నట్లును, మిగిలినవారు వారియొద్దనే ఉన్నట్లును, గాలివార్తగ వినుచున్నాము."

"అనిపలా మొనర్చి ఆ వచ్చినమనుజుఁడు వెడలిపోయెను.

ఎనిమిదవ ప్రకరణము

నిశీథము

ఉ. చక్కఁ దలంపఁగా విధివశంబున నల్పునిచేత నైనఁ దాఁ
జిక్కి యవస్థలం బొరలు జెప్పఁగ రాని మహాబలాఢ్యుఁడున్
మిక్కిలి సత్వసంపదల మీఱిన గంధగజంబు మావటీఁ
డెక్కి యదల్చి కొట్టి కుదియించిన నుండదె యోర్చి భాస్కరా!

—భాస్కరశతకము.

"**అ**తఁడు నీ కేమి కావలెను.?"

"నా కతఁ డేమి కాఁడు. నాస్నేహితుఁడు."

"అతని పేరేమి? నీకు తెలియునా?"

"తెలియును. దేవసింగ్."

"ఆఁ అట్లయిన, నీవు చెప్పుచున్నవాఁ డతఁడు కాఁడు."

"ఎట్లు కాఁడు."

"అతని పేరు. ప్రసన్నసింహుఁడు. అతఁ డట్లు చెప్పుకొనెను."

"ఆర్యా! పెద్దలు మీరు. మీకు తెలియనివి కలవే? ఈ కాలమున నెక్కడఁ జూచినను వేషధారులు వేనవేలుగాఁ గనంబడుచున్నారు. పేరులను బట్టి కుల మెట్లు తెలిసికొనఁగలము!"

"అతఁ డెన్నేండ్లవయస్సువాఁడు?"

"ఇరువదిరెండుండును."

"అతఁ డెట్టివాఁడు?"

"నూనూగు మీసములును, అతని చక్కని కనుబొమలును ఒడ్డుపొడవును, సరియైన బలమునుఁ గలిగి యుండిన, అతఁడు బహుసౌందర్యతేజోనిధి యట్టివాఁడు"

"సరే నీవు చెప్పినది వాస్తవమే. కాని యతఁడెవరో, ఎక్కడివాఁడో నాకేమియుఁ దెలియదు. తీర్థయాత్రార్థము వచ్చినవారిలో నేనొకఁడనని మాత్రము నాఁడుగా, చెప్పెను. ఇంతేయ నాకుఁ దెలిసినది. కాని నీ పేరేమి?" అని యాపేడిమూతి పూజారి యడిగిన యాప్రశ్నకా కాషాయాంబరధరుఁడగు జడదారి, "బ్రహ్మానందు"డని మాఱుత్తర మిచ్చి యోచనాసాగరమున దిగెను. పూజారియు మౌనియై ఏమో ఆలోచించుచుండెను. అతని యాలోచన కంతు లేనట్లున్నది. లేనియెడల అతని కన్నీళ్ల నిమేషమాత్రమున నుదుటిపై స్వేద ముదయించును? బ్రహ్మానందస్వామి, "ఏమి టాలోచించుచున్నా" రని యడిగెను. అతఁడు...... "ఏమియు లే"దని మఱల మౌనియయ్యెను. స్వామి యాతనిఁ దిలకించి, "నేను తమ పేరేమో తెలిసికొనవచ్చునా?" యని యడుగ, నాయర్చకుఁడు, "నన్ను త్రిపురాంతకుఁ డందురు" అని జవాబిచ్చెను. బ్రహ్మానందస్వామి సెలవుఁ దీసికొని ఎటకో వెడలిపోయెను. బ్రహ్మానందస్వామి వెడలిపోయిన కొంచెము సేపటికే దేవాలయ మున్న దిక్కునుండి మఱొకవ్యక్తి నిలువెల్ల నల్లనిగుడ్డఁ గప్పుకొని, ముందుకు రానారంభించెను. అది యట్లె దక్షిణదిక్కుననున్న కొండయడుగునకుఁ బోయిచేరెను. అది నిశీథసమయ మైనందున నెవరును ఈ వ్యక్తినిఁ జూడ జాలరైరి. అది క్రమక్రమముగా నొకగుహాదగ్గరకుఁ బోయి, తత్సమీపమున గుబురుగాఁ బెరిగియున్న ఒకచెట్టెక్కి నిశ్శబ్దముగా, నేమియో విన నుద్యమించెను. మఱికొంత సేపటికి మఱొకవ్యక్తి, వేఱొక మూల నుండి బయలుదేరి ఈవ్యక్తియున్న దిక్కును గూర్చియే రా నారంభించెను. అదియు నీ చెట్టుక్రిందికే వచ్చి, అటునిటుఁజూచి తాను నధిరోహించెను. తద్గుహానుండి యిట్లు మాటలు వినవచ్చుచుండెను.

మొదటిస్వరము......"చివఱ కా రొట్టెలు కలెక్టరువద్దకుఁ బోయినవా?"

రెండవస్వరము...... "పోయినవి."

మొ...... "తర్వాత?"

రెం......"ఆతరువాత, బాలేసా పుల్లని కట్లాజ్ఞాపించి యుండెనేమో. వాఁ డందుండు ఒక పెద్ద రొట్టెను ఎత్తి కలెక్టరుచేతఁ బెట్టెను. ఆయన యది పుచ్చుకొని విరువ నందొక కాగితము మడువఁబడి యుండెను. కలెక్టరుదాని నత్యాతురతతో విప్పి, సమీపమున నున్న లేఖకుని కిచ్చి, చదువుఁడన నతఁ డిట్లు చదివెను. "మహారాజ రాజమాన్య రాజపూజితు లగు, శ్రీకలెక్టరు వారి దివ్యసముఖమునకు-వందనపూర్వకముగా ఈ తమ సేవకుఁడు వ్రాసికొనున దేమనగా, ఈ దేశద్రోహులఁ గూర్చి యిదివఱకే మీకుఁ దెలిపియుంటిఁ గదా? ఇప్పుడు వీరిలో వీరు కుమ్మక్కైనారు. ఒక్కొక్కపెద్దగుంపున కొక్కొక్క ముఠాదారు ప్రధానుడుగా నుండి, అందఱు నొక్కచోఁ జేరిరి. వీరందఱకు పైన మువ్వురు నాయకులు ఏర్పడిరి. ఈ మువ్వురిలోఁ బెద్ద ఒక్కఁడు. అతఁడే యీపక్షమున కంతటికిని రాజు అని చెప్పవచ్చును. అతనిపేరు చంద్రారెడ్డి. అతని ఆధిపత్యము క్రింద నీ గుంపు లన్నియుఁ జేరి మూఁడే గుంపులుగా నేర్పడి, ఒకగుంపునకు చంద్రారెడ్డి తానే మొనగాడుగ నుండి, తక్కిన రెండు గుంపులను, శంభు అంబులు, రెడ్లకు, చెరియొకటి పంచిపెట్టి, అంబులురెడ్డిని కంప చోడవరపు ప్రాంతములకుఁ బోనేమించి, తానేకచక్రముగాఁ జుట్టుకొని రావలయునని, అనంతపురమునకు నేనింతకుమునుపు మీకు తెలియఁజేసి యుండినట్లు, చనెను. శంభు వీ రివురికిని సహాయమిచ్చువాఁడుగా నెల్లరకు మధ్యగా వచ్చుచున్నాఁడు. ఈ మూర్తిత్రయము తిరుగా కలిసికొనిరేని ఇక వారి న[illegible] శీఘ్రముగ జయించుట కష్టసాధ్యము. కావున మీ రీగ్రామమునకే నాయొద్దకు వత్తురేని, మీకు వారిని పట్టి యిత్తును. గ్రహింపఁగలరు.

విధేయుఁడు,

"పూ. బా లే సు."

మొ... "హా...హా...హా......బాలేస్...ఎంతపనిఁ గావించితివిరా? హా... ఔరా...కానీ! ఇఁకఁగదా నిన్నుఁ జూచుకొనుట! ఇఁక నేను వదలుదునా? నమ్మించి గొంతుక కోసినద్రోహివి నీవు. మేము మొదట మమ్ముఁ గుఱించి ఎవరు పైవారికి తెలుపఁబడిరో యను సంశయముపడు సమయమున, ఆరంభమున నీపేరే జ్ఞప్తికి వచ్చెను. కాని మాసంశయ నివృత్త్యర్థము, తొలుదొల్త నీవే ఎఱుఁగనట్లు, జాగ్రత, ఎవరో మనలను గూర్చి తెలిపిన ట్లున్నయది" యని శ్రీరంగనీతులఁ జెప్పితివి. అట్లు ఇట్లని బొంకి నమ్మించితివి.... ఔరా...వంచకా! హా...హా...బాలా! బాలా! నిన్నిక నెన్నఁటికైనను నమ్మవచ్చునా? నమ్మెదమా? రొట్టెలో నిమిడితినని బొంకి ఉత్తరము నంపించితివా? కార్యాభ్యంతరము చేయునిమిత్తము, అంబులురెడ్డితో దెబ్బలాడిన పెద్దమనుష్యుడవు నీవే గాదా? అప్పుడే నీ

విట్టివాఁడవని తెలిసియున్నచో, నిన్నటనే బలిపెట్టకపోదునా? ఆహా...ఏమిది? చేటుగాలము. చెట్టు చెడిపోవుకాలమునకు కుక్కమూతిపిందెలు పుట్టునందురు. దీనిసే...వినాశకాలే విపరీతబుద్ధి యందురు. పో...నీగతి అంతే. నీప్రాణము నాచేతిలోఁ బోవలసియుండియే, నీకిట్టి వంకరబుద్ధులు తలకెక్కినవి......ఇంతమందిలో నెవనికేనియు నిసుమంతేనియు బుద్ధియుండఁగూడదా?...ఆహా! బాలేస్ ఎంతపని చేసితివిరా? క్రైస్తవులను నమ్మరాదు. వారెట్టిదుర్మార్గులైనను, రాజభక్తిని మాత్రము విడువరని," ఆ నాఁడేమా బాపయ చెను. అప్పుడే నాబుద్ధి మందగించినది... ఇక నీవు చిక్కవా? ఇప్పటికి తప్పించుకొని పెద్దవైతి ననుకొనుచున్నావా? ఎగిరిపోవుటకు నీకు రెక్కలు లేవుఁగదా?...ఛీ...పైకి శూరత్వముఁ జూపుదువేకాని మందునకైనను నీలో శూరత్వము కానఁబడదు. ఇక మమ్మును బట్టి యిచ్చుటచే వచ్చులాభము ననుభవింతువు. లే తొందరపడకుము. తొందరపడను... వీని నెట్లు చంపఁగుదు? వెంటనే చంపిన ఉత్తమము. ఇంకను వీని నెన్నినిమేషము లుంచిన నన్నినిమేషములు ప్రక్కన పాము నుంచుకొన్నట్లే. కావున వీని నిప్పుడే యమపురి కంపు నుపాయంబరసెద. కడపటు వీనియత్నము లే మగునో చూచెద. వానియింటిఁ బెంటగాఁ జేయవలయు. అప్పుడు గాని నాయాకోపాగ్ని ఆఱదు. ఇప్పుడే ఈక్షణమే, అచ్చటికి మనుష్యులను బంపి మట్టుపెట్టించెద.

రెం—"చిన్నాయనా! ఇప్పుడు చేయవలసినకార్య మేమో యోచించితిరా?"

మొ—"భీమా! పట్టువడినవారిలో మీరిద్దరేనా? ఇంక నెవరైనఁ దప్పించుకొనిరా?"

భీమ—"మేమిద్దఱమే"

మొ—"మీ కీసంగతు లన్నియు నెట్లు తెలియును?"

భీమ—"ఆ పట్టుపడిన దావిగా మేమిద్దఱ మా దొరగారికి బహు నమ్మకము పుట్టించి- వారు తిరుగవలసినమార్గములఁ జూపుచు- ఈ విషయమున, ఉన్నవి కొన్ని లేనివి కొన్ని వారికిఁ గల్పించి చెప్పుచు, చిన్నచిన్నసాయములఁగూడ, అడపా దడపా చేయుచుండుటచే వారు మమ్మును పూర్తిగా నమ్మిరి. రొట్టెలు తెచ్చినదినమున మేము కలెక్టరు యొద్దనే ఉంటిమి. రొట్టెలోని కాగితమును, లేఖకుడు గట్టిగా చదివెను."

మొ—"తరువాత మీరెట్లు పారిపోయి వచ్చితిరి? సందెట్లు కలిగెను?"

భీమ—"అప్పుడే ఆసంతోషపుగందరగోళసమయమున దొర మాసంగతిని మఱచిపోయెను. లేఖకునితో మాటలాడుచు లోనికి వెళ్లి భోజనమునకుఁ గూర్చుండెను. అట నెవ్వరును లేనందున, మేము సన్నసన్నగా జాఱి బయటపడితిమి."

చంద్రారెడ్డి—అసలు మీరు వారి కెట్లు చిక్కితిరి?"

భీమ—"ఆ దినము మేఘనాధుఁడు చెప్పి పంపిన వర్తమానము, మీతోఁ జెప్పి తిరిగి వచ్చునప్పుడు దారిలోఁ జిక్కితిమి."

చంద్రా—"వారు మిమ్మును దయగాఁ జూచిరా?"

భీమ—"పోలీసువా రారంభమున మమ్మును బట్టుకొన్నప్పుడు మాత్రము, యమబాధలు పెట్టిరన్న నదెంతమాత్రము నతిశయోక్తి కానేరదు. అబ్బ! ఒకదెబ్బా? ఒక గ్రుద్దా? ఒకచావు చంపివేసిరి. బలే గ్రుద్దులు. అయిసాతన్నులు అమ్మ! ఆ తుపాకి మడిమెలపోట్లను దలంచుకొన్న నిప్పటికిని, మాగుండె లవిసిపోవుచున్నవి. ఆ సంభమున ఒళ్లంతయుఁ జితుకఁ బొడిచిరి. అటుతర్వాత కీళ్లు కీళ్లు, విఱుగఁగొట్టిరి. పిడుగుపాటు వంటి గ్రుద్దులు, చెంపదెబ్బలు జెల్లకాయలు మొటికలు- అన్నిటికి పైన, తిట్లు చెడ్డచెడ్డ బూతు మాటలు- అయితే ఆ దొరచేతిలోఁ బడినపిమ్మట, ఆహా! వారు చూపినదయ వర్ణింపనలవికాదు. కన్న తలిదండ్రులయిన సంతతిప్రేమనుజూపి యెఱుఁగరు. బహుదయగా మాటాడిరి. సౌఖ్యముగా తిండిపెట్టిరి. నిజముగా నేను చెప్పెదను. దొరలిట్టివారు కావుననే- ఇంతటి ధర్మప్రభువులు కావుననే- వారి నెట్టివారును జయింపలేరు. వారి ధర్మమే వారిని గాపాడుచున్నది. వేయేల? అభిమానముచేత మేము తిరిగివచ్చితిమి. కాని మాకు వచ్చుట కిష్టమే లేదు."

చంద్రా—"సరే భీమా! ఆలస్య మగుచున్నది, నీవును వీఁడును తత్క్షణమె బయలుదేఱి, మేఘనాధునికిఁ జెప్పి, ఆగుంపునుండి ఇకఁ గొందఱి నడిగి తీసికొని, వెంటనే పుల్లంగికరిగి, బాలేసింటిని ముట్టడింపుఁడు. చెప్పున దేమి? మీకు తెలియదా? వానిని, వాని కుటుంబీకుల నందఱినిఁ జంపివేయుఁడు. ఒక్కని నైనను మిగులనియ్యకుఁడు. ఈ పనిని శీఘ్రముగాఁ గానిచ్చి, వెంటనే బయలుదేఱి వచ్చి నాకుఁ జెప్పుఁడని" త్వరపెట్టి, భీముని వాని సహచరునిఁ బంపి తానందే దిగఁబడెను. భీముఁడును, వాని సహచరుఁడును వెలుపలికి వచ్చిరి. కటికచీఁకటి. ఎదుట నున్నదానినిఁ గుర్తించుట కష్టతరముగా నుండెను. పైనున్న నక్షత్రముల వెలుఁగు నైనను, గనఁబడనీక, చెట్ల ఆకులు మఱుఁగుపఱచునందున, ఏమియుఁ దెలియకపోయెను. ఇంతసేపు చెట్టుమీద నున్నవ్యక్తి- వీరికిఁ దెలియకుండ- వృక్షావతీర్ణుఁడై, కప్పుకొనియున్న నల్లగుడ్డను దీసివేసి, మూటగాఁజేసి, పట్టుకొని, ఆ మరియొక వ్యక్తికిఁ దెలియునో తెలియదో కాని బహునిశ్శబ్దముగాఁ గొంచెమూపులకు నడిచి, తుపాకి నెత్తి పట్టుకొని ఇంచుకతడవాలోచించి, మఱల నేలకొఱగి, ఆ తుపాకిని వీఁపునఁ బెట్టుకొన్ని, మొలను వ్రేలాడుచున్న పొడుగాటి పట్టాకత్తిని ఒఱనుండి తీసి, జళిపించి, చూచి, అడుగులశబ్దము కానియ్యక, దారినిఁ బోవుచున్న ఆ బాటసారులవంక కరిగి, వాని

నిం దరించి, యందు వెనుక నడచువానిం దళతళ మెఱయు నా కత్తితో, జక్కన నొకే దెబ్బకుం, దలలేనివానింగాం జేసెను. తల ముందునడచువాని కావల రెండు బారల దూరమున నెదురుగాం బడెను. కత్తి సుయ్యిమను శబ్దము మాత్రము అతం డెఱింగెను. కాని యిది యంతయు నాతం డంతశీఘ్రమునం దెలిసికొనండయ్యె. వెనుకకు తిరిగి చూచెను. మూర్ధహీనమగు మొండె మాతనిపైం బడెను. తోడనే అతం డులికిపడి, భీమన్నా! అని యఱచెను...ఎక్కడి భీమన్న? ఆ నిమిషముననే ఆతనితలయుం గ్రింద పడెను. వ్యక్తి ఇంచుకసేపటి కాగి, తా జేసిన యా తెగువకార్యమునకై, లోలోన నాశ్చర్యపడుచు కత్తిని పెట్టెలో నిడి, నల్లగుడ్డను ముసుగు వేసికొనక, ముందు ఇప్పుడు చేయవలసిన కార్యమేమూ? యని, కొంచెమాలోచించి, వేఱొకచెట్టుకడకుం బోయి, జేబునుండి యొక తెల్ల కాగితపు ముక్కను దీసి, పెన్సిలుతో నేమో వ్రాసి ఆరంభమున తా నధిరోహించిన ఆ మొదటి వృక్షమునొద్దకుం జనుదెంచి, తలనెత్తి పైకిం బరీక్షించి, మీంద నున్న వానిని రమ్మని చేసైగం జేసెను. వాండు దిగెను. ఇతం డా కాగితమును వానిచేతికిచ్చి, చెవి నేమో చెప్పెను. వాం డదిపుచ్చుకొని కొంతదూరము పోవుసరికి, వెనుక నెవండో నడిచినట్లు కాలిచప్పుడు విని కొంచెమాగి, అంతటం బరికించెను. కాని యెవ్వరును గనిపింపలేదు. దూతకు సందేహము వొడమి, తన్నుం బంపుచున్న వానిని బిలువనెంచెను. కాని యట్టి యా నిశీథసమయమున నేకాకిగానుండి, గొంతెత్తి యఱచుట కేవల మనుచితమని యెంచి, పిలువలేదు. దూత ధైర్యమవలంబించెను. ఒఱనుండి కత్తిని దూసి, జళిపించి, భద్రముగా నడువసాగెను. కాని యెడమచేతనున్న తన యజమానుని ఉత్తరమును, దట్టిని భద్రపఱుచుకొనవలయునను సంగతిని, యాపతి[illegible] భీరుండు మరచిపోయెను. అది యట్లే అతని చేతివ్రేళ్లచే నిఱికింపంబడి యుండెను. పాప మతండేమిచేయంగలండు? ఇప్పుడా కాగితము నెవరో సరుక్కున లాగిరి. దూత రిక్తహస్తుండై భయాశ్చర్యములు మనమునం బెనంగొనం నటునిటు దిక్కులు పరికించెను. కాని ఎవరైనను, సమీపమున నున్నట్లయినను, దోచలేదు. దిగులుపడి యతం డట్లే నిలువంబడిపోయెను. అతం డా కాగితమును దాని నియ్యవలసిన వారి కియ్యనిచో, దానం గలుగుశిక్ష యెట్టిదో అతనికి బాగుగ తెలియును. దీనినంత నతండు తలపోసెను. భయ మధికమయ్యెను. చిఱుచెమటలు పోసెను. వెండ్రుకలు నిక్కంబొడుచుకొనెను. మృత్యువాసన్నమయినట్లయి, నిలువున నీరై యట్లే నిలంబడిపోయెను. అతం డప్పుడే తప్పించుకొను మార్గమును వెదుకసమకట్టెను. అయిన నెంతో సేపు కాకమునుపే, ఆ యదృష్టవంతునకు, అతండు తప్పించుకొను మార్గము తనకు తానే యెదురయ్యెను. వెనుక నెవ్వరో అతని బుజముపైం జేయివైచినట్లు కాంగా నతండు వెనుకకుం దిరిగి, యాకరమునుం బట్టుకొని "నీవెవరవు?" వని యడిగెను. అవచ్చినవాండు "నేనెవ్వరైననేమి? నేను శూర సింహుని స్నేహితుండను. నీగట్టితనమును గనుంగొని రమ్మని, నన్ను నీయొద్దకుం బుత్తెం

చెను. ఇంతయేనా నీగట్టితనము? ఈ నీయజాగ్రత్త నాతండు విన్న నతండేమనును;" తత్క్షణమే అతం డాసంతోషమును బట్టలేక, మఱియేమాటయైనను నడుగక అతని పాదములపైం బడియెను. శూరసింహుని కీసంగతిం దెలుపవల దని పాప మాతని వేండికొలు. అతం డట్లు తన్ను దేవురించుటం జూచి జాలిగొని లేవందీసి, "నే నట్లు చెప్పి యొకరి బ్రదుకును జెఱుచువాండను గాను. ఇదిగో అతనికాగితము తీసికొని పోయి దాని నియ్యవలసినవారి కిమ్ము..... దూత వందన మొనర్చి వెళ్లిపోయెను.

తొమ్మిదవ ప్రకరణము

"శాంతం భూషణం"

క. శోకము సుఖముం జెఱుచును
శోకము తేజంబు నడంచు శోకము బుద్ధిం
బోకార్చుం గాన ధాలిమిం
గైకొని శోకంబు విడువంగా వలయు నృపా

— హేమాంగివిలాసము.

ఆహా! దైవ మెంత దీనదయాపరుండు? కానియెడల మమ్మ నింత సురక్షితముగాం గాపాడునా? అయినను అదృష్ట దురదృష్టములు రెండును సమానముగా నరుల నంటుచుండును. భగవద్విధి యట్టిది. ఒక విధముగాం జూచినయెడల, ఆయన మా యెడల కేవలము నిర్దయుండై యున్నాండు. మఱి, మే మెంతకాల మింక నిట్లుండవలయును? మేము విరతంతువులమో కామో. మాకే నిశ్చయములేదు. రెండింటిలో నేదియొక్క సంగతైనను దెలిసియున్నయెడల అది మా కెంతో శ్రేయస్కరము. అయినను అవి మా కన్నులకు మఱుగుచేయంబడి యున్నవి...అదియేగదా ఈశ్వరనిర్దయత్వము? అహో దైవమా! అహింసా పరమోధర్మః అను నీతిని నేర్పినవాండవు నీవే. అందుకు వ్యతిరేకముగా నడుచువాండవును నీవే. ఒక ప్రాణిని హింసించినయెడల దానిని భూతహింస యందురు నిర్హేతుకముగా. కావుననే పరమధార్మికు లెట్టిప్రాణినైనను నిర్హేతుకముగాం జంపుట

లేదు, చంపదు. అట్టివారైనను జంపినట్లు చూ[illegible] చూడ సహింపఁజాలనియట్టివారు. ఒకఁ డొక ప్రాణిని, జంపక, బ్రదికింపక, హింసించుచుంటం గాంచ, ఈయహింసకు లేమి చెప్పుదురో! వేరే చెప్పనలయునే? అట్టివాని నెట్టి హింసకుఁ డని చెప్పవచ్చును? ఓమాలదైవమా! నీవు నట్టి కిరాతకుఁడవే లేనిచో మాసంగతిని మా కేల తెలుపకుందువు. ఆదిన మా దేవాలయమునఁ బ్రత్యక్షమైన యామూర్తియే హృత్సీమను నెలకొనియున్నదే, ఇంకను దీని నెట్లు బోఁగొట్టనగును? నేను దానిని బోఁగొట్టఁగలనే? ప్రయత్నించినను అది పోవునో? అది పోకున్నను, నేనే పోఁగొట్టఁగలయును. కాక మఱెట్లు! నేను వితంతువునుగా నైనను, కన్యకఁగా నైనను అయ్యుంటినేని సరి. లేనియెడల నదెట్లు సాధ్య మగును?......హా దైవమా!...... మమ్ము నట్టి వెతలపా ల్సేసితివి? ఇట్లుచేయుట పాడియే? మేము నీయెడలఁ గావించిన యపరాధ మేమి?......హా......హా మోహనాంగా! ఎట్టివారి నైనను మోహాంబుధిని ముంపఁజాలు, ఆ నీసౌందర్యము, నాసౌందర్యమున కేటికి జత కాఁగూడదు? హా...... సుందరకా, నీ చల్లనిచూపు లాదినము, నాపైనే పడియెనో, లేక సుందరిపైననో? నాపైననే పడినవని నా యభిప్రాయము. అయిన నది నిశ్చయ మగు టెట్లు? సుందరి యొక్క ప్రస్తుతస్థితి నాలోచించినయెడల, బహుశః నతఁ డామెనే చూచిన ట్లున్నది. దానినిమాత్రము నిశ్చయించు టెట్లు? శ్యామలనే చూచెనో, సుందరినే చూచెనో ఎవ రెఱుఁగుదురు? ఆమెయే నిశ్చయించుకొని అట్లు మనస్సంకటముఁ బడుచుండినంతమాత్రమున, నతఁ డామెనే చూచె నని ఎట్లు చెప్పఁగలము?......అయ్యారే......ఆమోహంపు మొలక నాకే దొరకనేని,......హా......ఏమి నా అదృష్టము? ఉస్...... నే నెంత పిచ్చిదానను? అట్టియదృష్ట మీ దురదృష్టురాలికా చిక్కునది? పం డెవరి పాలఁ బడనున్నదో, ఎవ రెఱుఁగుదురు? ఎవ రెట్లు చెప్పఁగలరు? సర్వము సర్వేశ్వరాధీనము. నేను వెఱ్ఱిదానను. అతఁ డొకవేళ సుందరినే మోహించెనేమో? అదే నిజమైనయెడల స్నేహభావమున నే నీకోరికను, తృణీకరింపవలసివచ్చును. అది మాత్ర మెట్లు? తినుమని ముం దిడినప్పుడు త్రోసివేయువారు కూడ కలరా?......అయ్యో!...... అట్టివాని చేపట్టు భాగ్య మెట్టిభాగ్యవతికి దొరకునో!......ఇఁక......నే నేమి? నిజముగా పిచ్చిదాననే. కాదే గొంతెమ్మకోరికలు కోరుట? "అందనిపండ్లకై యఱ్ఱులఁ జాఁచుట పిచ్చివారిలక్షణమే గదా"?......అనుచు, నోట వ్రేలిడికొని, తోఁట నున్న యొక పూఁబోదరింటఁ గూరుచుండి, బాష్పపూరితలోచనయై, శ్యామల యొక్క నాఁటి ప్రాతఃకాలమున, నొంటరిగా వ్యాకుల మందుచుండెను. క్షేత్రమున బీజము పడినన్నాడే అది యంకురింప నారంభించును......మొలక ఉద్భూత మగును......పెరుఁగ నారంభించును......ఇంకను బెరుఁగును......ఏయాటంకమును గలుగనియెడల, నది యెంత

వఱకుఁ బెరుఁగవలయునో, అంతవఱకుఁ బెరిఁగియే తీరును......కడపట వృక్షమగును. పుష్పించు......పిందెలు......కాయలు......పండ్లుకూడ పండును. శ్యామలమనస్సు ఆదినము దేవాలయమునకుఁ బోయివచ్చినది మొదలు, ఇట్లే యున్నది. శ్యామలయు సుందరియే సుమండీ. సుందరియు సుందరియే. సుందరియే శ్యామల, శ్యామలయే సుందరి అని కూడ చెప్పవచ్చును. వారిరువురికి శరీరములే వేఱు కాని ప్రాణ మొక్కటియే. ఇరువురును విద్యావతులే. ఇరువురును సత్స్వభావలే. ఇరువురును యువతీమణులే. వీరిరువురికి భేద మేమియు లేదు......విద్యను గూర్చి మాచదువరులతో ముచ్చటింపవలసినపని యేమియు లేదు. అయినను ఒకటిరెండుమాట లీవిద్యఁగూర్చి ముచ్చటింపఁ దలంపు గొన్నాఁడను. విద్య అందఱకు నొకేగుణ మీయదు. పుస్తకములోని యక్షరము లన్నియు నొకేవిధమున నుండవు. దుర్జనుఁడు తనదుర్జనత్వము నభివృద్ధిపఱచుకొనుట కవిద్యయే సాధన మగుచున్నది. సజ్జనుఁడును తనసజ్జనత్వమును సాధనపఱచుకొనుట విద్యయే సాధన మగుచున్నది. అక్షరములు పలుదెఱంగు లగునట్లు దానఁ గలుగు గుణంబులును పలుదెఱంగులు. రూపగుణములయందు శ్యామలాసుందరులిరువురును సమానలే. సమానలే[illegible], విద్యాజ్ఞానములయందును సమానలే. అయినను ఇరువురును సురూపలే. అయినంత[illegible] చేత, నెట్లు చెప్పినమాత్రమున, నిరువురకు నొకేరూపమని చెప్ప వీలులేదు గదా? అట్లు పైఁ జెప్పబడిన సుందరీశ్యామల లిరువురును జ్ఞానులే. అయినను అజ్ఞానములం[illegible] వ్యత్యాస ముండకపోలేదు. తద్గుణములయందు నించుక భేదము కలదు. శ్యామల [illegible] జ్ఞాని. ఆమెజ్ఞాన మిట్టి దని చదువరులకుఁ దెలుప మా కెంతయో ఆశ కాని, అ[illegible]రిత్తకోరిక. ఒకనాఁ డొక వయోవృద్ధుఁడు, నేను నాపనిమీదఁ బోవుచుండుతఱి, [illegible] చేసైగఁ జేసి పిలువ, నే డాయఁజని, నన్నుఁ బిలుచుటకుఁ గతం బేమని య[illegible] అందుల కాముసక్కుఁ డిట్లనెను. "వత్సా! నే నీ సూదికి దార మెక్కింపఁ జాలక బ[illegible]చుచున్నాఁడను. కాని అయ్యది నాకు కానికార్య మగుచున్నయది. రంధ్రమో [illegible] సూక్ష్మము. కన్నులో కానరావు."......అతఁడు నాసాయముఁ బొందెను. [illegible]! అగును. ముసలిబిడుగులు సూదికి దార మెక్కింపవలయునన్న అదెట్లు పొసఁగును?...... పాఠకుఁ డిప్పటికి మాశ్యామలజ్ఞాన మెట్టిదో గ్రహించియే యుండును. దూరాలోచనఁ జేయుటలో శ్యామల మిన్న. ఏకార్యమునైనను తొందరపడి, అనాలోచితముగఁ జేయువారి శ్యామలకంటఁ బడిరేని, ఆమె వారికిఁ దగినట్లు బుద్ధిఁ జెప్పును. [illegible] మెంత బల్లిదమైనను, చిన్న అంకుశమునకు లోఁబడి పనిచేయును. పాపము శ్యామల సుందరగాత్రమునకు, ఆమెజ్ఞానమునకు లోఁబడి, నడచుకొనవలసిన గతి కలిగినది. శ్యామలా నీవు వయస్సునకుఁ జిన్నదానవైనను, బుద్ధికి మిన్నవే. నిన్ను రూప[illegible] స్త్రీ యనుచున్నారమే కాని, నీలక్షణాదులఁబట్టి నిన్నొకతుణకాలము పురుషు[illegible]

జేసి, చదువరులకుఁ జూపఁ దలంచుకొన్నందులకు, క్షమింతురుగాక. చెప్పుము. నీవాగ్విశదమ్మున, మేము విన్నచో, నిన్ను మేమేమని భావింపవలయును? నీసమయోచితాభినయాదులఁ గన్నచో నిన్ను మేమేమిగా భావింపవలయును? నీశరీరాత్మలను నీజ్ఞానమను పిడికిటఁ బట్టి యుంచిన నిన్ను యోగిని యని మాత్రమేల చెప్పఁగూడదు? చెప్పఁగూడదు చెప్పఁగూడదు. అగుచో నట్లన్నంతమాత్రమున చెప్పుటకెట్లు సాధ్యపడును? ఆమె లోకవిసర్జనియా? కుంతీదేవిరీతిని శ్యామలహరిచరణకమలధ్యానాసక్తకాని ఆమె వాయుభక్షిణి యగు తపోధ్యానపరాయణ కాదే? ఇతరు లెవ్వరేని యింతచిఱువయస్సుననుందురేని, వారియందు భగవద్ధ్యానాసక్తి యంతగా నుండదు. ఈకాలమున నట్లు గానము. అట్టిది కావుననే శ్యామల ఋషిజ్ఞాని యయ్యెను. భగవద్భక్తియే జ్ఞానమునకు మూలము గదా? శ్యామలను, పూర్వకాలపు సీత, సావిత్రి, కుంతి మున్నగు కాంతలలో నొకతెనుఁగా నొనర్చినయందుకు, చదువరులు సంతోషింతురుగాక. శ్యామలయును హర్షించుగాక! ఆదేవాలయమునఁ గనఁబడిన, ఆయపూర్వపురుషుని జూచి, సుందరిరీతి శ్యామలయు మోహాకులితచిత్త యయ్యెను దాని కెవరేమి చేయుదురు? మనోహరమగు వాసన గల మెత్తని లేఁబచ్చికను జూచిన, నే పసరము ఆసింపదు? కేవల మొక యప్సరసయే యెదుట వచ్చి నిలువఁబడిన నేయువకుఁ డూరకుండఁగలఁడు? చక్కఁగాఁ బండి, పసుపుపచ్చనిరంగుఁ గలిగి, ఘుమఘుమాయమానవాసనల వెదఁజల్లుపండును జూచిన నేవారికి నోరూరకుండును? అట్లే శ్యామలయు. శ్యామల ముదుసలియా? ఆయమ కిది పదునాలవవర్షము. శ్యామల గొప్ప మనస్సుగలదని ఇదివఱకే పాఠకు లెఱిఁగియున్నారు. సుందరిరీతి శ్యామలయు దీర్ఘమగు మనోవ్యాకులత్వముఁ గలది యగునేని, కథ యింకెట్లుగా నడిచియుండునో తెలియదు. కాని శ్యామల తన కట్టి వ్యాకులత ఎద్దియేని జనించినను దాని నడఁచియుంచుకొన శక్తిఁ గలది. నిదానమే ప్రధానమని గదా విందుము? కొందరు కష్టములు సంభవించినప్పుడు, దుర్భరమగు దుఃఖమును దెచ్చుకొని, తన్మూలమున నశింతురు. ఇట్లే సుఖములు సంభవించినచో, మితిమీఱిన సంతోషమును బొందుదురు. ఇవియే దుర్లక్షణములు. తల్లక్షణులే అవివేకు లనఁ బరఁగుచుందురు. మూఢు లనఁబడుదురు. వివేకి అట్టిదేదియుఁ బొందక, కష్టసుఖములను త్రాసులో తూఁచినయట్లు సమానముగాఁ బొందును. ప్రతిదానిని నిదానించును. తుదివఱకు నోపికఁ గలిగి యుండును. శ్యామలగుణ మిట్టిదే. సుందరి కాతనిపై నెంతటియాశగలదో, శ్యామలకు నంతేయాశ గలదు. అయినను సుందరికి నిదానమనున దంతగ లేదు. శ్యామల ఇట్లనుకొనెను: "భగవచ్చిత్త మెట్లున్నదో? అతఁ డెవరిపై నాశఁగొని యుండెనో! నిజము నిలుకడమీఁద తెలియఁగలదు......ఒకవేళ నతఁడామెపాలయే పడిన, ఇంక నీ నా తుచ్ఛపుమేనఁ బ్రాణము లుండునే?......భగవతీ, ఇదియే నాకడసారిస్వప్నము. వేయిజన్మములకైనను, నన్నాతనికే జతపఱుపుమా? నన్నా సౌందర్య

తేజోనిధికే దాసురాలినిగా నొనర్పుమా? అట్లు గావించితివేని నీకు వేయిముడుపులఁ గట్టెద, వేయినోములు నోఁచెద" అని బాల్యచాపల్యమున మఱచి గట్టిగా నఱచెను. ...

శ్యామలకు భయము కలిగెను. అటు నిటుఁ జూచెను......ఔరా ఏమిది? నేను వివాహితనే...! అట్లే యైనచో నానాథుఁడే ఒకవేళ ఈచాటునఁ బొంచియుండి నే నాడు మాటలను విని యుండిన నతఁడు నన్నెట్టిదానిఁగా భావించును! శ్యామలచిత్త మిప్పుడు పరిభ్రమణ మొందుచుండెను. అయినను అవసరము వచ్చెనేని లోకమును విసర్జించి పంచేంద్రియములను కూడ కట్టివేయఁగల సమర్థతయు నామెకడఁ గలదు. కాని ప్రస్తుతము పద్మపత్రమున నున్న జలబిందువురీతి చంచలమనస్క యగు ఈ శ్యామలమానస మెప్పుడెట్లుండునో చెప్పఁజాలుట కూడ వెఱ్ఱితనము. సుందరి యామెమనోనేత్రములకు గోచరించినప్పుడెల్ల ఆమెస్థితి ప్రవాహమున కెదురుగాఁ జనఁగోరునావ ఎట్లు మీఁదికిఁ బోలేక క్రిందికిఁ జనలేక జలములపై నల్లాడుచుండునో అట్లే ఈయబల డోలాందోళితచిత్తయై సందేహాంబుధి నున్నది......శ్యామల ప్రశాంతచిత్తయై కూరుచుండియున్నది. ఆమె చలించుటలేదు. తదేకవీక్షణయై దేనినో చూచుచున్నట్లున్నది. ముఖకళ లనేకరీతుల మాఱుచున్నవి. ఆమె క్రింద నేలపైఁ జతికిలఁబడియున్నది. ఇప్పుడొకప్రక్కకు నొరిగినది. ఎడమచేయి భూమి కానించి కుడితొడ ఎడమతొడపై వైచి దానిపైఁ దనకుడిచేతి నిడి నోటనున్న యొకగడ్డిపోచను చప్పరించుచు గాలికి ఊఁగులాడుచున్నట్లు తలను కొంచెముసేపటివఱకు నదేవిధముగా ముందుకు వెనుకకు నూఁపెను. ఆమె ఏమైన నిశ్చయించుకొని అట్లొనర్చెనా? ఏమి నిశ్చయించుకొని యుండును? ఆమె శాంతం భూషణమని ఇదివఱకే తీర్మానించుకొనెను.

పదియవ ప్రకరణము

ప్రియ లేఖ

చ. ఎంత విలాస మెంత సొగ సెంత వదాన్యత యెంత రాజసం
బెంత ప్రియోపచార మెంత కళ ప్రియెంత గభీరత యెంత యారసం
బెంత వినోద మెంత నయ మెంత మనోజ్ఞత యెంత వింత బా
గెంతటి సుందభాగ్యవతి, యెంతటి చక్కని పురుషుం డబ్బునే?

—హేమాంగివిలాసము.

శ్యామలా! రుక్మిణీబాయి యింకను రాలేదు. కారణమేమో తెలియదు. ఆమె కపాయ మేదేని సంభవించి యుండదుగదా?"

"సుందరీ ఏమంటివి! రుక్మిణికా? అపాయమా? ఆమెధైర్యసాహసాదులు నీ కింకను దెలియవు. అగును. ఎట్లు తెలియును?"

"శ్యామలా! ఆమెమాట కేమి? ఆమెకు వచ్చినభయ మేమియు లేదు. నేనూరక అట్లంటిని. విశేషించి ఆమె పరుపాటెల్లను ధర్మార్థమే కావున, సంపూర్ణమైన భగవదాశీర్వచన మామెయం దున్నది. నీకు జ్ఞాపక మున్నదా? ఆనాఁ డొక బైరాగి తాయెత్తు నొక దానిని కట్టిపోయెను."

"అగు నతనిపుణ్యముననే కాదా నీ కీరెండుదినములనుండి కలిగిన ఈ కొంచెపు స్వస్థతయు?"

"శ్యామలా! నీవు పిచ్చిదానవు. ఆయనపుణ్యముననా నాకు గలిగిన ఈస్వస్థత? ఎక్కడనైన నొకరిపుణ్య మొకరిఁ గాపాడునా? నీపుణ్యము నిన్నుఁ గాచును నా పుణ్యము నన్నుఁ గాచును. వారివారి పుణ్యము వారివారిని గాపాడును."

"సుందరీ! ఈవిషయమున నీచదు వెచటికిఁ బరుగెత్తెను? ఏమహాత్మునిదో ఒక మహాత్ముని పుణ్య మేదైన నటు అడ్డుగా రానియెడల, జన్మముతోడనే పాపముగాఁ గల మానవు లెట్లాముష్మికసుఖంబులఁ బడయుదురు? అంతియ గాక, ఇప్పుడు నీకుఁ గలిగిన ఈకొంచెపుస్వస్థత నీ స్వపుణ్యముననేనా కలిగినది? ఆమహాత్ముని భక్తిపురస్సరమగు మంత్రప్రభావముచేఁ గాదో? అందు వ్రాయఁబడిన దే?" మని నవ్వుచుఁ బలికెను.

సుందరియు చిఱునగవు మొగమున నంకురింప, "శ్యామలా! నీ వన్నమాట నిజమే. కాని యిప్పుడు నీ వెవరో, మహాత్ముఁడు మహాత్ముఁడు అని పేర్కొనుచుంటివే? ఆమహాత్ముఁడు మాత్రము పాపము లే కెట్లు జన్మించెను? వేదములయందుఁ జెప్పఁబడు మహాపురుషు లందఱును, ఆరంభమున గొప్ప పాపాత్ములుగానే యుండి జపతపము లాడిన పిమ్మట జపార్థ మరణ్యమున కరిగి, తపోధను లగుచున్నారు. కాని పసిప్రాయమునుండి ఎవ్వారును దైవత్వముఁ గలిగియుండలేదే? పోనీ మన కీగొడవంతయు నెందులకు? ఇప్పుడు నీకుఁ గలుగుచున్న యీ స్వస్థత, ఆమహాత్మునిభక్తిసంబంధ మగు మంత్రప్రభావ మను చున్నావు గదా? మంత్రములలో ఏమియు లేదని నా న్నగా రాదినము నుడివిరి. దీని కన్నిటికి మనస్సు ప్రధానము. ఆదినము రుక్మిణియక్క నేను నీవిషయమై ప్రయాస పడియెదను. ఇఁక ఫరవాలేదు భయపడవల దని చెప్పి, తా నీ కార్యార్థమై వెళ్లియున్నం దున, నాకుఁ గల వ్యసనము యావత్తు నడుగంటుచున్నది ఆసంతోషముమీఁద నటు నిటుఁ దిరుగఁగలుగుచున్నాను. సంతోషము సగముబల మని వినవే? ఇదియే ఈ స్వస్థతకుఁ గల కారణము. ఇప్పుడు తెలిసినదా?

"నిన్నుఁ జూడ పిచ్చిదానవుగా నగపడుచున్నావు. లోపల నేదో ఒక గొప్ప మంత్రము వ్రాయఁబడి యుండును. సుందరీ! నీ వది లక్షింపలేదు" అని మందహాస మొనర్చుచుఁ బలికిన పలుకులను సుందరియు గ్రహించి నవ్వుచు "శ్యామలా! నీవు పరీక్షాధికారిణి వని అందఱికిఁ దెలియును. నీకుఁ దెలిసియున్న న్నెటి కిట్లు పరిహాసించెదవు? అయిన నేమి వ్రాయఁబడియున్నదో విప్పి చూచెదమా?"

"అయ్యో సుందరీ, విప్పినట్లయిన బాగగుచున్న నీవు మఱల జబ్బుపడుదువేమో యని భయమగుచున్నది" అని మఱల హాసముద్రిత యయ్యె.

"ఏమి, ఎందులకు [illegible]ము? మఱల కట్టికొనఁగూడదా?"

"ఏమో ఒకవేళ, [illegible]చెట్లుగా నాయునో?"

సుందరి, శ్యామల [illegible]ంధిని బడి, బాల్యచపలత్వమునఁ దాము చేయుచున్నదేమో గ్రహింప[illegible] ఆ బిడ్డలు ఆపద్మనేత్రలు, ఆబంగారుబొమ్మలు, దానిని విప్ప సమకట్టిరి. శ్యామల [illegible]తుకట్టును మాత్రము విప్పి, నాసుందరిచేతఁ బెట్టెను. లేనిపోని బాధలు నాకెందులకు? అది తానే విప్పుకొననీ యని కాఁబోలు, ఆమె యట్లు గావించెను. అయితే శ్యామలా మీరిరువురు నీవిషయమున, నిందితలే. నీవు చెటు నాటి

తివి. ఆమె నీరుపోసెను. ఇం దొక్కరే ఎట్లు నిందితయగును? మాతీర్పు నిష్పక్షపాతమైనది కాదా? నీవే చెప్పు. అట్లే సుందరి తాయెతును విప్పసాగెను. అది తాటాకుతో సమాలింగిత మైనది. ఆరంభమున ఆకోమలులు లోపలను వెలుపలను, అంతటను శోధించిరి. అం దేమియుఁ గనఁబడలేదు. పిదప దానిలోపల మడిచి కట్టఁబడియున్న కాగితము నొక దాని నత్యాతురముతో, సుందరి విప్పి చదివెను. హఠాత్తుగఁ గలిగిన సంతోషముచే ఆయమ కెవ్వున నఱచి అట్టే మంచముపైఁ బడెను. శ్యామల ఆశ్చర్యపడి దాని నామె చేతనుండి లాగుకొనెను. బిగ్గరగాఁ జదువు మనెను సుందరి. అక్షరములు ముత్యములవలె నుండెను. కన్నులపండువుఁ గావించుచున్న యా వ్రాతఁ గని శ్యామల ఇంచుక ఆశ్చర్యమునకు లోనయ్యెను. ఆమె యిట్లు చదివెను:

"ప్రియబాలా! సుందరీ!

నిన్నా దేవాలయమునఁ జూచినది మొదలు, నాడెందము కొందలం బందుచున్న యది- అని చెప్పుటకు నాహృదయము సంకోచించుచున్నది. కాని ఏమి చేయఁగలను? విధివిధానము నతిక్రమింప నెవనికైననుఁ దరమా? ఏమి చెప్పుదును? చెలీ! నీసంపూర్ణకటాక్షవీక్షణములు, నామనస్సు నపహరించినవి. కోమలీ! ఇఁక నేఁ జెప్పఁజాలను. ఈయుత్తరము భయముతో వ్రాయుచున్నాను. ఒకవేళ నీకిష్టములేనిచో, ఈకోరిక కోరరానిదైనచో దయచేసి ఈనాతప్పిదమును క్షమించి, ఈకాగితమును కాల్చివేయుము. అప్పుడు నాకుఁగల ఈకోరికయు గాలిపోవును. నేను నిన్నింకొక్కసారి మాత్రము చూడ నపేక్షించుచున్నవాఁడను. కోపగింపకుము. అందుకై నిన్ను వేఁడెదను. నీకు నాముద్దులు. ఇందుల కొడఁబడుము. ఇఁక నెన్నఁటికి నిట్టి కోరికఁ గోరను, నీ కిష్టము కానిచో, నేను బైరాగిని కాను.

ఇట్లు, నీదాసానుదాసుఁడు
సుందరసింగ్.

చదువరులారా! ఇప్పుడీకాగిత మెంతెంత పనిఁ గావించునో గదా? అట శ్యామల లేదు. సుందరిమాత్రము కొంతసేపటికి తెలివినొంది, "హా ప్రాణేశ్వరా! ఇంతకాలము వఱకును నీవు నాయొద్దనే ఉండి, నాకు మఱుగై ఉంటివా? నే నెంత గ్రుడ్డిదానను? ఎంత తెలివితక్కువదానను? నాథా! నీవు మాయాస్వరూపుఁడవు. ఇఁక నిన్ను కనుగొను టెట్లు? గడియ కొకవేషము వేయుదువు. అయ్యో! ఇంకొక్కసారి ఈదీనురాలికి మీ దర్శనము నీయఁగూడదా? అయ్యారే! ఆపాపపుబ్రహ్మ ఏల నీహృదయము నింతకఠినముగా నొనర్చెను? ఆదినమున ఆదేవాలయమున నీదర్శనము. పిదప యోగీశ్వరవేషదర్శనము. అది సుదర్శనము. ఔరౌరా! తా నీకాగితమును భయముతో వ్రాసెనఁట. ఎందుల కాభయము?

అఁ కాదు కాదు. తా నూరకయే అట్లనియుండును...ఆహా! జీవితేశ్వరా నీకిష్టము లేనియెడల ఈకోరిక కోరరానిదైనయెడల నన్ను క్షమింపుమని వ్రాసితివే? నారాజా! ఇట్లనుట నీకుఁ జెల్లునే? నేనేమి నిన్ను క్షమించుదానను? క్షమించుటకు నీవు నాయెడలఁ గావించిన అపరాధం బేమి? ఇదియును నాకిష్టములేని కార్యమగునా? ఇదియుఁ గోరరానిదేనా? ఇదెట్టి వైపరీత్యపు మాట? చంద్రకిరణములకు చకోరములభాతి ఎప్పుడెప్పుడు నీదర్శనమా యని కాచుకొని యున్నదానను. నాప్రాణాధిపా, నీ వీమాట లాడి నన్నెన్నఁటికిని సంతోషములేనిదానినిగాఁ జేయుచున్నావు. ప్రాణేశ్వరా నేను నీదాననే. నీనుండి కాదే నే నిట్లన్ని యిడుములఁ గుడుచుట? నీనుండి కాదే నా యీజబ్బులు? ఈరతులు? ఈఆలాపనలు? ఈవెదకులాటలు? పాలను ముంచినను నీళ్లను ముంచినను ఇఁక నీవే నాదిక్కు అని యింతకు ముందే తీర్మానించుకొంటిని. ఇఁక నైనను వినుము. నీవు నావాఁడవు నేను నీదానను. నేను నిన్నే నమ్మియున్నదానను. ఏనాఁడు మన దృక్చాంచల్యములగు చూపు లొకరిపై నొకరికిఁ బడెనో ఏనాఁడు మీరెవరు మీరెవరను మధురధ్వనులా స్వామియాలయమునఁ బ్రతిధ్వనించెనో, ఏనాఁడు నీయసామాన్యరూపవైభవము నాకంటఁ బడెనో ఆనాఁడే నీవు నాహృదయము నపహరించితివి. మనోవాక్కాయకర్మలయందు మనసు ప్రధానము. కావున నామనస్సు నెంచుకొన్నవాఁడే నాప్రాణేశ్వరుఁడు. నామనము నపహరించుకొన్నవాఁడే నాపతి, నాదైవము, నాసర్వస్వము. మనోహరా! ఆదినమున నీసుకుమారావయవము నాశరీరమును దాఁకినప్పుడు, అప్పటి యానాస్థితిని నీవు తెలిసికొంటివా? ఎట్లు తెలిసికొందువు? ప్రాణవల్లభా నమ్ముదువో నమ్మవోగాని నిజముగా నాకంటికిఁ దూర్పె లేదుసుమా? నాథా! ఒక్కమాట నడిగెదను. మనసే యేల సాక్షి కాఁగూడదు? అప్పటి యా నీయతివేషమే ఏల ఈశ్వరవేషము కాఁగూడదు? అప్పుడు నీచేఁ గట్టఁబడిన తాయెతుకట్టే ఏల పుస్తెకట్టు కాఁగూడదు? ఆదిన మాయీశ్వరసన్నిధానముననే గదా మనకు ప్రధానము చేయఁబడెను? ఇట్టి గాంధర్వవివాహము లెన్నెన్ని లేవు? నీవు నేరస్థుఁడవు దొంగవనికూడ నిన్ను చెప్పవచ్చును. ఏల చెప్పఁగూడదు? ఒకరిసొత్తు నపహరించుకొన్నవారు దొంగ గాక మఱెవ్వరు? దొరయా? నీవు సొత్తుకన్న గొప్పదియగు నాహృదయమునే దొంగిలించుకొనిపోతివి. ఇందుకై నీవిషయమున కోర్టులో దావా కూడ చేయవలయును. ఇంతియు కాక నీవు కఠినుఁడవు కాక నీయెడల నేను కావించిన అపరాధమేమి? నిర్హేతుకముగా నన్ను నీపంచబాణములకు ఆహుతిగా నొనర్చితివే? నీ వందువు అవి మన్మథునిపంచబాణము లని. నే నట్లనను. ఆహాహా......సుందరసింగ్......ఇప్పుడు గాదే నీనామామృతము కర్ణరసాయన మగుచున్నది. ఉంకుందు. నే నిప్పుడే ఈవేషము రుక్మిణీబాయికి తెలిపెదను. సుందర్ పేరునకుఁ దగినవాఁడవు. సుందరా! మీ [illegible]మున మీస్థలవివరాదుల నేల తెలుపకపోతిరి?

సుందరి యిట్లు మైమఱచి సుందరసింహుం డెదురుగా నున్నట్లే భావించి చెప్పిన మాటలు కిలరి సిగ్గుబారినముఖముతో నటునిటు చూడసాగెను. భయపడెను. పాపము తా నన్నమాటల నెవరైన విన్నారేమో అని కాంబోలును? చదువరులారా, మీరైన నా యబల కొక్కింత ధైర్యము చెప్పఁగూడదా? మీరు చెప్పకున్నను మేమైనను చెప్పిచూచెదము. "అమ్మా! సుందరీ భయపడవలదమ్మా" సుందరి భయపడియే అట్లు చూచుచున్నదో లేక ప్రేమాస్పదమగు తనప్రియలేఖను మఱొకసారి చూడఁగోరి వెదకులాడుచున్నదో ఎవరి కేమి తెలియును? చెప్పిననే గదా మనకు తెలియును? ప్రియలేఖ యన్ననో దాని నిదివఱకే శ్యామల యెత్తుకొనిపోయియుండెను. ఇంతవఱకును పనిమీఁదనో మఱి ఏ కారణవశమునో ఎటకో పోయియుండిన శ్యామాసుందరి ఇప్పుడు మఱల సలేఖయై సుందరి యొద్ద కేతెంచెను. ఆమె అనవరతముఁ జారుహాసినియే. సుందరి ఆమెనుజూచి బాష్పోదకములు చీరకొంగునఁ దుడుచుకొని "శ్యామలా! రమ్మ కూర్చుండుము ఈలేఖను జన్మజన్మాంతరములకైనను మఱవఁగలమే? నీవైనను ఆదినప మాయనను గుర్తింపలేకపోయితివా? అతఁ డెంత చక్కఁగా వేషము వేసికొనెను? ఆలేజవ్వనుని కంత పొడుగాటిగడ్డ మెక్కడ చిక్కెనో?" అని అనెను. అతిచిత్రబుద్ధిచాకచక్యని, నిరుపమానబుద్ధికౌశలిని చమత్కారిణి, అసామాన్యప్రజ్ఞాధురీణ, నిష్కపటి, ప్రజ్ఞావతి, విద్యావతి, వయోరూపరేఖావిలాసిని యగు శ్యామల మనస్సెపు డెట్లుండునో!

పదునొకండవ ప్రకరణము

కాననతలము

ఉ. క్రుంకెఁ బయోజబాంధవుఁడు గూండ్లకుఁ బక్షులు సేరె నెల్లెడం
బొంకముతోన దామరలు ప్రూచెను గల్వలు తారకావళుల్
బింకముఁ జూపెఁ గాంతి నళిబృందము కూర్కెఁ దమంబు పర్వె నె
వంకను జారచోరకులు వ్రాలి చరించిరి కౌతుకంబునన్.

— మొల్లరామాయణము.

శృంగారసింహుఁ డాబాటసారుల నాదినమ్ము, యమపురి కంపినరాత్రి. అనంతపురమును తత్ప్రాంత్యతలములును ఎల్లెడలను మాటుమడఁగి నిశ్శబ్దముగా నుండెను. నాఁడు కృష్ణపక్ష మగుటచే చంద్రుఁ డిటకుమున్దే అంతర్ధానుఁ డయ్యెను. కాని యాకసమునం దంతటఁ జెదరియున్న నక్షత్రావళిమాత్రము శుభ్రమైన ధవళవర్ణముఁ గల వారిధరఖండంబుల దాఁటుచు తన్నిశియందు శశి లేనికొఱఁతను దీర్చుచుండెను. క్రిందఁ దక్షిణప్రసారమునం దట్లే తరుగుల్మలతాదులు నిశ్శబ్దముగా విశ్రాంతిఁ బొందుచుండెను. కలువలయాప్తుఁ డగు హిమాంశుఁ డీభానుమండలమునఁ బ్రకాశింపనియప్పు డీక్షుద్రుల కాంతిమాత్రము తమకేటికని అలిగి కాంబోలును భూజపత్రములన్నియు నకాలఁతిఁ బ్రతిఘాతమొనరించుచుండెను. మీరు మీ రెట్లున్నను మేము మాత్రము మామనోహరతను జూపకమాన మనునట్లు అటునట శ్వేతకుసుమము లన్నియు వికసితమై యుండెను. పురమునకు దక్షిణమున నున్నవన మొకటి చదువరులజ్ఞప్తిపథమం దుండవచ్చును. నాఁటి రాత్రి అవనమునం దొక పాదపముయొక్క ఛాయను ఇరువురు మనుష్యులు నిలుచుండియుండిరి. చెట్టు నీడ నుండుటచే వారెవరో గుర్తించుట కష్టము. గుసగుసలాడుటచే వా రేమి చెప్పుకొనుచున్నారో అనియును దెలిసికొనుట కష్టమే. వా రట్లు కొంతసేపు మాటలాడినపిదప, ఇంచుక ముందునకు వచ్చిరి. అస్పష్టమగునక్షత్రకాంతి ఇప్పు డావ్యక్తిద్వయముపైఁ బడుచుండెను. ముందున్న వ్యక్తి కొంచెము పొడవై పొడవునకుఁదగినలావునుఁ గలిగి యున్నట్లుగా నుండెను. రెండవ దంతపొడుగరి కానందున పొట్టి దనియే చెప్పవచ్చును. ఇత

యా మొదటిదానికన్న కొంచెము స్థూలతఁ గలిగియుండెను. వారు నడచుచుండిరి. కొంత దూరము నడిచినపిదప ముందు నడుచువ్యక్తి నిలువఁబడి వెనుకటివ్యక్తిని జూచి, "స్వామీ! ఇప్పు డెట్లు పోవలయును? ఇదియేనా దారి?" అని యడుగ, స్వామి "మీ రిటు వెనుకకు రండు. నేనే ముందు నడచెదను." అని ముందు నడువసాగెను. వెనుకటి వ్యక్తి ఆ స్వామి ననుసరించియే పోవుచుండెను. అట్లే కొంతదూర మేగినపిదప మొదట నున్న స్థలముకంటె తా మిప్పుడు పురమునకు మఱియు దూరస్థుల మైతి మని తెలిసికొనెను. తోడనే అనుమానము తట్టెను. అనుమానముతోఁ గొంతభయమును తలయెత్తెను. తనలోఁ దా నిట్లని చింతింపఁదొడఁగెను. "ఔరా ఎందులకై ఏనీదినమంతయు నిట్లనాలోచితుఁడఁగా నున్నాఁడను? ఈ నూతనపురుషుఁ డెవఁడో? ఎట్టివాఁడో? క్రొత్తవాని నెట్లు నమ్మఁదగును? ఈతఁడో పురమునకుఁ బోవు నా సమీపమార్గమును వదలిపెట్టి నన్నీ అన్యమార్గమునఁ గొనివచ్చుట చూడ అనుమానాస్పదము కాదా? కడకు నన్నెటకుఁ గొనిపోవలయు ననియో ఈతనియభిప్రాయము? మాటలఁబట్టిచూడ యోగ్యుఁడుగాను విశ్వాసపాత్రుఁడుగాను కనఁబడుచున్నాఁడే. కాని, కార్యములనుబట్టి చూడ వట్టి మోసగాఁడుగాను ఎట్టికార్యమునకైనను వెనుదీయని ధీరుఁడుగను కన్పట్టుచున్నాఁడు. మాయన్న యాజ్ఞయో ఆశ్చర్యకరముగా నున్నది. అతనియాజ్ఞ ఎప్పటికి నిట్టిదిగా నుండియుండలేదే? యోచించి చూడ ఆజ్ఞ ఒకవిధముగా అప్రయోజనకరముగా కనఁబడుచున్నయది. అట్లయిన నట్టి ప్రయోజనహీనకార్యమునకై నన్నింతరాత్రిలో రమ్మనునా? ఆజ్ఞ ఎట్టిదైనను ఆజ్ఞోల్లంఘనముఁ జేయక శిరసా వహింపవలసినదే అనుజఃధి. ఆధిపత్యము నట్టిదేగదా? అది యట్లుండనీ. ఇతఁడు మోసగాఁడే యైనచో ఆరంభమున బయిలుదేఱి నప్పుడే కొంతదూరమువఱకు నేనే అనాలోచనగా ముందు నడుచుచుంటినిగదా? అప్పుడితఁడు మోసగాఁడైన నా కేదైన నపాయముఁ జేయక యూరకుండునా?... నేనే స్వేచ్ఛగా నెటకుఁ బోవుట లేదుగదా? సమస్త మాసర్వేశ్వరాధీనము. నిరీశ్వరచిత్తముగా నెట్టి స్వల్పాస్వల్పకార్యమైనను జరుగదు. ఒకవేళ చావున్నదా? రానీ. పుట్టిన పిమ్మట గిట్టుట ఏవాఁటికైనను దప్పునా? మఱి నేనేల భయపడవలయును? నేను కోలు చుకోలు వెట్టిది? ప్రస్తుతపు నాస్థితి యెట్టిది? వీటన్నిటి నాలోచించి చూచినయెడల లవలేశమైనను భయపడవలసిన అంశ మింకేమియుఁ గానరాదే? ఏది ఎట్లు వచ్చినను ఫరవాలేదు. అప్రమత్తతయే లేనిచో నింక నేల ఇన్ని ఆలోచనలు? అయినను తిరిగి ఈతనిఁ బ్రశ్నించెద. ఏమనునో?" "స్వామీ" అని పిలిచెను. ముందు నడుచుచున్న స్వామి ఆగి "ఏమి?" అని యడిగెను. "మనము పోవున దెక్కడికి?" స్వామి ఈ ప్రశ్నకేమియు ప్రత్యుత్తర మీయక ఏదో ఆలోచనలో దిగెను. వ్యక్తి యాతని తిరిగి పిలిచి "ఏమి యాలోచించుచున్నా" రని యడుగ, నతఁడు ఒక్క నిట్టూర్పు విడిచి, "ఏమీ వివ

యమైనదో ఆలోచించుచున్నాఁడను. మిమ్మును జూడ వట్టిభయస్థులుగా నున్నారు. కాకున్న నన్ను మీరక్లేశ మడిగితిరి? ఆరంభముననే చెప్పితిని గదా. మనము పోవున దొక క్రొత్త స్థలమునకే యైనను పురబాహ్యప్రదేశమునకు మాత్రము కాదని? నేను మిమ్మును జంప యత్నించుచున్నాఁడ ననియా మీయనుమానము? మీకప్పుడే చెప్పితిని నేను సంసారాశల దిగవిడిచిన సన్న్యాసి నని. మొదటనే చెప్పితినిగదా మీచే నెఱవేఱవలసిన కార్యమొక్కంత గలదు కావున మిమ్మును పిలువ నంపితి నని? నన్ను నమ్మకున్నను మీ యన్నగారి నైనను నమ్మరా? ఆయనే మీయెడల ద్రోహము దలఁచునా? ఆహా ఇదెట్టి వైపరీత్యము? ఈకలికాలమున ఎంత కలసిమెలసినవారి నైనను నమ్ముట కష్టమే. సరే... అయ్యా మీకు నమ్మకము లేనియెడల మీరు వెనుకకు మరలుటయే ఉచితము." అని, అతని జవాబుకై వేచియుండెను. పాఠకులారా! ఇట్టి మాటలు విన్న నెట్టివానికి మాత్రము భయానుమానము లుండును? అతఁడప్పుడే మూగబొమ్మయ్యెను. స్వామి దీని నంతను కనిపెట్టి లేనినగవు నింత మొగమునకుఁ దెచ్చుకొని ఏదీ ఇంత అనుమానస్థులయొద్ద ఎట్టి ఆయుధము లుండును? అని, ఆలోచనను మునిఁగి మాయబొమ్మకరణి యాతనివెంటఁ జనుచుండిన ఆ వెనుకటి వ్యక్తినడుమపై చెయి వేసి తడవి చూచి తనచేతికిఁ దగిలిన యాతని పొడుగాటి ఫిరంగికత్తిని వేఱొక చిన్నపిస్తోలునుఁ గని యాశ్చర్యసంభ్రమంబులు మనంబునఁ జెనంగొన చిఱునవ్వు నవ్వుచు ఇట్లెప్పుడును జాగ్రత్తఁగలిగి మెలఁగువారికి ఏ అపాయము మాత్ర మెట్లువచ్చును? ఏమి మీయభిప్రాయము? అనెను. కాని ప్రత్యుత్తర మేమియు లేదు. స్వామి "తనలో నాయాలోచన లొకవిధముగా నెఱవేఱుచున్నవి. కాని, అగునో కాదో యను సంశయము మాత్రము నన్ను వదలక బాధించుచున్నయది. కడవఱకుఁ బరికించినఁగదా తెలియును.?" ఇతఁ డిట్లనుకొనుసమయమున నావ్యక్తియును యోచనాసముద్రమున మునిఁగియుండెను. అతఁ డిట్లనుకొనుచుండెను. "అరె! ఏమిది? ఈతనిచర్య లొకవిధమునను మాటలు మఱొకవిధమునను ఉన్నవి. నేను సాయుధుఁడనో కానో యనుచింత ఇతని కేల? అదియుఁ గాక ఆరంభమున పురమున కెంతో దూరముగాఁ బోయి ఇప్పుడు చూడ క్రమేపి దగ్గఱ నగుచున్నాము. ఇతఁడు నన్ను చుట్టిచుట్టి తీసికొని వచ్చుచున్నట్లున్నది. ఇతఁ డన్నమాట సరియేకాని నెలకొనియున్న ఈకొంచెపు అనుమానమునుఁ గూడ దీర్చుకొనియెద." అనుకొని "స్వామీ! నా దొక్క మనవి." "స్వామి...ఏమిటిది?" వ్యక్తి మమ్మును గూర్చి మేము చెప్పుకొనుట మాయాచారము కాదు. అయినను చెప్పవలసివచ్చినది. కావున చెప్పుచున్నాఁడను. మీ రనుకొనినట్లు నే నొక భయానుమానములుగల మనుజుఁడను కాను. నే నెట్టివాఁడనో ఎవఁడనో ఎందులకై యిచ్చటికివచ్చితినో అదియంతయు మునుముందు మీకే తెలియఁగలదు. అయిన నిప్పు డేటికి యది యంతయు? మీ రప్పుడే చెప్పితిరే అయినను పురబాహ్యప్రదేశమునకు ... ?

నే నదే యడుగవలయునని యున్నాను. పురబాహ్యప్రదేశమునకే కాదేని మనము పోవుట పురమునకు కాదు. అయినను పురబాహ్యమునకే. అదేల?" స్వామి పలుకల నవ్వెను: అతఁ డిట్లనియెను. "దీనికా? పురప్రవేశముచేసి మనము గమ్యస్థానమునకుఁ జేరఁగలము గాని అట్లుపోయినచో మన మనుకొన్న కార్యములు నెఱవేఱుట కష్టము. ఆటంకములు పెక్కు కలుగును. మనకార్య మంత రహస్యము కాకున్నను, ఎంత రహస్యముగా నున్న నంత మంచిదని నాయభిప్రాయము. ఈ నామాటలు మీ కిప్పుడు గ్రహింపు కాకున్నను, తరువాత మీరే గ్రహింతురు. అయ్యా మిమ్ము నొక్కటి యడుగఁదలఁచియున్నాను. ఏమం దురేని, మీ రట్లేల పేళ్లు మార్చుకొందురు? అది మంచిది కాదు. మీరట్లు మార్చుకొను టచే నాకింకను శంకానివర్తి కాలేదు. చివరకు మీవాస్తవనామధేయ మేమో ప్రమాణ పూర్వకముగా సెలవియ్యఁగలరా? మీ రొకవేళ దాఁపఁగోరినను మావంటియోగ్యుల యొద్ద ఆ దాఁగుట అబద్ధము. తెలిసికొంటిరా? సర్వము మాకన్నుల కాటపట్టయి కానఁ బడుచుండును. అని అనినమాటకు వీరుఁ డించుక నవ్వి, "స్వామి! ఏమి ఆశ్చర్యముగా మాటాడుచున్నారు. ఒకమనుష్యునకు వాస్తవనామ మొకటియు, అబద్ధనామ మొకటియు నుండునా? ఇది నేనెప్పుడును కని విని యుండలేదు. మీయొద్ద అబద్ధమాడవలసినంత అవసరము నాకేమి?" స్వామి అతిసూక్ష్మజ్ఞాని. అతఁ డిట్లనెను. "నేను చెప్పితినే మీరట్లు చెప్పినను మావద్ద దప్పించుకొనలే రని?"

వీరుఁడు:—"సరే. అట్లయిన నంతయు మీకన్నుల కాటపట్టయి కనఁబడునంతటి దివ్యదృష్టిశక్తి మీయొద్ద ఉండెనేని మీరు నన్నిక నడుగనవసరమేమి? నేను ప్రమాణము చేసి చెప్పవలసిన దెందులకు? మీ రింతగా నన్ను నొక్కినొక్కి యడుగ నేటికి?"

స్వామి:—"మాకు తెలిసినను మాయంతట మేము చెప్పుటకన్న వారిచేత నే చెప్పించుట మాశక్తికే శ్రేయస్కరము."

ధీరుఁడు:—"కాకున్న మీరు మాయన్నగారి నెఱిఁగియుండుటచే నా పేరు సుందరసింగని తెలిసికొనియె ఉందురు. ఇంతమాత్రమున ఇది మీమహాత్మ్య మెట్లగును?" అని అనాలోచితముగా తటాలున తనపేరును చెప్పివేసెను. తోడనే స్వామి:— "దానిని పోనిండు. నేనడిగినప్పు డేల నాపేరు ప్రసన్నసింహుఁ డంటివి?" అని యడిగెను. సుందరసింగ్ వెంటనే చిక్కుఁబడితి నని తెలిసికొనెను. కాని యతఁ డందు కడఁ బడుచు నుండలేదు. అతఁ డట్లు ప్రశ్నించుట యందును జవాబిచ్చుటయందును అతితెలివిన వాఁడే. సుందరసింగిట్లనెను: "నే నిట్లు నాపేరును మార్చి ప్రసన్నసింహుఁడని చెప్పకున్నచో మీరు నిజముగా మాయన్న స్నేహితులో కారో ఎట్లు తెలిసికొనఁగలము?"

స్వామి:—"ఓహో! సరి. మీ జ్ఞానమునకు సంతోషించితిని. ఇప్పటికైనను తెలిసికొంటిరా మీయన్న స్నేహితుఁడ నని?" సుందరసింగ్......ఆహా...

అందుల కొక్కింతయు గ...ందేహమా?" అని యాప్రసన్నసింగను మారుపేరుగల సుందరసింగము యోచనాసము...ద్రమున మరల మునిఁగిపోయెను. స్వామియు మాటలాడుట లేదు. సింహస్వాము లిరువురు...ను అతివేగముగా నడుచుచుండిరి. కడ కీస్వామి యాసింగము నింకఁ జెఱకుఁ గొంపోవను...

పండ్రెండవ ప్రకరణము

సఫలీకృతము

చ. అదను దలంచి కూర్చి ప్రజ నాదర మొప్ప విభుండు కోరినం
గదిసి పదార్థ మిత్తు రటు కానక వేగమె కొట్టి తెం డనన్
మొదటికి మోసమౌఁ బొదుగుమూలముఁ గోసినఁ బాలుగల్గునే
పిదికినఁగాక భూమి పశుబృందము నెవ్వరికైన భాస్కరా.

—భాస్కరశతకము.

ఊరంతయు మాటుమణఁగి యుండెను. అనంతపురమున నిప్పుడెటుఁజూచినను, చిమ్మచీఁకటి. ఆ నిశీథసమయమున భూలోకమున జరుగు వైచిత్ర్యములను జూచుచున్నవో యన, నభోమండలమున మినుకుమినుకుమను నక్షత్రకాంతి తప్ప వేఱొక వెలుఁగు లేదు. ఆపదునొకండుగంటలరాత్రి మనుష్యసంచార మెచ్చటను లేకున్నను, వృక్షాగ్రములపై వసించు పక్షిగణములు మాత్రము నక్షత్రాతపము గాంచి ప్రభాతమని భ్రమించి రఫరఫయను చిఱుధ్వనులు చెలఁగ పక్షముల విదుల్చుకొనుచు, బయటికి వచ్చినతోడనే, ఇప్పటికిఁగదా మాబుద్ధులు మాంద్యము లని గ్రహించితి మని ముక్కునోట మూసికొని పశ్చాత్తప్తులై సిగ్గుతోఁ దమదారిఁ దాము బట్టు అనాలోచకులరీతి మరలఁ దమగూండ్లకుఁ దా మరుగుచుండినవి. అచ్చటచ్చటమాత్రము నిశాచరుల రాకపోకలు వినఁబడుచుండెను. కుక్కలుకూడ అప్పుడప్పు డఱచుట తమవాడుక యని చూపించుకొనుచుండినవి. అట్టిసమయమున పురమునకు దక్షిణముననుండు అడవినుండి, యిరువురు మనుష్యులు మౌనులై దారివదలి చెట్లదాగిని బురమును జుట్టి ఉత్తరదిక్కునకు రాఁగడంగిరి. ఆ లక్ష్య

వారము రాత్రి ఎప్పటికిని మాచదువరుల మఱపునకు రాకుండును గా[ని] క ఈదినమే ఖారపిం
గాబాటసారులపైఁ దనశూరత్వమును జూపుకొనెను. ఈదినమే స్వామిసుందరసింగుల
పను లారంభమైనవి. ఈదినమే పైఁజెప్పఁబడిన మునులపనులు [ఆర]ంభమయినవి. వచ్చు
చున్న ఆమునులిరువురిలో ముందున్నవాఁడు, దీర్ఘకాయుఁడు తగిన లావుఁ గలిగి చేతనొక
తుపాకి ధరించియుండెను. అతఁడు బహుత్వరితగతిని నడచుచుండె[ను]. అతనివెనుకఁ జను
వాఁడు పొట్టివాఁడు. ఈపొట్టిబుడుతఁడు తన[ ]యుండునడుచు ఆపొడుగువానిరీతి ధోవ
తిని గట్టుకొనక పుట్టగోఁచి నొకదానిఁ బెట్టి తలకొకమైలగుడ్డను మాత్రము చుట్టు
కొని యుండెను. వామభుజమున సుమా రొక మువ్వాతి[ ] కగజముపొడుగు గల గుదప
నొకదాని నిడుకొని ముందుభాఁడెట్లు హస్తమున నున్న తుప[ా]కి చివరభాగమును తనభుజా
గ్రమున కానించి, సిపాయిరీతి నడుచుచుండెనో, అట్లే ఈ[ ] నడుతఁడును గుదపచివరభాగ
మును భుజమున కానించుకొని సురక్షితుఁడైన మంచిసిపాయివలె నిటారుగా నడుచు
చుండెను. కాని ఆగుదపచివరభాగమున నొకబుట్ట వ్రేలా[డు]చు వానివీపున కప్పుడప్పుడు
తగులుచుండెను. వా రట్లే కొంతదూర మరిగి, చెంతనున్న ఒక సీకాయతుట్టఁ బ్రవేశించిరి.
వా రట కొన్నినిమిషము లుండి, తిరిగి వెలుపలికి వచ్చి ఆపొడుగువాఁడు పొట్టివాని
కెదురఁ బొడవుగాఁ గట్టఁబడియున్న కొన్ని బంగళాలఁ జూపి, చేసైగలతో నేమేమో
మెల్లగాఁ జెప్పి వెంటనే ఎక్కడికో గబగబ నడచిపోయెను. పొట్టివాఁడు నతిక్రమమున
మరల నాతుట్ట డాయంజని మఱేఁగిపోయెను. [ ]లాబంగళాలఁ జూచి ఆశ్చర్యపడు
చుందురు. వాటి విషయమున నించుక ఆ[లో]చింతము. మూఁడవప్రకరణమున చెప్పఁబడిన
ప్రకారము రెడ్డిలంద ఱాలోచించి ప[ ]రాముల నెదిరింప సమకట్టిరి. ఇందుకు ముగ్గురు
ముఖ్యకారకులు. మీకు తెలిసియున్నట్లుగా దీనికంతటికిని, ప్రధానుఁడు చంద్రారెడ్డి.
వా రీతని చంద్రా! అనిగాని చంద్రయ్యా అనిగాని పిలుతురు. మహాబలుఁడు. జ్ఞాన
సహితమగు పరాక్రమశౌర్యసంపద లాతనిసొత్తు. ఇతఁడు తనదండును వెంటఁగొని విశాఖ
పట్టణముజిల్లాలోని మల్కనగిరితాలూకాలోని అనంతపురమునకు వచ్చెను. ఇతఁ డిట్లు
వచ్చుటకుఁ గల కారణము త్రిపార్శ్వములును సముద్రునిచే భద్రపఱుపఁబడి ఉత్తరదిక్కు
హిమాలయమను పర్వతరాజుచే నావరింపఁబడిన భరతఖండమును జొచ్చుటకే వారికి
వలువిగాశత్రుసైన్యమునను భగవన్నియమిత మగు మార్గములు రెండేరెండు గలవు. కైబర్‌పాస్
బోలన్‌పాస్ అనునవి. అట్లే ఈరెడ్లదేశమునఁ జొరవలయు నన్న ఆప్రక్క చోడ
వరమున, ఈప్రక్క అనంతపురమును మార్గములు. ఇందుఁ బ్రధాన మనంతపురమే గనుకనే
ఈ రెడ్డిరాజిటకు వచ్చుటకుఁ గల కారణము. అంబులురెడ్డి చోడవరమునఁ బ్రమత్తుఁడై
గాచుకొనియుండ శంభువు వీరిరువురికిని సహాయ మంపువాఁడుగా నేర్పడియెను. ఇట్లు
అంబులు దేటినవారిసంగతి నెప్పటికప్పుడే బాలేసను నొక క్రైస్తవయువకుఁడు అత్యంత

రాజభక్తియుతుఁడై నిరపరాధులును దీనులు నగు గ్రామనివాసులకుఁ గలుగు మహాబాధల
కిచ్చగింపని కరుణాళుఁడై దైవప్రేరితుఁడై ఎప్పటికప్పుడే అధికారుల కీసంగతి నెఱుక
పఱచుచు కాపాడుఁడని మొఱఁబెట్టుచుండును. అందుచే గవర్న మెంటువా రీతనిసలహాల
ననుసరించుచు, అతని ననేకవిధములఁ బొగడుచు “వారిప్రధాన మొనగానిఁ జంపితి మేని
తక్కినవారు కోరలుడిగిన పాములభంగి చేతికి చిక్కెదరు” రను యుద్ధయుక్తులయందు దాటి
తేటినవినిపుణు లగుటచే ఇంగ్లీషువా రాలోచించి ఈచంద్రారెడ్డినే మొదటఁ బట్టనెంచిరి.
అనంతపురమునకు ఒక హెడ్‌అసిస్టంటు కలెక్టరును ఇద్దరు పోలీస్‌యిన్స్‌పెక్టరులును,
ఒక సబ్‌యిన్స్‌పెక్టరును వారితోఁ గొంత సిబ్బందియును వచ్చియుండెను. కాని చంద్రా
రెడ్డిజాడ లేమియుఁ గలెక్టరుకు తెలియలేదు. కాని గ్రామముతర్వాత గ్రామము,
ఒక్కొక్కటియుఁ బరశురామప్రీతికి అర్హమగుచు జను లనేకులు చచ్చుచున్నట్లు వినఁబడు
చుండెను. వివిధగతుల నాతనిజాడల నరయఁ బ్రయత్నించియు, విఫలమనోరథులైరి.
కడకు తమకును అంతము సమీపమైనదనియే నిశ్చయించుకొనిరి. వేగుఁ జూడఁ బోవువా
రట్లే పైలోకమున కరుగుచుండిరి. తుదకు బాలేసుచే ప్రబోధితుఁడై, ఆయిద్దరు పోలీస్
ఇన్స్‌పెక్టరులను సబ్‌యిన్స్‌పెక్టరును వారితోఁ గొంతసిబ్బంది నట నుండ నేమించి
మిగిలిన సిబ్బందితోఁ దానే ఎకాయెకిగా శంభు అంబులురెడ్లను ముట్టడింపఁ దత్పరితము
లకుఁ బోయెను. ఇప్పుడు మనకుఁ గనఁబడుచున్న యొత్తుగడ్డిబంగళాలు ఈసిబ్బంది
యొక్క ప్రస్తుతపు నివాసస్థలములే. ఇట సిబ్బందియన పాఠకు లొకవేళ ఇంగ్లీషుసిపాయి
లేమో అని పొరపడుదురు. తెల్లసిపాయిలు కారు సరేగదా, యుద్ధమందు దాటితేటిన
స్వదేశసిపాయిలుఁ గారు. యుద్ధ మన నెట్టిదో ఎప్పుడుఁ గని విని యెఱుఁగనిపోలీస్‌వారు.
ఆరంభమున గవర్న మెంటువారు పొరపడిరి. వారు వీరిని “దేశమును గొల్లఁగొట్టు
దొంగలో, కాక రయిలాబచ్చాగా తిరుగు లుచ్ఛాగ్రేసరులగు అల్లరికోరులో” అని అను
కొనిరి. అందుచే వారిని జంప యుద్ధసిపాయిలు కావలయునా? దొంగలఁ బట్టు నీపోలీ
సువారు చాలరా? వా రేమి? యుద్ధమునకు వచ్చుటేమి? నక్క యెక్కడ? నాకలోక
మెక్కడ? కాయగసురులఁ దిను నా నరమృగములకు తుపాకులన నేమో ఎప్పుడు
జూచి యెఱుఁగని ఆమోటువారికి పోలీసువారిని జూచినంతనే కాళ్లకు బుద్ధి చెప్పు
ఆధీరులకుఁ గూడ యుద్ధమన నేమో తెలియునా? అని అల్పముగా నెంచి పోలీసులను
బంపిరి. పాపము మాటలతోనే మంత్రములఁ జల్లు కొంటెరికంటివారి గుణము లీనిమ్నజాప
టులగు తెల్లవారి కేమి తెలియును? పోలీసువాఁడేపోయి దొంగవాని బహుచమత్కారము
గాను లాఘవముగాను పట్టుకొనుచున్నాఁడని మాత్రమే. యామహనీయులు తలంతురు
గాని దొంగవానిదెబ్బలనే పూలమాలలుగా ధరించి కాళ్లకు బుద్ధిచెప్పువాఁడని యెట్లు
గ్రహింతురు? కొందరు పోలీసులచరిత్ర మతిచిత్రమైనది. “నన్ను కొట్టితివి గాని నా తమ్ము
నిఁ గొట్టి చూడు” మనువారిలో వీరు ప్రధానులు.

"జంభాలపోతురెడ్డికి మూడేడ్లు ఆఱుదోడ్లు" అను మాటలు కోటలు దాటును. ఒక్కొక్కఁడుఁ గొట్టుజంభాలు తోడలావు. తోడలావు మాటడంభం క్రియ శూన్యం. ఎదిరి కొంచెముగడసరిగా నుండెనేని పోలీసువాండ్రు మాటాడకయే యుండుదురు. లోఁతుఁ జూచుచునే యుండును. "మెత్తనివానిఁ జూచిన మొత్తఁ బుద్ధి యగునట." ఎదిరి కొంచెము మెత్తనివాఁడైన వానిపై నెక్కడలేని పరాక్రమముఁ జూపుచుండును. ఇఁక నట్టివారికి వీరిచేఁ గలుగుబాధలు చెప్ప నలవిగాదు. ఖైదిని జావనియ్యరు బ్రదుకనియ్యరు. దచ్చిన తంట బ్రదికిన మంటు. ఎట్లు చచ్చును? ఎట్లు బ్రదికించును? లంచమా? ఎట్టివానికిఁ బంచప్రాణములు. ఎవఁడేనొకఁడు పోలీసుఉద్యోగమునఁ బ్రవేశింపఁగోరెనేని ముందుగా నతఁడాయుద్యోగమునందలి బాగోగులను వారినే అడిగివిచారించును. వారునుఁ జక్కఁగనే చెప్పఁదురు. "ఈఉద్యోగము మంచిదే. ఫరవా లేదు. ప్రవేశించుట ఇంతకన్న మంచిది వేఱొకటి లేనేలేదు. మన కిష్టిచ్చెదరు జీత మిచ్చెదరు" అని చివరను "కొంచెము తెలివిఁ గలవాఁడవైనయెడల పైరాబడియును సంపాదించుకొనవచ్చును." పైఁజెప్పఁబడిన ఈ పోలీసుసిబ్బంది వచ్చినదిమొదలు కొన్నిదినములవఱకు పితూరీవారి చుట్టుపట్లఁ గలుగు క్రూరకృత్యము లనుదినము వినఁబడుచునేయుండెడివి. కాని ఇప్పు డెందులకు చల్లఁబడినవి? కారణమేమో తెలియలేదు గాని "మనము వచ్చినామని భయపడి వారాగినారేమో" అని అనుకొనసాగిరి. అయినను వారహోరాత్రములు తమప్రదేశమును గావలి కాయుచుండవలయును గదా? అనుదినము బీటుకు పోవుచు వచ్చుచు నుండవలయును గదా? పోలీసువారికంతధీరసత్వసంపదలు లేకున్నను వారు చమత్కారులు. గస్తీతిరుగునప్పుడు అధికారులు వచ్చువేళలు జాడలు గుర్తెఱిగి వారు వచ్చుసమయమున ఒకరినొకరు హెచ్చరించుకొనుచు విశ్వాసపాత్రులవలె నగపడుచుందురు. అధికారి మఱలిగినతోడనే ఈ రాంగభక్తి నక్కవినయమును మఱలిపోవును. నాఁటిదినము అధికారు లెచ్చటికో పోయియుండిరి కాఁబోలు. ఆబంగళాలకు బహిర్భాగమున నొక్కఁడైనను దిరుగుట లేదు. కావలివారందఱు గుండియలపైఁ జేతులు వైచుకొని హాయిగా నిద్రపోవుచుండిరి. ఆరాత్రి నిశ్శబ్దముగా నుండి చుట్టునున్న వృక్షరాజపత్రసమూహము గాలితాఁకుడులచేఁ గలిగిన గలగలయను రొదలతోడను, గుంపులుగుంపులుగా కూడి కూయు గోమాయువుల కూతలయను కూఁతలతోడను, ఆఁకలిచే నతిశకంబడు పులులయఱపులతోడను తద్గర్జనలచే గుండెలదరి బెదరి అక్కడి వక్కడికను, ఇక్కడి వక్కడికను, పరుగులిడుచు కేఁకేఁయను అఱచు లేళ్ల క్రేంకారములతోడను, అశుభసూచకము లనఁబరఁగు గ్రుడ్లగూబల భయంకరఘూంకారములతోడను ఇతరవన్యమృగాదులచేఁ గలుగు భీకరధ్వనులఁ గలుపుకొని ఆనంతపురారణ్యమంతయు బీభత్సము గొలుపుచుండెను. ఇవిగాక అప్పుడప్పుడు మొఱుగు కుక్కల అఱుపులుమాత్రము వినఁబడుచుండెను. మేమును నీయంతటివారమే యని గర్వము

తో శీతమయూఖుని ధిక్కరించు నక్షత్రగణము, తమకుఁగల యావత్కాంతిని భూదేవిపైఁ గ్రుమ్మరించుచు చంద్రుఁడు లేని కొఱఁతను దీర్చుచుండెను. అత్తఱిఁ బైఁజెప్పఁబడిన పొట్టిపొడుగువారు ఉరువూరును తిరిగివచ్చిరి. వారు త్వరగా బంగళాలవైపు నడచి అరుగులపైఁ జల్లగాలికి హాయిగా నిదురించు కావలివారిని దీర్ఘనిద్రఁబుచ్చి "మేము మీ రనుకొనినట్లు అల్పులముకాము. మిమ్ము నీదేశమునుండి తఱిమి మీప్రభుత్వము నాక్రమింప నువ్విళ్లూరుచున్నవారము." అని మధ్యమస్వరమునఁ బలికిరి. తదనంతరము పొట్టివానియొద్దనున్న యొక పొడుగాటిగడచివరఁ గల బట్టకుచ్చుకు నిప్పుపుల్ల గీచి యంటింప, ఆముదముచే నిదివఱకే బాగుగా నానియున్న ఆకాగడ భగ్గునమండి భగభగ మంటలెగయఁ గాలసాగెను. పొడుగువాఁ డాకాగడను ఐదునిమిషములవఱకుఁ బైకెత్తిపట్టి వెంటనే ఆర్పివేసెను. పిదప నటకొక క్రొత్తవాఁ డరుదెంచెను. పిమ్మట వేఱొకఁడు. అటుపై నింకొకఁడు. తరువాత మఱొకఁడు. క్షణకాలములో ఆస్థల మంతయు, నొకపెద్దదండుచే నిండిపోయెను. గడ్డిబంగాళాలకు నిప్పంటింపఁబడెను. లోపలివారందఱును గొట్టుకుచుండిరి. అట్టిసమయమున "పటేలు" మను తుపాకిమ్రోత యొకటి ఆజానార్ణవము వినఁబడెను. ఆహా! ఏమాశ్చర్యము? ఇంతవఱకును ద్రొక్కుడుబాడుకొను నాదండంతయు నొక్క నిమిషమున మాయమైపోయెను. ఇఁక లోపల నిద్రావస్థనున్న పోలీసులస్థితి వర్ణనాతీతము. ఆహా! ఆకేకలు ఆబొబ్బరింతలు ఆయేడ్పులు పాప మేమి చేయఁగలరు? కుయ్యో మొఱ్ఱో అనువారును నిద్రమత్తునఁ బడుచు లేచుచు పారిపోఁజూచుచు బయటికి రావేగమే శరాహతులై నేలఁబడి గిజగిజ తన్నుకొనుచు హాహాకారము లొనర్చుచు, ప్రాణములు విడుచువారును, బయటికి వచ్చుటకు సందుఁగానక లోపలివారు లోపలనే యుండి పైనుండి కాలిపడు నిప్పుకణికలు పైఁబడి చచ్చువారును నడువ కాళ్లాడక అఱచుటకు నోరు రాక నేలపైఁబడి ప్రాణములాడుచు బయటనుండి లోపలికిని లోపలినుండి బయటికిని వచ్చుచుఁ బోవుచు తప్పించుకొనఁజూచువారి కాళ్లక్రింద పడి మడియువారును, కాళ్ళుఁ జేతులు విఱిగి బాధపడువారి ఆర్తనాదములును చనిపోవువారి కడసారికేకలును అదృష్టవశాత్తున ఆదెబ్బలీదెబ్బలు దప్పించుకొని తుపాకులఁ జేతఁ బట్టి—ఏరి? ఎక్కడ? పట్టుఁడు పొడువుఁడు చంపుఁడను సిపాయీల నిష్ప్రయోజనరోషణభీషణోక్తులునుఁ గలిగి యాబంగళా లన్నియు నిమిషమాత్రమున భస్మమై నేలఁబడి స్థలమంతయుఁ బీనుఁగు పెంటలతో నిండి నిబిడీకృతమై బీభత్సముఁ గొలుపుచు సాక్షాన్మృత్యుదేవత యందుఁ గలయఁదిరుగుచున్నట్లుండెను. బాణవర్షము మాత్రము మానక కురియుచునే యుండెను. తప్పించుకొనిన కొందఱు పురమునకుఁ బోయిచూడ అంతయుఁ గోలాహలముగా నుండెను. బిడ్డలులేక యేడ్చు తలిదండ్రులును—తలిదండ్రులు లేక యేడ్చు బిడ్డలును నెక్కడఁ జూచినను శవములును మూటముల్లెలఁ జంకల నిడుకొని అడవికి పారిపోఁజూచుచు [illegible]బాణదెబ్బలు తగిలి అక్కడనే పడి చచ్చువారితోను నిండి పురమంతయు హాహాకారిగా నొక్కతూరే ఆర్తనాదము చేయఁదొడంగెను.

పదుమూడవ ప్రకరణము

—:o:—

పూరిల్లు

ఉ. కన్నులచందము న్నగుమొగంబువిధంబును గల్కిపల్కులుం
జన్నులపొంకము న్నడుముచక్కఁదనంబును వీనులందముం
బెన్నెరిగుంపుసోయగము, బిత్తరి మాచెలియందు కాక నే
కన్నియలందుఁ గాన మెగాదిగఁజూడమె మూఁడులోకముల్.

—హేమాంగివిలాసము.

శ్రీవాఙ్మానసగోచరుం డగు సర్వేశ్వరుని జ్ఞాన మతిగూఢము. ఆశ్చర్యకరుండగు నయ్యనంతుని కార్యము లతివిచిత్రములు. అయ్యాలోచనకర్త యాలోచన మపారపారావారము. దురవగాహము. దురూహ్యము. సుస్నిగ్ధము. అత్యంతమహిమాశక్తియుతుఁ డగు నద్దేవుఁడు కేవలము ప్రేమస్వరూపుఁడు. ఘనుఁడు. నిరామయుఁడు. తేజోనిధి. సర్వాంతర్యామి. సర్వసృష్టిస్థితిలయకారణభూతుఁ డగు నవ్విధాతకార్యము లిక్కారణముచేతనే, మానవుల కతివిడ్డూరములై కానఁబడుచుండును. సృష్టి పలువిధములందు నొక్కటి మానవసృష్టి. దీనియందునట్లే స్థిత్యాదులు పలువిధములు. ఆహా మానవలోకమా! దినమున కెందఱు గిట్టుచున్నారు ఎందఱు పుట్టుచున్నారు! ఎన్ని వివాహములు! దుఃఖితు లెందఱు సంతుష్టులెందఱు పేద లెందఱు సాదు లెందఱు. ఎవరెవరి కెట్టి ఇరువులు ఎవరెవరి కెట్టి సదుపాయములు ఏసంఖ్య గొప్పది సుఖించుచున్న వారిదా దుఃఖించుచున్న వారిదా? ఒకేసమయమున నెందఱు నవ్వుచున్నారు కారు? ఎంద ఱేడ్చుచున్నారు కారు? అయినను సుఖదుఃఖము లీశ్వరేచ్ఛాయత్తము లని మాత్రము మఱవఁగూడదు. చదువరీ! చూచితివా? అనంతపుర మిప్పు డెట్టి ఘోరవిపత్తునఁ బడియున్నదో! చూచితివి గదా సిపాయిలకు పట్టిన దుర్గతి? పోనీ. సిపాయిలమాట నటుండనీ. ఇంచుక గ్రామము సంగతి విచారింపుము. నోరెఱుఁగని పసిబాల లీదుర్మార్గులలో నెవ్వరి కెట్టి యపకారమొనర్చిరి? అట యీదుష్టుల క్రూరకృత్యము లెన్నియో గలవు. వానినన్నిటి వివరించుచో చెప్పినవారికిని చెవులొగ్గినవారికిని పాపమే. పాప మా నెత్తురుకండల నెగురవైచి కత్తుల నొడ్డిరి. ముదుసలులను నఱికివైచిరి. యువతుల జెరపట్టిరి. చెరగాఁ బట్టువడినవారి నానాఁటనాఁడే తమదేవతలకు బలియిచ్చుచుండిరి. కొందఱను చెట్లకు వ్రేలాడఁ

గట్టి గుఱ్ఱి నేర్చుకొనవలయు నన్న యిట్లనుచుఁ గోలలతో వేసి చంపుచుండిరి. మఱికొందఱ నురిదీసిరి. మృగతుల్యులగా భావించి మనుజులను వేటాడిరి. రడ్లిళ్లే యనంతపురము నొక్కదానినే యిట్లు చిత్రవధ గావింపలేదు. వారు తాము చనినమార్గమం దెటనెట నేయే గ్రామములు కనఁబడుచుండినవో, వానికన్నిటికి నిదేగతిఁ గలిగించిరి. పురమునకు దక్షిణమున, చిన్నపూరిల్లొకటి మీజ్ఞప్తియం దుండవచ్చును. తద్గృహ మెవరిదో ఎవ రందు నివసింతురో అదెట్టిదో తెలిసికొన నువ్విళ్లూరుచుఁ దరళితాంతరంగులరై మీర లుందురు. కాని పథికుల మగు మన కది చూచినతోడనే ఎట్లు తెలియును? మన మీలోకమునకుఁ గ్రొత్తవారమే. పురదహన మగు నారాత్రి యాయింటియం దొక గదియం దొకపురుషుఁడును స్త్రీయును నిలుచుండియుండిరి. పైన సువాసనగల తైలప్రపూర్ణమగు గ్లోబుదీప మొకటి వ్రేలాడఁగట్టఁబడి మనోహరకాంతుల నీనుచు వెలుగుచుండెను. క్రింద రత్నకంబళి పఱుపఁబడి డింగ్లుతివాసీ లర్హప్రదేశమున వేయఁబడియుండెను. అందొక్కచో నొకకుర్చీ, బల్లయు, నుండెను. గదిమధ్యమున హంసతూలికాతల్ప మొండుండుటచే నది యెవరిదో యొక మహామహులశయనాగారమై యుండు నని మా నమ్మకము. ఆపాన్పుకు దగ్గఱ నీపురుషుఁ డాయెలనాగను, దన దీర్ఘబాహువులతో నక్కునకుఁ జేర్చి పట్టుకొని యుండెను. అతనియఱచేతు లాకోమలి కిరుపార్శ్వముల నణఁచుచుండినవి. ఆదేవిహస్తలత లాతనికరములకుఁ జుట్టఁబడియుండెను. సాక్షాద్రతిమన్మథులపగిది, మనోహరమగు కాంతిని,సూర్యచంద్రులరీతి ధగద్ధగాయమానప్రకాశవంతు లగు, నీసుందరీసుందరు లెవ్వరై యుందురు? పార్వతీపరమేశ్వరులు కారుగదా! సీతారాము లిటు కేటి కేతెంతురు? రాధాకృష్ణు లానాఁడే మాయమైరిగా! అటులేని మ తెవ్వరై యుందురు? వ్రీడాయుతమందహాసదీపితవక్త్రయై, తనశిరంబు నాతనియురంబునకు నమర్చిన యక్కాంతారత్న మత్తఱి, సంపూర్ణమోహం బుట్టిపడ, సుందరమగు తన దివ్యాననముఁ బైకెత్తి యిట్లనుచుండెను: "నాథా మీ రింక నెన్నాళ్లకు వత్తు రట్లయిన?" పురుషుఁడు "సుందరీ నిశ్చయము చేయుటకు వీలులే"దనెను. సుందరి..."మీ రట్లే దీని యొకహద్దు నిర్ణయింపనియెడల, నేను బ్రదుకు టెట్లు? ఇంకను నే నోర్చుకొనఁగలనే? నా...నా..."...ఇక నేమియుఁ జెప్పక ఊరకుండెను. తత్క్షణమే యాసుందరాంగుని రొమ్ముపై రెండుజలబిందువులు పడెను. అతఁ డాబాల యగు గోలశిరముఁ బైకెత్తి చూచెను. అయ్యబల చిఱుగడ్డము నెత్తియున్న వామహస్తమున జరజరలుగా, ఇంకను అశ్రుధారలు, ధారలు ధారలుగాఁ గాఱ నారంభించెను. సుందరుఁ డాయెలనాగను జూచి "సుందరీ! ఏడ్చుట కిది యదను గాదు. ఇట్లు నీ వేడ్చిన కావలసిన కార్యము లెట్లు నెఱవేఱును? దేవీ సుఖమునకు సంతోషించుటయు, కష్టమునకు దుఃఖించుటయు, దుర్బలుల లక్షణము." అని అనునంతలో, ఇంతవఱకు వీరు చెప్పుకొనుమాటలను వినుచుఁ

మోఁకొట్టుచున్నదో యన, "టిక్, టిక్" అని ధ్వనించుచు నాగోడ నున్న గడియారము "టింగ్, టింగ్," అని నాలుగుసార్లు ధ్వనించెను. సుందరీసుందరసింగు లాశ్చర్యపడి గడియారమువైపుఁ జూచిరి. "సుందరీ! చూడుము. మాటలలో కాలమెట్లు మఱచిపోతిమో! నాలుగాయెను. ఇక నొక్క క్షణమైన నిట నిలువరాదు. సెలవిమ్ము పోయెదను." అని సుందరసింగ్ అనెను. అతని తత్తఱపాటును జూచి యక్కంబుకంఠి కలవరపడెను. అంతవఱకు, వీరనిర్ఘరవాక్కుల కించుక భయము దీఱియున్న, యక్కలికి హృన్మందిరమున కిప్పుడు తిరుగా చిచ్చంటింపఁబడియెను. గద్గదకంఠయై "అయ్యా, పోయి రండు. ఏనాఁ డాదేవసన్నిధిని భవన్ముఖారవిందసౌందర్యము నా హృదయమున విద్యుత్కాంతిరీతిఁ బ్రకాశింపఁదొడఁగెనో ఏనాఁటినుండి భవచ్చరణారవిందములనే మనమున నిలుపుకొని నేటివఱకుఁ బూజసేయుచుంటినో అట్టియీదీనురాలినిమాత్రము మఱవకుఁడు. దయయుంపుఁడు" సుందరసింగ్ ఆలోచనలోఁ దిగెను. "దేవీ! నీ విట్లు శోకాంబుధిని మునిఁగియుండ నింక నేనెట్లు పోవఁగలను? కొన్ని దినములవఱకు ఓర్పు వహింపుము. ఇంక నిరువదినములకుఁ దప్పక మఱియొక్కసారి నిన్ను చూడఁగలనని నాయాశ. దైవచిత్త మెట్లున్నదో?" అని మఱల ముద్దిడి పోవనారంభించెను. పాప మాతఁడు సుందరి మూర్ఛిల్లినదియుఁ జూడలేదు. సుందరసింగ్ మనస్సంతయుఁ గలఁతపడియుండెను. రాత్రి పారిన రక్తప్రవాహమునకుఁ బ్రతిబింబమోయన కమలాప్తుఁ డరుణముఖుండై తద్ఘోరకార్యార్థము, రోషారుణితలోచనుఁడై, మొగవెఱ్ఱివాఱి భూపాలకుల దండింప నేతెంచునట్లు అప్పుడప్పుడే ఉదయాద్రి నలంకరించుచుండెను. పెద్దప్రొద్దు విలపించి విలపించి కడ కిట్టిచోట నుండుటకన్న వేఱొకచోట నుండుటయే శ్రేయస్కర మని కాబోలును, శకుంతసంతానములు కొంతసేపు కలకలాలాపముఁ జేసి గూండ్లువదలి బయలకుఁ బోఁదొడంగినవి. ఛీ! ఆ బాలగోపాలము నిరపరాధులగు నిందఱ రక్తముఁ జిందించిన యీమానవాధముల నిదే మ్రింగఁ జూడుఁ డిప్పుడే అనునట్లు తద్భూభాగము దద్దరిల్ల వ్యాఘ్రాదిఘాతుకజంతువులు గర్జించుచుఁ దమతమయిరవులకుఁ బోవుచుండినవి. సుందరసింగట్లే కొంతదూరము పోయి నిలిచెను. అటు నిటుఁ జూచెను. తిరుగ వెనుకకుఁ బోసాగెను. అట్లు పోయి అక్కడను కొంతసేపు నిలిచి అటునిటు దిక్కులు చూడసాగెను. సింగము దారితప్పెను. అతని కేమియుఁ దోఁపలేదు. నిర్ఘాంతపోయెను గాని యానిర్వేదపా టొక్కక్షణకాలమే. ధైర్యమవలంబించి తన కెడమప్రక్క నున్న వేఱొకగదిఁ బ్రవేశించెను. సుందరసింగ్ మఱింత ఆశ్చర్యములో తదంగణమునం బారఁజూచుచుండెను. ఎందులకై అతఁ డచ్చెరువడి చూచుట? అతఁ డాగదిరమణీయతఁ జూచి ఆశ్చర్యపడుచుండెనా? కాదే నెందులకు? అతనికి మెఱుపు మెఱసిన ట్లయ్యెను. ఎక్కడి దామెఱుపు? దేనిఁగాంచి అతఁ డట్లు వింతపడుచుండెను. అతని నట్లు వింతపడఁజేయు సామర్థ్యముఁ గలవస్తు వట నేది యున్నది?

పాతాళలోకమువంటి తద్గృహాంగణరమణీయతఁ గూర్చి యద్భుతం బందుచుండెనా? శ్రావణమాసమునం దుచ్చ్వలితమగుచు పరుగిడు నిర్ఝరముపగిది, అత్యంతశోభాయమానమై అసామాన్యరూపనవయౌవన సుందరగాత్రియై సహాస్యవదనసమ్మిళిత తప్తకాంచనవర్ణసంశోభితమై నవజాతపల్లవీసమున్నతాలకావళియై బాలార్కప్రభాసదృశయై అప్రతిమానశిఖాజాజ్వల్య ప్రభాకాంతిసమున్నతయై శ్వేతపీతాంబరధారిణియై సుగంధసుమాసమిశ్రితమహిమగాత్రయై రోహిణీరంభోర్వశుల నొక్కపట్టున డించి వర్ణనాలోకమున జగదేకరంభయై హాసమ్ముఖియై అనిమేషలోచనపంకజదళయై నొకయప్సరస—కాదు, దేవభామిని—కాదేని సుందరలోకమునకు దర్శనమీయ నేతెంచిన యొకయపూర్వకాంతాశిరోమణి—దేదీప్యమాన సుందరగాత్రయై, ఇందుముఖి యొక్కర్తె ప్రఫుల్లవదనయై ఆన నిరుపమానసౌందర్య కిరణావళుల వెదఁజల్లుచు తన్మూలమున లోకమంతటిని మోహాసముద్రమున ముంచుచు తనకిష్టులైనవారి నాకర్షించుచు భువనైకమోహినిచందమున తదంగణమధ్యమున నున్న నొక పూసెజ్జకు సమీపస్థిత యై నొకమూల నిలుచుండి తచ్ఛయ్యాగ్ర కమర్పఁబడియున్న కటికటమైఁ దనవామహస్తపు మోఁచేతి నునిచి అరవిందపద్మసదృశంబగు తనయఱచేతిని నిగనిగలాడుచెక్కుటద్దముపై నిడి దక్షిణకరము నదేహస్తమునఁ జొప్పించి, అదే మన మందిరకు నెట్లు చూచుచున్నదో! ఎవ రీముగ్ధ? సుందరసింగంత, కొంతసేపు నిమీలితనయనుఁడై యుండి పిదప కన్నులు దెఱచునప్పటి కాయమ భయాశ్చర్యసంభ్రమంబులు మొగమునఁ దోఁప "ఆర్యా! మీరెవ్వ రని" యడిగెను. అప్సరోవీణాగానసదృశ మగు తత్స్వాతిశయమృదుమధురస్వర మాయువకుని హృదయలోకముఁ గలఁచివైచెను. సారెసారె కది ప్రతిధ్వనింప సాగెను. సుందరసింగీవఱ కెందఱనో సుందరీమణులఁ గూర్చి వినియుండెను. ఎందఱనో కనియుండెను. కాని యాతఁ డిట్టివనిత నెన్నఁడుఁ గని విని యుండలే దనిమా యనుకొనుట. కాని యతఁ డట్లేల నిస్స్థితిని తానే మఱచియుండును? అక్కోమలి మృదుమధురస్వరమును దలఁచితలఁచి వీనులకు మఱల మఱల విందొసఁగుచుండెనా? లేక ఆయబల అడిగినప్రశ్నకు జవా బేమి చెప్పవలయునో యని ఆలోచించుచుండెనా? లేక ఆనాఁ డాదేవాలయమునఁ దానడిగినప్రశ్న కిది ప్రతిధ్వనియని ఆశ్చర్యపడుచుండెనా? లేక ఆసంగీతమునకు లయఁ గుదుర్చుచుండెనా? లేక ఆయబలరూపలావణ్యాదులఁ దిలకించుచుండెనా? లేక ఎవ తీబాల యని తనలోఁ దాను మాటిమాటికిఁ బ్రశ్నించుకొనుచుండెనా? లేక ముందుచూచినసుందరికి నీసుందరికిఁ దారతమ్యము లెంచుచుండెనా? లేక అతఁ డీమె నెప్పుడైనఁ జూచియుండెనా? స్త్రీలలో విద్యావతు లుండుట అరుదు. ఉండినను బుద్ధివిశేషము లుండు టసంభవము. విద్యాబుద్ధు లున్నను సుగుణాలుగా నుండుట సున్న. ఈ మూడున్నను సురూపము నాస్తి. కాని కృత్రిమసౌందర్యవతి యగు మా శ్యామల కీ చతుర్గుణములును గరతలామలకములు. అవయవములు సుష్ఠువులు. సుందరములు. సుకోమలములు.

వేణియో మృదువై సాంద్రమై బద్ధమై దీర్ఘమై జడవేయఁబడియుండెను. ఆజడయొక్క చిత్రనిర్మాణ మిప్పుడు మనకన్నుల కగపడకున్నను చంపకవర్ణసంకల్పితారుణవర్ణ సంశోభితంబగు తద్విశాలఫాలప్రదేశమునఁ జుట్టలుచుట్టలుగా చుట్టుకొన నాతురపడుచున్నట్లుండు, నల్లనిముంగురుల ప్రాచుర్యముచే నలంకృత మగుచుండెను. ఆహరిణాక్షిచక్షువులు విశాలములై చంచలములై బుద్ధిచాకచక్యములందు నటన మొనర్చుచు ఎదుటివారి నాకర్షించుశక్తిఁ గల మెఱపువంటి యొకానొక కాంతితో యొప్పులు గులుకు చుండినవి. బహుకాలమునసే ఈవళీకరుఁడు నిస్తబ్ధుఁడయ్యెనో ఏమో! ఆర్యా! మీ రెవ్వ రని యడిగిన ఆయమప్రశ్నకు సుందరసింగ్ బదు లేమియుఁ జెప్పక, "శ్యామలా! బయటికి దారి ఎట్లని యడిగెను?" శ్యామల అధోముఖి యయ్యెను. ఆమె చలించుట లేదు. మోహోదయార్హమగు మాశ్యామలాసురూపసౌమ్యలక్షణాదుల నొక్కనూఱు మాచదువరులకుఁ గనఁబఱుపవలయునని మాకు చాల ఆశ. పద్మసదృశంబగు నాయమముఖరూపరేఖాదులను వివరింప మా కెంతో కోరిక. వసంతకాలపు సంజకెంజాయను ధిక్కరించు నాయబల దేహకాంతిని జూప మా కెంతయో అభిలాష. సూర్యోదయపు కిరణావళుల మనోహరతను గేలియొనర్చు సమ్మోదితసౌందర్యవిశిష్టప్రభావలమును దెలుప మా కెంతయో సంతోషము. కాని యది బొత్తుగా నసాధ్యము. శ్యామల లావణ్యరాశి. ఏండ్లు పదునాలుగు. సుకుమారయగు నామె ప్రత్యవయవముఁ బరిపూర్ణత్వముఁ బొందియుండినది. ఆమె స్థూలదేహ కాదు. హేమకంకణములు హస్తలతలను- వ్రేల నుంగరములును- మొలను బంగరొడ్డాణమును ఒప్పుచుండెను. ప్రాతఃకాలమున వీచు చల్లనిమందమారుతము ఆమె పైఁటచెఱఁగుతో నాడుకొనుచుండెను. ఆమె మాటలాడలేదు. సుందరసింగు ఆణిముత్యములవంటి రెండుజలబిందువు లామె రెండునేత్రములనుండి పడుటఁజూచి మఱింత యాశ్చర్యమగ్నుఁ డయ్యెను. ఆయమ అట నొక్కనిమిషమైనను నిలువలేదు. తిరిగి యాసుందరుని మోమైనను జూడలేదు. ఆమె తలుపుతెఱచి వెంటనే వేఱొకగదికిఁ బోయెను. సుందరుఁ డిది కలయో నిక్కువమో యని వితర్కించుకొనసాగెను. కాని ఎంతోసేపు కాకమునుపే వేఱొకస్త్రీ వచ్చి అతనికి మాటాడుటకైనను అవకాశ మీయక "అయ్యా! నావెంట రండని ముందు నడువసాగెను. దారితప్పిన సుందరసింగు ఆమెవెంటఁ జనెను.

పదునాలుగవప్రకరణము.

భోజనశాల

చ. చదువది యెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చ రచ్చటం
బదనుగ మంచికూర నలపాకము సేసిన నైన నందు నిం
పొదవఁగ నుప్పు లేక రుచు లూరఁగ నేర్చునటయ్య భాస్కరా.

భాస్కరశతకము.

ఈశ్వరుఁ డెంత దయాస్వభావుఁడు! కావుననే ఆయనకు దీనబాంధవుఁ డను బిరుదము సార్థక మయ్యెను. ఏవారికైన నాపత్కాలమున సర్వేశ్వరుఁడు పెట్టనికోట యై యొప్పుచుండును. ఎవరికి ఈలోకమునఁ గష్టములు కలుగవు? కష్టసుఖములు మనుజులకు తమతమ గుణాగుణములను బట్టి తాము చేయు క్రియలకు సంబంధించి వచ్చుచుండును. దీనిని దెలిసికొనఁజాలక మూఢులు దేవుఁ డన్యాయవర్తనుఁ డనియుఁ బక్షపాతియనియుఁ బలుపలువిధముల నిందింతురు. ఆదిన మనంతపురమునకుఁ గలిగిన ఘోరవిపత్తుచే సాఫుగ ననంతపుర మిప్పుడు నిర్జనావాసమై బీడుగాఁ జేయఁబడెనేమో అని మా యనుకొనుట. కాని అనంతపుర ప్రస్తుతావస్థనుఁ జూచిన పిదప మే మా తలంపును మార్చుకొనవలసివచ్చినది. రెడ్డాపురమును పరశురామప్రీతిఁ గావించినను ఇంకను గొన్నియిండ్లు కాలక నిలిచియే యున్నవి. జననష్టము నంత విస్తారము కాలేదు. ఎంద ఱాఘాతకులవాతఁ బడిరో కాని మునుపటిరీతినే కానఁబడుచుండిరి. ఇది యేమై యుండును? వారట్లు తప్పించుకొనుట కెవరైన నేదేని మార్గముఁ జూపిరో! కానియెడల ఆపురజనమున కీ మేలెట్లు కలిగెను? సత్యాసత్యములు నిలుకడమీఁదనే తెలియును. కొంచె మోర్చియుండిన నన్నియుఁ దెలియఁగలవు. మొత్తముమీఁద ఇండ్లలో చాల భాగ మగ్నిదేవునికే సమర్పితములు. తెల్లవాఱినపిమ్మట ఊరంతయు నల్లకల్లోలముగా నుండెను. గుంపులుగుంపులుగా మూలమూలల నిలిచి కాలి కాలి యూడిపడుచుండు గోడల నిండ్ల పురోభాగములఁ జూచుచు, వేడుకపడుచు తమ కీదినము బడికిఁ బోవుట తప్పిపోయినది గదాయని గంతులు వైచుచు చంకలెగురవేయు బాలబాలికలతోను, తమతమ వస్తువాహనాదులు కాలి భస్మమైపోవుచుండఁ జూచుచు, మఱియొక్క మొఱ్ఱోయని నెత్తి నోరు కొట్టు

కొని అంగలార్చు ఆర్తులతోను "ఏమిసెప్పకొంటే నేమున్నది యిప్పు డంతా అయిపోయిన తరువాత? బెమ్మ రాసినరాత ఎప్పటికైనా తప్పుతుందా యేంటి? అంతా ఆపరమాత్ముడు మాయే. దొర లొచ్చిన లేదు. గిర లొచ్చినలేదు. అంతా ఆరు నిర్ణ్యంలోనే వుంది." అని చెప్పుకొను గ్రామ్యవృద్ధులతోను ఇంకను కాలికాలకయున్న సామగ్రుల వెలికిఁ దీయఁ బ్రయత్నించు సాహసజనములతోను క్రిక్కిరిసియున్న యిండ్ల రసవిహారమున. అక్కడ కక్కడ చెదరి కట్టఁబడి యింకను కాలకనిలిచియున్న యుండ్లమీఁద నిప్పుపడినను కాలకుండు నట్లు నీళ్లుపోసి జాగ్రత్తపడుచుకొను మనుజులతోను పురమంతయు గడబిడగా నుండెను. పౌరులిక్కట్టుమవస్థనుండ కాలక నిలిచియున్న యిండ్లలో నొకదానియం దొకయౌవనుఁడు కుర్చీపైఁ గూరుచుండి ముందున్న మేజాపై మోచేతు నిడి తలనించుక ఓరగా వంచి నిటల తటఘటితాంజలుఁడై దీర్ఘాలోచనానిమగ్నుఁడై యుండెను. అతని కెట్టయెదుర వ నొక పురుషుఁడు వేఱొకకుర్చీపైఁ గూరుచుండి అతఁ డేమిచెప్పునో వినఁ నాతురపడుచున్నట్లు తదేకదృష్టి నిలిపి అనిమేషావలోకనుఁడై యాతనినే చూచుచుండెను. రూపలావణ్యాదుల యం దిరువురు నొకరికొకరు మించియుండిరి. ఈవిషయమున నిరువురు నసామాన్యులుగాఁ గన్పట్టుచుండిరి. మొదటిపురుషుఁడు ముఖమున దుఃఖభావముదోఁప దీనాననుఁడై తలయెత్తి ఏదీ ఆకాగిత ?" మని యడిగెను. తత్క్షణమే ఆ ద్వితీయుఁడు తన చొక్కా జేబునుండి యొకకాగితమును దీసి యతనిచేతి కిచ్చెను. ప్రథముఁ డద్దాని నవలోకించెను. అతని యా ప్రస్తుతావస్థఁ జూడ మాకే వెఱపు కలుగుచున్నది. ఇఁకఁ జదువరుల కేమి చెప్పఁగలము? అతఁ డక్షణమే కోపోద్రిక్తుఁడయ్యెనని తమకుఁ దామే ముడివడనడచు ఆకనుబొమలను నవవికల్పితారుణోజ్జ్వలనేత్రము లాదిగాఁ గల యాతని ముఖచిహ్నము లాముఖపటమున జిత్రింపఁబడుచుండ వేఱ చెప్పవలయునే! అయ్యారే! అదుగో చూడుఁడు. అతని ముఖ భావము లెట్లెప్పటప్పటికే మాఱుచున్నవో. కాని యతఁ డేకారణముననో తదుద్రేక మును దత్క్షణమే యడంచుకొనెను. మరల తన పూర్వపరిచితుఁడగు ఆ వ్యక్తిని సుందరసింగ్ అనుజా! దీనినిజముఁ జెప్పుమా అబద్ధమాడకు. ఫరవాలేదు. ఆసత్యములాడి నిష్కళంక మగు రసపుత్రకులమున కొక కళంకముఁ దెచ్చిపెట్టుటకంటె వేఱొక పాతకము గలదే? నీకు నేను చెప్పవలయునే?" సుందరసింగ మితశోకాంధోళితమానసుఁడై అగ్రజు నిపైఁ బడి "అన్నా! చిన్నతనమునుండి నీవు నన్నెఱిఁగియుండియు నిట్లు నొవ్వనాడుటఁ బాడియే? ఇట్టి కర్ణకఠోరపుమాట లాడి నన్నలయించుట కన్న భవన్నిశితకరవాలమున శిరస్సు నరగఁ జేయరాదా?" అని బాష్పాకులితలోచనుఁడై పలికినపలుకులకు శూరసింగ్ కరంబు కగవఁజొచ్చెను. సుందరసింగ్ శూరసింగున కాత్మప్రాణము. అట్లే సుందరసింగునకు శూరుఁడును అన్నకు తమ్మునియం దిసుమంతైన ననుమానము లేదు. కాని అనుగ వలసి దేమో అడిగిచూచెను. అతఁ డనెను: "తమ్ముఁడా! నాకు తెలియును. నీ వబద్ధ మా

డవని అట్టి నీయందుఁ గలదు. నీవెట్టికార్యమున నైనను దుడుకుతనము వహిం తువు. ఆరంభమున నే నెన్నిసారులో చెప్పితిని? ఆయింటివసారాయందు ముందు వెనుకల నాలోచింపకఁ జేసితిమని తప కముప్పు వాటిల్లునని చెప్పలేదా? నీవే యప్పు డేమంటివి? "ధీరోదాత్తులమై విజయలక్ష్మీపాత్రభూతులమై దిగంతములకు యశఃకణము లఁ జిమ్ముచు పైపైకి రాఁగోరు వాశాలతలం దూయెలలూఁగు మన కింత నాఁడు దానిరీతిఁ గాళ్లు ముడుచుకొని కూర్చుండుట తగదని నీవంటివి. నేఁ జెప్పినమాటల వినక పెడచెవిని బెట్టితివి. ఇప్పుడు ముప్పు ఘటిల్లెనా లేదా? చూడుము యుక్తాయుక్తవివేచనములే, నీకున్నయెడల నీవీచీటినిఁ జూచినతక్షణమే ఇది వ్యర్థప్రాంతమో యని యైనను పోల్ప నక్కఱలేదా? తెచ్చినవాఁడు తెలివితక్కువవాఁడై నంతమాత్రమున మనమును తెలివితక్కువవార మని అనిపించుకొనవలయునా? ఏఁడీ యీ చీటిని దెచ్చినవాఁడు?" అని బల్లపైనున్న చిఱుగంటను వాయించెను. తోడనే యట కొకఁడు వచ్చెను. శూరసింగ్ ఆపనివానిని జూచి * "పదియిరవైని పిలుచుకొని రమ్మ" నెను. వాఁ డట్లొనర్చెను. వచ్చినవానిఁ జూచి, శూరసింహుఁడు "మాధవా! దీనినిజము చెప్పుము. ఈచీటిని నీ కిచ్చిన దెవరు? ఇది నీలోనే యున్నది. ఇది నేనిచ్చినచీటి కాదు." మాధవుఁడు నిశ్చేష్టుఁడై నిలువఁబడిపోయెను. నోట మాట రాలేదు. పాప మతఁడు రాత్రి చావు తప్పిన దని సంతోషించెనేగాని అది యింకను తన్ను వెంటాడుచునే యున్నది. చాలసేపటికి తెప్పిఱిలి "అయ్యా నా కేమియుఁ దెలియదు. తమ రిచ్చినదేమో ఇచ్చితి" ననెను. అధికారి అత్యాశ్చర్యసమన్వితుఁడై ఇఁక నేమియు నడుగక వానిని పొమ్మనెను. వాఁడు తనబాధ తప్పినదిగదా యని సంతోషించుచు వెడలి పోయెను. శూరసింగు చాలసేపటివఱకు యోచనాసముద్రమున మునిఁగి అగును వీనిలోప మేమున్నది? వాఁ డొకవేళ ఈచీటిని మార్చినాఁ డనుకొన్నను అందువల్ల వానికగు లాభ మేమియును లేదు. నిమిత్తములేని కార్యమును వాఁడేల గావించును? ఎట్లుఁ జూచినను సుందరసింగుదే నేరముగాఁ గనిపించుచున్నది. ఈచీటి నతఁడే కావించుకొన్నట్లు ఊహింపఁబడుచున్నది. అట్లు దలఁచినను, సుందరసింగ దెట్లు మార్చుకొనును? మార్చుకొని స్వోద్దేశము నెద్దేని నెఱవేర్చుకొనఁదలఁచెనా? అయిన నడిగి చూచెద. అయినను దీనివిష యమున నాలోచింపవలసినవి రెండున్నవి. మొదటిది సుందరసింగు అనృతవాదియా? రెండ వది అతఁ డెప్పుడైన నాయాజ్ఞ నుల్లంఘించెనా? ఈరెండును వానియెడ లేవు. ఏమిచే యుదును? మనస్సు పరిపరివిధములఁ బోవుచున్నది. అధికారి కిదెట్లును తెలుపకవిధి లదు. తెలిసినచో జరుగఁబోవునది ముందే తెలియును. అయిన నేదేని యెంతైనను తొందరపడఁ

* పోలీసు ఉద్యోగు లెవరైనను, పోలీసువానినిఁ బిలువఁగోరినయెడల పేరుఁబెట్టి పిలుచుటకు బదులు వారినంబరు నుపయోగించి పిలుచుట వాడుక. వారి కట్లు ఇవ్వ కు.

గూడదు. అనేకులు గొప్పసంగతులనే యోచింప సమర్థులగుదురు గాని స్వల్పసంగతుల నాలోచింపరు. తత్స్వల్పములే అనల్పములని భావింపరు. కావున తొందర పనికిరాదు, నిదానముమీఁద పోవలయును.

క. వినఁదగు నెవ్వరు సెప్పిన,
వినినంతనె వేగపడక వివరింపఁదగున్
కని కల్ల నిజముఁ దెలిసిన
మనుజుఁడె పో నీతిపరుఁడు మహిలో సుమతీ.

అనునది అసత్యము కాదు." అని శూరసింగ్ పరిపరివిధముల నాలోచించుచుండెను. చదువరులారా! కార్యాకార్యములయందు ముందువెనుకల నాలోచింపక చేసితిమేని తప్పక ముప్పు వాటిల్లునని యారంభప్రకరణమునఁ దమ్మునికి బుద్ధిచెప్పిన శూరసింగే ఈశూరసింగు! ఇప్పు డతనిచిత్త మతనిస్వాధీనమున లేకుండెను. దుఃఖభయాశ్చర్యోద్రేకములను చతుర్గుణంబు లేకమై యతని వాఙ్మానసంబులఁ గట్టివైచినవి. కట్టకడ కొక నిట్టూర్పు విడిచి, "సుందరా! నీవుమాత్ర మీకార్య మొనర్ప లేదుకదా? అనుచు. నేను నిన్ను సంపూర్ణముగా నమ్మినవాఁడను. ఇఁక చింతింప నగత్యము లేదు. అటుపై నేమి నడిచెను?" అని అడుగఁగా దానికి శోకాకులితహృదయుఁడగు సుందరసింగేమని జవా బియ్యఁగలఁడు? దానికి నిట్టూర్పె జవా బయ్యెను. నయనాంతరముల నీరు గ్రమ్మెను. సోదరుఁ డట్లు అశ్రుమిశ్రితాక్షుఁడై యుండుటఁ గనుఁగొనుటతోడనే శూరసింగ్ మనసంతయు నీరయ్యెను. ఇఁక ధైర్యము చెప్పిననేగాని కార్యము కాదని గ్రహించి శోకమగ్నుఁడయ్యు నాసమయమున, దాని నణంచివేయఁ గలిగెను. మందహాససుందరవదనారవిందుఁడై సుందర్! శోకమేటికి? నేనుండఁగా నీకేమి భయము? ఈవఱకు భయమనునది నీలో మందునకైనను గానరాదే? సుందరసింగున కిరువదొకటవయేఁడు నడుచుచున్నను శిశుత్వ మింకను దాఁటలేదు. ఆటపాటలయం దాతఁడు పసిబాలుర మించుచుండును. కార్యావసరంబున నాతఁ డవార్యశౌర్యధుర్యుఁడే యైనను ఇంకను పిల్లచేష్ట లుడుగనే లేదు. మాసుందరసింగ్ చక్కనివాఁడు. గుండ్రనిముఖము. అతనిది మృదుహృదయము. పాపము సుందరుఁడు తలిదండ్రులులేని బిడ్డఁడు. ప్రస్తుతము బంధుమిత్రాదులులేని దిక్కుమాలినవాఁడు. అతనికి అన్నయే సమస్తము. శూరసింగే అతనికి తల్లియుఁ దండ్రియును. అతఁ డాతని కాఱవప్రాణమన్న నందియేమి? ఎవరైన నాతనిఁ దిట్టుదురేని దూఱుఁ బల్కుక నొక్కచోఁ బోయి ఏడ్చి తిరిగి ఎఱుఁగనట్లు వచ్చును. అన్నగా రాతని నెప్పుడేని కసరుకొనిరేని అతఁ డాక్షణ మలిగి అన్నమే మానుకొనును. కనుకనే శూరసింగ్ అతఁ డిట్టివాఁడని గ్రహించి అతని నేమియు ననఁడు. అతని నెప్పుడేని పదరి యెఱుఁగఁడు. ఆతఁడు స్వగ్రామముఁ బాసి

యెఱుఁగఁడు. క్షణమాత్ర మెగపడకుండెనేని పంజరములోని దిగులుపడిన పక్షిరీతి-తల్లిలేని బిడ్డపగిది- పతివియోగమునకుఁ దాళఁజాలని సతికైవడి - తరువులేని లతగతిని - ఉల్లంబునఁ బెల్లుగాఁ దల్లడిల్లుచుండును. కావుననే సుందరసింగిప్పుడు వగచుట. అంతియకాని అతఁడు భయపడి కాదు. అతఁడు తాఁజేసిన తొందరపాటుకార్యమునకై యిప్పుడు త్రొక్కుడు లాడుచుండెను. తాఁజేసిన యనాలోచితకార్యమునకే ఈపరితాపము. తానిప్పుడు తనభావిస్థితిని దనహృదయఫలకముపై లిఖించి, ఆభవిష్యములఁ దెలిసికొన నాసక్తుఁడై గుణించుచుండెను. "అటుపై నేమి నడిచె" నని శూరుఁ డడిగెను. అతఁడు ఇట వ్రాయఁబడియున్న ప్రకారముగా వెంటనే సాయుధుఁడనై నాకొఱకు కనిపెట్టుకొనుచుండిన యొక బైరాగిని కలిసికొంటిని. అతని పేరు కృతవర్మయఁట. అతఁడు తన్నుఁగూర్చి యేమియును చెప్పుకొనలేదు. తా నెవ్వరో తా నేదేశస్థుఁడో ఎంత నొక్కినొక్కి యడిగినను చెప్పక వేఱ్వేఱు మాటలలోఁ బడవేసి "నేను మీయన్నస్నేహితుఁడనే." యని పలుమాఱు నిన్నుఁగూర్చి చెప్పుచుండెను. "నేను మీయన్నయానతిని గైకొని నిన్నొకచోటికి గొంపోవఁదలఁచియున్నాఁడను అక్కడ నీవు చేయవలసినకార్యము నీకు తెలుపఁబడును. అంతవఱకుఁ దెలుపకుండ ఉండవలయు ననియే మీయన్నయాజ్ఞ. కారణమేమో నాకునుఁ దెలియదు" అని అనుచుండెను. అదియుఁగాక అతఁడు నన్ను చూడఁగానే నీపేరేమని నన్నడిగినప్పుడు నేను "ప్రసన్నసింగ్" అను నామాఱుపేరునే చెప్పితిని. అతఁ డప్పుడే మందహాస మొనర్చి మీ రబద్ధమాడుచున్నారు. అయినను మీమాఱుపేరును నాయొద్ద జెప్ప నక్కఱలేదు. మీరు నాకు బాగుగ తెలియుదురు" రని అనుటచే నే నతని పూర్తిగా నమ్మితిని. అతఁడు నన్ను ఊరివెలుపలికిఁ దీసికొనిపోయి ఒక చుట్టుదారిని ఇచ్చటికి కనతిదూరమున నున్న పూరింటఁ బ్రవేశపెట్టెను. ఆయిల్లు బయటివారికంత చక్కఁగాఁ గనిపింపదు సరేగదా దానికి చుట్టును నాలుగుగోడలు లేనియెడల దానిని దప్పక గొడ్లపాకయని చెప్పవచ్చును. కాని నిజమునుబట్టి చూడ నది యిల్లు కాదు. అది యొక గృహమునకు దర్వాజామాత్రమై యున్నది. మేమిరువురము నాచిన్నయింటిని బ్రవేశించుటతోడనే కృతవర్మ ఆనాలుగవమూల నుంచఁబడియున్న ఏదో బరువైన పదార్థమును క్రిందినుండి పైకి లేవఁదీసెను. తత్క్షణమే అం దొక్కచో ద్వార మొకటి వెలువడెను. అటనుండి క్రిందికిఁ బోవు మెట్లారంభమయినవి. మన మెద్దియేని ఒకభవనమునఁ బ్రవేశింపఁ గోరితిమేని క్రిందినుండి పైకెక్కవలయును. మే మట్లుగాక క్రిందికి దిగితిమి. నేను ముందు నడచుచుంటిని. సగముదూరము దిగినపిమ్మట వెనుకఁదిరిగి చూచితినిగాని కృతవర్మ కానరాలేదు. నే నాశ్చర్యపడి మఱల పైకెక్కితిని గాని ద్వారము మూయఁబడియుండెను. తెఱచువిధము తెలియక కొంతసేపట్లే నిలఁబడి, కడకొకించుక ధైర్యము దెచ్చుకొని దీనియంతమేమో కనుఁగొనవలయు నను తలంపున తెగించి కడపటికు [illegible]

పిమ్మట నే నప్పు డది యొకపాతాళభవనమనియు దీనిఁ గుత్సితులగు దుర్జను లెవ్వరో తమ దురాలోచనలు దుష్కార్యము లితరులకుఁ దెలియకుండుటకై నిర్మించి యుండనోపుదురని యనుకొంటిని. కాని నేను తిరిగి వచ్చునప్పుడు నే నాతలంపును మార్చుకొన్నాఁడను. చీఁకటిలో నాకు దానిపనితన మేమియుఁ దెలియలేదు గాని ఉదయమున నేను బయలుదేఱు నప్పుడు దాని అసామాన్యరూపనైపుణ్యాదులఁ జూచి ఇది దేవశిల్పినిపుణత్వమో కాక మయనిర్మితమో అని ఆశ్చర్యం బుప్పతిల్ల నమందానందముఁ జెందకపోలేదు. నిజముగా ఈయుఱుకు నే నట్టిదానిఁ గూర్చి వినిగాని కనిగాని యుండలేదు. నేనచ్చటికిఁ బోయినపిదప సర్వము మాయగాఁ గనఁబడెను. ఇంద్రజాలమని భ్రమించితిని. పోరులేకయే శత్రువులమధ్యఁ జిక్కితినేమో యని కూడ భయపడితిని. అనుమానించితిని. తుద కిది కలయో నిక్కమో యనికూడ కలవర మందవలసివచ్చెను. కలెక్టరుదొరగారు పిలిచిన ఆదినము నేను దేవళమున నుంటిని గదా? నే నట నొక రాకేందుబింబాననను దిలకించితిని. దానిమూలమున నే నే నక్కడ నంత ఆలస్యము చేసితిని. ఆదినమే నాకున స్వప్నమెయందు అనురక్త మయ్యెను. ఆ త్రిలోకమోహినియే నా కాయధోలోకమునఁ గనిపించెను. నన్నటకుఁ బిలుచుకొనివచ్చిన కృతవర్మ అప్పుడే మాయమైపోయెను గదా? నా కేమియుఁ దోఁపక ఇంక నేమి జరుగునో చూతమనుచు ఎదురఁ గనఁబడుచుండు గదిఁ జొచ్చితిని. అయ్యాంగణరాజమునకు నాలుగుగుమ్మము లుండెను. నేనందుఁ బ్రవేశించి ఏద్వారమునఁ బోవలయునో అని యోచించుచుంటి నందు మూడుద్వారములు తమంత తామే బంధింపఁబడెను. ఆచే తెఱువఁబడియున్న ఎడమగుమ్మమును బ్రవేశించితినేగాని వాటి నట్లొకేక్షణమున మూసినవా రెవరో తెలియఁజాలకపోతిని. కృతవర్మ తెలివి కచ్చెరువడితి. నే నాగది విడిచి ఈగదికి రా వేగమే మొదటిగదిని వెలుఁగుచున్న దీప మాఱిపోయెను. నేను నిలుచుండి యుండిన గదిదీపముమాత్ర మాఱలేదు. గది అత్యంతము రమణీయముగానుండి సువాసనలతో నిండియుండెను. మధ్య నొక పందిరియును మంచమును, దాని కెదుర నొక మేజాయును కుర్చీయును నందుపై నొక యువిదయును కూర్చుండి పుస్తక మేదియో చదువుచుండుట గోచర మయ్యెను. నే నాయువతిని బోల్చితిని. అదే. ఆమొదటిదే. ఆదేవాలయమునఁ గనఁబడ్డదే! ఆశ్చర్యపడితిని. డెందమున నమందానంద మొందితిని. తరుణమును చక్కగా నొనగూడెనని తలఁచితిని. నన్నటకుఁ దీసికొని వచ్చిన స్వామికి వందనము లర్పించితిని. చిత్తము నాయత్తపఱచుకొని, సుందరీ యని పిలిచితిని." సుందరసింగింతవఱకును చెప్పి యాఁగెను. "తరువాత?" అని శూరసింహుఁ డడిగెను. "తర్వాత పరిచయము చేసికొంటిని." శూరసింగ మెందుఁద్రొక్కఁబడిన కాలాహిమాడ్కి కోపోద్రిక్తుఁడై కండ్లెఱ్ఱఁజేసికొని "ఛీ... నీచా, నాయాసక్తమగు ఈనీచరిత్రము నాకింకను జెప్పఁబూనుచున్నావా?" అని గద్దించిపలికిన పలుకులకు సుందరసిం గించుక నవ్వి, "అన్నా! కొంచెముసేపటి యూ

తుచ్ఛభోగమునకాశించి, క్షత్రియమహిమలకు దూర మగుదునే?" శూరుఁడు శాంతుఁడై "తర్వాత?" "తరువాత యోగి యెవరో? తా నెవరో? ఆనగర మెవ్వరిదో?" యను ప్రశ్నలనడిగి కనుఁగొనవెంచి సుందరి నడిగితిని. కాని యామె తనపేరు సుందరి యనియు నీకానాఁడు కనపడ్డ ఆ బాలిక పేరు శ్యామల యనియు మమ్మును పిలిచిన యువతి పేరు రుక్మిణియనియు మేము ముగ్గుర మక్కసెల్లెండ్రమనియు తల్లి లే దనియు తండ్రి యొకకార్యార్థమై వేఱొకగ్రామమున కరిగియున్నాఁడనియును యోగి యెవ్వరో తెలియదనియు," చెప్పె నే నాదినము యోగివేషమున నామెయొద్దకుఁ జని ఆమె చేతికిఁ గట్టిన తాయెతుఁగూర్చి యించుక ప్రశంసించి, అందు మడువఁబడియుండిన, నారాయణమంత్రము గూర్చి మాటిమాటికి పొగడి యూరకుండెను. నేనింకను నొక్కొక్క యడుగఁదలచితిఁ గాని ఆమె కనిష్టముగా నున్నట్లు తెలిసికొని అడుగుటను మానుకొంటిని. సుమారతి మూడుగంట లుంటిని. ఇంతలోఁ దెల్లవాఱెను. నేను సెలవుపుచ్చుకొని బయలుదేఱితిని నే నాగది దాటి రా వేగమే మార్గమును గుర్తింపలేక చీదఱపడి వేఱొకగదిఁ బ్రవేశించితిని అచ్చట నొక గంధర్వస్త్రీ ప్రత్యక్ష మయ్యెను. ఋషివేషమున నున్నప్పు డామెను జూచియుంటిని. కావున శ్యామలా యని పిలిచి మార్గము నడిగితిని, కాని యక్కలికి కులుకు పలుకు నింకను గలుగుకొనునని నా హృదయము గలఁచి వైచుచున్నందున సంగిటఁ గాలుపెట్టినవాని చందమున నున్నాఁడ నని అశ్రుజలపూరితలోచనుఁ డయ్యెను. శూరసిం గాతని బాల్యచపలత్వమున కించుక నవ్వి "సరే, ఈ యేడ్పెందుకు? పిమ్మట కార్యమెట్లు నడిచెను?" సుందరసింగ్... "అంతట నాయమయు నదృశ్యయై క్షణకాలములో నింకొకయాఁడుది అగపడెను. క్రొత్తగా నగపడిన ఈ స్త్రీ నడివయస్సుగలది. అది నన్నార్యా! నా వెంట రం" డని నాముందు నడువసాగెను. నే నామెను ఈసంగతులఁ గూర్చి యెంత అడిగినను మాఱుపలుకక నన్నా తొలుతఁగనఁబడిన మెట్లయొద్దకుఁ గొనివచ్చెను. తలుపు తెఱవఁబడియే ఉండెను. కావున ఆమె యొదిగి ప్రక్కన నిలుచుండి, "అయ్యా! మీరడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తరము లియ్యలేకున్నందులకుఁ జింతిల్లెద. క్షమింపుఁడు. ఏమి చేయఁగలను? అధికారుల ఆజ్ఞ అట్టిది" అనెను. నేను పైకెక్కి ఆగడప దాటి తిరిగి చూచితిని గాని, ముందరిపూరిల్లు తప్ప వేఱేదియుఁ గనిపింపలేదు. నేను దాటిన ఆగడపసహా నాకగపడలేదు. క్రమ్మఱ నగ్నిదగ్ధంబైన యీగ్రామమును కండ్లఁజూచితి. కాని అన్నయ్యా! ఈగ్రామము తగులఁబడినదికదా? మఱి పౌరుల కీసంగతి యెవ్వరో తెలిపినట్లును వారు ముందే తమకుఁ గావలసిన వస్తువాహనాదులఁ దీసికొని సురక్షితమైన తావులకుఁ జేరుకొనినట్లును, ఈ సురక్షితమయిన స్థలము నావార్తఁ దెలిపియున్నవారికే తెలిసి యున్నట్లును వినికిడి. ఇది నిజమే కదా? "శూరసింగా! బాలుని నిష్కాపట్యమును సర్వ్యయత్యాగమునుఁ జూచి అట్టివాని కట్టిశిక్ష కలుగునుగదా యని అమితముగా మనోవ్యథఁ జెంది

ఏదో నిశ్చయించుకొన్నట్లు అగపడెను. కొంచెము సేపటికి కతఁడు "నేను నదియే ఆలోచించుచున్నాఁడను. వారీపోలీసువారి కేల తెలుపలేదో? తెలిపిన నింత నష్టమై యుండదు. ఇప్పుడు మాత్ర మెన్ని ప్రాణములు పోయినవి కావు? మనవారివి కాక" అని చెప్పునంతలో నటకు అపూర్వకాంత యొకతె వచ్చి నిలువఁబడియెను. ఆమెను జూచి,...నది అన్నదమ్ము లిరువురు తమమాటల నామె విన్నదేమో యని గాబరాపడిరి. కాని ఆమె ముఖభావములఁ జూచి లేదని అనుకొనిరి. అగ్రజుఁడామెతో "కమలా! వేళైనదా?" యని అడిగెను. కమలా "ఇంకను అయినదా? అని అడుగుచున్నారా? లెండు. కాళ్లు కడుగుకొనుఁడు. మీ యాలస్యమే గాని భోజన మెప్పుడు తయారుగానే ఉండును. తామసించిన చల్లారఁగలదు. అదియు వడ్డించువారును మీయెదుటనే ఉన్నను, మీరు దానిఁజూచి చూడనివారిరీతి 'తయారైనదా? వేళైనదా?' అని అడుగుచుందురు. అని చిఱునగవు పెదవులయం దంకురింప దరహాసితవదనయై శూరసింగ్ మోమును సుందరసింగ్ మోమును తిలకించుచు జలపాత్రము నట దించి శూరసింగు నింకొకమాఱు చూచెను. కాని ఈసారి శూరసింగు చాలసేపటినుండి వచ్చుచున్న నవ్వు నాపుకొనలేక అంగీకారసూచకముగాఁ దల పంకించి రాబోవుభయవిచారాదుల నొకమూల కొత్తిగించి, చిన్నినవ్వు నవ్వెను. కమలయు నవ్వుచుఁ బోయెను. కాని సుందరసింగు వీ రిరువురినవ్వును జూడలేదు. పిదప అన్నదమ్ము లిరువురు మజ్జనభోజనాదుల నెరపి ఉద్యోగశాలకుఁ బోయిరి.

శ్యామాసుందరము — రెండవభాగము

:o:

మొదటి ప్రకరణము

పటకుటీరము

గీ. నాఁడు ద్రౌపదిపడిన బన్నములు చూడ
నోర్చినప్పుడె యింతకు నోర్వఁ జెపుమ
యంత గడచిన దుఃఖము లనుభవింపఁ
గలవె లోకంబువారికిఁ గమలనాథ.

—భారతము

ఆహాహా! దైవమా! ఎంతటివారి నెంతటిగతికి మార్చితివి! ఆగర్భశ్రీమంతునికడుపునఁ బుట్టి - తత్తుల్యునిఁ జేపట్టి - కడ కిట్టి వెతలపాలు కావలసివచ్చెనా? ఔరా లోకమాయా! కష్టసుఖములకు పతుము లున్నవి. కాకున్న నవి యిట్లేల గుంపులు గుంపులుగా వచ్చుటయు గుంపులుగుంపులుగాఁ బోవుటయు నుండును? తగిలిన కాలికే తగులుచుండవలయునా దెబ్బ? నొగిలినకొంపె నొగలవలయునా? పగిలిన గుడ్డే పగులుచుండవలయునా? అయ్యో దైవమా! నీకతినత్వమునకు నే నేగురి నైతినా? లోకమున నెంద ఱెందఱు లేరు? వారి కందఱకు నిట్లే కలుగుచున్నదా? నేఁ గావించినయపరాధ మేమి? ఛీ... నాయది ఎట్టి ముండజన్మము! నాథా! నీవు పోయినదాదిగా నాకన్నియు నిడుములుగా నే కనఁబడుచున్నయవి. నీవు నాచెంత నున్నంతకాల మీ యజ్ఞాతవాస మొక యజ్ఞాతవాసముగాఁ దోఁపలేదే! ఇప్పుడు నాగతి యేమి? నీకొఱబడినిగూర్చి యించుకైనను తెలియదాయె. ఇక్కడనే ఉండినయెడల, మన యీబీదబ్రదుకు సుఖమయముగానే ఉండియుండును. అయ్యో తండ్రీ! చేతనున్న దానిని విడిచి వేఱొకదాని వెనుకఁబడుట వెఱ్ఱితన మని నే నానాఁడే చెప్పితినిగదా? దినములు మంచివికావు. బయటికి వెళ్లిన ఎవరికంటఁ బడుదువో? ఎట్టి కీడు కలుగునో? ఏనాఁ డెట్టిముప్పు ఏవారిచే నెట్లుగా కానున్నదో ఎవరెఱుఁగుదురు? అని నే నెన్నియోవిధముల బోధించితి. నీవు వినలేదు. వినలేదని నేను నీమీఁద నేర మాపాదింపఁ దగుదునా? ఎట్లు విందువు? ఇట్టికష్టములు కలుగునని కలకంటిమా? అప్పటి యీ నీస్థితి మృత్యుముఖప్రవిష్టవని ఎట్లు తెలియును? హా....జీవితేశ్వరా

మనోవల్లభా! మనోహరా! నిన్నుఁ గుఱించి తలంపఁ దలంప నా గుండియ లదరుచున్నవి. అయ్యో నే నెట్టి మొండిదానను? నిన్నా దుష్టులపాలుజేసి - నిన్నామృత్యువు పాట్ల—ఓసీ నే నెంత అజ్ఞానను? ఒకవేళ నానాథుఁ డున్నాఁడో ఏమో? ఏసంగతియుఁ దెలియక నే నెట్లాయనను మృతునిగా భావింతును? నేనాడుకొను ఈ నా మాటలు నాప్రాణేశ్వరుఁ డేచాటుననుండియైన వినుచుండిన నన్నేమనును?" అని పలు భంగులఁ బలవించుచు తనకుఁదా ధైర్యముఁ దెచ్చుకొనుచు కట్టతెగినయేటిచందమున ఆపుకొన్నను ఆగక తమకుఁదామే స్రవించు నశ్రుధారలం దుడుచుకొనుచు వీడినకుచముల యలంకారములు నల్లలనాడ విముక్తకచబంధశ్రేణియై మలినాంబరధారిణియై మేఘమండలమునుండి వెలువడు కౌమోదినిపగిది ధూళిధూసరితంబయ్యును నిరాహతకాంతిచ్ఛటలఁ జిమ్ము వజ్రముమాడ్కి మలినమగు వస్త్రిముచుడినిగల భూషణముకైవడి నిత్తడిపాటివిన కనకశలాకభాతి నొక్కయపురూప - శరదిందువదన - మరాళగమన - కంబుకంఠి - తలోదరి - పికభాషిణి యగు స్త్రీరత్న మొక్కర్తు ఉత్తరదక్షిణహిందూస్థానములకు మధ్యనున్న వింధ్యాటవియం దొకపటకుటీరమున మస్తకన్యస్తహస్తయై - వెలుఁగుచున్న ఒకచిన్నదివ్వె కెదురై గోడ కానుకొని కూర్చుండి యుండెను. అట్టితఱి నాయర్ధరాత్రి బయట నెవ్వరో తలుపుఁ దట్టి "రోహిణీ! రోహిణీ! యని పిలువ నారంభించిరి. విలాపాంబునిధి నిదివఱకే మునిగియుండు రోహిణి యించుక భయభ్రాంతచిత్తయై ఎవ్వ రావచ్చినదని తనలోఁదానే విస్మయం బందసాగెను. జవా బియ్యలేదు. ఒకవేళ నే ననుకొన్నట్లు నానాథుడేమో? కాదుకాదు. స్వరమాయనదికాదే? ఏమో ఒకవేళ మాఱిపోగూడదా? సంవత్సరమాయెను గదా వెళ్లి. అదిగో యింకను గొట్టుచున్నారే? కుజను లెవ్వరేని దుష్కార్యము నేదేని జరుప నేతెంచియుండరు గదా? లేదులేదు. స్వరమో నాకీవఱకే పరిచయమైనదిగా కనఁబడుచున్నయది. అయినను పోల్చుకొనుట కష్టసాధ్యముగా నున్నది. ఒకవేళ నాబంధువులలో నెవరైన నయియుందురో? అగును. అయిన నిదియే నిజమైయుండును. కాదేని నాకు తెలిసినవారిలో నెవరైన నయి యుందురు. అంతియఁగాని యొరులుకారు - అనుకొనుచు సందేహావస్థం జనియు. తలు పింకనుఁ దట్టఁబడుచునే యుండెను. రోహిణి ధీరతతో ఎవరది అని యెలుగిచ్చెను.

"భగవదనుగ్రహ మగు నొక సహాయమును"

ఇంతవఱకు నామెను కలఁతపఱచి ముంచ నుంకించు వ్యసనాంబుధ మిపు డెటనో ఇంకిపోయెను. ఆ కనకాంగి సంతుష్టాంతరయై తటాలునఁ దలుపుఁ దీసి ఆనందాతిశయమున ఒళ్లుమఱచి అన్నా యని అఱచి - వచ్చినయాతని మెడపైఁ బడియెను. చెకుముకిరాయి నొకదాని నొకటి రాచుకొన్నపుడు నిప్పుకలుగుచున్నది. పదములకు పదములు సంధించునపుడు వైకల్పికత యుద్భవించుచున్నది. అట్లే సంతోషమునకు సంతోష మెదురైనప్పుడు అశ్రు

రూపమున నొకవిధమైన దుఃఖము కలుగునేమోయని మాయభిప్రాయము. అట్లయిన దుఃఖమునకు దుఃఖము తారసిల్లినచో సంతోష ముద్భవిల్లునా యని పాఠకు లడుగవచ్చును. కాని యొకదానికొకటి సంధించునప్పుడు తద్వ్యతిరేకమే కలుగునని కాదు మాచెప్పునది. తదేకజాతిద్వయ మేకీభవించుతఱి తత్సంబంధ మగు వేఱొకతత్త్వము విస్పష్ట మగును. వ్యసనమును వ్యసనము డీకొన్నప్పుడు బుద్ధిమాంద్యమును, తన్మూలమున వినాశమును వికల్ప మగును. ఇఁక చింతకు ఆనంద మెదురైన తదానందము రెట్టింపఁబడునని వేఱె చెప్పవలయునే? రోహిణి యట్లు పలుబాములఁ గుడుచు నీసమయమున, "తనకు సాయమును" అను మాట వినఁబడినతత్క్షణమే తత్స్వరము తనకు చిరపరిచితమైన వాటిలో నొకటి యని నిశ్చయించుకొన్నతోడనే కలిగిన సంతోషమునకు, ఇప్పు డెదురైన మూర్తి దర్శనముచే కలిగిన సంతోషము పరంపరైనప్పుడు, బహుకాలబంధుదర్శనదుఃఖ మాదేశమయ్యెను. అయ్యిరువురు నొక్కముహూర్తకాల మట్లేడ్చి యూరకుండిరి. కొంతసేపటికి రోహిణి, "యన్నా కూరుచుండు" మని యాసన మొక్కదానిఁ జూపి, తాను నొక్కచో నాసీనయై "అన్నా! ఎట్లిక్కడి కింత యర్ధరాత్ర మరుదెంచితివి? మేమిట నున్నట్లు మీ కెట్లు తెలిసెను" నని మృదుభాషిణియై యడిగిన యమ్మగువప్రశ్నమునకు, మనంబున ఘనంబగు నెయ్యము పొడమియు సందేహావ్యసనావస్థలఁ దగుల్కొని కన్నీటఁదోఁగుచు అసమానరూప నవయౌవనసౌందర్యవతి యగు నాయమ పూర్ణరాకేందుబింబాననముఁ బుట్టు సుందరకిరణము లాచిఱుదివ్వెలను కిరణావళులను మిశ్రితమగుచుండ శ్రీమపుష్పము కరణి కందిన యస్నిగ్ధతమోమును వీక్షించి, యాక్షత్రియపుంగవుండు, కృష్ణసింగిట్లు చెప్పఁదొడఁగె. "చెల్లీ! మీకొఱకు నాయనయును నేనును మిగుల శ్రమపడి దిక్కుదిక్కుల వెదకి వెదకించి వేసారి స్వగ్రామముఁ జేరితిమి. గాని ఇంటిని గోదన వినజాలక నేను మనస్సు మనస్సులోలేక జనకుని కొక్కనికి మాత్రము చెప్పి ఇలువెడలి నేఁటికి పదునేను దినముల క్రిందట, ఢిల్లీ పురమున బావను గనుఁగొంటిని. పూర్వాధ్యాదులు కొంద ఱాతని నటుఁ గనుఁగొని అతనిపై బలమైన కేసు నొకదానిని అన్యాయ్యముగా మోపి అధికారుల కప్పగించిరి. కాని సేనాపతిప్రేరణముచే న్యాయాధిపతి యాతనిని విడుదలచేయఁ నెంచి రాజవంశస్థుఁడు - కావునను మీఁదుమిక్కిలి సర్కారువారి కధికముగ సాయ మొనరించినవాని కుమారుఁ డగుటచేతను - అతనిని రాజభక్తుఁగ నునిచెను. కాని దుర్మార్గుల నిందాస్పద మగు మాటలఁబట్టియు వైరుల తొందరలఁబట్టియు నాతని నింగ్లాండు పార్లమెంటు[illegible] మునకుఁ బంపనెంచి ఆఱుదినముల క్రిందటనే పడవెక్కించిరి. నా కీసమాచా[illegible] దెలియదు. ఆతఁడే చెప్పఁగా వింటిని నిన్నుఁ జూచుటకుఁ గొన్ని దినములు [illegible] మించెను. కాని నాకు కుటుంబ మున్నదని విన్నచో నాదుష్టులు వారి [illegible] యని మొదటనే యనుమానించి, తా నొంటరిగాఁడ నని చెప్పుకొంటి నని [illegible]

యిన నైదారు నెలలలో కేసు గెలిచి ఇంగ్లీషువారిచేతనే సత్కరింపఁబడి తిరిగివచ్చెదననియు నంతవఱకు నిన్ను మాయింటియొద్దనే ఉండుమనియుఁ జెప్పి తాను వెడవెళ్ళెను. నౌకారోహణమైన యాపదియునాఁడే పడవ బ్రద్దలైనదనియు నెవరో యొకరిద్దఱుతప్ప అందఱు మరణించిరనియు కబురు వచ్చెనని చెప్పి యటుపై నేమియుఁ జెప్పలేక పోయెను. పిడుగు పడ్డట్లు కర్ణకఠోరంబగు నీమాట చెవినిబడుటయే తడవుగా రోహిణి నెత్తి నోరుఁ గొట్టుకొని భోరున నేడ్చుచుఁ "అట్టా! నే నెట్టి పాపాత్మురాలను? బయటికివెళ్లి కష్టములు తప్పింతువనియు నిఁక సుఖముగా నుందుమనియు గంపెఁడాసతో నుంటిని. కాని యిట్లగునని కలలో నైన ననుకొనలేదు. ఆహా...హా... నాథా! ఇఁక నెటుపఁ బోదును? నీవులేని యీబ్రతుకు నాకేటికి? చిన్నతనమునుండి గారాబముగా పెంచిన ఈ సుకుమారదేహ మింక నీతియోగమున కెట్లోర్వఁగలదు? వలదు. స్వామీ! నాకీబ్రతుకు వలదు. కాని నోరెఱుఁగని యీపసిబాలల నెవ్వరి కప్పగింతును? హా! మాలదైవమా! ఎంతలో నెంత గావించితివి? నిరపరాధుల మగు మమ్ము నిట్టి వెతల పాల్సేయుట నీకు తగునే? ఆరంభమునుండి మమ్ము నీ కడగండ్లలోనే ముంచి కడకీ గతి విడిచితివా! ఈకార్యముతో గాని నీకు తృప్తి కాకపోయెనా? ఇంతలోనే నీకండ్లు కుట్టెనా? ఇంతలో నామనోహరునకు నూఱేండ్లు నిండెనా? ఇంతలో ఈ పాపమృత్యువాసన్నము కావలయునా?" అని వాపోవుటఁ జూచి కృష్ణసింగ్ ఎట్టకేలకు ధైర్యము తెచ్చుకొని- చెల్లీ! గతించిన కార్యమున కింకను వగవనేల? కానున్నది కాకమానదు. సమస్తము భగవదధీనము. అయినదానికిఁ జింతించిన లాభ మేమి? అని క్రింద వెలుఁగుచున్న దీపము నెత్తి పాన్పుపై నిదురించుచున్న బిడ్డలదగ్గఱకుఁ బోయి- హంసతూలికాతల్పమునఁ బండుకొనియున్న రామలక్ష్మణులపగిది- కుశతల్పముపైఁ బవ్వళించియున్న కుశలవులరీతి- భూలోకమున కేతెంచిన మన్మథులమాడ్కి- బాలభాస్కరులగతి- స్వతేజస్సున దర్భశయ్యపై సుందరరూపులు అగు నాడింభకులు రూపరేఖాదులయం దచ్చుగ్రుద్దినయట్లొక్కలై జనకుని ప్రతిబింబమోయన తమ చిన్నికాలుసేతుల నొండొరులపై వైచికొని నిద్రాసుఖమున నున్న ముద్దులుమూటఁగట్టు నామూర్తిద్వయముఁ గని అచ్చెరువడి "కుఱ్ఱలారా! మిమ్ము సృష్టించిన యీశ్వరుఁ డెంతనిర్దయుఁడు? సర్వేశ్వరుని సర్వకార్యములును మేలునకే పరిగణింపఁబడు ననుమాటయే నిజమయ్యెనేని ఈ కార్యమున మీ రెట్లు వృద్ధిఁగావింపఁబడుదురో చూచెద గాక యనివేఁడి యశ్రుధారలు వర్షింప నాపాపల ముద్దిడుకొని" చెల్లీ అని పిలిచి దుఃఖాతిరేకమున మూర్ఛన మునిఁగి, స్మారకముతప్పి పడియున్న రోహిణికి శీతలోపచారములు చేసి చెల్లె భయపడకుమనియె. గాని రోహిణి యన్ననో ఓదార్పు నొందనొల్లక "అన్నా? యిఁక నాకేటికి పాపపుబ్రతుకు? బిడ్డలను గారాబమునఁ బెంచుకొనుఁడు. నాకీబ్రతుకున హితవు

కనిపించుట లేదు. నేను నా భర్తనే యనుసరించి రసప్రత్యాఖ్యానమును గాపాడుకొనియెద" నని దుఃఖాతిశయమున నోడలెఱుఁగక పలికినపలుకులు ములుకులవలె చెవులకు నాట "రోహిణీ! శోకించి యింకను చేయున దేమి కలదు? నీ వట్లు సహగమనము చేయు నెంతువని నేను కలలోనైన ననుకొనలేదు. పూర్వీకులు బుద్ధిహీనులై అజ్ఞానాంధకారమున బడి సహగమనము గావించుకొనుచుండిరి. అదియొక మహాపరాధము. భగవదనుగ్రహమగు నాయువును తృణీకరించి అప్పుడే ఆత్మహత్యను జేసికొనువారెట్టివారో వేరే చెప్పవలయునే? లేదు. అదియే సరియైనచో పురుషులేల ఇట్లొనర్పరు? ఇంతకన్న పాపము వేరే కలదే? నీవిట్లు చచ్చినను నరకమే గదా గతి! ఈమాత్రపుఁ గష్టమున కోర్వలేనిదానవ దెట్లోర్వఁగలవు? సహగమనము చేసి ఈచిన్నబిడ్డల నెవరిపాలు గావింప నెంచితివి? భూలోకమున నిట్టి యాపద మీయొక్కయింటికే సంభవించెనా? పరులకుఁ గూడ నా? లెమ్ము నేను రేపు ఇటనుండి బయలుదేఱెదను. సాధ్యమైనంతత్వరలో కూలిమనుజుల సాయమున నింటియందు సామానునంతయు గొంపోవుదము. నీయిష్ట మెట్లో అట్లు చెప్పుము. నీయిష్టమేమి? చెల్లీ బిడ్డలపేళ్లేమి? నాయన అడిగిన చెప్పవలయును గదా? "అని యన, రోహిణి పెద్దవానిపేరు హేమసింగ్, చిన్నవానిపేరు రామసింగ్. కాని నీవనునట్లు అప్పుడే పోవుట నా కంతగా నిష్టము లేదు. రెండుదినము లుండి పోమ్ము.

రెండవప్రకరణము

---*---

వివాహము

ఆ. పడఁతి మోసె నొకఁడు పడఁతి మేసె నొకండు
పడఁతి నురముఁ జేర్చి బ్రదికె నొకఁడు
పడఁతికొఱకుఁ బెక్కుపాటులు పడి రయా
విశ్వదాభిరామ వినుర వేమా.

వివాహ మనునది భగవద్విధివిధాన మగు నొకయీవి. పరిశుద్ధమైనది. దివ్యమైనది. ఘనమైనది. వ్యభిచారమునకు విఱుగుడును సంసారగృహమున కొక ద్వారమువంటిదియు నైయున్నది. మానవునికి గల మూడవస్థలలో కడపటియవస్థకు ఆరంభపు మెట్టు. ఇది మనకు సంతోషదాయకము గదా? పెండ్లి యనల్పమైనది. కావుననే ప్రతివారును సాధ్యమైనంతమట్టుకు దీనిని ఘనముగాఁ జూతురు. ధనికులుగాని బీదలుగాని తమతమ సామర్థ్యముల నిండే చూపుదురు. తమతమబుద్ధివివేకముల నిండే వికసింపఁజేయుదురు. ఘనతను బొందవలయునన్న ధనమును వెచ్చింపవలయును గదా? ఆకారణముచే కొందఱు ధనికులు విశేషవిత్తమును ఖర్చుపెట్టుదురు. మరికొందఱు కులీనులైనను సమస్తమున కాధారమైనది డబ్బే యని యెఱిఁగినవివేకులు కావున వెచ్చము నట్టే ఖర్చుపెట్టక తగు మాత్రముగ పోవుదురు. మఱికొందఱు పులిని జూచి నక్క వాతఁబెట్టుకొన్నట్లు తా మంతధనికులు కాకున్నను— తమ కంతసామర్థ్యము లేకున్నను— వారంతవారుగా నుండ నెంచి— తలకుమించిన అప్పులు చేసికొని— సంకటములపాలగుదురు. కళ్యాణము పూర్వకాలమున ఈరీతిని జరుపఁబడుచుండెను. కాని ఇప్పటివలె ముక్కుపచ్చలాఱని పసిబిడ్డల పెండ్లిండ్లు చేయుచుండుట లేదు. బాల్యవివాహ మను నీ మూఢాచారము పూర్వపు ఆర్యరాజులకు పృథ్వీరాజజయసింగులకాలమున ముష్కరతురుష్కు లీదేశమునందు దండెత్త నారంభించిన యాదివసములలో నియమితమైన క్రూరాచారము. పెండిలి యన్న నేమో ఎందులకో యనుసంగతులు కొంచెమైనను తెలియని బిడ్డలు తమకే పెండిలి కావింపఁబడుటఁ గాంచి "పెండ్లా మెందుకు? మగఁ డెందుకు? పెండ్లి యెందుకు? పెండ్లి అనగానేమి?" అను మొగలగు ప్రశ్నల గ్రుచ్చి గ్రుచ్చి యడుగుచు పెద్దలకన్న ముందే పిల్లలఁ గనఁజూతురు. కావుననే ఎందఱో బాలికలు వయసునకుముందే ఋతుమతు లగుట నెందఱో బాలురు ఆయుర్బలముల క్షీణింపఁజేసికొనుట నా వయసుననే పుట్టినవా రగుటచే నా బిడ్డలును అల్పాయుష్కులును బలహీనులు నగుదురు. సాధారణముగా ఆ పిలబిడ్డలు పురుటిలోనే చత్తురు. చావక బ్రతికినను ఆబ్రదికినంత కాలము కడు దుర్బలులుగా నుందురు. ఆబ్రదుకును ఎంతోకాల ముండదు. కాలక్రమమున ఈమూఢత్వము బలిసి వివాహానుకూలవిషయముల నాలోచించుటయే మానివైచిరి. అందు ప్రధానమైనది వయస్సు. దీనిఁగూర్చి కించిత్తైనను యోజింపరు. కొన్నిసమయములయందు ముప్పదేండ్లవరునికి అయిదేండ్లవధువును దెచ్చి కట్టిపెట్టెదరు. బాల్యవివాహములఁ గూర్చి కొందఱిట్లు కొందఱట్లును బలుకుదురు. కొందఱు కూడదందురు. కొందఱగునందురు. ఆచే మాయభిప్రాయము నిందుఁ బొందుపఱచుచున్నారము. ఒకవిధముగా బాల్యవివాహములు మంచివే యైనను కాలమట్లుగా కాక వేఱువిధముగా నున్నచో తదనుగుణముగఁ బోవలయుఁగదా? స్వయంవరమునకు మించినది వేఱొకటి గలదే! వయస్సునకు రాకమున్నే బాల్యవివాహములఁ గావించినట్లయిన కడకు వారు వయస్కులగుసరికి ఇరువు రొండొరుల కిష్టులగుదురో కారో గదాయని మాయనుమానము. సతిపతులు భిన్నాభిప్రాయులైన ఆసంసారముగతి వేఱె చెప్పవలయునె? ఇట్లని మేము ఆచిఱుదాంపత్యమును పూర్తిగా విసర్జించుట లేదు సుండీ. ఏమందురేని ఎట్టఁజూచిన నీకాలమున అనిష్టాదులచే నొండొరుల సహింపమిఁజేసి పండువంటి కాఁపురము లెన్నియో పాడగుచున్నను విద్యాపథమున కీచిఱుదాంపత్య మొక పెనుగొండయై తిన్మాలమున ఐహికాముష్మికసుఖంబులం దజ్ఞానులఁగా నొనర్చినను అందఱు నట్టివారమే యని చెప్పుటలేదు. అట్లు చెప్ప వలనుపడదు. ఎట్టిచిఱుతప్రాయమున జతపఱుపఁబడినను మరణపర్యంతమును విడువని సద్గుణసంపన్ను లెందఱో గలరు. కాని ఇట్టివారు మిక్కిలి కొద్ది.

మన కథాకాలమున నొకనాఁటి ఉదయమున, వింధ్యపర్వతారణ్యప్రాంతములలో, వివాహమహోత్సవ మొకటి కడువేడుకగా జరుగుచుండెను. మార్తాండకిరణసమేతములై రెండుపల్లకు లాజనార్ణవమున చిఱుదోనెలరీతిఁ గదలి పోవుచుండెను. ఒక్కొక్కపల్లకియందును, వధూవరులు నవవస్త్రాలంకృతులై కూరుచుండియుండిరి. ప్రస్తుత మిందు జరుగు రెండుపెండ్లిండ్ల నుండు పెండ్లికుమారులును పెండ్లికుమార్తెలును ఏప్రాయమువా రని మా చదువరు లడుగవచ్చును. పాఠకులలో "మాఘటమున ప్రాణ మున్నప్పుడే మాబిడ్డలకు పెండ్లైనచో, ఆ బొమ్మపెండ్లిండ్లనైనఁ జూచి, సంతసింతుము. వారు కాలము వచ్చుసరికి మే ముందుమో, ఉండమో" అనువా రుండినయెడల మాజవాబునకుఁ దప్పక సమ్మతింతురు. ఆ చిన్నదంపతులు చూచుటకు కడు ముచ్చటగా నుండిరన్న నందాశ్చర్య మేమున్నది? ఆ చిన్నిపెండ్లికొమారిత లిరువురును ముక్కుపచ్చలారనికందువులైనను బాలే

ఆహారముఁగాఁగల పాపలైనను ఇంకఁ నెదుగని పింఛ్రుకలుగల బోడితలలే యైనను వెనుకభాగమున స్వర్ణరజతమగు జడబొంతు లమర్పఁబడి బట్ట లేలాగో నగ లేటికో యనునర్థంబు సుంతైనను తెలియని బిడ్డలైనను, ఇంకను చెవులు ముక్కులైనను కుట్టఁబడకున్నను, ఆయా స్థలములయందు నగలుమాత్రము హాజరై యుండుటయును పెద్దదైన ఖ్యాలపగిడి, పెద్దచీరలు ధరింపఁబడియుండుటయును జూచినప్పు డెవరికి ముద్దు గులుకదు? అవి రెండు పెండ్లిండ్లు. వధూవరులు నలువురుఁ బసిబిడ్డలే. పెండ్లిండ్ల లరణ్యమున జరుగవలయు నని మీ రడుగవచ్చును. కాని వానికన్నిఁటికి మున్ముందు జవాబు లియ్యఁబడును. అరణ్య మంత భీకరముగా లేకున్నను, పెక్కుచిక్కుదారు లందుఁ గలవు. అయ్యవి సధారాణులకే గాని పరులకు గావు. కొన్నిమార్గములు కొంతదూరము పోయిపోయి, పిదపఁ దమకుఁ దామే నిర్గమించును. మరికొన్ని ఒకదానికొకటి సంగమించుకొనుచుండును. తత్ప్రదేశ మన్నఁ గొండలమయము. మనకుఁ గనఁబడుచున్న యీకల్యాణబృంద మిప్పుడే కొన్నికొండలఁ జుట్టి, ఒకటిరెండుకొండల నెక్కి దిగి, ఈ మైదానమునఁ బ్రవేశించెను. మైదానమునకు మూడు ప్రక్కలును ముక్కోణాకారముగా కొండ లావరింపఁబడి ఒకప్రక్క మాత్రము సమమార్గముగా నుండెను. అటునుండి వచ్చువారుగాని పోవువారుగాని, ఇందే కొంతసేపు విశ్రమించుట కలదు. పెండిలివారు తమపల్లకుల నట దింపి, వృక్షచ్ఛాయలం దందఱుఁ గూరుచుండిరి. పెండ్లిపల్లకుల వెనుక ఇంకఁ నైదారుపల్లకులు వచ్చుచుండెనవి. వానియందు స్త్రీజనము కూర్చుండియుండిరి. మధ్య నొకయువకుఁడు, మధ్యందినమార్తాండుఁ డో యనఁ దేజరిల్లుచు శ్వేతాశ్వముపై నెక్కి వచ్చుచుండెను. అటువెనుక సుమారు నలువదియైదు లేక నలుబదియారేండ్లవయసుగల, వేఱొకపురుషుఁడు వేఱొకయశ్వముపై వచ్చుచుండెను. నడుమనడుమ బంధువర్గములోనివా రటునట తక్కినవారి రీతినే మెల్లగా మాటాడుకొనుచు, కాలినడకను వచ్చుచుండిరి. ఇంక నంద ఱొక్కచోఁ బ్రోగు కాలేదు. వెనుకటివా రింకను వెనుకనే యున్నారు. అత్తఱి నాకస్మికముగా, సంతోషముతో నాడుచుఁ బాడుచు వేషకసంతువారితోడను కూలిపనులు మున్నగువానిఁ జేయుటకై నేమింపఁబడియుండు కార్యనిర్వాహకులతోడను, సంతోషమధికమై కుత్తుకనిండుగఁ ద్రాగి ఒడలెఱుఁగక పడుచు లేచుచు వచ్చు త్రాగుబోతులతోడను, నర్తకగాయకులతోడను వాద్యముల వాయించు మేళగాండ్రతోడను నిండియుండు నాపాంథులపై, రాళ్లవర్ష మెచ్చటినుండియో కురియ నారంభించెను. అందఱు విభ్రాంతిపడి నలువంకలఁ దేరిపారి చూడసాగిరి. శిల లత్యధికముగఁ బడుచుండుటచే, గుంపున కలకలము పుట్టెను. అఱుపు లెక్కువాయెను. త్రాగుబోతుల తందనా లాగిపోయెను. ఆయాసపడుచు వచ్చువారి ఆయాసము నిలిచిపోయెనో హెచ్చయ్యెనో. కాని స్త్రీల, బిడ్డలయు నేడ్పులు హెచ్చయ్యెను. మేళగాండ్ర సన్నాయిమేళములం పాఱిపోయెను. ఊఁ వారిచేతులలో లేవు. వారును లేరు. పాప

ము వారెకడే కూలి. రాళ్లు అన్నిప్రక్కలనుండి వచ్చుటచే శత్రువులే ప్రక్కనున్నదియును తీర్మానించుట కష్టతరము. ప్రజలలో గాబరా అధికమయ్యెను. అందువలనను జనము చెదరిపోయెను. కొంద ఱీవంకకుఁ గొందఱావంకకుఁ బాఱిపో నారంభించిరి. కొందఱు నిలుఁ నిలుఁడని ధైర్యముఁ గొలుపుచుండిరి. ఇట్లు చెప్పువారిలోఁ గొందఱు తమతమసామర్థ్యములఁ జూపుటకిదే తరుణమని కాఁబోలు వచ్చువారికి ధైర్యమిచ్చుచు, తాము తమకాళ్లకు బుద్ధిచెప్పుచుండిరి. కొందఱు హాత్, ఘాత్, అని వట్టి యదలింపుల నదలించుచుండిరి. మఱికొంద ఱారాతిప్రేతలఁబడి ఘాతనొంది బాధపడసాగిరి. పైచెప్పఁబడ్డ అశ్వారూఢు లీసవ్వడిని విని తమగుఱ్ఱములఁ బరుగెత్తించి ముందుకు వచ్చిరి. కాని కార్యము కాకపోయెను. ఎవరో కొందఱు ఆకొండలమీదినుండి దిగి గుంపుమీదఁ బడిరి. వెనుకటి అశ్వారూఢుఁడు, ముందున్న శ్వేతవాహనునిఁ జూచి కృష్ణా! కృష్ణా! మగవారి నందఱిని ధైర్యముఁగలిగి నిలుఁడని చెప్పుమని కేకవైచెను. ముందున్న కృష్ణసింగ్ "సరే, నాయనా మీరు రాకలరు. రావలదు మీరు చెప్పినయట్లిదే చెప్పుచున్నాను. కేనును బోయలును నిలిచి దొంగలను రూపుమాపెద" మని ప్రత్యుత్తర మిచ్చెను. కాని అప్పుడే పాపము కొందఱ నాదొంగలు కొట్టివేసిరి. ఇఁక నాపెండ్లిగుంపున మిగిలినవారిరువదిమంది యుందురేమో? వారియొద్దనైనను ఆయుధములు లేవు. దొంగలో సాయుధులై మీఁదఁబడిరి. సంఖ్యలో నేబదిమందికి పైగ నుండిరి. పెండ్లికార్యమునకై ఎవ రాయుధముఁ దెత్తురు? 'కత్తిలేనివాని గొఱ్ఱెకూడ కఱచుఁ' నను సామెత నెఱిఁగియుండుటచే కాఁబోలు కృష్ణసింహుఁడుమాత్ర మొక్కఁడికి బయలుదేఱినను, ఆయుధమును గొని తెచ్చుటఁ దప్పడు. ఎంతటి బలవంతుఁడైన నొక్కఁ డేమిచేయఁగలఁడు? అతనితండ్రి నలుబదియాఱేండ్లవాఁడైనను ఈకాలమున మఖమున మడుతలుగాని, నడుము వంగుటఁగాని, చేతకఱ్ఱగాని లేనివాఁడై మంచిపిక్కబలిమిఁ గలవాఁడుగా నుండెను. యుద్ధములం దారితేఱినదిట్ట. కాని ఏమిచేయును? నిరాయుధుఁడు. బోయలును తదితరులును తమతమ బడితలు వగైరాలను పట్టుకొని యుద్ధమునకుఁ దలపడిరి. వారిని చంపి వారి ఆయుధములనే పుచ్చుకొనవలయునని కృష్ణసింగ్ తలంచెను. ఆ సింగము మొలనున్న పట్టాకత్తిని దీసి, చేతధరించి, ఒడుపుఁదప్పిన త్రాఁచుపగిది ఆఁకటిచే నకనకంబడు బెబ్బులిభాతి చిచ్చుఁ జొచ్చి చీకాకుపడుచు కంటఁబడు మృగాదులఁ జెండాడు కంఠీరవముమాడ్కి, మధ్యందినమార్తాండునికైవడి, ప్రళయకాలరుద్రునిభంగి, రౌద్రాకారుఁడై ఆయుధోపయోగమునందలి నేర్పుచే కత్తులచే నరికట్టఁబడిన భద్రుఁడో యన చుట్టుఁగత్తులే కనిపించుచుండ, మెఱుపుమెఱిసినయట్లు తళతళయను కత్తులకాంతు లుప్పతిల్ల ఖడ్గధారల తాఁకుడులచే, ఖణేల్, ఖణేల్, అనుధ్వనులు చెలరేగి నిప్పులు రాలుచుండ ఒక్కుమ్మడి వారిపై ఢీకొని ఒకొక్కదెబ్బకొకటి, రెండు, మూఁడుతలకాయల చొప్పున పుచ్చకాయలగతి నెగుర

వేయుచుండ, ఒంటనున్న శ్వేతపీతాంబరము లారక్తమున సిక్తములై తడిసియుండ, తన పైఁబడు కత్తుల నలుఁగులను బాణవిద్యయందలి నైపుణ్యముచే నతిలాఘవమునఁ దప్పించుకొనుచు, ఒకటిరెండుదెబ్బ లడపాదడపా తగులుచుండినను సరకుగొనక తనకు సహాయులైన ఆ యిరువదిమందిలో నిప్పుడెందఱో కూలినను కొలువక అం దెందఱో పారిపోవుచున్నను వెనుదీయక జంకక కొంకక అందఱిని జంపిగాని విడువఁగూడ దను నిశ్చయముఁగలవాఁడై నిర్భయుఁడై కృపాణహస్తుఁడై అనేకులను యమపురి కతిథులఁ గావించుచుండెను. వా...వా...... చెక్, చెక్, చెక్. చెక్, ఒకటి, రెండు, ధీ...వెయి, వెయి. కృష్ణా, విడువకు...ఆహా, సమరోత్సాహుఁడగు నాతనిజనకుఁడును ఊరకుండక చచ్చిన యా దొంగల సైనికులలో నొకని ఆయుధమును గైకొని అగ్నికి వాయువు తోడైనట్లు కుమారునికి తోడై శౌర్యమున కుమారస్వామి కీడై అనేకులను హత మొనరించుచు భీమసింగు అను తన నామమును సార్థకపఱుచుకొనుచుండెను. పోరు ఘోర మయ్యెను. దొంగలును భయభ్రాంతులైరి. కృష్ణభీమసింహుల చాతుర్యమున కచ్చెరువుపడిరి. అందుచే నందఱు నిద్దఱిని జయించుట కష్టమని నిశ్చయించుకొని, కృష్ణసింగ్ సమరనందడిని తండ్రిని విడిచి కొంచె మావల రణ మొనరించుచుండుతఱి భీమసింగ్‌పై హాయని నలుఁవు రొక్కమాఱుగఁ బడిరి. అతఁ డెవని కని జవాబిచ్చును? గ్రుక్క త్రిప్పుకొనుటకుఁగూడ వ్యవధి లేకుండెను. అయిననాతఁడు ధైర్యపడక చెక్కుచెదరక పుత్తిల పూలబంతులపగిది నెగిరించుచు, సమయమునకు మంచికత్తియే దొరకినదని సంతోషించుచు నాహావ మొనర్చుచుండెను. కాని యాతని యా స్వేచ్ఛావిహారమున కిప్పు డడ్డు కలిగెను. వెనుకనుండి యొకఁ డేమాఱుపాటునవచ్చి, "ఓరీ! ఎక్కడికిఁబోదు విదే నీగతి చూచుకో" మ్మని, చెప్పుచుఁ గత్తి నెత్తి నఱుక నుద్యమించుచున్న యాచోరునిఁ జూచి భీమసింహుఁడు, "ఛీ... నీచాధమా; ఇదియా నీధైర్యము? ప్రగల్భములతోఁ బనియేమి? రా" రమ్మని తిరుగునంతలో నాతనిపై బలమైనదెబ్బ పడెను. భీమసింహా మాదెబ్బను సహింపనోపక, చెలరేగిన మత్తగజముకరణి తోఁక ద్రొక్కిన త్రాఁచు భాతి, మండిపడుచు గుద్రుఁడై, కండ్లెఱ్ఱఁజేసి ఓరీ నరాధమా, నీవు నీనలుగురిదారి నే పోపొమ్మని, కిడింగున నొకటే దెబ్బ కాతని మూర్ధవిహీనునిగా నొనర్చెను. అతఁడున్ను నట్లే నేలకొరగెను. ఇంతలో పరాక్రమించిన, కృష్ణభీమసింహుల ప్రతాపానలమున కాఁగలేకయో దళశతకిరణములచే వేఁచుచు సహస్రమయూఖుని యస్తగమనమున కూరటఁ జెందియో ఇకఁ బోరువారు లేకయో అం దొక్కఁడైనను చోరుఁడు కన్బడడయ్యె. చావక మిగిలిన బోయ లారుగురు, నలువంకలఁ జూచి, అం దొక్క పల్లకియుఁ గనుపింపమి వ్యసన భయాశ్చర్యంబు లొక్కటై మనమునఁ బెనఁగొన ఖిన్నమానసులై పెద్దగా నేడ్చుచు ఒకపెద్దగోయిఁ ద్రవ్వి అందు మృతుఁడైన భీమ్సింగ్ యొక్కయు, తదితరులయొక్కయు శవములు పైచి కొఱప్రాణముతో నేలపైఁబడియున్న కృష్ణసింహు నెటకో గొంపోయిరి.

మూడవ ప్రకరణము

చరిత్ర

వ. తనకు ఫలంబు లేదని యెదం దలపోయఁడు. కీర్తిఁ గోరు నా
ఘనగుణశాలి లోకహిత కార్యము మిక్కిలి భారమైన మే
లనుకొని పూని శేషుఁడు సహస్రముఖంబుల గాలిఁగ్రోలి తా
ననిశము మోవఁడే మఱి మహాభరమైన ధరిత్రి భాస్కరా.

—భాస్కరశతకము

ఇప్పటికి సుమారు రెండువందలయేండ్లక్రిందటనే యాంగ్లేయు లీదేశమునకు వచ్చి రనియు, సుఖులై నెమ్మదిగా వర్తకముచే కాలముఁ గడపుకొనఁ జూచువారిని కొఱవితోఁ దలగోకినకొనినయట్లు తత్కాలమున హిందూస్థానము నేలు మహమ్మదీయరాజులును హిందూరాజులును ఇతరులగు నైరోపీయవర్తకులును గిల్లి జగడము పెట్టుకొనిరనియు మనకు బాగుగ తెలియును. ఆంగ్లేయులను సింహములకుఁ బోల్పవచ్చును. సింగము బెబ్బులిరీతి క్రూరమైనది కాదు. నిగర్వి. వ్యాఘ్రము తన కాఁకలి లేకున్నను కంటఁబడిన యెట్టిజీవినైనను జంపివేయును. మృగేంద్రమన్ననో అట్లుచేయక ఆఁకలితీరుపఱుకు మాత్రము దెంతటి భీభత్సమునైనఁ జేయును. గాని ఇతరసమయములందు శాంతము వహించును. హార్యక్షమునకు రూపము చిత్రమైనది. బూడిదవర్ణముగల దానిరంగునుగూర్చి మేము చెప్పుట లేదు. గాని దానిముఖముఁ గాంచిన నెట్టి సాహసప్రాణియైనను జంకక తప్పదు. అయినను వెనుకభాగమునఁ జూచిన నెట్టి పిఱికిపుక్కయైనను లక్ష్యపెట్టదు. అట్లంటిమని దాని నల్పముగా నెంచనగునా! హిందూమహమ్మదీయరాజుల కేసరి అంభీకరి పేరు విన్నంతమాత్రమున నెట్టివారికిని గుండెలు గూండ్లు కెక్కును. ముక్కోస్నె మెక మాహారార్థమై యొకానొకప్పుడు దినమున కిరువది ముప్పదిమైళ్లుకూడ నడచిపోవును. కంఠీరవమన్ననో అదియట్లుచేయక ఉఱుముకంటెఁ దన మేఘగర్జనచే తన ఒక్క అదలింపుచేత నే ఎల్ల ప్రాణులనుఁ దల్లడిల్లునట్లుగ నొనర్చి క్షుద్బాధ దీర్చుకొనును. పంచాస్యము దయాసత్యశౌచాదిగుణములకు నిలయము. బుద్ధిబలము దేహబలము అదిగాఁగల్గు నరపతికంటె దీమృగపతి. నిద్రావస్థనున్న సింగమును వెనుకభాగమున జూచియే గాఁబోలు నల్పమని యెంచి తమ స్వహస్తములతోఁ దట్టివేసిన తురుష్కపఠానులకుఁ దగినశాస్తి యయ్యెను. హిం-

దూరాజ్యలక్ష్మి కడకు మృగేంద్రమునే వరించి దేవేంద్రపదవినున్నట్లు అఖిలసుఖము లనుభవించి లక్ష్మి ధైర్యముగలవాని యెదురొమ్మునే తాండవమాడుచుండునను సామెతను సార్థకపరిచెను. లక్ష్మి సతతము ధీరులనే పెండ్లాడవలయునను పెంకిపట్టుదల గలది కావున నే దానికిటు లయ్యెను. "తావలచినదే రంభ తామునిఁగినదే గంగ" అనువారి కెవరేమి చేయఁ గలరు. మొండిపట్టుగలవాని కెప్పటి కేనియు గీడు కలుగకమానదు. అపాయమున్నచోట నుపాయము నుండకమానదు. లక్ష్మి యొక్క ధీరగుణముచే కాదు. అన్ని గుణములనుఁ జూచి మతి వరింపవలసియుండెను. హిందూలక్ష్మి యట్లుగాక, అనాలోచితముగ ఒక్క శౌర్య మును మాత్రము గాంచి ఉప్పొంగి అతిశయపడి వరించి, మహమ్మదీయ బానిసత్వమున, కడునిడుమలఁ గుడిచెను. "పెండ్లి పెండ్లియనఁగ వేరిగె బుగ్గలు పెండ్లైన మరునాడే సగ్గ బుగ్గలు." ఒకనిద్దుఱఁ జంపనిదే వైద్యుఁడు కాఁడనునట్లు పడక గాని కష్టము తెలియదు అటు నిటు చక్కఁగా నాలోచించి, కడకు మంచివానినే మోహించిన భరతలలామకిప్పటికి మంచిదినములు వచ్చెను. మున్నెన్నఁడుఁ బొందని హాయి నిప్పు డాయమ ఆంగ్లేయప్రభుత్వ చ్ఛాయ ననుభవించుచున్నది. "ఎన్నఁడు నెఱుఁగనివాఁడు గుఱ్ఱము నెక్కిన వెనుకకు ముందుకు" అనునట్లు మితముతప్పినసుఖ మియ్యఁబడుటచే, నాయమ్మకు మత్తెక్కెను. "పరిపూర్ణ సుఖంబు లధికబాధల కొఱకే" అను వాక్య మెంతయో నిక్కమం బని చాటఁ గోడంగెను. మోటువానికేమి తెలియు మొగలిపువ్వు వాసన యనునట్లు ఆంగ్లేయ పరిపాలనమునఁ గలుగు సుఖముల నామె చూచుటతోడనే, భయకంపిత యయ్యెను. తనకుఁ గనఁబడు నావైచిత్ర్యసృష్టిఁ గాంచి, అవి తనకై వచ్చిన సుఖములని గుర్తెఱుఁగక, అసుఖములని ఎంచి భర్త కెదురుతిరిగెను. ఈ సుప్రసిద్ధమగు సిపాయిలతిరుగుబాటు జరిగి యిప్పటికి నూరేండ్లయ్యెను. కాని జనరల్ హావెలక్ అను నొకమహానీయుఁడు, విశ్వాసు లగు కొందఱు రాజభక్తశ్రేష్ఠులసాయమున ఆయల్లరి నతిశీఘ్రమున నణఁచివేసెను. అట్లు సాయమొనరించి, ప్రఖ్యాతికెక్కినవారిలో ముఖ్యుఁడు దేవసింగను నొకరసపుత్రవీరుఁడు. ఇప్పుడు చిత్తూరని చెప్పఁబడు ఉదయపుర మీతనిరాజధాని. వీరు సుప్రసిద్ధప్రతాపులు. కళంకరహితమగు క్షత్రియకులము వీరికులము. వీరిది మీవారను నొక సంస్థానము. ఇయ్యది రసపుత్రసంస్థానములలో నొకటి. సంగారాణావంశీయులు. తురుష్కుల కెప్పటికైనను మోకాలొడ్డినవారు కారు. వారిలో నెవరితోనైనను సంబంధబాంధవ్యము లనఁగా, వియ్య మందుటుండలేదు. వీరికి ఆరంభమునుండి చిత్తూరే రాజధానిగా నుండెను. కొంతకాలమునకు ముందు ఈ వంశజులలో నుదయసింగను ప్రముఖుఁడు రాజ్య మేలుచుండెను. ఇతఁ డక్బరునకు లోఁబడక అతనిస్నేహమునకును సమ్మతింపనందున ధీశాలియగు నక్బరు చిత్తూరును ముట్టడించెను. అతఁ డక్బరుపరాక్రమమును నివారింపలేక చిత్తూరును విడిచి ఆరావళికొండలకు పారిపోయి అటనుండి నిజరాజధానిస్వాధీనార్థమై వచ్చుచుండియు

నొకప్పుడును సఫలకాముఁడు కాకయే కాలధర్మ మొందెను. అతనికుమారుఁడు ప్రతాపసింగనువాఁడు అతనియనంతరము అంతటిపౌరుషశాలియై చిత్తూరును దేను స్వాధీనపఱచుకొనువఱకు గడ్డమును మెలివేయననియు, గడ్డిపాన్పుపైనే పరుండుననియు, పర్ణముననే గాని వేఱొకదానియందు భుజింపననియు శపథమొనరించి విఫలమనోరథుఁడై కడ కొకచోట నూత్నపట్టణ మొక్కదానిని సృజించి దానికి తనతండ్రిపేరుతో నుదయపుర మని పేరుఁ బెట్టెను. ఇప్పటికి నీరాజులు ప్రతాపసింహుని శపథమును గౌరవించి నెఱవేర్చుచున్నారు. మన కథాకాలమునాఁటికి దేవసింహుఁ డుదయపురమును ఏలుచుండెను. ఆ కాలపుజను లీక్రొత్తగాఁ గల్పింపఁబడిన అయోమార్గములను తంత్రీవర్తమానములఁ జూచి భీతిల్లి ప్రస్తుతము హిందూస్థానము నాక్రమించుకొనియున్న ఆంగ్లేయులను నిశ్శేషముగా మట్టుపెట్టఁదలఁచి అనేకు లొక్కచోఁ బ్రోగై పెక్కురఁ జంపివైచిరి. పెట్టెలోని బట్టల నన్నిటిఁ గొఱుకుట కొక్క చిమ్మెటయే చాలు నన్నట్లు నానాసాహెబువంటి ఇద్దరు ముగ్గురు రాజద్రోహులచే హిందూదేశ మంతటికిని జిచ్చంటింపఁబడెను. దేవసింహుఁడీయల్లరిని జనరల్ హావెలక్కునకుఁ గుడిభుజముగానుండి సిపాయిలు వశపఱచుకొన్న ఢిల్లీ మొదలగు స్థలములను దిరిగి తీసికొని రాజద్రోహానలము నంతటి నార్పివైచెను. అందుచే ముష్కరులగు రాజద్రోహులు కొందఱాతనిపైఁ బగఁబట్టిరి. అతఁడీసంగతి నధికారులకుఁ దెలియఁజేసెను. ఇంగ్లీషువా రాతనికడకు సహాయార్థమై కొంతసైన్యము నంపిరి. కాని శత్రుబలమై తనసైనికులే తన్ను తుదముట్టింపనాయత్తపడినందున నాతఁడు తనప్రాణములు కాపాడుకొనుటకై రాఁబోవుచున్న ఇంగ్లిష్‌సైన్యముకొఱకు వేచియుండుటకు వీలుపడక అదిరాకమునుపే నవయౌవనరూపవిలాససద్గుణరాశియగు పద్మిని యను తనభార్యను, ఒక్కఁడై అయిదేండ్లవాఁడగు రూపుసింగను తనప్రియపుత్రుని, వెంటఁగొని పలాయితుఁ డయ్యెను. అట్లు పారిపోవుచున్న దేవసింహునకు దిక్కులేనివారికి దేవుఁడే శరణ్యమైనట్లు మార్గమం దొకఁ డెదురయ్యెను. తనకుఁ బ్రాణస్నేహితుఁడును సమీపజ్ఞాతియు నైన ఆ పాంథుఁడు భీమసింగనువాఁడే. దేవసింగును దనయింటికిఁ గొంపోయి, ఆదరించి ఒకటి రెండువారములలో, రోహిణియను తనప్రియపుత్రికను ఆతనికుమారుఁడగు రూపుసింగున కిచ్చి వివాహముఁ గావించి దేవసింహును గౌరవించెను. కాని అచిరకాలములో నాతనికిఁ దననిమిత్త మాంగ్లసైన్య మొకటి సహాయముగా వచ్చి శత్రువులఁ బాఱఁదోలి తనకై వెదకుచున్నారని తెలియుటచే దేవసింగత్యంతము సంతుష్టాంతరంగుఁడై, తనకుటుంబమును నెమ్మదిమీఁద స్థిరపడిన పిమ్మట రప్పించుకొనఁదలఁచి యటనే ఉండ నియమించి విశ్వసనీయు లగు భటులలో నిరువదిమందిని మాత్రమే వెంటఁబెట్టుకొని బయలుదేఱెను. కాని విధివశమున నింగ్లిష్‌సైనికులచే పరిభవింపఁబడి పారిపోయివచ్చుచున్న యాతనిశత్రువులే అతనికెదురైరి. పాపము దేవసింగేమి చేయును? ముష్కరుల ప్రాణ మున్నంతవఱకు నేను

యుద్ధరంగమున బలియిచ్చి "జగత్తున నింతటియుద్ధనిపుణుఁడుకూడ కలఁడా? యని యాతనియనుచరు లచ్చెరువడ తన బాణవిద్యాపరాక్రమాదులఁ జూపి తాను వీరమరణ మొందెను. ఘోరమగు ఈ మరణవార్త భీమసింగింటికిఁ దెలియుటతోడనే, ఎంత నివారించినను వినక పద్మిని సహగమన మొందెను. భీమ్సింగ్ రూపసింగముకు గూర్చి గవర్నమెంటువారియొద్ద సిఫారసు చేయనెంచెను. గాని ఇంతత్వరితముగా నాతని పేరును పైకిఁ దెచ్చుటమేని శత్రువులీతనిగూడ కడతేర్పకమాన రని గ్రహించి, తరుణముకొఱకై వేచియుండెను. ఇట్లు కొన్నియేండ్లు గడచెను. అంతటను నెమ్మదిగానుండ రూపసింగ్ తన్నుఁదానే ఎఱుకపఱచుకొన నిశ్చయించెను. అట్లు ప్రయత్నించెను. కాని యతనివంశమునకుఁ బట్టుకొనియున్న శనైశ్చరుఁడాతని నింక వదలకుండెను. కావుననే అనలదమయంతులవలె కొంతకాల మజ్ఞాతివాసము చేయనెంచి, ఇల్లువిడిచి వనవాసమున కరుదెంచెను. ఆఱుచెవులలోఁ బడ్డ రహస్య మాగదను మర్మ మెఱిఁగియుండుటచేఁ గాఁబోలు రూపసింగ్ మామ యగు భీమసింహునకుఁ గాని బావమఱిదియగు కృష్ణసింహునకుఁగాని తెలుపకయే బయలుదేఱెను. ఆ చక్కనిదంపతులు సీతారాములభంగి వింధ్యాటవులకు వేంచేసి చిన్నపర్ణశాల నొక్కదానిఁ గట్టుకొన నందు కుశలవులభాతి సర్వశుభలక్షణములతో హేమరామసింహులను నిరువురుపుత్రు లుదయించిరి. కృష్ణసింగ్ సహాయుఁడై భీమసింగ్ పుత్రిని జామాతను జాడలరసి కనుఁగొన విశ్వప్రయత్నములు చేసియు విఫలుఁడై కృష్ణసింగ్ డిల్లీప్రాంతములయందు రూపసింహుని కనుఁగొని ఆరాత్రి మన మెఱిఁగినట్లు చెల్లియగు రోహిణీదేవికి, పతిమరణవార్త నెఱిఁగించి రెండుమూడుదినము లటనే కడపి క్రమ్మఱ జనకున కీ వార్త నెఱిఁగింప, భీమసింహాదులు రూపసింగ్ మరణమున కొక్కింత వగచి, చేయునదిలేక కూఁతురైనను దొరకెఁగదా యని మనంబున ఘనంబగు నెయ్యము పొంగిపొరల డెందమున సమందానందము నొంది కుమారునిఁ గాంచి "కుమారా! కృష్ణా! నాకుమారిత నాతనికుమారుని కిచ్చుటచే నేనెట్లు దేవసింహుని గౌరవించితినో యట్లే నీవును నీయిరువురుపుత్రికారత్నములకు శాంతాప్రఫుల్లలను హేమరామసింహుల కిచ్చి, కీర్తిశేషుఁ డగు రూపుసింగును గౌరవింపుమా" యనియన, కృష్ణసింగట్లేయని తండ్రియానతిని శిరసావహించి రూపసింగును గౌరవించునట్లును జ్ఞాపకార్థముగా నుండునట్లును ఆపటుకుటీరమున కల్యాణపు టిల్లునుగాను తన్నిర్జనప్రదేశము నే, జనసమ్మర్దము గల ప్రదేశము గలదానినిగానుఁ జేయ నిశ్చయించి స్వగ్రామమున కల్యాణముజరిపి ఆనాఁడే ఆపర్ణశాల కాచిట్టిదంపతులను ఎత్తుకొని వచ్చుతఱి దొంగలబారిని బడి మాపాఠకులకు పరిచితులైరి.

నాలుగవప్రకరణము

కమల

ఉ. అంగన నమ్మరాదు తనయంకెకురాని మహాబలాఢ్యు వే
భంగుల మాయలొడ్డి చెఱుపందలపెట్టి వివేకియైన సా
రంగధరుంబదంబులు కరంబులు గోయఁగఁజేసె తొల్లి చి
త్రాంగి యనేకముల్ నుడువరానికుయుక్తులు పన్ని భాస్కరా.

—భాస్కరశతకము.

స్త్రీలను నమ్మరాదు. వారిహృదయములు హాలాహలపూరితములు. తేనె పూసిన కత్తులు. అంగిట నమృతంబు నాత్మలో విషమును. స్త్రీని నమ్మినవాఁడు పిచ్చివాఁడు. పురుషులకన్న స్త్రీలకు తిండి రెండింతలు, బుద్ధి నాలుగింతలు, కామము ఎనిమిదింతలు ఎక్కువయని బుధులు వక్కాణింతురు. స్త్రీ తనపురుషుని తన యిచ్ఛానుసారము నడుపుకొనఁగలదు. పురుషుఁడు కామాంధుఁడై అది నడిచిన త్రోవ నడుచును. స్త్రీ తన్ను నమ్మికొన్నవానిని కొండమీది కెక్కింపఁ గలదు. అటునుండి పడఁద్రోయనుఁ గలదు. స్త్రీమర్మ మేరికిఁ దెలియదు. ఆకాశమునఁ పక్షిపోవు జాడయు నీటిపై నావనడచిన జాడయును బండపైని సర్పము నడిచిన జాడయుఁ గనుఁగొనఁగలమేమో కాని, స్త్రీ జాడ కనుఁగొనుట కేవల మశక్యము. వేయిమందిలో నొకపురుషునిఁ బోల్పవచ్చును. కాని, స్త్రీని బోల్పలేమని యొకానొక మహానుభావుఁడు చెప్పెను. స్త్రీ లతిచపలలు. స్త్రీలతో సహవాసములు పాములతో నాటలాడుటవంటివి. గడ్డిమీఁది హిమజలబిందువును స్త్రీయు సమానము. అయినను ఎంతటి కపటియో కొన్ని సమయములలో నంతటి అజ్ఞానియుఁ గూడనై యున్నది.

అనంతపురమున నొక నాఁడుదయమున నొక పురుషుఁ డొకయింటిగదియం దొక కురిచీపైఁ గూరుచుండి మస్తకన్యస్తహస్తుఁడై దీర్ఘాలోచనలో మునిఁగియున్నట్లు కనఁబడుచుండెను. ఎదుర నొకబల్లయు నందుపైఁ గొన్ని పుస్తకములును, కుడిచేతివైపున రెండు సిరాబుడ్లును కలములును పెనసలులును మఱియు గొన్ని తెల్లకాగితములను వానిపై నొక రూలు కఱ్ఱయు నుండెను. యోచనాపరుఁడో అంత అందగాఁడు కాకున్నను కొంచె మెఱ్ఱని

వాఁడు. ఒక్కపొడుగువాఁడు. పాపమతఁ డేమిపాపము చేసికొనెనో గాని అతనికి కనుబొమ్మలే లేవు. పేడిమూతివానిమీస మంత పొడు గుండె నాతని కనుబొమలు. అతఁడైరోపీయులవలె దుస్తుల ధరించుకొనియుండెను. అతని కాకనుబొమలే సరిగా నుండియుండినఁ బ్రపంచమున నిఁక నంతయందగాఁడే లేడనవచ్చును. వయస్సు సుమారు ముప్పదేండ్లుండును. వెండ్రుకలు లేని యా కనుబొమలక్రింద గూఁటిని గ్రుడ్లున్నట్లుండెను. కన్నులు ఎంతోసేపు కాకమును పే "హా ఏమిటబ్బా అంతయాలోచన" అనుమాటలు మృదుమధురమున వినఁబడెను. అతఁడు వెనుకకుఁ దిరిగిచూడ సుమారిరువదేండ్లముగ్ధ యొక్క మూర్తి అతనికి గోచరించెను. ఆస్త్రీమూర్తి ముద్దులు మూటఁగట్టుచుండెను. కడుచక్కనిది. చిత్రకారుఁడు పటమునఁ జిత్రించినట్లా తెల్లనిసున్నముకొట్టిన గోడకుచేరువను నిలుచుండి యుండు వానియవస్థను ప్రస్తుతావస్థనుఁ జూచిన నెవ్వఁడు జితేంద్రియుఁ డగును? ఆకోమలి ఇట్టిదని చెప్పుట కీలోకమున నామె కీడగునట్టి దేదియుఁ గానరాదు. కాని చూడుఁడు చూడుఁ డామె కన్నులు. అవి యెంతచక్కనివిగా కనఁబడుచున్నవి? ఆమె కాటుకఁ బెట్టుకొనుటకై యెక్కడికిఁ బోనక్కఱయే లేదు. అవి సహజముగానే కాటుకకండ్లు అవి విశాలములు పొడవులు. పైన చిక్కగా నల్లని కనుబొమలు. మానినికి ముక్కే యందము. ఈకమలాసన మున్నంత చక్కనినాసికము ఈ లోకముననే కాదు ముల్లోకములలో నెవ్వారికిని లేదని మా యభిప్రాయము. పున్నమనాఁటిచందురుఁ డా నెలఁత ముఖము. కాని దానికిని దీనికిని ఒకటే భేదము. చంద్రుడు కళంకుఁడు. ఇది యకళంకము. ఇంకను తేజస్సు పాలుగాఱు చెక్కిళ్లు అద్దమువలె నిగనిగ మెఱయుచుండెను. ఆ యెఱ్ఱటిపిల్లయొక్క సమస్తావయవములును గుండ్రనివై కోమలములై యుండెను. సర్కారువారు క్రొత్తగా పోయించిన కంకరరోడ్డువలె తిన్ననై తెల్లగా నడినెత్తి [illegible] కనిపించుచుండెను. ఆమె నైరోపీయుల దొరసానులలోఁ జేర్పవచ్చును. ఏలనన, ఆమెదేహచ్ఛాయ యట్టిది ఎఱుపుతో గలసిన తెల్లనివర్ణముఁ గలది. ఆమె మనుష్యవేషధారిణి యగు గంధర్వస్త్రీయే. ఆమె ఎవరు? అలనాఁ డా ద్వారకానగరమున యాదవతపోధనులు ముక్తిఁ బొందకుండుటకై వారి తాపసత్వమును భంగపుచ్చుటకై ఏతెంచిన మోహినియే సుమండీ యీయామె. కావున్న ఇట్లేల ఆమెశరీరకాంతి విలసిల్లుచుండును. పురుషుఁ డామెను జూచి యొక్కనిట్టూర్పు నిగుడించి, "కమలా! నాయాలోచనల కంత మెక్కడిది? నాబ్రదుకు గడియలమీద నున్నట్లున్నది. ఏమి చేయవలయునో తోఁపకున్నది. నే నీ యుద్యోగమునఁ బ్రవేశించినందుకు పరితపించుచున్నాఁడను. కాని యిట్లగునని కలగనిన దెవ్వరు?" అనెను.

కమల— "ఏమి అట్లనుచున్నారు?"

పురు— "ఏమిటా? నిన్న జరిగిన అల్లరికి జవాబుదారు లెవరు?"

కమల— "ఇందునకు మీరొక్కరేనా జవాబుదారులు?"

పురు— "అగును."

కమల— "సుందర శూరసింగులో?"

పురు— "వారు కూడను."

కమల— "మఱి"

పురు— "కాని యందుమక భేదము కలదు. నాకు మూడుదొరకెన, శూరునకు రెండే దొరకును. సుందరున కంతకుం దక్కువయే. ఒక్కటే."

కమల— "ఇంచుక నిమీలితలోచనయై ఏమో ఆలోచించి సంగతిసందర్భము లెట్లున్నను వారు మిమ్మునే అడుగుదురా?" అని మందహాసమునఁ బలికెను.

పురు— "అడుగుటేమో నన్నే అడుగుదురు. రాఁగల శిక్షమాత్రము సందర్భానుసారముగ నుండును."

కమల— "అట్లయిన నెందు అడిగినమాత్ర మేమి భయము?"

పురు— "మీరు ఆ దినము త్రాగితందనాలాడకున్న నింతనష్టము మీమీఁదికి రాదు గదా? వారి నడిగిన, వారును మీమీదనే చెప్పుదురు. అయిన నిందుల కొక్క ఉపాయ మున్నది. మీకిష్ట మున్నచో నట్లు చేయుఁడు అని చెవిలోనేమో చెప్పెను. చాలసేపు మేఘావృతమైన యాకాశము వాయుస్పర్శచే క్షణములో వారిధరవిచ్ఛేదనమై నిర్మలముగా నగపడురీతి నాతనిముఖమండల మత్యంతసంతుష్టాంతరంగమై, విచారమంతయుఁ బటాపంచలై విడిపోవ "కమలా! నీ యుపకారమును నే నెన్నఁడును మఱవఁజాలను" అనుచు మఱల మఱల ముద్దిడసాగెను. "కాని ఈ విషయములో నింకను గొంతసాయము నీవలన కావలసియున్నది. ఆ మాత్ర ముపకారముఁ గట్టుకొంటివేని నేను నీదాసుడనే. దీని నిజముగా నీవే వింటివా?"

కమల— "అగును."

పురు— "అట్లయిన" "అట్లయిన దీని కెవరి నేర్పఱచెదము? ఎవ రందుకు తగినవారు?"

కమల— "అయ్యో మీ కెందుల కా విచారము? ఆభార మంతయు నాయది. నేను చెప్పినప్రకారము చేయుచుండుఁడు. జాగ్రత్త. నే నిఁక పోయివచ్చెద" నన చిఱునగవుతో కమల వెళ్లిపోయెను.

అయిదవ ప్రకరణము

ఆలోచనగారము

క. ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటి కామాటలాడి యన్యులమనముల్
నొప్పింపక తానొవ్వక
తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ.

—సుమతిశతకము.

ఆగును. రాఘవేంద్రరావు గారూ! ఈవిషయములో మీ యభిప్రాయ మేమి? ఆయన వచ్చువఱకు కబురంపకుండుటయే మేలనియా? అట్లున్నను వచ్చిన తరువాత చివరకు చెప్పవలసిన దిదియే గదా మఱి యింక ఏదైనఁ గలదా? అయిపోయిన కార్యమున కింత వగవనేల? కానున్న దేమో కాక మానదు గదా? ఇఁక నెవ రేమి చేతురు? దోషమో నిర్దోషమో ఏదో ఒకటి అయిపోయినది. ఇఁక ముందుకథకు భగవంతుఁడే ఉన్నాఁడు. విధివిధాన మెట్లున్నదో? రానున్నది రాక మానకుండినచో నిఁకనితరాలోచనలేటికి? నామట్టునకు నేను తెలియఁబఱుపకుండుటకన్న తెలుపుటయే మేలని నాయభిప్రాయము. అతనికి చినుగులు బొనుగులు వేయుటకన్న నిర్భయుల మై నిజ మొప్పుకొని శిక్షకు తల నొగ్గుటయే మేలని నా తాత్పర్యము. ఏమందు రేని ఆయన వచ్చువఱకీసంగతిని తెలుపకయుండినచో నాకీసంగతి నారంభముననే ఏల తెలుపకపోతి రని యడుగును. గనుక ఎప్పటికప్పుడే ప్రతిసంగతియుఁ దెలుపవలసిన వారమై యుండుటచేతను ఆయన ఇటకు రాకమునుపే చెప్పివేయుట ఉత్తమ మని నా యర్థము. అన్నిటిపై మన్నింపు నడుగుటయు నుచితమని నా భావము. ఇందు మనము చేయవలయు నని చేసిన తప్పొక్కటియు లేదనియే ఆయనకు తట్టును. మీరాదినము త్రాగియుండిన సంగతి ఆయనకు తెలియకుండిన మాకు మీరును మీరు మేమును కష్టములో ఆదుకొనవలయుఁ గదా? అని హాసన్ముఖుఁడై చెప్పుచుండిన శూరసింహుని రాఘవేంద్రరావు చూచి ఇంచుక నవ్వి "అయ్యా శూరసింహుగారూ! మీరు వయస్సునకుఁ జిన్నలేయైనను ఉద్యోగమునకు [illegible]మానులేయైనను బుద్ధికి పెద్దలే. మీయాప్రేమకు వందనములు. మీరుచెప్పినదే యుక్తము. అట్లే చేయుదము. కాని నామనంబున నొక్క సందియ మున్నది. మీరు సుందరసింగ్ నేను

ముగ్గురము వేర్వేఱుగా వార్తలంపుకొనిన బాగో లేక ఒక్కటిగా చేరిపంపుట బాగో, నాయనుకొనుట వేర్వేఱుగా పంపిన మేలేమో యని. ఎందుక నెదరా? ముగ్గురము నొక్కటిగాఁ బంపుకొన్న మీరు ముగ్గురునుఁ గలిసి యాలోచించి వ్రాసినవ్రాత లందురు" అందుకు సుందరసింగ్ అట్లొనర్చినను ముగ్గురిలేఖలభావము నొక్కటిగా నుండుటఁ జూచి అట్లనుకొన రనియా మీతలంపు? రాఘవేంద్రరావు "తలంపుల కేమి లెండి తలంపు కేమి తక్కువయా? కాని తలఁచినమాత్రాన నిశ్చయించుటకు తా మొక దేవుఁడా?" అనెను.

"అట్లయిన మీయభిప్రాయ మేమి?" అనెను శూరుఁడు. "మీ క్లిష్ట ముండినచో నొక్కటిగానే పంపుదము. కాని మన మెట్లు వ్రాసినను-దొరవారు" అని యింక నేమో చెప్పఁబోవుచుండ నొకఁ డొక ఉత్తరమును దెచ్చి సలాముచేసి వారి కిచ్చెను. రాఘవేంద్రరావు "నీ కీ యుత్తరము నెవ రిచ్చిరి? అని యడుగ నతఁడు "అయ్యా బయల ద్వారము నొద్ద నున్నారు. దొరవారివద్దనుండియే వచ్చినాఁడఁట. సెలవైనచో లోనికి రానిచ్చెదను." అనెను. వారు "సరే రమ్మను" మనిరి. అతఁడు వచ్చినపిదప యుద్ధవిజయక్రమణ మడిగిరి. రాయబారి యిట్లనెను. "ఆర్యా! యుద్ధ మనాయాసముగ నే ముగిసెను. కలెక్టరచ్చటికి రా వేగమే బాలేసను నొక క్రైస్తవయువకుఁ డాయనతో, "అయ్యా మూడుదినములక్రిందటనే పితూరిదార్లు నన్ను పట్టుకొని నానిశ్చయము నడిగిరి. నేను వారితో కలిసి వారుచేయు నదెల్లను నేనును చేయవలయునఁట. లేనియెడల వారికి నాతల నప్పగింపవలయునఁట. నేను వారిలోఁ గలసితి నేని నన్నొక లాగమునకుఁ బెద్దగా నియమింతురఁట. అట్లనుచు వారు నామీఁద దొమ్మిగాపడిరి. కాని నేనెక్కడ నెట్లు మెలఁగవలయునో తెలిసినవాఁడనగుటచే సరే యని అందు కియ్యకొంటిని. సమ్మతించినవారి వెంట నే పోవలయుఁ గదా? మరి నేను పోయిన మీకు జాడలఁ దెలుపువా రెవరు? ఈ దేశపు మర్మస్థానములు మీ కెట్లు తెలియును? కావున నేను వారితో నిట్లంటిని: "అయ్యలారా ఏటికిట్లు తొందరపడెదరు? దండు నడుపుటలో మీరు నాకంటె చాకచక్యముఁ గలవారగుటచే నేను నొక పెద్దగా నుండ నక్కఱలేదు. అయినను నేను కొంచెము చదువుకొన్నవాఁడనైనందున మీ యందఱికన్న నేను కొంచెము ఆలోచనపరుఁడను. కనుక నేను మీ వెనువెంట నుండుటయే ఉత్తమము కాని ఎదిరి ఎప్పుడును శత్రుబలము మెట్లున్నదియును గనుగొనుచుండవలయును గదా? అందుచేత నేను వెంటనుండుటకన్న ఇచ్చటనే యుండి రిపుబల మాదిగాఁగల సంగతుల నెప్పటికప్పుడే విస్తారముగా చోపుదార్లచేఁ దెలుపుచుండుట యుక్తమని నే తలఁచెద" నని యన, చదువులేక గ్రుడ్డివారుచందమున నున్న ఆమూఢులకహోరాత్రములు నొక్కటే కావున మన మేమి చెప్పినను ఊ అందురు అచొప్పున వారు సరియని ఒప్పుకొనిరి. అదిమాత్రమే కాకుండ నేను చెప్పితిని. "నాకు తెలియకుండ మీ రేపనియుఁ జేయరా దని. ఇది తరుణము. మీ రిపుడే నావెంటరండు" అని అనుటచే కలెక్టరు నిమేష

మేనియుఁ దామసింపక నాతఁడు చెప్పినచొప్పున రంపయను గ్రామపుదండనిని పిడిసియున్న అంబులురెడ్డిని అతని సైన్యమును ముట్టడించి సంపూర్ణముగా నొకదిన మంతయు ఘోరయుద్ధ మొనరించి అనేకుల వధించెను. ముఠాదారు అంబులరెడ్డియు నందే తెగెను. అట్లు జయోత్సవములోఁ గలెక్టరొక్కఁడుఁ ణమైన నటు నిలుకక బాలేసుచే బోధితుఁడై సిబ్బందికి సిద్ధపడ నాజ్ఞాపించి తా నొక మత్తకరీంద్రముపైని ధిరోహించి తజ్జయమునకుఁ గారకుఁడును, "పరవాలేదు. పరవాలేదు. ఇంక నైదుదినములకుగాని కలెక్టరిందుండి బయలుదేఱఁడు. మనవా రెవ్వరు నింతవఱకు శత్రువులకంటఁబడలేదు. ఇక్కడ ఏ చిన్న సంగతి జఱిగినను మీకు తెలుపుదును. ఏమో ఎట్లుపోయి ఎట్లుగావచ్చునో యను భయము మీ కావంతయైనను అక్కఱలేదు. ఇటునుండి కలెక్టరు బయలుదేఱఁగానే, మీకుఁ గబురంపుదును" అని చెప్పిపంపి జయమందఁగానే, కలెక్టరే నిజముగా ఈయుద్ధమున పరాజితుఁడైనాఁడని, చెప్పవచ్చును. మనవారిలో కొందఱు మాత్రమే చంపఁబడిరి. మిగిలినవారిని ముఠాదారుతో గూడ మీవద్దకుఁ బంపుచున్నాను. వారు రా వేగమే మీరువారిఁ గలసి చోడవరమునకు రండి." అని వ్రాసిన యుక్తిపరుఁడును ఘనుఁడునైన బాలేసును మార్గదర్శిగాగూ కొండు" అని యాదరమునఁ బిలిచి తనతో సమానముగా నంబారిపై నాసీనునిగా నొనర్చి వాయువేగమునకు మనోవేగము తోడైనట్లు అచిరకాలములో ఇరువురికి సహాయముగా వచ్చుచున్న శంభురెడ్డిని సహిత మాదినమే ముట్టడించెను. కలెక్టరు యుద్ధవిద్యయందు పండితుఁడు. ఇంతకుమును పే తనసైన్యమునకు ఏవి ఎట్లుగా నుండునో బోధించి యుంచెను. వలయు నేర్పాటు లీవఱకే చేయఁబడి యుండెను. వీరు పోవునప్పటి కారెడ్లందఱు సుఖాసీనులై యొక్కచోఁ గూరుచుండి యుండిరి. కొందఱు వంటవండుచుండిరి. మఱి కొందఱు బట్ట లుతుకుకొనుచుండిరి. మఱికొందఱు నఱుకఁబడినగొఱ్ఱెలచర్మముల నొలుచుచు వానిమాంసమునుఁ గోయుచుండిరి. ఒక్కచోఁ గొందఱు మధుపానాసక్తులు, కల్లుడిప్పల ముందిడుకొని సందడిగా మాటలాడుకొనుచు నవ్వుచు బూతుపాటలఁ బాడుచు అపహాసించుకొనుచు ఆకు సెలపల నెడమచేతులయం దుంచుకొని కుడిచేతనున్న డోకిలోని కల్లు నందు పోసికొనుచు, ఆ మిడక అంచునఁ గఱచిపట్టుకొని కండ్ల మిటకరించుచు ముకుదిబ్బ లదికించుచు గుటుక్ గుటుక్కున గుటుకలు వేయుచు ఆపోయఁబడు కల్లును అప్పటికప్పుడే మాయముచేయుచు అదియగుటతోడనే ప్రక్కనున్న వానికి డోకి నందించుచు కండ్లు చేకలించి మూతిబిగించి వెనుకకు లాగుకొని మోముఁ గ్రిందికివంచి ఛీ, యని కాండ్రించి ఉమిసి ఎదుటనున్న ఆకులోని నంజుడు ముక్కలను ఒక్కటొక్కటిగా వేసికొనుచు కారముతగులఁగానే నుయ్యి సుయ్యిమని ఊపిరి పైకెగయఁ దీయుచు కన్నీరు కాలువకట్ట వాలుకఁ గ్రింద వ్రేలవైచుచు ముక్కులోనిపాము నిక్కిచూచుచున్నదో యన నెంత పైకిలాగిన నాగక క్రిందికే తెల్లగాఁ గాఱఁ బ్రయత్నించుచు చీమిడిని వీధి వేసిన

ముక్కు ఊడునను భయముననో మఱి ఏకారణముననో దాని నందే యుండనిచ్చి బుఱ్ఱుబుఱ్ఱున పైకెగలాగుచుఁ గూరుచుండిరి. వేఱొకచో గుండె లెంతలాఁతు పోయినను సిగ్గులేక దుంగలలాగున బలిసియున్న కొందఱు గూరుచుండి మద్దత్తు (గంజాయి)ను సేవించుచుండిరి. వేఱొకచోఁ గొందఱు ప్రోగై చిత్తాడుచుండిరి. ఇంకను గొన్నిచోట్లఁ గొందఱు హాయిగా కాలిపైఁ గాలు వైచికొని, లోకాభిరామాయణముసుఁ జెప్పుకొనుచుండిరి. మఱికొన్నిచోట్లఁ గొందఱు సావధానముగాఁ గూర్చుండి విల్లునంబుల సరిఁజూచుకొనుచుండిరి. వేఱుకొందఱు అన్నమగుపఱకు ఒక్కనిద్ర తీయవచ్చు ననుకొని నిద్రించుచుండిరి. కలెక్ట రింక నటునుండి నాలు గైదు దినములకుఁగాని బయలుదేఱఁ డనుసంగతి తెలిసియుండుటచే ప్రతివాఁడును నిర్భయుఁడై పలువురు పలువిధముల నుండిరి. కలెక్టరు నాతనిసైనికులు గరుడవ్యూహముతో వారిపైఁ బడిరి. తత్క్షణమే వారు నాయుధములు పూని నిలిచిరి గాని ఆదినము బాలేసని నట్లు నోరెఱుఁగని శతుంతసంతానాములఁ జంపు విల్లునంబు లాతుపాకులతో నెదిరించుచున్న శ్వేతుల నోర్చ మడంచలేకపోయినవి. అందుఁ గొందఱు తప్పించుకొనినను కష్టమేమియు లేక అందఱు చిక్కిరి. కలెక్టరు శంభురెడ్డిని బంధించి సపరివారుఁడై ఖైదీలనందఱను చోడవరమునఁ దిగఁబెట్టి బయలుదేఱునై యున్నాఁడు నేఁడో రేపో వచ్చునని నాయూహ" అని చెప్పి ముగించినమాత్రనుఁ దిలకించి ఇంతవఱకును వ్యసనావేశులై తద్దుఃఖాతిరేకమున వాడిన మోములుగల నవ్వీరభటత్రయ మిప్పు డీమృదుమధురచమత్కార ధైర్యోత్సాహపూరితములగు పలుకుల కించుక యలరి కలయుదేరి ఆశ్చర్యమగ్నులై స్వాంతమున సంతసం బంకురింప పులకాంకితశరీరుఁడై శూరసింగ్ "మిత్రమా! మీరెవరు? ఏల నిలుచుచున్నారు? ఇట దయచేసి మీనామధేయ మొక్కింతచెప్పి మావీనులకు విందొనర్పఁ గోరుచున్నాము. తమ ఊరేది? మే మెఱుఁగని క్రొత్తమనుష్యులు కలెక్టరువద్ద లేరే." అని యొక ఆసనముఁ జూప నతఁడం దాసీనుఁడై-అయ్యా మాది చోడవరము నే నింతకుమును పెన్నఁడుఁ గలెక్టరువారివద్ద నుండియుండ లేదు. కాని ఇటీవల జరుగుచున్న కార్యక్రమమును బట్టి ఇట్టి దుష్టుల పీఁచమడంచుటకు నేనును బాలేసును ఇఁకనుండి స్వామికార్యధురంధరులమై యుండ నిశ్చయించుకొంటిమి. అట్లే కలెక్టరుగా రాయరణ్యమున వారిని ముట్టడించినప్పుడు నేనును దగ్గఱనే యుంటిని. రాయబారము నాకు మిక్కిలి యిష్టమైన దగుటచే ఎక్కడికి కేకబురు పంపఁదలచినను కలెక్టరుగారు నన్నే పంపుచుందురు. ఆ చొప్పుననే ఇటుగా వచ్చితిని. నాపేరు ధీరసింగ్ అని యుత్తరముండెను. అట్లయిన మీరు రసపుత్రులా? యని రాఘవేంద్రుఁ డడిగెను. కాదు. బొందిలీలము. నే నిటకు వచ్చుట కిదే మొదటిసారి. నేను మఱల శీఘ్రమున పోవలసినవాఁడనై యున్నాఁడను మీరు పంపవలసిన ఉత్తరములు తయారుచేయుఁడు. నేను మరల సాయంకాలము వచ్చెదనని సెలవుపుచ్చుకొని ధీరసింగ్ వెడలిపోయెను. సుందరసిం గాశ్చర్యముతో నాతఁడు పోవువఱకు చూచుచుండెను.

ఆఱవ ప్రకరణము

గుసగుసలు

ఉ. మానిని చెప్పున ట్లుమతిమాలినవాఁ డటుచేసినన్ మహా
హాని ఘటించు నేఘనునికైన నసంశయ ముర్విపైఁ గృపా
హీనతఁ బల్కినన్ దశరథేశ్వరుఁ డంగనమాటకై గుణా
భోనిధి రాముఁ బాసి చని పోఁడె శోకముతోడ భాస్కరా.

—భాస్కరశతకము.

గుసగుసమాటలు గుడిసెలకు చేటు. ధీరసింగ్ వచ్చిపోయి మూఁడుదినములయ్యెను. నేఁడో రేపో రానున్న కలెక్టరింకను రాఁడయ్యె. కతంబేమో తెలియఁదయ్యె. ఒకదిన ముదయమున సుమారు ఏడుగంటలకు రాఘవేంద్రరావొంటరిగా నొకగదియందొక వాల్కుర్చీపై నెన్ను చాచుకొని పడియుండెను. చదువరు లితని నెవరో యనుకొందురు. ఇప్పుడు నడుచుచున్న ఈరంపయుద్ధమున కొక హెడ్ అసిస్టెంటు కలెక్టరాధిపత్యమున ఇరువురు పోలీసుఇన్స్పెక్టరులను ఒకసబ్బిన్స్పెక్టరును వారితోఁ గొంతసిబ్బందియును పంపఁబడెను గదా? రాఘవేంద్రరావు శూరసింహునివలెనే ఇన్స్పెక్టరు సుందరసింగే ఆసబ్బిన్స్పెక్టరు. నాఁ డాదివారమగుటను, పనులేమియుఁ జేయఁగూడని విశ్రాంతిదిన మగుటను, తీరుబడిగా నొక్కఁడే కూరుచుండి ఏమేమో ఆలోచించుచుండెను. అతఁ డాలోచించుకొనున దేమై యుండును? తాను విడిచివచ్చిన ఇల్లు వాకిలి బంధుమిత్రాదులు మొదలగు వారిని దలంచుకొనుచుండెనా? లేక కలెక్టరింకను జాగేల యొనర్చుచున్నాఁడనియా? కాక కార్యక్రమణము నెద్దేని నాలోచించుచుండెనా? ఏమో ఎవరి కెట్లు తెలియును? కొంతసేపటి కొక మనుష్యుఁడు వచ్చి సలామొనర్చెను. రాఘవుఁ డాతనిఁ జూచి "నీవే రేశా పిచ్చోడు?" అనెను అతఁడు..."*మారె బాబు" అనెను.

"కమల ఇప్పు డేమి చేయుచున్నది?"

"నేను చూపులేదు బాబు"

* ఈపుస్తకమునఁ గనఁబడు గ్రామ్యభాష రంప, మలకనగిరి తాలూకాలలో నివసించు సామాన్యులచే వాడఁబడుభాష యని గ్రహింపవలయును. "మారె" అను మాటకు అగు నని అర్థము.

"నిన్నిట కెవరు పంపిరి" అని అతికష్టముమీఁద నవ్వు నాపుకొనుచు అడిగెను.

"అదే పంపిది బాబు"

"మరి నీ వెందులకు నేనామెను చూడలే దనుచున్నావు?"

"పెందల్ సెప్పిచ్చిది బాబు."

"అట్లయిన అప్పుడే ఏల రాలేదు" అని మరల నవ్వుచునే అడిగెను.

"అంబేల్ తా తుంటిని బాబు."

"కమల నిన్నిచ్చట కెందులకుఁ బంపినది?"

"ఎరుజాను బాబు. ఏంకి పంపిదో తమ రెక్కడికో పంపుతురని పంపిది బాబు."

"ఆమె నా కేమి ఉత్తరము వ్రాయలేదా?"

"రాసి మల్ల సింపి చల్లి వేసిరి బాబు."

" సరే, నీ వీయుత్తరమును దీసికొని పోయి, అదిగో చెఱువుకవతల నున్న యొకచిన్న పూరింటికడకుఁ బోయి, అందున్న సుందరియనునామె కిచ్చి రా. ఎవ రిచ్చిరి? ఎక్కడినుండి వచ్చితి? వను మాటల నడిగినను జవాబియ్యక, అమ్మా చదువుఁడు, మీకే తెలియఁగలదు. దీనినిచ్చినవారు, పేరు చెప్పవద్దన్నారు అనుము. అని చెప్పి ఒకయుత్తరము నాతనికిచ్చి, అతనిచెవి నేమో ఊఁది పంపినతోడనే, మఱొకఁ డటకు వచ్చెను. రాఘవేంద్రుఁ డాతనిఁ జూచి, "దుర్గా! నీ వతిశీఘ్రమునఁ బోయి కమల నిటకుఁ దోడితె" మ్మని పుత్తెంచెను. తత్క్షణమే వేఱొకఁ డటకు వచ్చె. అతనిఁ జూచి, "వెంటా! నీవా సమయమునకు వచ్చినావు. ఇటురమ్మని వానిదగ్గఱకుఁ బిలిచి, వానిచెవిలోను ఏమో చెప్పెను. వెంటుడు, "సరేనండి," యని తలయూఁచి, ఉత్తరాభిముఖుఁడై బయలుదేఱి పోయెను. వెంటుడు పోయిన కొన్ని నిమిషముల కొకయప్సరసు, ఆగదియం దాతనికి ప్రత్యక్షమయ్యెను. దాని నతఁడు చూచి, "కమలా! అనంతపురకార్యక్రమణ మెట్లు నడుపవలయునో చెప్పుము. నాకంటె నీవే చాల తెలివి గలదానవు. పిచ్చోడి కామె ఎవరో తెలియునుగదా?"

కమల:—"ఆఁ తెలియ కేమి? మీరు వ్రాయవలసినరీతిగా, అనఁగా నేను చెప్పిన ప్రకారము సరిగా వ్రాసితిరిగదా?"

"ఆహా" "అట్లయిన పరవా లేదు. పిచ్చోఁ డామెను, కనుఁగొన్నను, కనుఁగొనక పోయినను, పరవాలేదు. ఏల కనుఁగొనకుండును? అటునుండున దామె ఒక్కరితయే. ఆమెకు సహాయార్థముగా నొక్క మోటుదాసీది మాత్ర మున్నది. ఇతఁ డాదాసి కిచ్చి, సుందరి కిమ్మన్నను, అది సందేహింపక నామె కిచ్చును. దానికి సందేహపడదగినంత జ్ఞానము లేదు. ఇక తక్కినవన్నియు వాటివాటిక్రమము ననుసరించి జరిగిపోవునుగదా!"

"అగును. వాటికన్నిటికిని దగిన యేర్పాటులం గావించితిని. నీవన్నట్లు వెంటడీనే ఈపనికి నియమించితిని. మఱి యింకేమి కావలయును?"

"అట్లయిన ఇక నేమున్నది? నేను వెళ్లెదను. ఇంటియొద్ద చాల పను లున్నను మీరు పిలిచినారని వచ్చితిని వెళ్లుమనా?" అని కమల సెలవుపుచ్చుకొని, పోవుచుండను. కాని రాఘవేంద్రరావునకు మరల నేదో జ్ఞప్తికి రా, "కమలా; ఇటు రమ్మనెను" కమల దగ్గఱకువచ్చిన ఏమి?" అని అడిగెను. రాఘవేంద్రరావు నవ్వుచు "చూచితివా ఒక్క ముద్దునేనియు నీయక పోవుచుంటివే? ఇదేనా నీప్రేమ? ఇది నీకు తగునా?

కమల—"అబ్బ మీ రించుకైన నోర్వలేనివారల్లు, ఇట్టివారితో నే నేమి చెప్పంగలను? ఏదో ఒకవిధముగా అన్న ముదుకనే ఉడికినది. ఇంకను కొందకేటికి? ఉడికేవఱకుండి, ఆదేవఱకు ఆగలేడు" అని దీనినే అందురు.

రాఘ—కమలా! మీ కెట్లుండునో కాని, అబ్బ మావట్టునకు మేము, మనసు మనసు కలిసిపోయినయెడల, నిలుచుట దుస్తరము. వివాహ మీయూరిలోనే అయితే బాగు. అని ఆమె నక్కునకు లాగుకొన కమల తప్పించుకొని, తొలంగి నిలుచుండి అయ్యా! సెలవు" అని సలాముంజేసి హాసన్ముఖియై వెడలిపోయెను. కొంతసేపటికి రాఘవేంద్రరావు నెటకో బయలుదేఱి వెంటయ్యనుం గలసికొని చాలసేపు గుసగుసలాడి. మఱల నెక్కడికో చనెను.

ఏడవ ప్రకరణము

—*—

కల

మ. కలగంటి న్వనుదంతులార ఘనలంకాద్వీపమీయబ్ధిలో
పల మున్నన్ ప్రమన రావణేశ్వరుని గుంభద్రత్నకోటీరముల్
కలనం గూల రఘూద్వహుం డెలమితో గంధద్విపం బెక్కి యు
జ్జ్వలకాంతిన్ విలసిల్లు సీతం గొనిపోవ న్మాటి కే నిప్పుడే.

—మొల్లరామాయణము.

చదువరులు శ్యామలాసుందరులం జూచి చాలకాల మైనందున, కొంచెము బెంగం గొనియుందు రని అనుకొనుచున్నాడను. కాని ఎక్కడ? ఎన్నని చెప్పంగలము? ఒకటా రెండా? సందర్భానుసారముగా, ఈమధ్య అనేక కార్యములు జరుగుచున్నందున మేము వాటిలోం జొరంబడి లేనిపోనితంటాలను మీఁద పడవేసికొన్నందున, అవకాశములేక చెప్పలేకపోతిమే గాని మఱచిపోయి కాదు. వారి నొకకంటం జూచుచునే యున్నారము. వారికేమి సుఖులు. ఒకదినము సాయంకాలము, ఇంటికి, వెనుక నున్న భూంతోటలోని యొక్క ఆసనముపై శ్యామల ఒంటరియై కూర్చుండి చెక్కుపై చెయివేసి మోంచేతి నా కుడిచేతిపై నునిచి ఏమేమియో తనలోఁదానే యోచించుకొను చుండెను. చూపు లధఃపథములై యుండెను. ప్రస్తుత మాహృదయలోకమున, ఏమేమి చిత్రములు జరుగుచుండెనో కాని చిహ్నములుమాత్ర మాముఖకమలముపై క్షణక్షణము మాఱుచుండెను. ఉన్నట్లుండి అప్పటికప్పుడే ఆ చిక్కనికనుబొమలు ముడివడ నగుచుండెను. అప్పటికప్పుడే ఆయమ పెదవిం గఱచుకొనును. అప్పటికప్పుడే ముత్యములకంటి పల్వరుస దృశ్యమగున ట్లొకనవ్వు నవ్వును. అప్పటి కప్పుడే ముఖ మొకతీరుచేసి మరల పెదవిం గఱచుకొనును. అప్పటి కప్పుడే ముఖము మరల యథారూపమునకు వచ్చును. అప్పటికప్పుడే చెక్కుటనున్న చెయి జాఱి ముక్కుపైకి వచ్చి ఒక్కవ్రేలే నిలుచును. తత్క్షణమే ఆ చెయ్యియుం గ్రిందికి జాఱి తొడపైం బడును. తోడనే కన్బొమలు పైకిలేచి, "ఔరా ఈపెక్కం డ్లెంత విశాలములు?" అనునట్లు తోంపఁజేయును. నైయూపిరి పైనే బిగంబట్టును. మఱి అదేటికో తెలియదు. మరల యథాస్థితికే వచ్చును. తల ఆడించును. మఱల కనుబొమల ముడివెట్టం బ్రయత్నించును. ఆమె ఈభావములం బ్రదర్శించునప్పుడు,

పాఠకులు వినిరో లేదో కాని, అప్పుడప్పు డామె మనోహరమైన పెదవులు విప్పఁబడి అందునుండి ఏమేమో అస్పష్టములగు కొన్ని ధ్వనులు కూడ వెలువడుచుండెను. అస్పష్టములగు ధ్వనులు కావున అవి మాకును వినఁబడలేదు. కాని ఎందులకో ఉన్నట్టుండి, "ఛీ...పో..." అని గట్టిగా అఱచెను. శ్యామల ఎందులకై యట్లు కసరుకొనుచున్నది? ఆమె కలఁగనుచున్నదా? అనేకులు నిద్రఁజెంది, ఆ నిద్రను కలఁగాంచి తన్మూలమునఁ గలవరింతురు. కాని ఈమెయో కలఁగాంచకయే కలవరించుచున్నదే. ఆమె నిద్రించుట లేదు. యోచన లధికమగుటచే తన్మయమై మఱచిపోయెను. ఇంతలో శ్యామలకు శ్యామలా! యను పిలుపు వినఁబడెను. శ్యామల "పికమా! నన్నేటికి పిలుచుచున్నదాన?" వని వెనుకకు తిరిగిచూచి, సుందరిని గని నవ్వి, "సుందరీ! ఏవీ దండ గ్రుచ్చుట పైపోయినదా?" అని పశ్చిమదిక్కున వీరినిజూచి మొగ మెత్తి బార కలకలనవ్వుచు మనోహరారుణకాంతుల వెదచల్లు పద్మాకరునికన్నఁ వేయిరెట్లధిక సౌందర్యముఁగల మోమున చిఱునవ్వొలయ నిట్లు బలికెను. "ఏమిటి శ్యామలా! నీవెప్పుడు నేదో ఒక ఆలోచనమీఁదనే ఉందువు? ఏమిటా చెప్పరాని యాలోచనలు? మాకునుఁ జెప్పఁగూడదా?" అని అన, శ్యామల "సుందరీ! ఆలోచనలుగాక ఏమున్నది? నాకనుచూ పెంతవఱకు వ్యాపింపఁగలదో, అంతవఱకు నా భావిస్థితిని జూడవలయునని నాకోరిక. నీవిటకు రాకమును పదియే చూచుచుంటిని. కాని నాచూపు లెంతో దూరము పోవకమునుపే, మధ్యమధ్య నాదృష్టికి మసక లేర్పడుటచే విశేషదూరము చూడలేకపోవుటయే గాక కనఁబడిన ఆకొన్నిటినైనను, నిర్మాలిన్యములుగానంపుని అవి యివి యని నిర్ధారణపఱచుకొనుటకుఁగూడ వలనుపడకున్నయది. సుందరి శ్యామలమాటలు గ్రహించెనో లేదో, "నేనెఱుఁగను శ్యామలా నీలోఁతుమాటల కేమి గాని" అని ఏమో చెప్పఁబోవునంతలో తిరిగీ శ్యామల సుందరి కడ్డుపడి "ఆఁ అట్లు కాదు. అట్లు కాదు. చెలీ చూడుము. అప్రయోజనములగు మాటలలోఁగాని క్రియలలోఁగాని పడియుండుటకంటె సదా యోచనపరులై యుండుట ఎల్లరకు నుత్తమమైనది కాదా?" "పరమార్థజ్ఞానులకే కాని తదితరులలో నెట్టివారికిని భవిష్యత్కాలము నూహింపఁ దరము కాదు. అధమపక్షమున నీవొకవేళ కొద్దియో గొప్పయో గ్రహించఁగలిగినను అందుచేఁ గలుగు లాభ మేమి? అనెను సుందరి.

శ్యామల:—తమతమ అదృష్టచక్రముఁ దెలిసికొన నెవ రపేక్షింపరు?

సుందరి:—సరే నెచ్చెలీ, నే నొక్కటడిగెదను. దానికి బదులిమ్ము. నీ[illegible]వెప్పుడు వచ్చునో తెలిసికొన నిష్టపడుదువా?"

శ్యామల:—"నీ కిష్టమా?"

సుందరి:—నా కిష్టము లేదు.

శ్యామల:—ఏల?

సుందరి:—"చచ్చుటఱకైనను సంతోషముతో కాలము గడపక సదా భయా[illegible]వ్యసనములతో మనశ్శాంతికి భంగముఁ గలిగించుకొని భూలోకనరక మనుభవించుట ఎవరికిమాత్ర మిష్టమగును?"

శ్యామల:—"మఱి నన్నిట్లామాట నడుగుచున్నదానవు?"

సుందరి:—అట్లుండగా నీభావిస్థితిని నీవు తెలిసికొనుటచే నీకు లాభ మేమి? ఎట్లొకవేళ తెలిసికొన్నను వచ్చునవి రాకమానునా? తెలిసికొన్నను దుఃఖమునకే గదా హేతువు? అయిన నట్లపేక్షించి మేలురాఁబోవుచున్నదనిన సంతసింతురు గాని కీడులని తెలిసినచో, అధికమగు మనఃక్లేశము బొంది ఆచేటు మూడకమున్నే, కీడునఁబడి మడియుదురు.

శ్యామల:—(నగుచు) ఓహో ఈ యర్థము బాగా తెలిసి యుండుటచేతనే కాఁబోలు జ్యోతిశ్శాస్త్రజ్ఞు లెల్లప్పుడు నేవారికిని మేలే చెప్పుచుందురు కాని, కీఁడెన్నడును వచింపరు. ఈ యర్థము తెలియకనే నిన్ని వాళ్లు ప్రతివారికి మేలే సంభవించినచో, నిక కీడనుభవించువా రెవ రీలోకమున? అదియే నిజమైన దినమున కెందఱో కీడనుభవించువారు మనకండ్ల కసంఖ్యాకులుగాఁ గనఁబడుటకుఁ గారణ మేమై యుండు నని నాయనుదినప్రశ్న?"

సుందరి:—ఎవ రా అటువంటి శాస్త్రులు?

శ్యామల:—ఎవరా? ఎవ రందు వేల? దినమున కెందరెందఱు బుడబుక్కలవాండ్రు ప్రొద్దుపొడువకమున్నే బుడబుడధ్వనులు చేయుచు, ఇంటిగడపలకు వచ్చి అడుగకమున్నే అన్నీ చెప్పిపోవుచుండుట లేదు? దినమున కెందరెంద ఱెఱుకలవాండ్లు ఇంటింటికి వచ్చి శాస్త్రము కావాల్సినవారికి శాస్త్రము చెపుతాము శాస్త్రము శాస్త్రము అని యఱచుచు అడిగినవా రందఱకు నొకేవిధముగా నొప్పిలేకుండ చెప్పి సంతోషపెట్టి పోవుచుండుటలేదు? ఎందరెంద ఱెఱుకలసానులు "అ ఓ నీయింటికి పడమర పాముపుట్టేంది చిరిదచ్చినమునుండొత్తుంది అని అఱచుచు చెయిఁజూపినవారి కెల్లను ఎఱుకఁజెప్పుచు మెప్పువడసి పోవుచుండుటలేదు? ఎందరెందఱు మహనీయులు చెట్లక్రిందగూరుచుండి కేవలము వెదవిదుల వల్లె పలకపుస్తకముల ముందుంచుకొని అర్ధణాడబ్బులకే జ్యోతిశ్చక్రమంతయు నొకేమాటు కండ్లయెదుటఁ బెట్టుచుండుటలేదు? మన మివియన్నియు నాలోచింపము. వేయేల? కొన్ని దినములక్రిందనే గదా ఒకమహనీయుఁడు వచ్చి నీచేతిని జూచి నీకును రాఁబోవు నదృష్టముఁ జెప్పెను? నీయదృష్టమును వెడలనడుపుటకై తాయెతును గూడ నొకదాని గట్టి యిచ్చెనుగదా? యని నవ్వుచు చెప్పిన పలుకులకు సుందరి ఇంచుక సిగ్గు మొగమునఁదోప, "చెలీ నీవు [illegible]లవని ఏకిఁ దెలియదు? కాని నావచ్చుటకుఁ గతంబేమో గ్రహించితివా? సఖీ నీతోఁ జెప్పవలయునని ఆరంభమునుండి ఇట్లే మఱచిపోవుచున్నాను. రాత్రి నేను,

కనిన విచిత్రమైన కలలను నీ కెప్పుడు చెప్పుదునా యని కనినది మొద లాతురపడుచున్న దానను. నీవు భవిష్యజ్జ్ఞురాలవు. కావున నీవే దానికర్థము చెప్పవలయును." అని నవ్వుచు "వినుము కలకు కథానాయకి వినవే" "అదెట్లు?" "ఎట్లా? మన మిరువురము నెటకో ప్రయాణమై పోవుచున్నారము. తెల్లవారుచుండెను. దినమో చక్కని ఉదయము. సమస్తమును మనోహరముగాఁ గన్పట్టుచుండెను. ఎటుఁజూచినను తేనెటీఁగలు ఝుమ్మని రొదఁజేయుచుఁ దిరుగులాడుచుండెను. అటనట గుంపులుగుంపులుగా గూడి పక్షులు చక్కని పాటలఁ బాడుచుండినవి. వారిని మాదిగాఁగల సాధుజంతుజాలములు ఒకచోటనుండి యొకచోటికి చంగు చంగున గంతులు వేయుచు సుందరమందగమనంబుల మేఁత మేయుచుండినవి. దినకరుఁ డుదయాచలమున వెల్గొని కిరణావళులఁ జూపుచు భానుమండలము నలంకరించుచుండెను. అప్పుడు శ్యామలా నీవు నాకంటె ముందు నడుచుచుంటివి. మన మిరువురము నిట్లే కొంత దూరము పోవునప్పటి కొకచక్కని పూఁదోట గాన్పింప నందుఁ జొరఁబడితిమి. ఆతోఁట వనతోఁట కిసమడింతలు. అహా కాదు, కాదు. ఇనుమడింతలనుచున్నాను. వేయిరెట్లు బాగున్న దనిన నంతకు నతిశయోక్తి కానేరదు. మన మందుఁ గల పువ్వులఁ జూచుచు నానందించుచుండుతతి నీ వకస్మాత్తుగాఁ గ్రిందఁ గూలఁబడి యేడ్వనారంభించితివి! తోడనే నేను భయకంపితనై "శ్యామలా శ్యామలా ఏల ఏడ్చుచున్నావు? నాకుఁ జెప్పవా? అని యంటిని. కాని ఎంతయో సేపు కాకమునుపే సుందరీ నే నిను విడిచియుండఁ గలనా? విడువలేను విడువలేను. అయ్యో! విడువకున్న నెట్లు? ఆపాపపుబ్రహ్మఘాతియా? అని యంటివి. నేనచ్చెరువడి చెలీ ఏమట్లనుచున్నావు? అని కడు వ్యసనము ననంబున నాక్రమింప డగ్గుత్తికతోఁ బలికితి. "సుందరీ నే నూరకయే అట్లు చేసితి. నీకు నామీఁద ప్రేమగలదో లేదో యని కనుఁగొనుట కట్లు గావించితిని." అని నీవందుకు జవాబిచ్చితివి. శ్యామల నవ్వుచు, ఓహో ఇదియే కాఁబోలు రాత్రి పాన్పుపై నేమేమో కలవరించితివి! కాని యతిశీఘ్రమున కలవరింత మాపివేసితివి. అప్పు డేమంటివో నాకు సరిగా బోధపడినది కాదు. లేపవలయునని అనుకొంటిని గాని ఎందుకులే యని ఊరకుంటిని. అటుపై నేమి జరిగెను?"

సుందరి:—"విను విను. తినఁబోవుకూరకు రుచి యడుగనేల? కడవఱకు ఆలకించిన నేగదా? చెప్పెదను. ఆతరువాత నిరుపమము నేదోశబ్ద మొకదానిని విని వెనుకకుఁ దిరిగి చూడ, అదివఱకు లేని యొకక్రొత్తభూజ షండము మన కతిసమీపమున నే కనిపించెను. అది యతిచిత్రముగా నుండెను. ఆయొక్కమ్రానున వివిధపుష్పము లుద్భవిల్లినవి. మ్రా నేజాతిదో తెలియకున్నను ఆకులన్నియు నొకేవిధమున నుండుటచే అది యొకజాతిచెట్టని గ్రహించితి. పుష్పములుమాత్రము పలుజాతులుగాఁ గనఁబడుచుండెను. జల్లి మల్లి గులాబి సంపెంగ మున్నగుపూవులు ఎఱుపు తెలుపు పచ్చ మొదలగు వివిధవర్ణములు గలిగి

అత్యాశ్చర్యమును గలిగించుచుండెను. అయ్యో అదే మాయాశ్చర్యము? ఆకస్మికముగా పూవులన్నియుఁ దమకుఁదామే ఒక దండగా నేర్పడినవి. దండయో చూచుటకు సొగసుగా నుండెను. అయ్యది నాతలకు బహుసమీపముగా నున్నందున నే నాతురపడి మెడను ధరించుకొన నత్యాసక్తితో చేతుల నాదండపై పుచ్చాఁచితి. కాని యదివఱకు నాతలకే తగులుచున్నట్లుండిన అయ్యది చేతులుచాఁచి యందుకొనఁ బ్రయత్నించినకొలఁదిఁ బైపైకి గాలిలో నెగిరిపో నారంభించెను. అది నా కందనంతదూరమున నెగిరి యట నిలిచెను. ఎట్లును నాప్రయత్నము కొనసాగనందున గట్టిగా ఏడ్వనారంభించితిని. ఇంతలో వెనుక నుండి అమ్మా ఏడ్వకుము ఏడ్చినందున లాభమేమి? నేను నీకు సాయమొనర్చెదను. నేను నీకంటె పొడుగుదానను. నన్ను నాతోడలఁ బట్టుకొని కొంచె మెత్తఁగలిగితివేని నే నది యవలీలగా నందుకొని నీమెడ విడెదనని యొక యువిద చెప్ప, వెనుకకు దిరిగి అట్లే యొనర్చితి గాని దండ ఇంకొకకొంచెము పైకిఁబోయి ఆమెకును అందకపోయెను. ఉవిదయు దాని నెట్లయినను అందుకొనియే తీరవలయు నని నిశ్చయించుకొని నాకు గడ నొకదాని నందిమ్మని చెప్ప నేను నట్లే యొకగడ నిచ్చితిని. దానిమూలమున ఆమె యాదండను పట్టుకొని గట్టిగా ఈడ్చెను. అప్పటిలో నీవును నా కల్లంతదూరమున నిలిచి ఈవేడుకను జూచుచుంటివి. దండకు తిన్నగా క్రింద నిలుచుండియుండినను ఆమె లాగినతోడనే ఆదండ అల్లంతదూరమున నిలుచుండియుండిన నీమెడ నలంకరించెను. చోతనున్న యువిద మాయమై పోయెను. అది యట్లు నీమెడపైఁ బడుట చూచి నేనోర్వలేక "ఛీ! కక్షీ ఛలీ అను మాటను బుట్టించినవాఁ డెంత యనృతవాది అని కసరుకొని మోమాటముచే నిస్సత్తువ నోరు రాక క్రిందఁ జతికిలఁబడి ఏడ్వ నారంభించితిని. అది చూచి నీవు "చెలీ ఏటికీదుఃఖము? ఇదిగో దండ, నీకు సగము నాకు సగమని దానిని విభాగింప నది యట్లే రెండయ్యెను. మన మిద్దఱమును సంతోషముతో చెఱి యొకదండ నలంకరించుకొంటిమి. ఇది యేమిటి?"

శ్యామల:—సుందరీ నీ కెల్లప్పుడును పూఁదోఁటమీఁద నే ధ్యానము. అందుచేత నే నీ కిట్టికల వచ్చెను. కల పిచ్చికలగా నున్నది. కాదంటు వేని కలలో దుఃఖించిన సంతోషప్రాప్తి యని బుధులందురు. నీకు సంతోషము కలిగినప్పుడు సుందరీ! నే నాదండను పంచినట్లు నాకును సగ మిచ్చెదవా యని అన, ఇరువురును నవ్వుకొనుచు అటునుండి వెడలిపోయిరి.

ఎనిమిదవప్రకరణము

అబల

ఉ. ఆరయ నెంత నేరుపరి యైన చరించిన వాని పౌరుష
గౌరవ మొప్పఁ గూర్చు నుపకారి మనుష్యుఁడు లేక మేలు చే
కూరద దెట్లు హత్తుగడ గూడునె చూడఁ బదాఱువన్నె బం
గారము లోననైన వెలిగారము గూడక యున్న భాస్కరా.

—భాస్కరశతకము

సుందరసింగ్! సుందరసింగ్! లెమ్ము. విజృంభింపుము. భవదసామాన్యయుద్ధముఁ జూపుట కిదే యదను. తామసించిన కార్యము చెడును. 'ఆలస్యా దమృతం విషం' అని వినవే? లెమ్ము లెమ్ము. ఆయుధహస్తుండవు గమ్ము. నిదురించుచున్న సుందరసింగ ఈమాటలు కలను విన్నట్లెంచుకొని తటాలున లేచెను. దీపము వెలుఁగుచునే యుండెను. ఎదురఁ బరికించెను. అట నొకవ్యక్తి యాతనిపాన్పునకు దగ్గఱగ నిలుచుండియుండెను. అతనిచేత నొక రుద్రాక్షమాలిక యుండెను. తలవెండ్రుకలు ఆవ్యక్తినడుము వఱకు వ్రేలాడుచు వీఁపును గప్పుచుండెను. ధరించినది కాషాయాంబరమే. నిలువుటంగీ యొకటి మెడనుండి కాళ్లవఱకుఁ జీరాడుచుండెను. సుందర మాతని నొక నిమేష మట్లే నిదానించిచూచి, "అయ్యా మీ రెవరు?" రని యడిగెను. "నే నెవఁడనో నా యీస్థితియే చెప్పుచున్నది కాదా? ఆర్తరక్షకుఁ డను బిరుదమును గడించుకొన నిచ్ఛగింతువేని, సత్వరంబ చెప్పుము. మాటలాడుటకు సమయము లేదు. చెప్పుము పోయెదవా? లేదా?"

"ఎక్కడికి ?"

"ఒక యబలాసంరక్షణార్థమె."

సుందరసింగు అబలయని వినఁగానే ఉన్న అనుమాన మంతయు నూడిపోయెను. దిగ్గున లేచెను. గోడ నున్న గడియార మొకటి కొట్టెను. నిలిచియున్న బైరాగి కన్బొమ లెత్తి చిఱునవ్వు నవ్వి తల క్రిందికిఁ బైకి నాడించి "సింగ్; ఇప్పు డెన్నిగంటలు?" "పదిన్నర." అని ఏమో ఆలోచించుకొనుచు సుందరసింగ్ తల పంకించెను.

బైరాగి:—ఏమి టాలోచించుచున్నావు?

"ఆయబల ఎవరు? మీ రెవరు?"

"అన్నిటికిని జవాబులు తర్వాతఁ గనుఁగొందువు లే."

"దారి యెట్లు?"

"రా. నన్ను వెంబడింపుము. నేను దారిచూపెద నని బైరాగి ముందు నడువసాగెను. సుందరసింగ్ ఆయుధము చేతఁబట్టి యాతని వెంట నడువ నడుగిడి, ఆఁ పరవాలేదు. అయిన నీతనిసంబంధ మంతయు, నద్భుతముగానున్న దని ముఖమించుకఁ జిట్లించియుఁ జిట్లింపనట్లాశ్చర్యచిహ్నముఁ బ్రదర్శించుచుఁ దిన్నగాఁ బలికెను. కాని పాముచెవుల బైరాగి దానిని వినకపోలేదు. అతఁడు వెంటనే ఏమి? అని అడిగెను. కాని చమత్కారియగు సుందరసింగ్ బదులునకు బదులిచ్చెను. అతఁడు "ఏమియు లేదు. అన్నిటికి జవాబులు తర్వాత కనుఁగొందువులే." అని చిఱునవ్వుతోఁ బలికెను. బైరాగి నిట్టూర్పు [illegible] "సుందరం! త్వరగా నడువుము. రానున్న దెట్లుండునో తెలియ" దని అతఁడు వినవంత నెమ్మదిగాఁ బలికి నీవు మీయన్నను పిలుచుకొనివచ్చినను బాగుగా నుండును. అది నీ యొక్కనిచే నగునో కాదో యనుసంశయము ఇప్పుడు కలుగుచున్నది. అప్పుడే నా కీమాట ఏల జ్ఞాపకము రాలేదో తెలియకున్నయది. అని మరల నిట్టూర్పువిడిచెను. సుందరసింగుకు "మీ రప్పుడు, ఏమిటాలోచించుచున్నావని యడిగితిరిగదా? మీ కప్పు డామాట జ్ఞాపకము రాకున్నను నాకు వచ్చెను. మాయన్నను లేపవలయు నని," కాని మరల, ఎందులకు? అతఁ డిప్పుడు నిదురించుచుండును. మన మేల యాతనిసుఖనిద్రకు భంగము దేవలయు నని అనుకొని యూరకుంటిని.

బైరాగి:—మఱి నీ వేల అప్పుడు పరవా లేదని నీలో నీవే గొణుఁగుకొనుచుంటివి?

సుం:—"ఏలా? మిమ్ముఁ జూచియే."

"ఏమి?"

"ఏమో మీకే తెలియును."

"అగును. నేను నాఁ డక్కడఁ గనిపించినను, కార్యములు కొన్ని ఈశ్వరానుగ్రహమున నాపైఁ బెట్టఁబడినందున ఇట్లు తిరుగాడవలసివచ్చిన" దని, మరల ఆబైరాగి నిట్టూర్పు విడిచెను. సుందరుఁడు "అది యేమంత గొప్పకార్యము - నా యొక్కనివలన కాదేమో అని అనుమానముపడుచున్నారు? అప్పుడే చెప్పియుండిన నెంతబాగుండును? మాయన్నను కూడ పిలిచియుందునే?"

బైరాగి:—అగును. నాకే జ్ఞాపకము లేకపోయినది. అప్పుడే జ్ఞాపకమునకు వచ్చిన రాఘవేంద్రునిఁగూడ పిలిచియుందురు గదా?"

సుం:—మీ కాయన నెట్లు తెలియును?"

"నాకు తెలియును."

"అయిన నిప్పు డతని పిలిచినను వచ్చువాఁడు కాఁడు. మే మన్న అతని కిప్పుడు సరిపడదు."

"వా రెవ్వరికైనను పిలువలేదని నీకు భయ మగుచున్నదా?

సుంద:—అయ్యా! అట్లనకుఁడు. భయ మనునేమో మాయింటికుక్కయు నెఱుఁగదు."

బైరా:—(నవ్వుకొనుచు) ఏకార్యము నెట్లుగా నడుపవలయునో నాకు బాగుగా తెలియును.

సుం:—మీ రప్పుడు వేళ అడుగుచుంటిరి. అ దేల?

బైరాగి:—"ఇందుల కే. నీవు లేవఁగానే, గంట కొట్టినందున జయసూచక మేమో యని నవ్వితిని. కాని నవ్వుట కిది సమయముకాదు. తలంపఁదలంప సుందరా నా గుండియ లదరుచున్నయవి." అని కన్నీళ్లు తుడుచుకొనుచు డగ్గుత్తికతోఁ బలికెను. సుందరసింహుఁ డాలోచనయందు దిగెను. వా రిప్పు డొకరికొకరు మాటాడుకొనుచుండుట లేదు. అట్లే నిశ్శబ్దముగా శీఘ్రగమనమున, చకచక పోవుచుండిరి. వా రట్లే కొంతదూరము పోవునప్పటి కొకచోట...బైరాగి అకస్మాత్తుగా నాఁగెను. సుందరుఁడు ఏమని మెల్లగా నడిగెను. అతఁడు ఏదైన అడవిమృగ మగపడెనేమో యని యనుమానించెను. కాని బైరాగి...విను విను...ఆశబ్దము...సుందరం...కొంచెము సేపు చెవు లొగ్గి-నా కేమియు వినఁబడుటలేదే.

బైరాగి:—ఇటురా. ఇటువచ్చివిను మని అతనిఁ దనదగ్గఱకు లాగుకొనెను. సుందరుఁ డీతేప బాగుగా చెవులొగ్గి విని ఆఁ ఆఁ...ఎవరో మూలుగుచున్న ట్లున్నది. మధ్య మధ్య గుసగుసమాటలును వినఁబడుచున్నవి.

బైరాగి:—ఏప్రక్క?

సుం:—"కుడివైపు"

బై:—"అగును. నీవు సరిగా గుర్తించితివి పశ్చిమ దిక్కుకే."

సుంద:—"అయ్యా! వా రెవరై యుందురు?"

"ఎవరైన మనకేమి? వారు దుష్టులని వేఱే చెప్పవలయునా? విఁటివిగదా మధ్య మధ్య మనుష్యులు మాటలాడుకొను, గుడగుడధ్వనులును ఒకమూలుగుడును. ఇంక నేమి కావలయు? వారు దుష్టులు కాక వే ఱెవరై యుందురు? నీ కెట్లు తోఁచుచున్నది?"

సుంద:—నా కేయనుమానమును లేదు. వారు దుష్టు లనియే భావించుచున్నాను. కాని ఆయబల ఎవరా యని ఆలోచించుచున్నాఁడను అని అనెను.

బైరా:—అన్నిటికిని జవాబులు తెరాత్రి కనుఁగొందువు లే.

ఇక సుందరసింహుఁడు అ [illegible]

ఎవరైననేమి? 'పరోపకారార్థ మిదం శరీరం.' అనునార్యోక్తిని నెఱవేర్ప నెల్లరును బద్ధులై యున్నారుగదా యని సుందరుఁ డనుకొనుచుండెను. అతఁడు ఆమె ఎవరు? ఈమె ఎవరు? వా రెవరు? వీ రెవరు? అనుప్రశ్న లడుగుట అనావశ్యకములు. ఏది ఎట్లయినను రక్షించియే తీరెదను. అని నిశ్చయించి కత్తిని ఒఱలోనుండితీసి ఆత్మాగ్రహమున ముందున కడుఁగిడెను. పోను పోను ధ్వను లెక్కు డగుచుండెను. బైరాగిసుందరు లొక్కతరుచ్ఛాయ నాఁగిరి. వారి కతిసమీపముననే ఒకగుంపు కనఁబడెను. సుందరుఁ డాత్రపడి వారి నా తరుణముననే చీల్చి చెండాడ నుంకించెను. తొందరపడకుము తొందరపడకు మని అతని అవిచార్యపరాక్రమము నించుక సేపు బైరాగి నివారించుటఁజేసి అతఁ డాఁగవలసివచ్చెను. వీ రిట్లు మాటాడుకొనునంతలో చుట్టు మూఁగియున్న గుంపు వెనుకకు జరిగెను. ఇప్పుడు సందే ర్పడుటచే సుందరబైరాగు లానడుమ పడియున్న వ్యక్తి నావెన్నెలయందుఁ జూడఁగలిగిరి. అం దొక్కరుఁడు భుజమున గండ్రగొడ్డలి నొకదాని నుంచుకొని చుట్టు నిలిచియున్న సహచరులఁ జూచి కొందఱ నటునిటు ఏమేమో చెప్పి పంపి తా నావ్యక్తిచుట్టును ప్రదక్షిణించి మంత్రోచ్చారణఁజేయుచు నాగొడ్డలిఁ బైకెత్తెను. హా...చదువరులారా ఏమని చెప్పుదుము? ఎత్తినదే వాఁ డెఱుఁగును. కిడింగునఁ దల తెగి అంతదూరమునఁ బడెను. ఎవరిది? గొడ్డలినెత్తినవానిదే. గొడ్డలియు వాఁడు నొకేమాఱు కూలఁబడిరి. చుట్టు నిలిచియున్న గుంపులో నొక్కొక్కఁడు నట్లట్లే కూలుచుండిరి. చదువరు లొకవేళ ఇదంతయును మంత్ర మహిమ ఏమో అనుకొందురు. కాదు కాదు. ఆఁకొన్న సింగము శేళ్లపైఁ బడెను. సుందరసింగము కత్తిసాముచేయుటలో కడు నేర్పరి. అగ్నికి వాయుదేవుఁడు తోడైనట్లు ప్రపంచవైరాగ్యవేషధారియగు బైరాగియు నీతనికిఁ దోడై ఒక్కొక్కనిఁ గూల్చుచుండిరి. గుంపంతయు నల్లకల్లోలమై ఒక్కుమ్మడి వారిపైఁ బడిరి. సుందరసింహునకు కూపిరించుటకుఁ గూడ నవకాశము లేకపోయెను. అతనికి దేహమునిండ గాయములై రక్తము ధారలు ధారలుగాఁ గాఱుచుండినందున సొమ్మసిల్లిపోయెను. గుంపున నెందఱు పడినను సంఖ్యకుఁ దఱుగకుండెను. అతనికత్తి అతనిచేతికి అంటుకొనిపోయెను. అప్పటికి సుందరసింగము మరణదేవత తన్నావరించుకొన్నదని గ్రహించెను. అతనికండ్లు గిఱ్ఱునఁ దిరుగుచుండెను. అతని కేమియుఁ దెలియకపోయెను. మరబొమ్మచందమున రెల్లుపుడకలు గాలికి అల్లలాడునట్లు తనచేతుల నటునిటు ఊఁపుచుండెను. చిట్టచివర నతఁడు హా దైవమా! నా ప్రాణమును దీసికొని ఆయబలప్రాణమును రక్షింపుమా;" యని కడసారి కేక వైచి యట్లే భూమిపై నొరగెను. భక్తిరసముతోఁ గూడిన ప్రార్థనను భగవంతుఁడు విని తోడనే, ప్రత్యుత్తర మిచ్చెనో యనునట్లు అతఁ డట్లు నేలపైఁ బడినతోడనే బఢేలు మను నొక గొప్పశబ్దము వినఁబడియెను. తుపాకి గుండు ఆసుందరసింగపు వామభుజమునకుఁ దగిలెను. చుట్టుపై రొకటిపోటు..."తక్షణమే," నిలు నిలుఁ డోరి నీచాధములారా!

ఎటుకుఁ బోవుదురు? ఇదే మీపీచ మడంచెదను. ఛీ, యొక్క అబలను జంపుట కింతమందియా? సింగమా! లే. నీపరాక్రమమును జూపుము. అధైర్యపడకుము. ఏ నిదే వచ్చినాఁడను అని గంభీరముగఁ జెప్పుచు నొక్క భద్రాశ్వము పై నెక్కి దౌడుతీసికొని, వచ్చుచున్న యొక శ్వేతాంబరపూరుషునిఁ గాంచి గుంపంతయు నాతనిపైఁ బడెను. ఆ నూతనపురుషుఁడు చిచ్చునం బడిన బెబ్బులిరీతి త్రిశూలపాణి యగు త్రిపురాంతకునిభాతి గుఱ్ఱముపై నుండి లంఘించి కత్తిసాముచేత తన్నుఁ దాఁ గాపాడుకొనుచు సుందరసింహునిచే చావఁగా మిగిలినవారిని తా మట్టుపెట్టుచుండెను. అలసియున్న రిపులకు సుందరసింహుని పరాక్రమముకంటె నీతనిపరాక్రమమే హెచ్చుగాఁ గనఁబడుచుండెను. ఇంతలో పట పట యను తుపాకిధ్వనులు చెలరేఁగ, చావఁగా మిగిలినదొంగలు పలాయన మగుచుండ, కాళ్లు చేతులు బంధింపఁబడి కదలక మెదలక క్రింద పడియున్న వ్యక్తిని ఆ నూతనుఁడగు అశ్వారోహకుఁడు గుఱ్ఱముపైఁ బెట్టుకొని తాను నశ్వారోహణ మొనర్చి ఎటకో పారిపోఁగా తుపాకులఁ బేలించుచు పోలీసువారితో వచ్చినకూరసింగు తమ్మునివెంబడి యేడ్వసాగెను. రాముఁడు యుద్ధమున మూర్ఛిల్లినలక్ష్మణునికై యేడ్చుచుండుతతి ప్రొద్దుపొడుపురీతిఁ గనఁబడుచున్న సంజీవిపర్వతమును జూచి భానుఁడని భ్రమించి నిర్దయుఁడగు నినునిఁ బదరియు మరల మనస్సమాధాన మొనర్చుకొని తనతప్పును తాఁ దెలిసికొని ఓదార్పు పొందినట్లు దయాకరుని ప్రభాతమున నాక్రిందఁ బడియున్న తమ్మునిముఖము స్పష్టముగాఁ గాంచి అది యింకనుఁ గళ తప్పలేదని గ్రహించుటచేతను ప్రస్తుతము కలెక్టరుసమ్ముఖమున రెండవ వైద్యునిపదవి నుండిన దేవశిఖామణి యను నొక క్రైస్తవవైద్యుని అతినైపుణ్యనాడీపరీక్షచే నీక బ్రతుకుట దుస్తరమైనను ఇంకను జీవముతోనున్నాఁడని చెప్పుటచేతను ఓదార్పుపొందినట్లు లేచి అతని నొకసవారియందునిచి మోసికొనిరండని నిలిచి ఓదార్పుగమకించుచున్న పోలీసువారల కుత్తరువిచ్చి దుఃఖాతిరేకమున నడువలేక అశ్వారోహణ మొనర్చి శిఖామణి. రామువేంద్రరావు మున్నగుప్రముఖులు, సరాతులై ఓదార్పుమాటలఁ జెప్పుచు అతనివెంబడించి "ఏఁడీ యాదుష్టబైరాగి?" యని బొంగురుపోయిన గొంతుకతో సారెసారెకు నడుగుచు బాష్పాకులితలోచనుఁడై మోమును చేరుమాలుతో పదేపదే తుడుచుకొనుచు విన్నవారిగుండెలు నీరగునట్లు వెలుఁగెత్తి యేడ్చుచు నిజనివాసమునకుఁ జనియెను.

తొమ్మిదవ ప్రకరణము

యుక్తి

ఉ. లోకములోన దుర్జనులలోఁతు నెఱుంగక చేరరాదు సు
శ్లోకుఁడు చేరినం గవయఁజూతురు చేయుదు రెక్కసక్కెముల్
కోకిలఁ గన్నచోట గుమిగూడి యసహ్యపుఁగూత లార్చుచుం
గాకులు తన్నవే తఱిమి కాయము తల్లడమంద భాస్కరా.

—భాస్కరశతకము.

ఈశ్వరుఁ డెట్టివాఁడో కనుఁగొనుట కిలోకమే చాలును. లోకములనుండి మనుజుల స్థితిగతులఁ బరికించిన వివిధజాతులు పలువర్ణములు వేర్వేరుభావలు. దేశములఁబట్టి వేషభాషలును మారుచుండును. అట్లే వారి గుణాగుణములును అసంఖ్యాకములగు వారి గుణాగుణానుసారముగా జీవితములు నుండును. మానవుఁ డీలోకమున పుట్టినదిమొదలు గిట్టువఱకు కెన్నెన్నో అవస్థలఁ బడుచుండును. పేదలు ధనికులు బలులు అబలులు వివేకులు అవివేకులు సుజనులు కుజనులు సురూపులు కురూపులు ఇత్యాదికములు ఇందులకు తార్కాణము. మనుష్యుఁడు తా ననుభవించు కష్టములకైనను సుఖములకైనను తానే కారకుఁడగుచున్నాఁడు. ఇయ్యది తెలియఁగక మూఢులు దైవమే కారకుఁ డందురు. దేవుఁడనువాఁ డొకఁ డున్నాఁడను మాటయే నిజమైనచో నతఁ డద్వితీయుఁడును సర్వసృష్టికర్తయు నై యుండవలయును. అట్లయినచో, భవస్థితిలయభవప్రసంగములకుఁ గారణభూతుఁ డగు విధాత అఖిలసచ్చరాచరవ్యాప్తరంజనుఁడును, అవ్యయుఁడును, అశోకుఁడు నపారమహిముఁడు నఖిలవర్ధనుఁడు నచింత్యుఁడు నశేషసుగుణోత్కరాభిన్నుఁడు నఖిలావనభవ్యవ్రతుఁడై నిరంజనుఁడై సర్వస్థానస్థితుఁడై సర్వసముఁడై ఆత్మవేదియై అమరత్వవరప్రదాతయై యుండనిచో లాభమేమి? మనవాఁ డెవ్వఁడేనియు నెవ్విధమగు చిక్కునేనియుఁ దగులుకొన్నచో, నతఁ డద్దానికి కారణ మేమై యుండునో యరయవలయును. అరసి తన్మూలమున విముక్తుఁడగుట కాలోచింపవలయు. కొందఱు పేదలఁ జూచి నీ వి ట్లేల చేసి వృద్ధికి రాఁగూడదని యడిగినచో తడయక "నీకనందఱు గుఱ్ఱముల నెక్కిన గుఱ్ఱములఁ బట్టువారవ?" రని పండితులవలె వచింతురు. గుఱ్ఱముల నీవే పట్టితీరవలయు నని సిద్ధాంత మేట్టునేనియుఁ గలదా? దీని వదలి దానిఁ బట్టుకొమ్మని కాదు. ఈజీవితము నీ వట్లేల చేసి

చేకొనఁగూడదని మాసలహా... నరులు తమతమ జీవితముల గడపుకొనుటకై పడుపాట్లు పలువిధములు. వర్తకములు ఉద్యోగములు కూలీలను నీమూడవస్థ లందు ముఖ్యములు. ఇట్టి వన్నియుఁ బరికింపఁ బరికింప మిక్కిలి యాశ్చర్యములు, నొక్కొక్కప్పుడు వ్యసనములుఁ గలుగుచుండును. వర్తకము లనేకములు. కొందఱు వస్తువులను మఱికొందఱు జంతుజాలముల నమ్ముకొనుట పుచ్చుకొనుట మొదలగు మనుజులకు సంబంధము లగు పను లొనర్చుటచే వర్తకు లనఁబరఁగుచుందురు. కొందఱు పాలు పెరుఁగు లమ్మి జీవింతురు. కొంతమంది కట్టె లమ్ముకొని జీవనముచేతురు. ఇట్లు వేలకొలఁది ఎన్నెన్నియో గలవు. జీవనార్థ మేర్పడిన దారులు పెక్కు. కొందఱన్నము నమ్మియును జీవించుట గలదు. వీనినే భోజనశాల లని యందురు. ఇట్టి భోజనశాలలు పెద్దపెద్ద బస్తీగ్రామాదులయందును పట్టణములయందునుఁ గాంచఁగలము. భగవంతుఁడు మనుష్యులకై యేర్పఱచిన పాటులలో నిదియు నొక ముఖ్యమగుపాటు అని మాత్రము మనము మఱవఁగూడదు. పూఁటకూళ్లు సర్వజనోపయోగములని యెవరికి తెలియదు? హిందూదేశమున జాతు లుద్భవిల్లినది మొదలు పూఁటకూళ్లును జాతిభేదమును పాటించుట కుపక్రమించినవి. ద్వైతైకమత్యమును ద్రెంచివైచుటకై పుట్టిన యీ కులభేదముచేతనే పూఁటకూళ్లు నానాజాతులవారిగా పుట్ట నారంభించినవి. మొదట భూసురులకు బ్రాహ్మణులకు, ఆటుతర్వాత క్షత్రియులకు, పిమ్మట వైశ్యులకు, పిదప శూద్రుల కిట్లు వర్ణప్రకార ముండును. ఒకకులస్థుఁడు వేఱొకకులమువారి పూఁటకూటికి పోఁగూడదు. ఇట్టి కట్టుబాట్లు పూర్వమునుండి యుండెను. కాని యవి రాఁగారాఁగా, ఇటీవల కలగపులగముగా నారంభించినవి. మనుజు లెక్కుడగుకొలఁది కులములు నెక్కువగుచున్నవి. చివరకు "నలుగురితో నారాయణ కులముతో గోవింద" యను సామ్య మీకలియుగమాహాత్మ్యమున కొక్కింత మెఱుఁగు దెచ్చిపెట్టుచున్నది. మానవులు సమయానుసారు లగుచున్నారు. ఏయెండ కాగొడుగుఁ బట్టువారుగా నున్నారు. ఎప్పటి కేది తగునో అప్పటి కదిచేసి సఫలు లగుచున్నారు. చండాలుఁడొకఁడు నేను బ్రాహ్మణుఁడ నన్న నెవరి కేమి తెలియును? అయ్యో! నీచకులస్థులకన్న గొప్పకులస్థుల కేదైన నొకటి ఉండియుండిన బాగుండును. సులభముగా గుర్తింపఁగలము. కాని యెట్లు? సమానమే? ఈ మర్మము తెలియుటచేతనే కాఁబోలు అనేకు లిప్పుడు జాతిభేదమును పాటించుట లేదు. లేనిచో డబ్బే గొప్పదిగా నెంచుకొనుటచేతనో బ్రాహ్మణునికి లోపలను చండాలురకు వెలుపల నైనను పెట్టి సాహసించుచున్నారు. అవి కులమును దాఁపక చెప్పుకొంటేనే. లేకున్న అంతయు నొకటే. అయిన నీకాలమున డబ్బేగదా గొప్పది. అందుచేతనే కాఁబోలు పూఁటకూళ్లవారు అతిథులకు సర్వవిషయములందును ఆతిథ్యముచేయ సమకట్టుదురు. చేఁపను లాగ్గ వలెనన్న ఎరనిడిననేకాని దొరకుట దుర్లభము. అట్లే ప్రతిదియు నొక్కచో పదిదుకాణము లున్న పదిమందియు నెవరికి వారే "ఈ తొమ్మిది దుకాణములు లేకుండ నా ఒక్క-

దుకాణముమాత్రమే ఉన్నచో నెంత బాగుండును!" అని అనుకొనుట సహజము. ఎవరెట్లనుకొన్నను అట్లనుకొనుటకాని లేచిపొమ్మనుటకు స్వతంత్రులు కారుగదా? అందుచే పదిమందియు పదివిధముల మనుష్యులు తమవైపునకే వచ్చునట్లాకర్షింపఁగల ఉపాయములఁ బన్నుచుందురు. కొంద ఱిండ్లకెదురుగా "గమనింపుము గమనింపుము బహుమంచిది బహుమంచి"దను, చమత్కారపుమాటలను నల్లబల్లలపై వ్రాసి మనుజుల నాకర్షించుకొనఁ జూతురు. అట్లే మనుష్యులకండ్లను మిఱుమిట్లు గొలుపు ఏదేనొకవస్తువట నుండనిచో రాబడి తగ్గునను భయమున భోజనశాలాధికారులును కొన్నిచోట్ల యువకులచేతి నిమ్మకాయలవంటి ముదితల నటునటు నంచి కాపాడుట కలదు. స్త్రీని జూచిన, "బ్రహ్మకైన బుట్టు రిమ్మతెగులు" అనునట్లు ఆఁడుదనగానే మ్రొక్కుచు మూల్గుచు నుండు మ్రుక్కడికైనను పరమసంతోషము. ఇక యువకుల కెట్లుండునో వేఱె చెప్పవలయునే? మనకథాకాలమునాఁటికి ననంతపురమున నొకపూఁటకూటియిల్లుండెను. ఇట్టి వింక ననేకము లట నుండినను అవెవ్వియును దీనితో సరిపోలవు. రాఘవేంద్ర సుందర శూరసింహు లటనే భుజించుచున్నందున అది క్షత్రియభోజనస్థలి యని వేఱె చెప్పఁబనిలేదు. పూఁటకూళ్ల అమ్మను అందఱును కామాక్షి యని పిలుచుచుందురు. ఆయమ్మ కిప్పుడు నలువదేండ్లు సంపూర్ణముగా లేకున్నను దగ్గఱలో నున్నదని చెప్పవచ్చును. మనుష్యుఁడు నిర్విచారుఁడై సరియైన తిండి మెక్కుచున్నచో బల మంతత్వరగా క్షీణింపదు. తన్మూలమున రూపయావనాదులు నుండును. కామాక్షియొక్క శరీరమును చూచిన నెవ్వరైన నామె ముప్పదేండ్లకించేగాని మించి యుండ దందురు. ఈమెభర్త చిన్ననాఁడే చలిజ్వరము సోఁక వైకుంఠయాత్రఁ బట్టినాఁడఁట. ఆమె ఈపురమునకు వచ్చి పదకొండేండ్లగుచున్నదఁట. ఆమె కిదే సందయ్యెను. పాపము డెబ్బదేండ్లు పడుచువాఁ డెన్నాళ్లుండును? జాతకముఁ జూచినవారెవరో గాని నిండు నూఱేండ్లాయువనఁగానే ఉబ్బి ఉన్నఆస్తి యావత్తు భార్యకే వ్రాసి యిచ్చెను. కాని అతని కీపెండ్లైన అయిదవయేఁటనే మరణమని తెలిసిన వ్రాసియిచ్చునా? వ్రాసియియ్యఁడు. ఏబంధువుల కేమి ఇచ్చెనో ఎఱుఁగము కాని కామాక్షి నాఁటినుండి అన్నవస్త్రముల కేకొఱత లేకుండ "కూర్చుండితినువానికి కొండంతరాశియైనను చాల"దను మర్మము నెఱిఁగియుండి కోటివిద్యలు కూటికని గ్రహించి కూటివర్తకమును బెట్టుకొన్న ఒకరివద్ద నుండి వయఃకాలము దాఁటిపోవుసమయమున తానే యొకభోజనతలము నేర్పఱచుకొని తన్మూలమున జీవించుచుండెను. కామాక్షికి బిడ్డలన్న మిగుల నపేక్ష. సంతానమన్న ఏదానికి సంతస మీయదు? పాపము కామాక్షి యట్టినోము నోచుకొనలేదు. ఆపాపపు బ్రహ్మయే అట్లు వ్రాయలేదఁట. దాని కెవ రేమి చేయుదురు? కనఁబడిననే గదా అనుగుటకు! ఇప్పటికామె యీభోజనస్థానము నేర్పఱచుకొని పదేండ్లకుపై నాయెను. అయిననామె ఆమె యొక్క ఆఁడుపిల్లను సాఁకుకొనుచుండెను. ఆమె జీతకత్తెగా నున్నప్పుడే పాం

వేయఁబడిన పిల్లదాని నొక్కచోటఁ గని తీసికొనిపోయి కడు జాగ్రత్తగాఁ బెంచుకొనుచుండెను. కాని తండ్రిలేని బిడ్డ యనియో పదిమందియెవరిఁ దిరుగు వంటయింటిపిల్ల యనియో ఎవరు నొల్లకుండిరి. పోనియ్యండి. అందఱు పిల్లకు మగఁడే దొరకఁడా? ఇట్లున్నను కామాక్షికి మాత్రము చింత ఏమియు లేనట్లు తోఁచుచున్నది. అంతయు నాదేవునికే తెలియుననిని కాఁబోలును ఆమెనిశ్చింతకుఁ గారణము. ఆపిల్లయు దినదినప్రవర్ధమాన యగుచుఁ దనకుఁ జుట్టుప్రక్కల నున్న వారిలో నెల్ల సాటిలేని అందకత్తె యనఁబడుచుండెను. దాని రూపలావణ్యాదుల కచ్చెరువడి ముద్దుముచ్చటల మునుఁగు నాపిల్లలకుఁ దగిన పేరే కామాక్షి కమల యని పేరిడెను. కామాక్షి కమలల కిప్పు డేమియుఁ గొఱఁత లేదు. కమల కంది పోవునేమో యని కామాక్షి ఆమెకు పనులుకూడ చెప్ప వెఱచును. "అమ్మా! నీవు దీపమవు. చుట్టును నీమనోహరకాంతుల వెదచల్లుచు నెల్లరకు హాయిఁ గూర్పవలసినదే నీపని. వేఱొకపని నీకేఁ బెట్టను." అని దినదినము చెప్పు తల్లిపలుకులకు కమల మిగుల సంతసించి అతిథులకు నీళ్లిచ్చుటయో పిలుచుటయో వచ్చినవారిని జూచి పలుకరించుటయో తిను వారిదగ్గఱకు పోయి అన్నము కూరలు చాలునా చాలవా? యను పైపెత్తనము మాత్రమే ఆమెకుపనులుగా నుండెను. స్థిరముగా నెల కింత యని డబ్బుకట్టి యిచ్చు యువకు లెవ్వరైన నుండినచో మాకమల కింక నెంత సంతోషమో చెప్ప మాతరము కాదు. అందులోను చదువుకొని గొప్పఉద్యోగములనున్న మహామహులుండిన కమల ఈఁగలకు సాలీడువంటిదని ఏల చెప్పఁగూడదు. ఇట్లు పెండ్లిపేరంటములేని బాలికలు సాధ్యమైనంతమట్టుకు తనకు భార్యగానుండు నిమిత్త మెవరినో ఒకరిని తనవలలో వేసికొన గమకించుచుందు రన్న నం దాశ్చర్య మేమున్నది? అగును. కంటఁబడువారి కెల్ల భార్యగా నుండఁదలఁచి జారిణిగా నుండుటకన్న, ఇట్లెవరినో ఒకరిని బుట్టలో పెట్టుకొని ఆమూలమున మర్యాదగా పాతివ్రత్యముఁ గలిగి సంసారముఁ జేయుట ఎంతో శ్రేయస్కరము కాదా? ఇట్టిగుణ ముత్తములకే గాని అధముల కెట్లుండును? అయ్యది స్వయంవరము కావున జత కుదిరెనేని సతిపతు లామరణపర్యంతము సుఖముగా కాఁపురముఁ జేసికొందురు. కమల ఉన్న భోజనతలమున కేనాఁ డాముప్పూరు పురుషులు కాలు పెట్టిరో ఆనాఁడే ఆమె ఆ సుందరసింగుపై మమతఁ గొనెను. కాని శుద్ధాచారవ్రతుఁ డగు నాతఁ డీమె నెట్లొప్పుకొనును? పెండ్లిలేక ఇరువదియేండ్లవఱకుఁ బడియున్న కట్టుబాటులేని పిల్ల నెవఁ డంగీకరించును? అది దోషియో నిర్దోషియో తరువాతిమాట. లోకమంతటికి సమ్మతముగాఁ బోవలయును గదా? లోక మీ నిర్దోషము లెంచునా? దానినోటి కెట్లువచ్చిన అట్లు ప్రేలును. కమల విశ్వప్రయత్నము లొనర్చియు విఫలయై కడ కాతనిపైఁ గసిఁదీర్చుకొన నిశ్చయించెను. అటులను నాతనిఁ జూడఁగానే ఆలింగన మొనర్చుకొనవలయు నని ఆశించు ఆమనస్సున నిప్పుడు కోపము రగులుకొనెను. తుద కామె యిట్లు నిశ్చయించెను. సుందరుని నీటముంచి కూరున పైన

కట్టుకొందునా? సుందరుఁ డరముగ్గినపండు. కాని కూరుఁ డప్పుడే సంపూర్ణయౌవనత్వముఁ గాలుపెట్టియుండెను. "ఛీ ఆదోరగాయ ఏటికి? తిన్న నిట్టిపండునే తినవలయును. అది తిన్నను తినకున్న తెలియుండును." అవును. కమలా ద్రాక్షపండ్లు పుల్లనివి. అవి నీ కక్కఱలేదు. అందినఁ దిందువేమో? అయినప్పటికిని రూపురేఖలయం దొక్కతీరుగా నచ్చిన ద్రుద్దివట్లున్న కూరసింహుఁడు మాత్రము సామాన్యుఁడా? సుందరుఁడు తొమ్మిది గంటలప్రొద్దు. కూరుఁడు పండ్రెండుగంటల ప్రొద్దయినందున ప్రపంచమునఁ గల యువతీమణుల నందఱి నొక్కమాఱే వశపఱచుకొను శక్తి యాతనియం దుండెను. సమస్తమున కభిరాముఁడుగా నున్న కూరు నేలలామమాత్ర మాసింపకుండునా? అయినను కమల ఈ విషయమునఁ గూడ కృతార్థురాలు కాలేదు. ఇంకొకవిధముగాఁ జూచిన సుందరుఁడు సరసుఁడు. అతఁడొకవేళ త్వరలో లోఁబడవచ్చును. కాని నిబ్బరపు గుండె గల ఈకూరున కది యంతయుఁ బనికిరాదు. అతఁడు నిశ్చలుఁడు. ఏకారణమునో అతఁడు ప్రపంచములో నధికవైరాగ్యముఁ బొందెను. ఏకారణ మన నేమి? అతఁడు దేహసాధకుఁడు. దేహము స్వాధీనపఱచుకొనెను. అతఁ డిట్టిశరీరసాధకముపై నిష్ఠుఁ డగుటచేతనే పంచేంద్రియములఁ జిక్కఁబట్టి తనవశమున నుంచుకొని తనబలము పెంపుఁ జేసికొనుచుండెను. అతఁ డంతసుందరాంగుం డైనను అంతశూరుఁ డైనను అంతధనికుఁ డైనను అంత గొప్పయధికారకాంక్ష గల ఉద్యోగస్థుఁ డైనను పరస్త్రీని అతఁ డెన్నఁడు కంటితో నైనను జూడఁడు. అతఁ డట్లు దేహము గట్టిపఱచుకొని కలియుగభీముఁ డను బిరుదును బొందవలయు నని కాఁబోలు అతని కాశ. చిన్నతనమునుండియే అతనికి శరీరసాధకముపై మిక్కుటము మగువాశ. వేయేల? అతనికి పెండ్లిమీఁద ఆలోచనయే లేకుండెను. ఉండినచో తన్ను నీవఱకు మోహించియుండిన యెందఱో స్త్రీలలో నొక్కతెనైనను జేపట్టియుండును. పాపము కమల కిఁక గతి యేమి? చివర కిఁక నొక్కఁడే మిగిలియున్నాఁడు. కాని యీరాఘవేంద్రరావు వీరియంత అందగాఁడు కాఁడు. ఆమెకాతని నొల్లకుండెను. స్త్రీ యలిగిన నెంతపనినైనఁ జేయనోపును. కమల కూరుని మోహించిన పిదప ఆమెకును కూరత్వ మినుమడింత లయ్యెను. కావున కమల ఇప్పుడు వారిద్దఱిలో నెవనినైనను లాగుకొన నిశ్చయించెనేని అనిష్టుఁడుగా నున్న రాఘవేంద్రరావును పైకైనను ఇష్టపడవలయును. ఏమి చేయును? విధికలిగిన నెంతటిపనినైనను జేసియే తీరవలయును. అందితే జుట్టు అందకపోతే కాళ్లు. కార్యము నెఱవేఱుటయే గదా ప్రధానము. కమల ఈప్సితార్థురాలగుట కీరాఘవేంద్రరావు నొక సాధనముగాఁ జేసికొనెను. ఆమె బహుభంగుల నాలోచించెను. కాని సుందరునిపైఁ దనకుఁ గల కసిఁ దీర్చుకొన సందు దొరకకుండెను. అహర్నిశ మిదియే ఆమెకు పనియైయున్నది. లేకున్న ఆమెమునుపున్నట్లుగా లేక తన కప్పగింపఁబడిన పనులైనను సరిగా చేయుట లేదేమి? ఆమెహృదయము హాలాహలవిషపూరి

తముగా నున్నది. అందుచే ఆమెకు రేలు నిద్దురయే లేదు. "పాప మాదిన మాయన్నదమ్ము లిరువురు గోడలకుఁగూడ చెవు లుండు" ననుమాట మఱచిపోయి చెప్పుకొన్న మాటలను లెస్సగా విన్న కమల కొక మంచియుక్తి తోఁచెను. ఎవరి కేనియు తమకు ప్రియమగు వస్తు వేదేనికైనను వినాశము ప్రాప్తించె నేని ఆవ్యసనమున తమకును వినాశము కలుగును. అయినను చెప్పుమాటలఁబట్టి యోచించిన నతఁ డామెయందు సంపూర్ణానురాగుఁడై యుండినను ఇంతమాత్రముచేతనే అతనికి వినాశము సంభవించునో సంభవింపదో అయినను సుందరశూరసింహులవిషయములో తమ ప్రియతమములు కనిపింపనప్పుడు తమకును అట్టివినాశములు కలుగవని అనుకొన్నను, పరవాలేదు. తత్ప్రియతమస్థానములను మన మాక్రమించుకొనవచ్చును. అయినను చూచెదఁగాక. ఇట్లు చేసితి నేని తప్పక నాపంట పండును. ఈవిషయమున రాఘవేంద్రరావును మంచితనమును జేసికొనుటయే ప్రథమాచరణీయముగా నున్నది. వెళ్లి చూచెద నని తీర్మానించుకొనెను. కృతనిశ్చయ అగు కమల కొంతవఱకుఁ గృతార్థురాలయ్యె నని వేఱే చెప్పవలయునే? దేవుఁడు సర్వదా మంచివాఁడు. కీడును మేలుగా మార్చుగలశక్తియు నాతనియొద్ద గలదు. లేకున్న మరణావస్థనున్న సుందరసింగున కిప్పు డవసానకాలము సమీపించుచున్నను శూరునియందు మాత్రము ఇప్పుడు స్త్రీని జూచిన "బ్రహ్మకైనఁ బుట్టు రిమ్మతెగు"లనుమాట సార్థకమగుచుండెను. ఇది యెంతో మేలు కాదా? భగవంతుఁ డెంతో ప్రేమతో సంసారసుఖముల ననుభవింపఁజేసి వారిని సంతోషపెట్టవలయు నని తలఁచి ఇచ్చు ఆయనయీవులను నిర్లక్ష్యముగాఁ దృణీకరించుచు ఆయనను చిన్నఁబుచ్చు ఇట్టిశూరసింహులను తనదారిని బెట్టుకొనుట దేవుని కెంతో సంతోషము గదా? అతని కిప్పుడు పండుగాని కాయగాని తుదకు పిందెగాని ఇంకను పుట్టకున్నను పువ్వుమాత్రము పుష్పించి పుష్పించుట మాత్రమే గాక వికసింప నారంభించెను. కావుననే ఆదినము సుందరసింహునిఁ గసరుకొనినను భోజనమునకై తయారుపడుఁ డని చెప్పవచ్చిన కమలనుఁ జూచి యించుక నవ్వెను. శూరున కిప్పుడు స్త్రీపైఁ దలంపు పుట్టుటకిదే ప్రథమము. చూడఁగాఁ జూడఁగా గాడిద గుఱ్ఱమైనట్లు ఈకమల యేదీనికిని కారకురాలు? కావుననే చెప్పుదురు—స్త్రీ నేతికుండవంటిది. పురుషుఁడు నిప్పువంటివాఁడు. కావున వీరిద్దఱు నొక్కచోట నుండరాదని. అట్లయిన కమలయుక్తి యెట్టిది?

పదియవ ప్రకరణము

సుందర్, సుందర్

హా పితా! పరమపురుషా! సకలలోకైకబాంధవా! సర్వేశ్వరా! జగద్రక్షకా! మానవులఁ బుట్టించుటయు గిట్టించుటయు నీయదే. భవదిచ్ఛకు నడ్డుచెప్పఁగలవాఁ డొకండేనియుఁ గలఁడే? దైవమా సర్వారాధ్యా! సర్వము భవదిచ్ఛను సమ్మిళితమై యున్నది. మే మల్పుల మకించనులము. నీవో న్యాయమూర్తివి. వర్తమానభూతభవిష్యజ్జ్ఞుఁడవు. ప్రేమైకమూర్తివి. అందుచేతనే ఏనిప్పుడు నీయొద్దకు వచ్చుట? సత్యుఁడవు నిత్యుడవు. దయామయుఁడవు. కనికరింపుము. కనికరింపుము. ఆపదుద్ధారకా కనికరింపుము. నిరాద్యంతా శరణ్యుల రక్షించుటయుఁ గాపాడుటయు నీభారమై యున్నది. మమ్ము గాపాడుము. భక్తలోకైకమంజీరా! కాపాడ నీశక్తి తగ్గెనే? హా! కరుణాకరా, ఎంతటివారి నెంతటిగతికిఁ దెచ్చితివి? నిజమే. ఇవి నీవు తెచ్చినట్లు కనఁబడక మాయంతట మేమే తెచ్చుకొన్నట్లుండును. కాని అవియును నీచేతనములే కావే? త్ర్యేకదేవా దీనుల మగు మాపాపముల మన్నింపవా?" అనుచు కన్నీరు కాలువలుకట్ట నేడ్చుచు మధ్యమధ్య హస్తమున మస్తకము నుంచి పంకించుచు హాదైవమా! హాదైవమా! యని సరోదనములఁ జెప్పుచు, తీఱని దుఃఖావేశమున ఓదార్పు పొందనొల్లక పురుషుఁ డొకఁ డొక, మధ్యాహ్నమున ఒకయింటిచావడి నొకకుర్చీపైఁ గూరుచుండి యుండెను. అతనిదగ్గఱ ముగ్గురు పోలీసుభటులును ప్రక్క నొక పొడుగాటి బక్కపలుచని మనుజుఁడు అతనిభుజముపైఁ జెయివైచి నిలుచుండియుండెను. ఇంతలో వేఱొకరు అగదిఁ బ్రవేశించి కూర్చుండి దుఃఖించుచున్న పురుషునిఁ జూచి "అయ్యా; శూరసింగుగారూ! ఏల ఏడ్చెదరు? ఏడ్చుటచేత ప్రయోజన మేమి? మీరు తెలిసినవారలే ఇట్లేడ్చుచుండ ఇఁకఁ దెలియనివా రెట్లు? ఊరకుండుఁ డనెను. శూరసింగ్ బాష్పకలితలోచనుఁడై లేచి తనపైఁ జెయి వైచికొని యున్న రాఘవేంద్రునితో కూడ ఓదార్పు చెప్పుచుండిన ఆడాక్టర్ శిఖామణిగారి వెంట నడువసాగెను. ఆముగ్గురును తమకు ముందున్న మఱొకగదిఁ బ్రవేశించిరి. అందున్న మంచముపై నొకరోగి పడియుండెను. మంచముప్రక్క నొకకుర్చీ వేయఁబడియుండెను. రాఘవేంద్రశూరసింహులు చెరి యొకప్రక్కఁ గూర్చుండ శిఖామణి యామంచము దగ్గఱ నున్న కుర్చీపై నాసీనుఁడై రోగిని దిలకించుచు "సుందర్! సుందర్!" అని యిను

మాటు పిలిచి ప్రత్యుత్తరము రామిం జేయి పట్టి చూచి గుండె గుభేలుమన నుస్సురుమని యొక్కనిట్టూర్పు విడిచి పెదవి విఱిచి మస్తకహస్తుం డయ్యెను. ఈచర్య నంతను జూచుచున్న శూరసింగు లికిపడి గభాలున తమ్మునిపైఁ బడి "హా తమ్ముఁడా! తమ్ముఁడా! పోయితివా?...హా నాయనఁగుతమ్ముఁడా పోయితివా? నాయనా, ఇంతటితో సరియా నీబ్రదుకు? ఈదినముతో నీకు నాకు ఋణము దీఱిపోయెనా? ఇంతలోనే నీకు నూఱేండ్లు నిండెనా? ఆకాలదేవతకు నీవే ఎదురైతివా? ఇంతలో నీ కాదైవము విముఖుం డయ్యెనా......తమ్ముఁడా! ఇంతలోనే ఇంత జరుగు నని నే నెన్నఁడు ననుకోలేదే!...నీ కోరికలసామాన్యమైనవిగా నుండెను.... అయ్యో! కుమారా! నీగతి నీవెఱుఁగకపోతివి. నేను కనఁబడనిచో నొక నిమిషమైన నుండఁజాలనివాఁడ విప్పు డెట్లుండుచున్నావు....చాలు, చాలు నీలోకసుఖము. నాకు నివి వెక్కసమాయెను. ఇంతవఱకు బ్రదుకుఁదెరు వేదియో ఆలోచింప సమకట్టుచుంటిని గాని ఇఁక నిప్పు డద్దానివదలి వేఱొకమార్గముఁ ద్రొక్కవలసివచ్చుచున్నది. నేనును తెఱవఁబడ్డ ఈచావుదారినే చొత్తును. నీవులేని బ్రతుకు నాకు మాత్ర మేటికి? ఈదిన మింట రేపుమంటఁ గలియు నీ తుచ్ఛపుశరీరమును ఇంక నెవఁ డాసించును? అబ్బబ్బ నీవులేక ఇఁక నొక్కక్షణమైన నిలువఁజాలను అనుచు వెక్కివెక్కి యేడ్చు నాతని రాఘవేంద్రరావు కైకిఁదీసి, "అయ్యా! ఊరకుండుఁడు. ఏల ఈలీల బెదరెదరు? క్షణమాగుఁడు. ఏమో దైవచిత్త మెట్లుగా మాఱునో ఎవరెట్లు చెప్పఁగలరు? ఇంకను కొంచె మూపిరి ఉన్నదిగదా? ఇంతలో నేలదుఃఖింపవలయు? అది మంచిది కాదు." శూరసిం గొక నిమేష మూరకుండి కన్నీళ్లఁ దుడుచుకొనుచు, అయ్యో ఇఁక నెక్కడిదైవ చిత్తము? దైవచిత్త మానాఁడే ముగిసెను. నావంటి దౌర్భాగ్యుని కింతటి యదృష్టము కూడనా?......అయినను నాతమ్ముఁడు పరోపకారార్థము తనశరీరము నర్పించుకొనెను."

అని చెప్పినంతలో రోగి ఇంచుక కన్నులు దెఱచి నోరు విప్పెను. వైద్యుఁ డిదియ సమయ మని ఎంచి, జేబునుండి రెండుమూఁడుపొట్లములు దీసి అటు బల్లపైనున్న గ్లాసునఁ బోసి నాలుగుగంటెల నీళ్లు పోసి, కలిపి శీఘ్రముగా, నాతనినోటఁ బోసి, పిదపఁ గొంచెము నీళ్లను ద్రాగనిచ్చి, "ఇఁక నొకగంట కేదో ఒకటి నిశ్చయమగును. నేనిప్పుడ వచ్చెద"నని శిఖామణి వెళ్లిపోయి ఒక్క అరగంటలోఁగా మరల వచ్చి నాడిఁ జూచి జ్వర మతితీవ్రముగ నున్నదని చెప్పి తనతోఁ దెచ్చుకొన్న మఱొకబుడ్డిలోని మందును కొంచెము గ్లాసులోఁ బోసి మరల నతనినోటఁ బోసెను. రాఘవేంద్రశూరసింహు లట్లే కనురెప్ప వేయక చూచుచుండిరి. వైద్యుఁడు పెట్టిన గడువు దాఁటిపోయినది. ఇప్పుడు నాలుగై పదినిమిషము లైనది. వైద్యుని ప్రభావముచేతనో మరి ఏకారణముచేతనో సుందరసిం గిప్పుడు మాట లాడలేకుండినను కనుఁదెఱచి చూచుచున్నాఁడు. వైద్యశిఖామణి భుజమునన్న గాయమునకుఁగూడ వేఱొక మందువేసి కట్టెను. నాలుగుదినములలో సాపుగా మానిపోఁబో

వుచున్న యాతనిభుజముమీఁది చిన్న గాయము తప్ప అతని కేమియు లేదు. కాని అతఁ డింకను సంపూర్ణ బలహీనుఁడుగా నున్నందున లేచి కూర్చుండుటకు కూడ అశక్తుఁడుగా నుండెను. వైద్యుఁ డీబలహీనత కెన్నెన్నియో మందు లిచ్చెను. కాని నిష్ఫలము లయ్యెను. ఈయఁబడుమందులే అతని బలహీనతకు కారణముగాఁ గన్పట్టుచుండెను. అందఱకు నాశ్చర్య మధిక మగుచుండెను. కొందఱతఁ డెట్లయినను జావవలసినవాఁడే కాని బ్రతుకవలసినవాఁడు కాఁడు అతఁ డిప్పుడు తెలివితప్పియుండుటను జూడ, ఆమధ్య నతఁడు పడినస్వస్థత అతనిచావు తెలివే కాని వేఱొకటి కాదు." అని చెప్పుకొనుచుండిరి. మఱికొందఱు "అతని కేదో మనోవ్యథ యుండనోపును. కాని నిజముగ నిది యాతని అవసానకాలము కాదుసుమా" యని రాఘవేంద్రరావు మున్నగు ప్రముఖులు చెప్పిన మొదటిమాటలే నిజమో లేక వైద్యశిఖామణి మున్నగు ప్రముఖు లభిప్రాయపడిన రెండవసంగతియే నిజమో ఎవరి కేమి తెలియును? నీరుపల్లమున కెఱుక. నిజము దైవమున కెఱుక." సుందరసింగునకు తిరుగ మాటలు పడిపోయినవి. మొదటిదానికంటె రెండవది మఱి కఠినముగా కనఁబడెను. ముందేమోగాని ఇప్పుడు మాత్రము చచ్చుట నిశ్చయ మని అందఱు నమ్మిరి. సుందరం తిరుగ చావుబ్రదుకులలో పడెను. అవసానకాలమున నుండి ఆరోగియొద్ద మఱొకమాఱు శిఖామణియు శూరసింహుఁడును కూర్చుండవలసివచ్చెను. అప్పు డొకపోలీసు భటుఁ డెదుర నిలిచి సలా మొనర్చి "అయ్యా తమకొఱ కెవరో వచ్చి బయట నిలిచియున్నారు. సెలవైన లోనికి రానిచ్చెద" ననెను. సెలవయ్యెను. అట్లే అటు కొకపురుషుఁడు వచ్చెను. వచ్చిన ఆపురుషునిఁ జూచి శూరసింహశిఖామణు "లోహో ధీరసింగుగారూ మీరా? రండు దయచేయుఁడు" అని యొక ఆసనముఁ జూప, నతఁ డం దాసీనుఁడయ్యెను. శిఖామణి "అయ్యా విశేషము లే"మని యడిగెను. కాని ధీరసిం గందుకు ప్రత్యుత్తరమీయక కలవరపడియున్న శూరసింహునిఁ గని "సుందరుఁడేఁడి యని? యడిగెను. శూరుఁడు కన్నులతో నాతనిఁ జూప ధీరసింగ్ ముఖ మతిశీఘ్రమున మార్పుచెందెను. అతఁడు చట్టున లేచి "సుందర్ సుందర్" అని పిలిచి మాటాడమి నాపై పిలువలేకపోయెను. అతని కన్నీళ్లు ప్రవాహరూపమునఁ బాఱుచుండెను. శూరసింహుఁడును శిఖామణియు నాతని నిర్హేతుకజాయమాన కటాక్షమున కచ్చెరుపడిరి. ధీరసింగ్ రోగిని బాగుగా పరీక్షించిచూచి "సంగతులన్నియు నడిగి కనుఁగొని మీరు వ్రాసిన ఉత్తరములను కలెక్టరు చూచుకొని అదినమే రాఘవేంద్రరావుకు జవాబువ్రాసె ననియు అతనికిఁ దప్ప మీ కెవరికిని జవాబు వ్రాయలేదనియు దానిఁ దెచ్చుటకే వచ్చితిననియుఁ జెప్పి "అయ్యా! నేను మరల వచ్చెద"నని ధీరసింగ్ వెళ్లిపోయెను. రాత్రి గడచెను. పగ లేతెంచెను. చండమయూఖుఁడు తన ఎఱ్ఱనికిరణములను భగవత్సృష్టిపై వెదచల్లుచు మానవుల దర్శించుచుండెను. అం దొక్క కుర్చీపై శిఖామణి కూర్చుండి వేఱొకకుర్చీ నానుకొని నిలుచఁబడియుండిన శూరసింహునిఁ జూచి "ఇట్లున్న నతఁ డేల రాలే" దనెను.

శూర:—అదియే తెలియకున్నయది. అతఁడు చూపులకు మంచివాఁడుగానే కనఁబడుచున్నాఁడు గదా?

శిఖా:—ఏమో వచ్చిన నింకఁ గొంచెముసేపటికి వచ్చును.

శూర:—దాని నట్లుండనిండు. రాఘవేంద్రరావునకు నిన్న అతఁడిచ్చిన ఉత్తరమేమై యుండును? మీయభిప్రాయ మేమి?"

శిఖా:—కలెక్టరువారియొద్దనుండి వచ్చినవి కావనియా మీయభిప్రాయము?

శూర:—ఆయనయొద్దనుండియైన మాకేల వ్రాయఁడు?

శిఖా:—"ఏమో మొత్తమునకు అదియు నాలోచింపవలసిన అంశమే" అని అనునంతలో ధీరసింగ్ వచ్చెను. వారు తమ సంభాషణ నటఁ గట్టిపెట్టి ఎఱుఁగనట్లు వేఱొక దానిఁగూర్చి మాటాడుకొనుచుండిరి. ధీరసింగ్ శూరసింహుని కొంచెమావలకుఁ గొంపోయి చెవిలో నేమో చెప్ప, నతఁడు "ఎప్పుడు" అని యడిగెను.

ధీరసింగ్:—"సాయంకాలము ఆఱుగంటలకు?"

"అసలు మీ కీసంగతి ఎట్లు తెలియును?"

"నాకు తెలియును. దానిని మీరును క్రమేణ తెలిసికొనఁగలరు" అని యన, శూరసింగ్ "సరే మీయిష్టమెట్లో అట్లే కానిండు. నేనన్నియు నాయత్తపఱచియుంచెదను." అని అన అతఁడట్లే సెలవుపుచ్చుకొని వెడలిపోయెను. ఆఱుగంటలు కొట్టక పోయినను దగ్గఱయ్యెను. అప్పు డెవరో బయట నిలిచియున్నట్లు సేవకుఁడు చెప్పఁగా రాఘవేంద్ర శూరశిఖామణు లావలకుఁ దొలఁగి వేఱొకగదిఁ బ్రవేశించిరి. ఒక్కనిమిషమునకు సుందర్ సుందర్ అని రెండుపిలుపులు విని ఆముగ్గురు నట్లే తొంగిచూచిరి. అది యొక మృదుమధుర మగు స్త్రీస్వనముగా వినఁబడెను. ఎవ రది?...ఎవరికొఱకు సుందరసింగ్ తనప్రాణ మర్పింప సమకట్టెనో ఎవరియందు వచ్చినదిమొదలు నేఁటివఱకును బద్ధానురాగుఁడై యుండెనో ఎవరిపేరును దలంచుకొని సుందరసింగ్ మాటిమాటి కెప్పుడెప్పు డని మదనవికారములఁ బడుచుండునో ఎవరివిషయమున సుందరసింగ్ ప్రస్తుతము మనోవ్యథఁ జెంది యుండుచుండెనో ఆసుందరియే ఆమె. ఆమెయే సుందరి. తనపై మరులుగొని అధోలోకమునకుఁ బోవు సుందరసింగమును మరల్చుటకై, తనప్రియుని మేల్కొలుపుటకై సుందరి ఎందుండియో ఏతెంచినది. మృదువుగా సుందర్ సుందర్ అని రెండుమార్లు పికభాషణములఁ బిలిచిన ఓసుందరియే. కాని ఆమెపిలుపునకు జవా బేమియు రాలేదు. గోకి నూఁకి యుండి తకన్నుల నట్టె విప్పిచూచి మరల మూసికొనెను.

పదునొకండవ ప్రకరణము

—*—

సుందరి

ఆ. వానిచక్కఁదనము వైరాగ్యమునఁ జేసి
కాంతుఁ జేయు జారకామినులకు
భోగబాహ్య మయ్యెఁ బూచినసంపెంగ
పాలుపు మధుకరాంగనలకుఁ బోలె.

—మనుచరిత్రము.

సిగ్రామణి మాటిమాటికి వచ్చుచుఁబోవుచుండెను. ఒకదినమున కొకదినము ప్రతిభాశాలి యగు వైద్యశిఖామణి మందులబలముచేతనో తనదగ్గఱనే యుండి అనిమిషలోచనయై పరికించు ఆయుపచారిక చేయు ఉపచారములమాహాత్మ్యముచేతనో సుందరుఁ డారోగ్యవంతుఁ డగుచుండెను. అతని కారోగ్యము హెచ్చుకొలఁది, పరిచారికతోడ సంభాషణముగూడను ఎక్కుడగుచుండెను. పరిచారికయు నతని ఆరోగ్యమునకును అతని చతురోక్తులకును, మిగుల సంతసించుచుండును. కాని అంతలో ఆటంక ముదయించెను. అతని కారోగ్యము హెచ్చుకొలఁది నామెరాకడయుఁ దగ్గుచుండెను. పరిచారికాసుందరు లన్యోన్యమైత్రి నుండుటఁజేసి వారి సరసాలాపముల కేదేనొక విఘ్నము సంభవించునేమో యని వారిరువురు నున్నంతసేపటి కెవ్వరును రా నిచ్చగింపరు. సుందరసింగొకనాఁ డాపరిచారికను జూచి యిట్లనుచుండెను. "సుందరీ, అగును నీవు చెప్పినచొప్పున చేయుటయే ఉత్తమమని, తలఁచెద. నేను నట్లే యొనర్తు. దీనిని నేను బహుకాలమునుండి యోజించుచున్నాఁడను. నామనస్సున కొక్కటియైనను సరియైనసమాధానము జనించుట లేదు. అదెట్లు సాధ్యపడును? అతఁ డిందుల కొప్పుకొనునని నాకు తోఁపదు. ఏమందువేని నేను దూరస్థుఁడను; సర్కారుఉద్యోగస్థుఁడను. ఈదిన మిక్కడ రేపక్కడ, ఇట్లుండెను నాబ్రతుకు. ఏమందువు? అని ఆమెముఖముఁ జూచెను. సుందరి (నవ్వి) అయ్యా మీరట్లాలోచించుట అనావశ్యకము. మీరు చెప్పినవి నాకవగాహనమైనవి. నేనారంభమునే వానినన్నిటి నాలోచింపక పోలేదు. కాని వలవాలేను. మీరు ముందుగా మం ~ ఘమ్మునొందుఁడు, ఆతరువాత మాటలాడవచ్చును."

"సుందరసింగ్:—ఇఁక నెందులకు మందు?"

"మీరు త్రావనిచో నే నెట నుండను" అని హాసమ్ముఖి యయి పలికెను.

"నేను నీ కేమి యపకార మొనర్చితిని?"

"ఇది అపరాధము కాదా?"

"ప్రియా! ఏది?"

"ఇది."

"అనఁగా?"

"నిర్హేతుకముగా మీరు నామనస్సును నొప్పించుట."

సుందరుఁ డది త్రావి "ఇంకను నే నపరాధుఁడ నేనా?"

"అగును. మీ రింకను అపరాధులే.

"ఎందుచేత?"

"మీరిఁక మాటాడకుండ నిద్రింపవలయును, రెండవది నన్ను క్షమింపవలయును."

"ఏమి? నీ వేయపరాధ మొనర్చితివి? ఎందుకు నిన్ను క్షమింపవలయును?"

"ఇం[illegible] మిమ్ము మాటాడనిచ్చి ఆయాసము కలుగఁజేసితిని. కాదా?

సుందరసింగ్ శృంగారముఖమండలమున చిఱునగ వుదయింప "నీవు లేకపోవుటయే ఆయాసము. అయిన నిదే నిద్రించుచున్నాఁడ"నని యొకప్రక్కకొత్తిగిలెను. సుందరిమాత్ర మటనే కూరుచుండి ఏమేమియో ఆలోచింపఁదొడఁగెను. ఆమె యాలోచనానిమగ్నయై తదేకవీక్షణయై యుండుటయే ఆమె పరధ్యానముగా నున్నదనుటకు సాక్షి. అది సాయంకాలము. ఇంతదనుక బయటనుండు వృక్షశాఖాపత్రసముదాయ మల్లనల్లనఁ గదలియాడించు సాయంసమీరకుం డిప్పు డామె మనోహరమైన ఫాలభాగమును గప్ప నుంకించుచున్న గుండ్రని నల్లముంగురులతోను, చూచినంతనే మోహాంధకారమున ముంపఁజాలు ఆమె సొగసగు పయ్యెదతోడను ఆటాడుకొనుచుండెను.

సుందరి సుందరియే. వయస్సిరువదేండ్ల కించు. ఆమె సర్వాంగసుందర. ప్రత్యవయవము సుష్ఠువును సుకోమలమును. సుందరి సురూప, సుకుమారిణి. దేవ దానవ గరుడ గంధర్వ కిన్నర కింపురుషాదులఁ గూర్చి పురాణాదులయందు వినుటయేగాని కనుట లేసంధున బహుశః నీ కామెకు సమాను లగుదురేమో కాకున్న క్రిందివారైన నగుదురేమో కాని పైవారుమాత్ర[illegible]రు అని మాయూహ. భగవత్సృష్టి యావత్తు నందవికారమే కాని అం దొక్క సుందరి [illegible] చక్కనిది. పోఁతపోసినబొమ్మ. కోమలారుణకిరణావళుల వెదజల్లు ప్రాతఃకాలప్రభాకరసదృశ యగు శ్యామలయు సుందరతరయే.

నవవికసితకుసుమవిలాస యగు రుక్మిణియును సౌందర్యవతియే. ఆమె ప్రత్యూష సమయ చంద్రోదయకాంతి సమన్విత దివ్యసౌరభప్రదీపమహాప్రకాశిత మృదుమధుర సంకలితగంభీరవిలసిత సౌందర్యావయవోచిత సంశోభిత తత్ప్రత్యంగవికసిత విరాజిత పూర్ణిమ నాఁటిచంద్రిక. అయినను జగదుత్కృష్టయగు సుందరిరూపసంపదలముందు ఇవియును పనికిరావు. ఆసుందరి సహస్రకోటి పుష్పరాశిసదృశ కేవల మంద మందహాసమేగాని వేఱొండు గనిపింపదు. సుందరియందము గ్రహింప కేవల మజ్ఞానాంధకారబంధురంబగు నీలోకమునకే కాదు అది యేలోకమునకును అసాధ్యమే. ఆయోషిద్రత్న సౌందర్య మగ్రాహ్య మపారపారావారము. సుందరిజన్మగాథ అతిచిత్రమైనది. స్వయంభువు కాసృష్టివిధ మింకను మిగుల గూఢము. ఒకప్పు డాతఁ డొక మనోహరస్వరూపము నెద్దేని సృజింప వలయునని యెంచి యొక్కచోఁ గూరుచుండి కన్నులు నిమీలించి ధ్యానము సేయఁదొడఁగెను. ఆతఁ డట్లు పరధ్యానపరవశుఁడై యుండుతఱి నెటనుండియో నొకపుష్ప మాతని హస్తముపైఁ బడియెను. ఆతఁ డాపుష్పమును గాంచి దాని మనోహరతకు లోలోన మెచ్చుకొనుచు సారెసారెకుఁ దత్పరిమళము నాఘ్రాణించుచు వివిధవర్ణసంశోభితంబులగు నారేకుల నొక్కటొక్కటిగా మతిలేనివానిపగిది, పుష్పహస్త యగు మర్కటము మాడ్కి నూడఁదీయసాగెను. కాని ఆశ్చర్యముగా మరల నూడఁదీయఁబడిన దొక్కొక్కటియు నొక్కొక్కపుష్పము కాఁజొచ్చెను. ఇట్లనేకతడవ లయ్యెను. కడ కది యొక పెద్దరాశి యయ్యెను. ఇప్పు డతఁడు దాని ముట్టుకొనుట లేదు తదేకధ్యానమున నాపుష్పరాశిని జూచుచుండెను. చలించుటలేదు. సుగంధపరిమళప్రపూర్ణంబగు తత్సౌందర్యాతిశయమును రెప్పవ్రేయక చూచుచుండెను. మనమున గుణించుచుండెను. తన్మనోహరత నుద్భవిల్లు ఔత్సుక్యాగ్ని యనఁదగు విరహానలార్హమగు మోహాసౌందర్యాది లక్షణములకు గుఱి యగుచుండెను. జ్వాజ్వల్యమాన తేజోవిభాసమానమగు తత్పుష్పరాశిని దిలకించుచు మఱిమఱి మురియుచుండెను. గౌరీవల్లభప్రియాపేక్షణుఁ డగు ఆబ్రహ్మకు మోహం బతిశయిల్లెను. కామవికారచేష్టాహతుఁడై యాపుష్పతతిని బుడిపిటఁ బట్టుకొని పారిపోనుంకించెను. ఆతఁ డున్న దిప్పు డొకసాగరమధ్యమున. అదియె సాంద్రము. అదిరో సుమా మోహసముద్రము. ఆతఁ డాయలలమధ్య శుష్కపత్రసదృశుఁడై పైకిఁ గ్రిందికి నటునిటుఁ ద్రోసినదిక్కుకెల్లఁ దొలఁగుచుండెను. పాపము మోహాంధకారమునఁ గన్ను తెలియకుండెను. దరి యెక్కడనో యేది యెక్కడనో కదా? అయినను పరమదయాళుఁ డగు సర్వేశ్వరుఁ డెట్టివానికైన నెట్టి యిక్కట్టున నేనియు సహాయముఁ జేయక మానఁడు, చతురాననుఁడు తదంధకారమునఁ దేటుగా చూడఁగ[illegible]టకు నేత్రద్వయమును నలుపుకొనవెంచి తనకరయుగ్మముఁ జాఁచి తడవిచూడ ఇంతలో [illegible] తదంధకారము [illegible]లఁగుచున్న కతమును కనుఁగొనఁగలిగెను. విధాత తనకన్నులపై నున్న [illegible]చేతుల నెత్తి

పైకిఁ జూచి పకపకనవ్వుచు నపహసించుచున్న సరస్వతిని గాంచి మోహితుఁడై ఆయఁబను దనతొడలపైకి లాగి కూరుచుండఁబెట్టుకొని కనులెత్తి చూచుతతి కతని కట్టయెదుట నున్న ఆపుష్పావళి నేలపై స్త్రీయాకృతిఁ జిత్రమై యుండెను. జగదంబ తనవక్షము వాని నియూరంబునకుఁ దార్చుచు మోహం బుట్టిపడ, వానినిగళమును వంచి యొక్కసారి ముద్దు పెట్టి "నాథా సర్వశుభలక్షణశృంగారాది సాముద్రలక్షణ సంయుతం బగు నీచిత్రితమునకు జీవమిడుఁడా?" అని ప్రార్థింప, బిసరుహాసనుఁ డట్లే కాని మ్మని నవరత్నమిశ్రితవిలాసవిరాజితం బగు నాకుసుమముల ప్రోవగు చిత్రితమునకు జీవమీయ నామె యొకమానవాంగనయై యెదుర నిలువఁబడియె. తద్భువనైకమోహినిని జూచి సృష్టికర్తయే తన్నుఁ దా మఱచెను. కమలభవునికిని సుదతికిని అది తమపని కాదనియుఁ గేవల మది యొక పుష్పరాజీవనం బనియుఁ అట్టిసృష్టిని సృజింపఁ దా మసమర్థుల మనియుఁ గేవల మది యొక మోహార్ణవాంబుజయే గాని వేఱొండు కా దనియును దెలియును. ఈమెయే మాసుందరి.

నిరుపమానసౌందర్యవతి యగు సుందరి కెయ్యది సాటి తేఁగలము? అట్టి మంజుల మాధురీప్రపూర్ణవిగ్రహమును జిత్రింప నేమానవునికిఁ దరము? కోమలారుణవర్ణము కాక, చంపకవర్ణసంయుతం బగు నీముఖ్యవన్నె మిశ్రితం బగు నాసుందరగాత్రచ్ఛాయను దెచ్చుకొన్నను ఆదిత్యవేణీవిలాసముచే నలంకరింపఁబడిన సవిశాలఫాలప్రదేశమునుఁ దచ్చికురబృందసంకలితాయుతంబయి సొగసగు శ్రోత్రద్వయమును మృదుకిరణప్రసారమునుఁ జిందు నామనోహరకేశజాలములను మోహోదయాగ్రహ మగు నామనోహర ముఖమండలమునుపైఁ దుదల నించుకఁ గనఁబడీ కనఁబడనట్లుండి పోనుపోను క్రమముగా అభివృద్ధిం గాంచుచు ఒకటి కొకటిఁ బెనవేసికొన గమకించుచు వినీలచూర్ణవర్ణమును జవదాఁటు నాసాంద్రమగు ధనురాకారభ్రూలతలను విలసిల్లు కించిద్వక్రరేఖను సమ్మిళితమై ఇంచుక పొడవై విశాలములగు వినీల కోమల చంచలాక్షులను ఆ నున్నని సమగ్రనాసికను అగ్నిశిఖోపమానారుణోజ్జ్వలకాంతులఁ జల్లుచు- అమృతాలయము లనఁదగు నాయొజ్జని సుకుమారాధరద్వయంబును కర్ణద్వయాలంకారచుంబితం బగు స్నిగ్ధగండభాగములను సంపూర్ణహేమాంశుకిరణోజ్జ్వలసదృశంబును గృష్ణదీధితికాంతుల వెదచల్లు వినీలకోమలకుంతలసమాలింగితంబు నగు గళప్రదేశమును మృదులమాంసలితము లగు వజ్రఖచితసువర్ణాలంకారభుజకీర్తిసహిత మై వివిధేతరసువర్ణ భూషణ సముదాయసహితం బగు సౌకుమార్య భుజకరద్వయంబులను సువర్ణాంగుళీయప్రకాండసంశోభితాంగుళులను మోహాంధకారమున కాలవాలమై సంతోషాతిశయముల కునికిపట్టగు మనోహరవక్షఃస్థలముపై తాండవించు వక్షోలంకారసహితం బగు ముక్తాహార మొక్కటి విద్యుత్కాంతిసమూహము నపహసించు వక్షోభిల్లంట నున్నదున్నట్లును-వక్ర రేఖవలె కటిప్రదేశము నలంకరించు రత్నజాలచే నలంకృతం బడి మెఱయుచున్న బంగారపు నొడ్డాణము యొక్క చిత్రరమణీయ

తను ఉన్నదున్నట్లు చిత్రింపఁ గలిగినను మేమాచిత్రకారుఁడు కేవల మసమర్థుఁ డసమర్థుఁ డసమర్థుఁ డని నొక్కి వక్కాణింపఁగలము. సౌందర్య మన నేలోకమందైనను సుందరి యందమే గాని వేఱొండుగాదు. సత్య మన నేలోకమందైనను మాసుందరియంద మొక్కటియే గాని వేఱన్నియు నసత్యములు.

సుందరి జగదేకసుందరి. ఆమె కట్టుకొన్న దుకులాంచల మాపాదము జీరాడుచుండెను. ఆమె కదలుటలేదు. ఆమె మనోహరరూపమును జదువరులకుఁ జూపుచుండెను. ఇంతవఱకును దొంగనిద్రను బోవుచున్న సుందరసిం గెట్టకేల కామెను జూచి "సుందరీ! నిద్ర పొమ్మంటివి గాని నిద్ర నీవశమా? నావశమా? నా కాజ్ఞాపించినట్లు నిద్రాదేవి కేల ఆజ్ఞాపింపవు?" అని నవ్వుచుఁ బలికెను.

సుందరి:— మీకు నిద్రయే ఏల రాకున్నయది?

సుందరుఁడు:— "దేవత ఉన్నచోటికి దయ్య మెట్లు వచ్చును?"

సుందరి నవ్వుచు "చాలుఁజాలు మీయొకసక్కెములు. ఆలోచన లధికముగా నున్న నిద్ర ఎట్లు పట్టును? మీ రితరములగు తలంపు లన్నియు మానివైచి గట్టిగా కండ్లు మూసికొనుఁడు."

"కండ్లు మూసికొనఁగలను గాని హృదయము నెట్లు మూసికొనఁగలను?"

సుం:— "నిద్రపొండు" సుందరి చక్కఁగా మాటలాడును. సుందరసింగ్ "ప్రియా ధీరసిం గెవరో నీకు తెలియునా? ఆయన మాకు బాగుగా పరిచితుఁ డయ్యెను. వాఁడు నిపుణుఁడు, తెలివిగలవాఁడు. స్త్రీవంటిమనోహరరూపము గలవాఁడు" ఇంతలో ఆగదియం దొకచాయ ప్రతిఫలించెను. సుందరీసుందరులు దలలెత్తి చూచిరి. ఆయన ఎవరు? ధీరసింగ్. ఇరువురును వందన మాచరించి ఒక్క ఉచితాసనముఁ జూపి కుశలప్రశ్న లడుగ జొచ్చిరి. ధీరసింహుఁడును సుందరిని బంపివైచి అప్పుడే వచ్చిన రాఘవేంద్ర, శూర శిఖామణులతోను సుందరసింహునితోనుఁ గొంతసేపు ముచ్చటించి ఫలాహారముల నందఱారగించి తమ నెలవులకుఁ జనిరి.

పంద్రెండవ ప్రకరణము

—*—

ఆశ్చర్యసుందరము

ఉ. చక్కనివాఁడు సర్వగుణసంపదలుం గలవాఁడు భక్తిచేఁ
జిక్కెడువాఁడు లోకముల చిక్కెడలించెడువాఁడు దీనులం
[illegible]బోచువాఁడు కననేర్చినఁ గన్పడువాఁడు గాన నీ
వక్కజ[illegible]తోడ మనసా హరిపాదములాశ్రయింపుమా.

—మానసబోధశతకము.

శ్రీవాఙ్మానసగోచరసౌందర్యరాశి యగు సుందరీమణి పాపము సుందరు నెడఁబాసి యుండనోపుట లేదు. శిఖామణి వీరిని జూచినప్పుడెల్ల మిగుల ముచ్చటపడుచుండును. ఇఁక శూరసింహుని సంతోషమునకు మేరయే లేదు. రాఘవేంద్రరావును చిఱునగవులు నవ్వుచు తల నాడించుచుండును. తదితరులునుఁ జూచి సంతసించుచుండిరి. ఎవరి కానందముఁ గులుక దిట్టి ముద్దుముచ్చటలఁ గ్రమ్మి పావురముల జతను చూచిన! సంపూర్ణముగా సుందరు లొకరికొకరు ప్రేమించుకొనిరి. తదనురాగమున సుంతేనియుఁ గళంకము లేదు. సుందరి ఏదో ఒకపని కలిగి బయటికిఁ బోవుతటి శూరసింగట కేఁ అంచి "అనుజా! ఎట్లున్నది? ఆబాలిక చేయు నుపచారములు నీకుఁ దృప్తికరములుగా నున్నవి కదా? నీ కిష్టముండినచో ఆమెనే పెండ్లిచేసికొనవచ్చును. నాకును సమ్మతమే. కాని నీపరిచర్యార్థ మహర్నిశ లామె ఇటనే యుండిన తమ్ముఁడా, ఆమెవా రేమందురో? నిన్నామె వరించుట వారి కిష్టమో కాదో? ధీరసింహున కామె ఏమి కావలయునో? నీ వామె నీసంగతుల నెమ్మదిగా అడిగి కనుఁగొనలేవా?" సుందరసింగ్ — "అన్నా! ఆమెకొక తమ్ముఁడుకూడ కలఁడట. పేరు లక్ష్మణుఁడట. అతనికి పంద్రెండేండ్ల వయస్సట. తల్లి లేదు. తండ్రి దేశాంతరము పోయియున్నాఁడట. అందుచేతనే రాఁగలుగుచున్నది. శ్యామల ఆమెపినతల్లికుమార్తె యఁట. ఇప్పు డామె తనయింటియొద్దనే కలదట. ఆమె తన్ను తప్ప [illegible] కనిఁ బెండ్లాడనని ప్రమాణము చేసెను." ఇట్లనునంతలో ఇంతలో బయట ఒక కచ్చులఁ [illegible]బం వచ్చి నిలుచుటచే శూరసింహుఁ డామత్మ మెఱిఁగి వేఱొకగది కరిగెను. పరుండిన సుందరసింగ్ లేచి కూర్చుండెను. ఇప్పుడిప్పుడు మన హిందూదేశమున నవనాగరకత లలరుచున్నవి. సతిపతులు చదువుకొన్నవారై యుండిరేని వారు ప్రత్యుత్థా

నాదులయందును సంభాషించుటయందును చేయు చేతలయందును పశ్చిమదేశస్థులరీతి నవలంబించుచున్నారు. ఇట్టే మనసుందరులును చదువుకొన్న చదువరు లగుటచే సుందరి రావేగమే సుందరుఁడు గది నల్దిక్కులఁ బరికించి తత్సమయమున కది నిర్మానుష్యమే అని యెఱిఁగి పిల్లలతో నాటలాడు జెబ్బులియో లేక శత్రులపై లంఘించుభల్లూకమో యన నామెపైఁ బడి తన రెండుచేతుల నామె మెడకుఁ జుట్టినందున నాతనియాగ్టినోమ్కన కమ్కన నుండినసుందరి యొక చక్కని ముద్దిచ్చెను. ఆహా! ఆశ కంత మెక్కుడిది? "పుణ్యాంకికి పుట్టెఁ డిచ్చిన మానికె తప్పక మళ్లీకొలువు"మన్న సామెతప్రకారము సంపూర్ణసమ్మోహనాక్రాంతవగు నీముద్దుతో నామె తనివిఁజెంది యూరకుండఁగూడదా? ఆమె ఆఁగలేక పోయెను. ఇంతలో బండి నవతలకు లాగి మెల్లెక్కి లక్ష్మణుఁడు లోనఁ బ్రవేశించునంతవఱకు ఆతడును ఆమెనోటిని తననోటితోఁ జేర్చి యదిమిపట్టుకొని యుండెను.

ఇంతకు మునుపే సుందరుఁడు తన్ను వలచి తనమూలమున నాతఁడు బెంగఁగొని అకారణముననె యాతని కిప్పుడు దేహాస్వస్థత దీటినను మనోవ్యాధిచే నింకను మంచమెక్కియున్నాఁడని యామె గ్రహించెను. ఇదియంతయు సుందరునిమాతృక యగు కమలకల్లమంత్రముననె జరిగెను. ఆమె అతనిఁ జూచి "నీవు కాపాడఁబోయిన చిన్నది అప్పుడే దొంగలబారిని బడి చనిపోయెననియు తచ్ఛవమునే మీ రున్న వచ్చునప్పుడొక దొంగ గుఱ్ఱముపై నిడికొని అతివేగమునఁ బాఱిపోయి ఆమెయొంటఁ గల వస్తువులను దీసికొని పాతిపెట్టె ననియు దేహాస్వస్థతచేత స్మృతిఁ దప్పియున్నపుడు కాదుగాని స్వస్థతఁ జెందుచు మనః స్థిమితము కలిగి కమల కీవృత్తాంత మేమైనఁ దెలియునేమో లేక అటుఁ బంపియైనను కనుఁగొనవలయు నను తలంపున నామె నతఁడు పిలిపించి అడిగి ఆమె నా కాసంగతియే తెలియదని వాక్రుచ్చినప్పుడు అతఁ డామెచేత నైదుమూపాయలనో టొక్కటాని బెట్టి ఇంటియానవాలులఁ జెప్పి పంపినప్పు డామె స్వేచ్ఛగఁ జని మగిడి వచ్చి "చెప్పి" అతని మనస్సును మరల్పఁ జూచెను. కాని ఆమె యిట్లు "కొండనాలుకకు మందువేసిన ఉన్న నాలుక ఊడిన" దన్నట్లు మనస్సు మరలుటకు బదులు వైశాంతమునకు బయలుదేఱి నను సంగతి నెఱిఁగియున్నచో నామె యిట్లు చెప్పునని మేమనుకొనము. ఏది ఎట్లయినను మాసుందరుఁ డిప్పుడు ధీరసింహుఁడనువానిసాహాయ్యమున సుందరియను తాఁగోరిన ఘనవైద్యునిచే మందులను గ్రోలి క్రోలి బాగుపడ నారంభించెను. సుందరి ఈస్వస్థతను జూచి ఇఁక నిటనుండిన ప్రాణాపాయము కలుగునని యెంచియో తాను మాటిమాటికి వచ్చుచుఁ బోవుచు నుండుట కేయాటంకములు లేక వీలుగానుండునని యో శూరసింహునికిఁ జెప్పించి స్థావరము మార్పించెను. సుందరుఁడు సుందరిచెవి నేమో ఊఁదెను. [illegible] నే సుందరి [illegible]క్కునఁ దిరిగి తమ్ముని నవలోకించి "తమ్ముఁడా! లక్ష్మణా! నా [illegible] దే [illegible]తిని. ఇంటికిఁ బోయి తెచ్చెదవా?" లక్ష్మణుఁడు అడ్డుఁ జెప్పక వెంటనె అరిగెను. సుంద

రుఁడు నవ్వుచుఁ "ప్రియా నీవు చమత్కారిణివి. ఒకక్షణములో నీవు నీతమ్ముని వెలుపలికిఁ బంపఁగలిగితివి." అనెను. సుందరి నవ్వి "దాని కేమిగాని చెప్పుఁడు ఆసంగతి ఏమిటో?" అని అతఁడుకూర్చున్న మంచముపై నున్న దిండును దీసి తలవైపుననే కొంచె మోరఁగాఁ బెట్టి దానిపైనతని నానుకొనునట్లు చేసి తాను నతనిదగ్గఱఁ గూర్చుండెను. సుందరసింగడిగెను: "నే నెందుల కిట్లు మంచమెక్కినాఁడను?"

"ఏమి అట్లు మాటాడుచున్నారు?" అని ఆశ్చర్యముతోఁ బలికెను.

"కాదు గాదు. ఈడ కిన్ని యుపచారములు చేయుచున్న నీకే ఆసంగతి తెలియునో తెలియదో అని నాయడుగుట."

"తెలియ కేమి? మీ రెవరినో ఒకబాలికను రక్షింపఁబోయితిరఁట కాదా?"

అంతవఱకు కొరగియున్న సుందరసింగ్ దిగ్గున గూర్చుండి ముఖమండలమున కనుబొమలమధ్యప్రదేశ మించుక ముడుతలుపడ ఆశ్చర్యావలోకితుఁడై "ఏమి? ఆబాలిక ఎవరో నీకు తెలియదా?" అని అడిగినవానికి సుందరియింకను ఆశ్చర్యములో మునిఁగి "నా కేమి తెలియును? ఆబాలిక ఎవరో? ఆమె పేరేమో ఊరేమో నే ననేకుల నడిగియుఁ దెలిసికొనఁజాలకపోతిని. కడకు మిమ్మునే అడుగఁదలచి మీరు సంపూర్ణముగా బాగైన పిదప అడిగిన బాగేమో అని యెంచి యింతదనుక నడుగకుంటిని. మీ టక్కు లన్నియు నాకుఁ దెలియును లెండి. ఏల మాటాడెద"రని నిష్ఠురముతోడఁ బలికెను.

"అట్లయిన ఆబైరాగి నాతో అ ట్లేల చెప్పవలయును?" అని అధికాశ్చర్యముతో నడిగెను.

"ఏబైరాగి? అనెను సుందరి.

"ఆదేవాలయపు పూజారి."

"ఏమో నా కాతనిసంగతి ఏమియును దెలియదు. అతని నాదిన మాగుడియొద్ద మ అక్కడను జూచితినైన నెఱుఁగను. మీహృదయము రెండువిధములుగా నున్నది.

సుందరునిముఖ మీదెబ్బతో బొత్తుగా మాఱిపోయెను. ఇంతవఱకు కాతని పాలిపోయినముఖమునఁ దాండవమాడుచుండిన యాశ్చర్య మిప్పు డెటకో పాఱిపోయినది. అయిన నాధీశాలి ప్రశాంతుఁడై యిట్లు పలికెను: "సుందరీ! ఇంకొకమా ఱట్లనవలదు. నే నసత్యవాదిని కానని నీకునుఁ దెలియును. నాహృదయ మన్యథా నుండెనేని నిన్ను నే నేటికి చేరఁదీయుదును? నే నింతవఱకు నీవే ఆబాలికవనియును అయినను మిక్కిలి ఆశ్చర్యమగు నీసంగతిని గనుచు బాగైనపిదప నే నడుగుట యుక్తమని ఎంచి ఇన్ని దినము లడుగక ఇప్పుడడుగుచున్నాను. ఔరా! కమల కల్లలగంప. ఇప్పుడు కాదు. అప్పుడే తెలిసెను. అప్పటి

నుండి సముద్రమునకై నను దరి చేయుండెను కాని నాయాశ్చర్యమునకు మేరయేలేదు. అంతటి యాశ్చర్యము నామనస్సున భరింపఁజాలకయే అడిగినాఁడను."

సుందరి మఱియు నాశ్చర్యపడెను. "ఏకమల?" అని యడిగెను. సుందరుఁ డామె కన్న నధికాశ్చర్యవంతుఁడై "అదియును నీకు తెలియదా?" అని యడిగెను.

"తెలియదు" అనెను.

ఇట్లే సుందరద్వయ మాశ్చర్యాంబుధి నోలలాడుచుండ నొకపనికత్తె యొకపళ్లెరమున మిఠాయి పండ్లు తేనీళ్లుఁ దెచ్చి ముందిడెను. అందొక విప్పఁబడిన జాబు కూడ నుండెను. "జా బెవరిచ్చిరి?" అని యడుగ నామె "మీయన్న" అని చెప్పి వెళ్లిపోయెను. సుందరుఁ డది తీసి చదివెను. చదువఁజదువ నాతనిముఖము మాఱుచు వచ్చెను. కడకు కళాపూర్ణ మయ్యెను. సుందరి "నాథా దాని నీప్రియురాలికి నిచ్చి సంతోషపఱుపఁగూడదా?" అనెను. సుందరుఁ డియ్యఁగా నామె దానిఁ జదివి "ఎప్పుడు? ఎప్పుడు వచ్చెదరఁట?" అని యడిగెను. సుందరుఁ డందొకచోట వ్రేలుపెట్టి చూపెను. ఆమె "ఓ సరి రేపేనా?" అని అనునంతలో లక్ష్మణుఁడు రా, నాసుందరత్రయ మా అల్పాహారము నారగించిన పిమ్మట సుందరునియొద్ద సెలవుఁ దీసికొని సుందరి లక్ష్మణులు వెడలిపోయిరి.

పదుమూడవ ప్రకరణము

ధీరరామలక్ష్మణః

ఉ. గిట్టుట కేడఁ గట్టఁడ లిఖించును వచ్చుటఁ గాని దెయ్యముచేఁ
బుట్టదు చావు; జానువులపుక్కల నూడిచి కాళ్లఁ జావఁ గాఁ
గట్టిన శూద్రమం భ్రమల గప్పుచుఁ దద్విధి గుఱ్ఱ మాచు నా
పట్టునఁ గొంచు మఱ్ఱికడఁ బ్రాణము తీసెఁగదయ్య భాస్కరా.

—భాస్కరశతకము.

"సుందరీ! నాయనా! ఎక్కడ ఆయమ? కనఁబడుట లేదే? మేము వచ్చితి మని ఆమె కొకవేళ సిగ్గు కలిగెనో? పోనీ మనమైన నట కేల పోఁగూడదు? నీవైన నామె నిట కేటికిఁ దోడితేఁగూడదు?" అని మందహాస మొనర్చుచు జనకుఁడు పలికిన పలుకులకు సుందరసింగ్ "నాయనా మీరు వచ్చి రెండుదినములైనవి. ఆమెయు మీరు వ్రాసిన ఉత్తరము నాఁడెను చదివి ఎప్పుడు వచ్చెదరట?" యని ఆతురతతో నడిగెను. మీరు వచ్చినదాఁది ఆమె ఇట కేతెంచుట మానివైచెను. హేతు వేమో తెలియదు. కాని కారణము లేకపోలేదు. ఆమె నేను జబ్బుపడితి నని తెలిసిననాఁటనుండి ఒక్కక్షణ మైనను రాక నిలుచునది కాదు. అట్టిది ఇయ్యెడ నేల రాక నిలుచున్నదో తెలియక మన స్సు తహతహపడుచున్నది.'' అని అనుచుండ, బయట తలుపు తట్టిన ట్లులుకుడై తలుపు దెఱచి చూడ, నెదుర నొకసుందరయువకుఁడు చేత నొకలేఖఁ బట్టుకొని నిలువఁబడియుండెను. సుకోమల మగు నాతని దేహసౌందర్యము నెదుట నెట్టి జగన్మోహనాకారుఁడైనను సిగ్గుపడవలసినదే. అతఁడు లోకమునఁగల స్త్రీపురుషులకును వంకలు దిద్దఁగలవాఁడు. వాని పేరు రామారావని యడిగి కన్గొని, యాజాబును చదివి, తండ్రితో "నాయనా! చూచితిరా? ఏదో ఒక కారణ ముండియుండక మాన దంటిని గదా! కడకు చూడుఁడు" అని సుందరసింగ్ తండ్రిచేత నతఁడద్దాని బిగ్గరగా నిట్లు చదివించెను: "ఇంక వారముదినములవఱకు నేను మీకు కనఁబడను. రాను. నే నిట నుండను. మీ జననీజనకులఁ జూడవలయు నని నా కత్యంత తాళ గలదు. కాని ఏమి చేయఁగలను? కార్యాంతరముమీఁద నొక చోటికిఁ బోవలసియుండి పోవుచున్నదానను. పోవుటకు ముందు కనఁబడుటకైనను వీలు లేక చెప్పకయే జాబుమూలమునఁ దెలియఁజేయుచుఁ బోవుచున్నందులకు క్షమింపఁ బ్రార్థితులరు.

భవత్ప్రియురాలు,
"సుందరి"

అని చదివి "ఆమె పోవున దెచ్చటికో? అది ఎక్కాగ్యమై యుండనోపు? తన్ను తానైనను రక్షించుకొనఁజాలని యబలయై నిట్టిభారము పడుట విపరీతభావము నధిక సంతాపముఁ గలిగించును. అట్లుగాక ఆమెయే పెట్టుకొన్నదో ఏమో?'' అని అనుచుండ రామారావు సుందరసింగు నవలోకించి వీరెవరు మీజనకుఁడు?'' అని యడిగి, "అయ్యా బలులో అబలులో ఎట్టివారైనను కాలము ననుసరించి తదనుసారముగాఁ బోనియెడల జరుగవలసిన కార్యము లెట్లు జరుగును? తమనామధేయ మేమో నే నడుగవచ్చునా?" అని యడిగెను. అతఁడు "నాపేరు కామేశ్వరరావు" అనెను.

రామా:—"తమరు దారసమేతులై విచ్చేసితిరా?"

"లేదు. ఆమె యింటియొద్దనే ఉన్నది. రామారావుగారూ! తమ రామె కేమి కావలయును?''

"సుందరమ్మ నాకు చెల్లెలగును. నాపినతండ్రికుమార్తె'' అని సెలవుపుచ్చుకొని వెడలిపోయెను.

సుందరసింహము బాగయ్యెను. తండ్రి వచ్చి అయిదుదినము లయ్యెను. ఆఱవదినముదయమున తండ్రియుఁ గుమారులును ప్రాతఃకాలభోజనముకై కూర్చుండియుండిరి. అత్తఱి రాఘవేంద్రరావట కరుదేర వారతని కొక ఆసనముఁ జూప నతఁడందాసీనుఁడయ్యెను. తోడనే సుమా రిరువదిమంది భటులు లాగదిఁ బ్రవేశించిరి. రాఘవేంద్రరావు "పట్టుకొనుఁ" డనెను... ఆహా! కష్టములు వచ్చువారికే అవి మరల మరల వచ్చుచుండును గదా?... సుందరకుమారసింహులు లిప్పుడు ఖైదీలైరి. కామేశ్వరరావు నిర్ఘాంతపోయి "అయ్యా ఏమి? ఏ"మని అడిగెను. దానికి రాఘవేంద్రరావు "ఈద్రోహులపై సమ్మను వచ్చెను. ఇంకను కొంచెము సేపటికి వీరికథ యావత్తును విశదము కాఁగలదు. బయటికిఁ దీసికొని రండని భటుల కాజ్ఞాపించి తాను బయటికి పోయెను. చూచినవారందఱు వారిని వెంబడించిరి. సుందరకుమారసింహులు లీయనంతపురమునకు వచ్చి చాలదినములైనందున అందున్న ప్రతివారినితో వీరికి మైత్రి కలిగెను. రాఘవేంద్రరావు ఖైదీల నరిదీయుటకై యూరిబయట నున్న యొకవటవృక్షము కడకుఁ గొంపోయెను. "అయ్యో కొడుకులారా మిమ్ము నిద్దఱి నొక్కదినమున నే పొట్టఁబెట్టుకొనవలసివచ్చెనే! ఇట్లొకేమా ఆమృత్యువు మిమ్ము నిరువురను బొట్టఁబెట్టుకొనునని నే నెన్నఁడు ననుకొనియుండలేదే! అయ్యో, కొడుకా సుందరా గంపెడుకోరికలుగలవాఁడవురా! నాయనా ఆ నీయొనలేని కోరిక లిప్పు డెట గాలినవి? ఆహా ఒక ఆపద తప్పినదని సంతోషింప వేఱొకయాపద వెంటఁబడుచున్నదే? ఔరౌరా! నీవే నాఁడు నీతల్లిగర్భమున జన్మించితివో! ఇట్టినిర్భాగ్యుఁడవు నీ వాజబ్బుననే నేను రాకమున్నె ఏల మరణింపకుంటివి? నిన్నొంటిగాఁ గడుపునఁ బెట్టుకొన్న తృప్తికరముగా నుండదనియా? లేక నాకండ్ల కగపఱచి నాకడుపునకు నింక నెక్కువచిచ్చుంటింప నెంచియా అబ్రహ్మ

ఇల్లు నర్చెను! ఓరీ పాపపుబ్రహ్మ నిన్నెట్లు దూఱినను పాపము లేదురా. నాయనలారా వద్దురా సర్కారుకొలువు తాటిచెట్టునీడ సమానమురా అని మొదటినుండియే మీతో చెప్పుకొంటూ ఏడ్చుచున్నాను." అని నిలువక కాఱు కన్నీళ్లు దుడుచుకొనుచు పిల్లవానిపగిది పనవి పనవి కామేశ్వరరా వేడ్చుచు వారివెంటఁ బోవుచుండెను. కుమారులిరువురును వెనుకకుదిరిగి తండ్రిని గాంచి" నాయనా ఏటి కేడ్చుచున్నారు? ఏడ్చుటచే లాభ మేమి? ఈ అరణ్యరోదన మడవిని గాచిన వెన్నెలవంటిది కాదా? కానున్నది కాకమానదు. ఊరకుండుఁడని నిశ్చింతతోఁ బలికిరి. అప్పుడే ఈసంగతి ఊరంతయు బొక్కిపోయెను. వందల కొలదిజను లాచావును జూడ చెట్టుచుట్టును మూఁగిరి. అందుఁ గొందఱు కాసంగతియే తెలియదు. జనసమూహమునుండి యొకఁడు ముందునకువచ్చి "అయ్యా! వీరిట్లేల ఉరిదీయఁబడుచున్నారు? దయచేసి సెలవిచ్చెదరా?" అని సగౌరవముగ నడిగెను. కాని రాఘవేంద్రరావు కోపముతో నాతనిఁ జూచి అడుగుటకు నీ కేమిహక్కున్నది? నేను చెప్పను" అని కసరుకొనెను. పురుషుఁడు ఎందుకా? ఏమిహక్కా? దొరతనమువారిచట్టప్రకారము నిందితుల నేరములు వివరింపనిదే దండింపఁగూడదని మీకు తెలియునా?" అని యడిగెను. రాఘవేంద్రరా వొకనిముస మూరకుండి అది యంతయు మా కాజ్ఞాపింపఁబడి యుండలేదు. ఇష్ట మున్నవారు కలెక్టరువారియొద్దకు పోయి అడుగుఁడు. నా కాయనయొద్దనుండి ఉత్తరువువచ్చెను వీరి నురిదీయవలయు నని. సుందరసింగా పురుషునిఁ జూచి "నాయనా మీరాఁగుఁడు. అయ్యా రాఘవేంద్రరావుగారు! మాచేసిన నేరములు చెప్పవలేకదా ప్రజల కందఱకుఁ దెల్లమగును? అట్లు తెల్లమయిన నేకదా ఇట్టి నేరమున కిట్టిశిక్షయని భయపడుదురు? అని అనెను. ఇంతవఱకును రాఘవేంద్రరావును ప్రశ్నలడుగుచుండిన పురుషుఁడే సుందరశూరసింహుల జనకుఁడే కామేశ్వరరావని తెలిసినపుడు ప్రజలలో పుట్టిన కోలాహల మింతంత కాదు. కొందఱిట్లు కొందఱట్లని కేకలు వేయఁజొచ్చిరి. ఒకరు చెప్పుచున్నది ఒకరికి తెలియకుండెను. సుందరశూరసింహులు ధీరులు. చావన్న వారి కిసుమంతైనను భయములేదు. జంకక కొంకక చెక్కుచెదరక వధాస్థానమున నిలుచుండియుండిరి. వీరిని జూచిన అనేకులు వీరే నేరము చేసియుండలేదని తోఁచుచున్నదనిరి. మఱికొందఱు వారు నేరముచేసియే ఉందురు గనుకనే వా రిప్పుడు చావుకమ్మకొన్నను 'తెగించినవానికి సముద్రము మోకాటిలోతు' తనుసామ్యమును సార్థకపఱచుచున్నారు. మఱికొందఱు అట్లుకాదు వారే నేరము చేసిరో చెప్పిరయే తీఱవలయును. ఇంక కొందఱు తమాషాగా కేకలు వేయుచుండిరి. రాఘవేంద్రరావును సుందరశూరసింహుల నేరములు చెప్పుట కిష్టపడలేదు. అతఁడు వీరు సాధ్యమైనంత త్వరలో చావవలయు నని కోరుచుండెను. కాని ఏమిచేయఁగలఁడు? ప్రజల అల్లరి అతనిని గాబరా పఱచుచుండెను. భయాశ్చర్యములు అతనిని ముంచివైచెను. ప్రజ లిట్లు అల్లరిచేయుటచే అతని కేమియుఁ దోఁపలేదు. ఒకవేళ జనసమూహమును అల్లరిచేయుంచు క్రూరు

లెవరైనను జనముఁనఁ గలరేమో యని కూడ అతఁ డనుమానించెను. రాఘవేంద్రరా వీయవస్థ నుండియుఁ దలవరికి సైగఁజేసెను. తలవరియు నీసైగ గ్రహించి వారిమెడలకు త్రాడు తగిలించి క్రిందిపీఠములు తొలగించుతఱి నాకస్మికముగా నొకపురుషుఁ డాజనమునుండివచ్చి పీఠముపైఁ జేతులువైచి వంగియుండిన తలవరి నొక్క తాపున వెల్లికిలఁబడఁద్రోసి రాఘవేంద్రరావును గంభీరముగా భయమును బుట్టించు చూపులతో చూచుచు "నీవు చేయుచున్నది నీకు తెలియునా? సరి. నీ ఆయువును మూఁడినది పో" అని గిఱుక్కున మరలి జనసమూహమున నదృశ్యుఁ డయ్యెను. దుర్జనుల కన్నియును భయకారణములే?" అతఁడు భీతుఁడై "అయ్యా! ఏమి చేయు మనియెదరు" అని అఱచి వెనుకకు తిరిగిచూచెను. కాని అతఁ డెక్కడో ఎక్కడో. తత్క్షణమే జనమున కావలిప్రక్క వింతైన నాదమొకటి వినఁబడ, జనమంతయు నావైపునఁ జూచిరి. రాఘవేంద్రుఁడును ఆవైపుఁ జూచెను. దేవదూతలవలె తెల్లనిబట్టలుధరించి ముగ్గురుమూర్తులు మూడుగుఱ్ఱములపైనెక్కి తిన్నగా వధాస్థానమునకు వచ్చి గుఱ్ఱములపై నుండియే చప్పట్లు చఱచుచు మాటాడవద్దని చేసైగలు చేసి నిశ్శబ్దముకాఁగానే ఏమో చెప్ప నుద్యమించిరి. ఆ మూర్తిత్రయమును రాఘవేంద్రసుందరశూరసింహులు తిలకించి "అయ్యా ధీరసింగుగారూ మీరా?" అని సగౌరవముగా పలుకరించిరి. సలా మొనర్చిరి. కాని ధీరసింగెలూకో వందనమైన నందుకొనక క్రోధారుణితలోచనుఁడై చూచి "రాఘవేంద్రరావూ! వీరి నేకారణమున నురిఁదీయుచున్నాఁడవు?" అని గంభీరముగా నడిగెను.

రాఘ:—"వీరు రాజద్రోహులు. పితూరివారితో నేకీభవించి కుట్రలు పన్నుచున్నారు. వీరిమూలముననే ఆదినము సైన్య మగ్నిదగ్ధం బయ్యెను."

ధీరసింగ్:—సరే. చాలును నీ ప్రసంగములు. ఇదిగో కలెక్టరువారి ఉత్తరువు. వీరే నేరమును చేయలేదు. వీరిని విడుదలచేయవలయును." అని యొకకాగితమును దట్టీనుండి తీసి అతనిచేతి కిచ్చెను. రాఘవేంద్రరావాకలెక్టరు ముద్రాంకిత కాగితమును తనయొద్దనున్న కాగితముతో జతపఱచి మడిచి జేబునఁ బెట్టుకొని వారిని విడిపించి లజ్జావనతముఖుఁడై మాఱుమాటాడక వెడలిపోయెను. ధీరసింహునకుఁ గుడియెడమలనుండు మఱియిద్దఱు రామలక్ష్మణు లని సుందరశూరసింహులు తప్ప వేఱెవరును గ్రహింపలేదు సుండీ.

"ఈధీర రామలక్ష్మణ" త్రయ మిటకు రానిచో, పాఁ! మీపాటికి అబోనునన్న కొదమసింగములగతి ఏమై యుండును?

పదునాలుగవ ప్రకరణము

ముట్టడి

ఆ. వె. మేడిపండు జూడ మేలిమై యుండును
పొట్ట విచ్చి చూడ పురుగు లుండు
బెరుకువానిమదిని బింక మీలాగురా
విశ్వదాభిరామ వినుర వేమ.

శిథిలమై దుర్దశ నున్న అనంతపురమున కింకొకమాఱు మంచిదినములు వచ్చెను. అగ్ని దాహుతియైనను పట్టణము తిరిగి కట్టంబడుచుండెను. సైనికనికాయమంతయు మృత్యువువాతంగూలినను అధైర్యపడక నూతనభటగణమును దెప్పించి సర్కారువారు ప్రజలపైం దమకుం గల నిర్హేతుక జాయమానకటాక్షసమ్మిళిత పాలననైపుణ్యమును వెల్లడిపఱచిరి. పితూరి జరిగిన పదిదినములలోంగానే క్రొత్తపటాలము వచ్చెను. పటాలము వచ్చిన కొన్నిదినములకే సుందరశూరసింగముల శిక్ష కలిగి దైవికముగాం దప్పిపోయెను. తప్పిపోయినమఱునాండే చోడవరప్రాంతములకుం బోయి ప్రాణము నాశింపక అతిప్రతాపశౌర్యాధులం జూపి వివిధమాయోపాయములచే బాలేసను నాప్రభుభక్తిపరాయణుం డగు మార్గదర్శిసాహాయ్యమున పితూరిదార్ల నడంచి అందు ముఖ్యులను మట్టుపెట్టి జయోత్సవముతో నూరేగింపుతో మిగిలియున్న ప్రప్రథముం డగు చంద్రారెడ్డిని హాతమొనర్పం గలెక్టరనంతపురమున కేతెంచెను. క్రొత్తగా వచ్చినసిబ్బంది రణకుశలు లగు స్వదేశి సిపాయిలను సంగతిని మాచదువరు లెప్పటికిని మఱచిపోరు కాంబోలును? కలెక్టరు రా వేగమే, అతనికిని రాజకీయోద్యోగస్థులందఱకును గలిగినగలిబిలి ఇంతంత కాదు. ఖైదీలగు సుందరశూరసింహులు లాధీరసింగ్ మంత్రప్రభావమున నెటకో పాఱిపోయిరి. ఎచ్చట నున్న దెవరికిని తెలియదు. కలెక్టరు మండిపడెను. అతం డసాధారణప్రజ్ఞాధురీణుండు. చండశాసనుండు. కోపమువచ్చెనేని నిప్పులకుప్ప. తదగ్నిశిఖల కాంగలేక, రాఘవేంద్రుండు మలమల మాడంజొచ్చెను. ఖైదీలంగూర్చి చుట్టుప్రక్కల వెదకించిరి. కాని కార్యము లేకపోయెను. పితూరిదార్ల జాడయు నెక్కడం గానరాదు. కలెక్టరున కేమియుం దోంపక ఒక్కనాం డొంటరియై తనగదియందుం గూర్చుండియుండెను. అప్పుడొకం డెక్కడనుండియో రొంజుచు పరుగెత్తి వచ్చి కలెక్టరుగు ద్వారమును సమీపించి నౌకరుల అనుజ్ఞను బొంది ఆయనను దర్శించెను.

కలెక్టరు:—నీ వెవరవు?" అని అడిగెను.

వచ్చినవాండు:—అయ్యా! నేను తిమ్మాపురమునుండి వచ్చితిని" అని అటు నిటుం జూచి పితూరిదార్లం గూర్చి మీ రేమాలోచించుచున్నారు? వా రెట నున్నారో మీకు తెలియునా? వారు రాత్రి మా యూరిపైం బడిరి."

కలె:—వా రెచ్చట నున్నారో నీకు తెలిసినయెడల చూపింపుము. మేము నీకు బహుమాన మిచ్చెదము."

వచ్చిన:—అయ్యా! బహుమాన మేమిటికి? తమదయ నామీంద నున్న నాకదియె పారితోషికము. అయినను మాకొఱకే కదా? మీ క్లేశము లన్నియు?

కలెక్టరు కావలివానితో, 'నీవు వెళ్లి రాఘవేంద్రబాలేసులను బిలుచుకొని ర'మ్మని యుత్తరు విచ్చె. వారు రా వేగమే, ఈతనిం గూర్చియు ఈతండు చెప్పు సువర్తమానమును గూర్చియుం గొంతసేపాలోచించి వచ్చినవాండు విశ్వసింపందగినవాండని నిర్ధారణపర్చుకొని అతనిం జూచి 'నీపే రేమి' అని అడిగెను. అతండు 'కోటయ్య' అని చెప్పి మఱియు నిట్లనెను: "అయ్యా వా రుండు స్థలమును జూపించుభారము నాయది. అయినను మీ రిప్పుడే బయలుదేరక ఆయత్తమై యుండుండు. నేను పిలిచినప్పుడు రండు. నేను వచ్చునప్పటికి సాయంకాల మగునని నా యభిప్రాయము."

కలె:—కోటయ్యా! నే ననుమానపడి నీపే రడుగలేదు. కాని ఏవారినిగాని నమ్ముటకు వీలులేదు. అందుచే నేనడిగితిని. ఏమందువేని మమ్ము నీమధ్య చాలమంది మోసపుచ్చిరి. ఎవండో ధీరసింగంట. వాండు మమ్ము బహుభంగుల మోసపుచ్చెను. వానిపేరు కూడ మాకు తెలియదు. వాండిటకు వచ్చి "నాయొద్దనుండి వచ్చినరాయబారి" యని చెప్పుకొనెనంట. వే యేల? వానిమూలముననే సుందరసింగ్ శూరసింహులను నిరువురు కుత్రదారులను తప్పించుకొని పాఱిపోయిరి."

కోటయ్య నవ్వి, తయారై యుండుండని మఱొకమాఱు చెప్పి, సెలవుపుచ్చుకొని వెడలిపోయెను. కలెక్టరును వెంటనే సైన్య మంతటిని ఆయత్తపర్చుకొని కోటయ్యకొఱకు కనిపెట్టి చూచుచుండెను. కనుచీకటి పడునప్పటికి కోటయ్య అరుదెంచెను. అతండు "అయ్యా తామసింపక వేగిరమే రండు" అనెను. దండంతయును కలెక్టరుకు ముందు నిశ్శబ్దముగా కోటయ్యదారిని బడి పోయిరి. వా రట కనతిదూరమున నున్న గిరి నొక్కదాని సమీపించిరి. కోటయ్య "అయ్యా వారీకొండశిఖరమున నున్నారు. ఎట్లు ముట్టడింపవలయునో మీకే తెలియు"ననెను. కలెక్టరు వారిని వలయాకారముగా నేర్పఱచి అందఱకు నొకేమాఱు శిఖర మెక్క నాజ్ఞాపించెను. రాఘవేంద్రరావు కలెక్టరుపట్టణ వేఱొక గుట్టముపై నుండెను. సిపాయిలందఱుం బర్వతారోహణమున కారంభించిరి. వారు శిఖరము సమీపించుతఱి శిఖరముపై కుప్పగా నున్న రాళ్లు ఒకదానితర్వాత నొకటిగా దొరలి

సిపాయిల నొక్కొక్కరినిగా నఱుమాడుచుండెను. కాని దాని నెవరును లక్ష్యపెట్టరైరి. ఒకరిద్దఱికే యైన తలంపులు కలిగినను పంక్తిని మాటాడఁగూడదను శాసనముచేతఁ జెప్ప వెఱచిరి. క్రమేణ రాళ్లవర్ష మధికమయ్యెను. చివరకు శిఖరమున నున్నగానున్న రాళ్లన్నియు నొక్కుమ్మడి దొరలి గుట్టను ముట్టడించి వచ్చుచున్న సిపాయిల నొకేమాఱు నఱుమాడెను. మిగిలినసిపాయిలలో కోలాహలము పుట్టెను. కలెక్టరున కాశ్చర్యభయము లొక్కమాఱు ఉద్భవిల్లినవి. అతఁడు కోటయ్య నెలుఁగెత్తి పిలిచెను. కాని అట కోటయ్య లేఁడు. గీటయ్య లేఁడు. రాఘవేంద్రరావు నెలుఁగెత్తి పిలిచెను. అతఁడును గానరాలేదు. ఆసారి దొరకిన తుపాకులు వగైరాలచే శత్రువులును బలవంతులైరని చదువరు లెఱిఁగియే యుందురు. సిపాయిల కేక లంతకంతకు హెచ్చుచుండెను. "గుభేలుగుభేలు" మను కఠినప్రతికక్షుల తుపాకుల మ్రోఁతలతో పర్వత మంతయుఁ గంపించుచున్నట్లుండెను. ఇట్టి సందడి నొకఁడు కలెక్టరువద్దకు పరుగుపరుగున వచ్చి అతనిని గుఱ్ఱముపై నుండి గట్టిగా క్రిందికీడ్చి, మఱియొకఁడు వచ్చి ఆకలెక్టరు నట్టే భూమి కదిమిపట్టెను. అట్లు చేయ, ఈడ్చినవా రా వాహనముపై నదేనిమిషమున, చచ్చి పడియున్న శవము నొకదాని నిడి, కలెక్టరు టోపీని దానికిఁబెట్టి, అది పడకుండునట్లు జీనుయొక్క కుడిరికాబు నెడమకాలికిని, ఎడమ రికాబును కుడి కాలికిని దగిలించి, కలెక్టరును కాళ్లొకఁడు చేతులొకఁడుఁ బట్టి బయటికీడ్చుకొని పోయి, అటకుఁ గొంతసమీపమున నున్న యొకవృక్షచ్ఛాయను దింపి, మెల్లగా వా రాకలెక్టరుచెవి నేమో చెప్పిరి. తోడనే కలెక్టరు వారిద్దఱి మోములఁ దిలకించెను. తోడనే తానును వారితోపాటు అందే పొంచి పొంచి, పాములభంగి, చేతులతో ప్రాఁకులాడుచు, అటకనతిదూరముననున్న, వేఱొకపాదపచ్ఛాయకుఁ బోయిరి. చెట్టుమొదటి కావలిప్రక్క నొక మనుష్యుఁడు, చేత తుపాకినిధరించి, అల్లంతదూరమున నెదురుగా, గుఱ్ఱముపై నున్న శవమును గుఱిపెట్టి కాల్చుచుండెను. అట్లొకటిరెండుసార్లు కొట్టి అది వ్రేలకుండుటచే నాశ్చర్యపడి, ఇంచుకసేపు దాని జూడించి, పరీక్షించి, జేబుననున్న గుండును పైకిఁదీసి, అందు పెట్టి కొట్టెను. ఈమాఱు గుండు సరిగా ఆశవమునకుఁ దగిలెను. అతఁడు లేవఁబోవుతఱి, నాతనిపై, నింతవఱకుఁ బొంచి చూచుచుండి, కలెక్టరు పడి, గట్టిగా నొక్కిపట్టి తన వారుద్వయమునకై యటునిటుఁ జూచెను. కాని వా రప్పుడే సన్నగా జాఱిపోయిరి. వా రట్లే పెనఁగులాడుచుండిరి. చావఁగా మిగిలిన సిపాయిలు కొంద ఱిటు కొంద ఱటు పాఱిరి. తుదకు కలెక్టరు చనిపోయినాఁడని ఎంచుకొని ఆశవమును వెదకుకొనుచు, అయిదాఱుగురితో ధైర్యము వహించు, శిఖామణియు నాతనియనుచరులును, అటకువచ్చి, పెనఁగులాడుచున్న కలెక్టరును జూచి, ఆశ్చర్యపడి, అతని యనుజ్ఞఁ బడసి, ఆమనుష్యుని పట్టి బంధించిరి. కలెక్టరువారును, నెలవులకుఁ బోయిరి.

పదునైదవప్రకరణము

వధ

ఉ. వీఁ డొకమంత్రసిద్ధుఁ డగు విప్రుఁ డసాధ్యబలుం డ్బకాసురుం
డేఁ డనిఁ జంపె నట్టియతనిం గని చూత మటంచుఁ జెచ్చెరం
బోఁడిగ నేకచక్రమున భూసురు లాదిగ వచ్చి చూచి ర
వ్వాఁడిమగంటిమిం దెలయువాని వృకోదరు నెల్లవారలున్.

—మహాభారతము.

సిపాయిలధాటి కోర్వఁజాలక, బితూరిదార్లఁ దఱుఁ బరువెత్తినను, ఇంచుమించు ముట్టడి కరిగిన సిపాయి లందఱుఁ జచ్చిరనియే చెప్పవచ్చును. ఈనాశనము కలెక్టరుకు మాత్రమే గాక పైరాజకీయోద్యోగస్థుల కందఱకు నధికక్రోధసంతాపములు కలిగించెను. అప్పుడు సిపాయిలంద ఱతిదీనత్వము దోఁపఁ జెల్లాచెదరై పారిపోయినను, కొంద ఱతిధీరులై, పితూరిదార్లను జెండాడి, నల్దిక్కులఁ బారిపోఁజేసిరి. కాని ఏమి లాభము? పితూరిదార్లలో ననేకులు తప్పించుకొని పోఁగలిగిరేగాని, చావలేదుకదా? సిపాయిలు వారిని పాఱిపోఁజేసినను, విశేషభాగము వారిలో లయమైనది కదా? నష్టము సమానమైనను, పుండుకు విషపురుగువంటి నారినాయకుఁడు దొరకనంతవఱకు వీరి నెమ్మదికి భంగమే కదా? అందుచేత, విశాఖపట్టణము జిల్లాకలెక్టరే స్వయముగా కొన్ని సేనలను వెంట రా నట కేతెంచెను. సైనికులలో మూఁడుపాళ్లు ఐరోపీయులు, యూరేషియనులు. అయిరోపీయునిఁ జూచుటతోడనే, పలువురికిఁ బలువిధములగు యోచన లుద్భవిల్లినవి. కాని ఎప్పటివలెనే పితూరిదార్లు, అదిగో అట నున్నారు, ఇదిగో ఇట నున్నారను వెనుకటి కబురులే గాని, ఈయనకైనను నిశ్చయ మేమియుఁ దెలియలేదు. ఆమహానీయుని కీ హెడ్ అసిస్టెంటుకలెక్టరుగా రన్నియు నివేదించి చెప్పిరి. నడచినసంగతులలో నొక్కటైనను విడువలేదు. సుందరి యను నొకపిల్లవిషయమై, సుందరుఁడును, అతనిమూలమున శూరుఁడును, రాజద్రోహులుగా నిందింపఁబడినదియు నందుచే వా రెటకో పాఱిపోయినదియు నాదిగాఁగల సంగతులన్నియు విశదీకరించెను. అందుచే వారిని వెదకించి, వెదకించి విఫలుఁడై, తుద కొక పరమర్మభేదనోపాయశాలియగు యోగియొక్క యోచన కనుసారముగా, "సుందరి ఏపిల్లయైనను సరే, ఆమెజననీజనకు లెట్టివారైనను సరే ఆమె చావక

బ్రదికియుండినచో, చంద్రారెడ్డిని చంపువానికి ఇవ్వమైనచో, నా కూతు నతని కిచ్చి వివాహమొనర్తు నని ప్రమాణపూర్వకముగ పత్రిక నొక్కదాని నచ్చువేయించి, తనక్రింది ఉద్యోగస్థుల కందఱకును బత్రికలఁ బంచిపెట్టించెను. కాని యది యెట్లు సమకూఱును?

ఒకనాఁటిరాత్రి జిల్లాకలెక్టరు శయ్యను జేరఁబోవుతటి మంత్రిరీతి నాతని ముఖ్యమంత్రాలోచకుఁడగు యోగి, యాతని డాయం జన కలెక్టరాశ్చర్యపడి, "సింహగిరీ! ఏమి విశేషములు? ఇంతరాత్ర మేటకు వచ్చితివి? నీయాలోచనమీఁద సుందరసింగ్ దొరకునేమో, అని యెంచితినిగాని వ్యర్థమయ్యెను." సింహగిరి... "అయ్యా ఇటువినుఁడు వారి కేమి? వారెప్పటికైనను దొరకుదురు. కాని నేనిట కేటికి వచ్చితినో గ్రహించితిరా? మాట్లాడుటకైనను సమయము లేదు" అని నెమ్మదిగాఁ జెవిలో నేమో చెప్పెను. కలెక్టరు అది విని, ఆత్రముతో, "ఎక్కడ? ఎక్కడ? ఎక్కడ నున్నాఁడు?" అని యడుగ, సింహగిరిస్వామి "అతఁ డిప్పుడు భోజనముమీఁద నున్నాఁ"డని, ఉత్తరమిచ్చెను.

కలె.—"ఇదియా భోజనపువేళ?"

"అగును. అతనిమట్టున కిదియే. అతఁడు ప్రతిదిన మిదేవేళకు వచ్చుచుండును. కాని మన మెవరము నెఱుఁగకున్నారము. త్వరగా రండు అతఁ డీపాటికి భోజనముచేసియే యుండు నని, నా యభిప్రాయము. చేసినచో తిరిగి మీచేతికి చిక్కనేచిక్కఁడు."

పాపము కలెక్టరు, అంతత్వరితముగ నేమిచేయఁగలఁడు? సాధ్యమైనంత శీఘ్రమున నతఁడు ఫారావారిసాయమున, నిశ్శబ్దముగా నందుఁ గొందఱిని మేలుకొలుపఁజేసి, అతిత్వరితగతిని, అట కనతిదూరమున నున్న పూరింటిని ముట్టడించెను. ఈసవ్వడి యెట్లో గ్రహించి భోజనముమీఁద నున్న చంద్రారెడ్డి, ఇఁక బయటికి వెళ్లిన అపాయము వాటిల్లునని గ్రహించి తదుచ్ఛిష్టహస్తముతోనే, ఆనడింటనే మాయమయ్యెను. దండును వెలుపల నుండ నేమించి ఆకలెక్టరు లిద్దఱు, మఱికొందఱుద్యోగస్థులును దొమ్మిగా నింటఁ జొరఁబడిరి. కాని యంచొచంద్రారెడ్డియొక్క ఇరువురుభార్యలు తప్ప వేఱెవరునుఁ గనిపింపరైరి. జిల్లాకలెక్టరు వారిని జూచి, "ఎక్కడ చంద్రారెడ్డి?" యని క్రోధియై యదలించి యడిగెను. వారు "మాకు తెలియ"దనిరి. కలెక్టరు కోపారుణితలోచనుఁడై, "వీరిని బట్టుకొని చెప్పువఱకు మెత్తగా తన్నుఁ"డనియాజ్ఞాపించెను. ఇల్లంతయు గందరగోళముగా నుండెను. "గొడ్డువాఁడు గొడ్డుపోయినదని యేడ్చుచుండ, మాదిగవాఁడు తొక్కపోయినదని యేడ్చుచున్నట్లు" బైట వీరిట్లాడుచుండ, లోపల అనఁగా అంతర్భాగమందిరమున, సుందరి మరలవచ్చిన సుందరు నెదుటఁ గూర్చుండఁబెట్టుకొని, సరససల్లాపము లాడుచుండి, బైటికలకలమును విని, నిర్ఘాంతపడిరి. సుందరుఁడు సుందరి నటనుండు మని చెప్పి, తుపాకినిపట్టుకొని అల్లరికిఁ గల కారణమేమో కనుఁగొన, మేడెక్కి పైకి పోయెను. లోపలివారు బైటికిని బైటివారు లోపలికిని, వచ్చుటకుఁ బోవుటకు నట నున్న యొకయిరుపతలుపు, మాచమువరులజ్ఞప్తి

పథమం దుండవచ్చును. సుందరుఁ డటకువచ్చి ఆఁగి, ఆకలకల మేమిటో అని వినఁగోరెను. తలుపు తెఱవలేదు. సుందరుఁ డిప్పుడు మునుపువలె కాక నిదానమే ప్రధానముగాఁ గలవాఁడైయున్నాఁడు. అతఁడు బాగుగా గ్రహించెను. చంద్రారెడ్డివిషయమై, ఎవరినో ఆఁడువారిని కొట్టుచున్నా రని తెలిసికొనెను. అంత దొక్కతే పాప మాసిపాయిలగ్రుద్దుల కాఁగలేక, "క్రిందిభాగమున మెట్లు దిగి పోయినచో, నెదురుగా నొకగది కనిపించును. అందు ప్రవేశించి, తిన్నగా కొంచెమునూర మరిగి ఆరంభమునఁ గనఁబడు రెండుగదులలో కుడివైపున నుండు గదియం దాతఁ డుండును." అని చెప్పివేసెను. సుందరసింగతిత్వరితగతి నాచెప్పినచొప్పున క్రిందికి దిగి వెళ్లెను. ఇంతవఱకు దిగులుపడి, ఏమియుఁ దోఁపకయున్న సుందరియో, ఇప్పుడు సుందరుని కాలహరణమునకుఁ జింతించి, తాను నీసుందరివైపునకే రాఁదొడఁగి, మెట్లసమీపమునకు వచ్చునప్పటికి, "ఏదీ? ఏదీ? దారి యెక్కడ?" అని అడుగువారి భీకరోక్తులతోడను, గుభగుభయను పదసంఘట్టనలతోడను, వినఁబడు కర్ణకఠోరధ్వనుల కులికిపడి, సుందరుఁడు పోయినదారిని గబగబ యని పరుగెత్తి పోఁజొచ్చెను. ఆమె యావంకకుఁ బోనడుగిడగానే, "ధమేలు" మని తుపాకిధ్వని వినఁబడెను. తత్క్షణమే ఆమె యొక వెలుఁగును చూచెను. ఆ వెలుఁగును సృజించినది సుందరుఁడని వెంటనే తెలిసికొనెను. సుందరి ఆవంకకుఁ బరుగెత్తెను.

సుందరసింగా చంద్రారెడ్డిని, ఆచీఁకటినే, ఊహింపుప్రకారము తుపాకివేసి, జేబునున్న విద్యుద్దీపపు సాహాయ్యమున, నతఁడు చనిపోయినది లేనిది తెలిసికొని, గుండుదెబ్బ తగిలి చనిపోఁబోవుచుండిన అతని నప్పుడే బయటి కీడ్చి, మొలను వ్రేలాడుచున్న తన పట్టాకత్తితో, నాతని శిరస్సును ఛేదించెను. అప్పటికి, సుందరి యాతనిఁ బూర్తిగా సమీపించి, అతనిచేత వ్రేలాడుచున్న, ఆశిరమును విద్యుద్దీపకాంతిసహాయమునఁ జూచి "హా! నాయనా;" అని ఒక్క అఱపు అఱచి అట్లే నేలపైఁ బడెను....గోడమీఁది చిత్తరువువలె సుందరసింగును నిర్ఘాంతపడి నిలిచిపోయెను.

ఇంతలో దండంతయు లోపలఁజొచ్చి, చంద్రారెడ్డిని వెదకులాడుచు, క్రిందఁగూలియున్న సుందరిని, యూర్ధ్వహస్తుఁడై యెదురనిలుచుండియున్న సుందరసింహునిఁ జూచి, ఆశ్చర్యపరవశులైరి. కలెక్టరాదు లట్టే నిలఁబడిపోయిరి. ఇంతలో గుంపున కావల పటేలు పటేలు పటేలు" మను తుపాకిధ్వను లెడతెగక, వినఁబడసాగెను. కలెక్టరు లావైపుఁ జూచిరి. గుంపులోనివారొకరిపై నొకరుఁ గూలుచుండిరి. మన సైనికులును శత్రువులపైఁ దుపాకులు కాల్ప నారంభించిరి. సైనికులకును, పితూరిదారులకును ఘోరమైన యుద్ధ మాయింటిలోనే, జరుగ నారంభించెను. కాని సేనామధ్యమున మార్తాండునిపగిది, ధవళముఖుఁడగు నాకలెక్టరు శత్రువులు తమ్ము చుట్టు అరికట్టియున్నా రని, సంపూర్ణముగాఁ దెలిసికొనెను. ఇఁకఁ దప్పించుకొని బయటికి వెళ్లుటకైనను, బైట పాలెమునున్న సైన్యమును

తెప్పించుటకైనను వీలులేదు. మరణముతప్ప తన కిఁక వేఱుగతిలేదని తా నప్పుడు తెలిసికొనఁగలిగెను. అతని కేమియుఁ దోఁచుటలేదు. అంతకంతకు శత్రువులు పైకివచ్చుచుండిరి. సైనికులు తప్పించుకొనుటకైనను వీలున్నదేమో, అని ఆలోచించెను గాని అదియు నబద్ధమయ్యెను. ఎక్కడివా రక్కడనే హాహాకారములు సల్పుచు ప్రాణముల విడుచుచుండిరి. ఒకటేదెబ్బ రెండేముక్క లనునట్లు తెగుచుండిరి. రానురాను శత్రుసైన్య మభివృద్ధి యగుచుండుటయుఁ దనసైన్యము క్షీణించుచుండుటయుఁ జూచి కలెక్టరు చాల కలఁతపడెను. పాప మా మహానుభావుఁడు, దీనముఖుఁడై తనటోపి నెత్తి కండ్లుమూసి, తలవంచి, మర్యాదగా, ఒక్కనిమిషము భగవద్ధ్యానము సలిపెను. ఇంతలో "మంచివారికే ముందు మరణ" మనునట్లు, అతని యాధ్యానము ముగిసిముగియక మున్నే ఒకఁ డతనిపైఁ దుపాకిఁ గాల్ప ఝంకించుచుండెను. కాని యామంచివాని కదృష్టకాల మింక నున్నది. జెఱ్ఱొకఁ డా కాల్చువాని, వెనుకనుండి, యకస్మాత్తుగా ముందు కురికి ఆతుపాకి నొకలాటీకఱ్ఱతో క్రింద పడునట్టు కొట్టి, యాతని నొక్కతన్ను తన్ని క్రింద పడఁగొట్టెను. మృత్యుముఖప్రవిష్టుఁడగు కలెక్టరు గుటకదప్పి, గుండు ప్రక్కగాఁ బోవుటయుఁ దన్మూలమునఁ దన ప్రాణము రక్షింపఁబడుటయుఁ జూచి, "శూరసింగుగారూ! ఆవీరుని నట్లే ప్రాణముతోనే పట్టుకొనుఁడని, అఱచి అతనిపైఁ బడెను. ఇంతలో ఇరువాగులవారికి నావలితట్టున్న ఒకేమాఱు వందలకొలఁదితుపాకులు ప్రేల నారంభించెను. శూరసింహుఁడు కలెక్టరును జూచి, "అయ్యా ఇఁకఁ దమరు పొండు. తమనివాసమునకుఁ జనుఁడు. మిగిలిన కార్యభారమంతయు నీదాసునిది." కలెక్టరు ప్రాణోపకారిని, సకటాక్షవీక్షణములఁ దిలకించుచు, "శూరసింహా! నీమే లెన్నఁటికి మఱవను. అనేకవందనములు. కాని ఇప్పుడు వచ్చిన యా క్రొత్తసైన్య మెవరిది? ఎక్కడిది? ఇంకను, శత్రువులు వచ్చుచున్నారా?"

శూర:—అయ్యా! తమరు భయార్ద్రహృదయులు. కావుననే దీనిని మే లనుచున్నారు. కాని నే నట్లనను. సేవకుఁడు తనవిధిని మాత్రమే తాను జరుపఁగలిగెను. ఇప్పుడు వచ్చిన క్రొత్తసైన్యము, శత్రువులు కారు మనవారే. మనవా రాజినిండఁ జచ్చుచుండుటఁ జూచి, నేనే హుటాహుటిని, పాలెమునకుఁ బరుగెత్తి అందుండు మిగతసైన్యమున కీవార్త దెలిపి, దాని నిటకుఁ దెచ్చి, నాతమ్మునిఁ గనుఁగొన, నిట కురుదెంచిచూడ, ఈమేఘనాథరావు తమపైఁ దుపాకిని గాల్పఁబోవుటను గాంచి నేను నిరాయుధుఁడనై యుండి చేయఁగల దేమియు లేక క్రిందపడియున్న లాటీకఱ్ఱను దీసికొని, విజయగర్వోన్నతిని దులఁ దూఁగుచున్న వీనిని లాటీచేయఁ దలఁపుగొన్నాఁడను గాని మీరు నివారించితిరి."

చదువరులు మమ్ముఁ బ్రశ్నింపవచ్చును "ఆపాతాళభవనమున నింత యొప్పుయుద్ధము జరుగుచుండ, వీరిరువురు నిట నింతసేపు, నెమ్మదిగా మాటలాడుకొనుట కవకాశ మెక్కడిది?" అని.

సముద్రోత్సాహుఁడగు శూరసింగు సాయమున, కలెక్టరుగారియొక్క ప్రస్తుతపు ప్రధానమంత్రియు, నసహ్యసామాన్యశేముషీమంతుఁడు నగు సింహగిరిస్వామి, తనయుద్ధనైపుణ్యమున, శత్రుసైన్యనిచయంబులఁ గూల్చి పెక్కురను ఖైదీలనుగా పట్టుకొని, ఒక్కచో నిలిచి బంధబద్ధుఁడైయున్న మేఘనాథరావుతో సురక్షితమగు వేఱొకచోటికి, కలెక్టరును పిలుచుకొనిపోయి మాటాడుచున్న శూరసింహునకును, ఫలోన్ముఖుండగు కలెక్టరుగారికిని సలామొనర్చి, "ఆర్యా! ఆజ్ఞ యేమి? భవదనుజ్ఞాతుఁడనై కార్యమును నెఱవేర్చితి." నని, ఆశ్చర్యసంభ్రమంబు లొక్కుమ్మడి నుప్పతిల్ల ఒకసైనికునిరీతి నుడుపులధరించి, శౌర్య ముట్టిపడునట్లు వీరరసరౌద్రావతారమో యన, నెదుర నిలిచియున్న సింహగిరిస్వామిని దిలకించి "స్వామీ, నీవా?" యని మాత్ర మనఁగలిగెను. అటుపిమ్మటఁ గొంతసేపటికిఁ గ్రుక్కదిప్పుకొన్నట్లు మందహాసాంకితుఁడై "సరే అందఱిని మన ఆవాసములకుఁ గొనిపొండు నాకొఱకు రా నక్కఱలేదు" అని కలెక్టరుగారితో నేను చెప్పినా నని చెప్పుఁడు." "శూరసింగుగారూ, మీతమ్ముఁడును మీరును అటకు హాజరగుఁడు" అని కలెక్టరు వెళ్లిపోయెను. కలెక్టరు సపరివారుఁడై, పాతాళభవనమునుండి, పైకివచ్చినప్పు డుదయ మేడుగంటలయ్యెను. ఇక శూరసింగము తద్భవనాంగణనైపుణ్యమునకు నచ్చెరువందుచు అందందుఁ గలవిశేషముల జూచుచు, కుశాగ్రబుద్ధి యగు నాపనివానిని శ్లాఘించుచు, నందఱు వెడలఁ జొచ్చెను. అతఁ డాగదికిఁ బోయెను, ఈగదికిఁ బోయెను. అక్కడఁ దొంగిచూచెను. ఇక్కడఁ దొంగిచూచెను. శూరసింగ్ అదేదీక్షగా నాతలుపుసందునుండి చూచుచుండెను. పాఠకు లతఁ డాగది రమణీయతను జూచుచుండె నని అందురు కాఁబోలును? కాదు కాదు. బాగుగ వినుఁడు.

"హా ప్రియా! చెలీ! సఖీ! ఇదేమాడుమా నేను వెళ్లెదను. నీ విట్లున్న... నేను పాపాత్ముఁడను. క్రూరుఁడను కఠినుఁడను అయ్యో! సుందరీ నే నీపాపకృత్య మొనర్చి నీకు చిచ్చుంటించితి...కట్టా! నే నెంతచెడ్డవాఁడను? ప్రాణేశ్వరీ సుందరీ చంద్రారెడ్డియే నీజనకుఁడని ఇంతకుముందే నాకు తెలిసియున్నయెడల నే నిట్టిపాపకృత్యమున కొడఁబడుదునే? అయ్యో! తెలివిమాలిన పిల్లా! 'చంద్రారెడ్డి నాతండ్రి' యని నీవింతకుమును పేరు తెలుపవైతివి? ప్రాణనాయకీ! తెలియక చేసినయీతప్పును క్షమింపవా?...అగును ఎట్లు క్షమింతువు?...హా సుందరీ లెమ్ము. ఇదే ఆయుధముఁ గైకొమ్ము. నీప్రియజనకునిఁ జంపిన యీ నీచునిశిరము నీనిశితకరవాలమున కొఱఁ జేయుమా? మానినీ మనసిచ్చి ఒక్కమాట యనుమా. కంబుకంఠీ! తొల్లింటి నీమందహాససుందరవదనారవింద మీమూర్ఖునిచేఁ గాదే మాయమయ్యెను? ప్రేయసీ! లెమ్మా! ఆలమునఁ గూలినదానికై చింతించి చేయున దేమైనఁ గలదే...తెలియక చేసితిని. క్షమింపుమా...దేవీ! ఒకనిమిషము కను విచ్చి చూడుమా... కట్టా! నే నెట్టివాఁడను? అకటా! దైవమా! ఎంతపనిఁ గావించితివి? ఆహా! వింతమోహ మెంతమోసము? నాచేత నే ఈపని నిక్కరణిఁ జేయించితివే? ఇంక నిన్ను మోసగాఁ డనక

ఏమనవచ్చును? మా కనుకూలదాంపత్యము చేకూఱుననియా నీ వట్లొనర్చితివి? ఇట్టిసుందరదాంపత్యముచే ముందుముందు మంచిసంసార మేర్పడు నని కాదే పానకమున పుడకను వైచిన ట్లీతీరున ఆటంకమును గలిగించితివి? నీవు చేయున దెల్లను మేలునకే అని కొందఱందురు. ఇదేనా ఆమేలు? అని పలువిధముల విలపించుసుందరసింహునిఁ గని శూరసింహునిగుండె నీరయ్యెను. స్త్రీ యన నింతైనను జలింపనిరాతివంటి యాతనిహృదయము ఇప్పుడు వెన్నవలె కరఁగి ద్రవరూపముగా నాతనినయనాంతరములనుండి మంచుబిందువులపగిది జలజల నీరు స్రవింపఁదొడఁగెను. అతనియాచేష్టాదులఁబట్టి స్త్రీపురుషులప్రేమ యెట్టిదో సంపూర్ణముగ గ్రహించె ననుకొనుచున్నాము. లేనియెడల అతఁ డట్లేల శోకించుచు తనప్రక్కకే తిరిగియున్న తనతమ్మునిముఖమునే రెప్ప వాల్పక చూచుచుండును? సుందరసింహుని కనుఁగొలుకులనుండి వర్షించు నశ్రుధారలు, దాహముఁగొని శోషఁగొట్టియున్నట్లుండి మూర్ఛమునిఁగియున్న సుందరిని దడిపివైచినవి. ఆమె కవియే శీతలోపచారము లయినవి. గొంచెము కనువిచ్చి పైకిఁ జూచెను. కొండపైఁ బుట్టు జలధారభంగి మానక సుందరునిచెక్కుల పైనుండి సూటిగా సుందరి సుందరమైనఫాలభాగముపైఁ గాఱు నశ్రుధారలతుంపరల కలతి తనివిఁజెందిరో కాక ఆవామును గని కనికరించిరో లేక తా నింతకుమునుపు మూర్ఛపడిన దొకకటికరాతి నేలపై ననియు నిప్పుడో తనకు మాత్రమే కాక, సమస్తమునకు మనోహరుఁ డగు తనప్రియునికౌఁగిటిని సంపూర్ణాలింగనముచే చిరకాలవిరహానలమునఁ గ్రాఁగి క్రాఁగియున్న దేహమునకుఁ గలిగిన సౌఖ్యపుటునికిపాటునకో గాని ఆమె తిరిగి కన్నులఁ దెఱచెను. శోకాకులితహృదయుఁ డగుతనప్రాణేశ్వరుని సుందరముఖమును చక్కఁగాఁ బరికించెను. ఆమె "నాథా, దుఃఖింపకుఁడు" అనెను. సుందరసింగున కీమాట యెంతధైర్యము కలిగించె నని వేఱె చెప్పవలయునే? ఎంతముద్దు? ఎంతముచ్చట?

ఆగదికి నొక గవాక్షమును రెండుతలుపులును ఉండెను. అం దొకదానియొద్ద నిలువఁబడి, మహాశూరసింహుఁడు వేడు కంతయుఁ జూచుచుండెను గదా? ఇట్లింకెవరైనఁ జూచుచున్నారో ఏమో ఎవ రెఱుఁగుదురు? కాకున్న ఎక్కడి దా వార్తాపత్రిక? ఎక్కడినుండియో ఒకవార్తాపత్రిక మంచముపై నున్న ఆసుందరద్వయముమధ్యఁ బడెను. వా రాశ్చర్యపడి అటునిటుఁ జూచిరి. కాని ఎవరుఁ గనిపింపలేదు. ఆసుందరద్వయము వార్తాపత్రికను విప్పిచూచిరి వారు చేయునదంతయు సుందరముగా నుండెను. అదియుఁ గాక సుందరి సుందరుఁడు అనునీవ్యక్తిద్వయమే సుందరము. ఇంక నేమి కావలయును? వార్తాపత్రికయం దొకచోట ఒకచిన్నవ్యాసమునకుఁ జుట్టు ఎఱ్ఱసిరాతో ఒకగీత వేయఁబడియుండెను. సుందరిముకన్నులు దానిపైఁ బడినవి. అం దేమి వ్రాయఁబడియున్నది? ఈరంపపితూరి కంతటికి ముఖ్యనాయకుఁ డగు చంద్రారెడ్డిని పట్టుకొన్నవానికిఁ గాని వధించినవానికిఁ గాని "ఇంతవఱకు చూచి సుందరి కెవ్వున అఱచి మరల మంచముపైఁ బడెను. ఇంతసేపు ఎవరో శిక్షవేసినట్లు బయట నిలిచి చూచుచుండిన శూరసింహునకుఁ గాళ్లు తీసినవి కాఁబోలు తలుపుతట్టెను. సుందరుఁ డెవరో పరిచారిక యనుకొని లేచి తలుపుతీసి అగ్రజునిఁ గాంచి ఆశ్చర్యపడి విశేష మేమని యడుగ నతఁడు "వార్తాపత్రికను నేనే పడవేసితిని. కలెక్టరు హాజరుకమ్మన్న వార్తను దెలిపి త్వరగా రావలయునని ఆజ్ఞాపించి తానటనుండి వెడలిపోయెను

పదునాఱవ ప్రకరణము

—*—

సభ

మొదటిభాగము

చ. భుజబలశౌర్యవంతు లగు పుత్రులఁ గాంచినవారి కెయ్యెడన్
నిజహృదయేప్సితార్థములు నిక్కము చేకుఱుఁ గుంతిదేవికిన్
విజయబలాఢ్యుఁ డర్జునుఁడు వీరపరాక్రమ మొప్ప దేవతా
గజమును దెచ్చి తల్లివ్రతకార్యముఁ దీర్పఁడె తొల్లి భాస్కరా.

—భాస్కరశతకము

నిజము నిలుకడమీఁద గాని తెలియదఁట. నీరు పల్లమున కెఱుక, నిజము సామి కెఱుకఁట. ఏపుట్టలో ఏపా మున్నదో ఎవరి కెట్లు తెలియును? లవణమును కర్పూరమునొకేరూపముగా నున్నను రుచులు వేఱగుచున్నవి గదా? అన్నిటికిని మార్పు కలదు. సర్వమునకు సమయము కలదు. ఎవరెవరి కేయేవిధులు కలవో వారివారి కాయావిధులే తప్పవు. ఏదానికైనను ధైర్యము ప్రధానము. ఏకార్యమునకైనను పట్టింపు ప్రధానము. ఏది ఎట్టిదైనను నిదానమునకు సమానమైనది వేఱొకటి లేదు. భగవత్సృష్టిలో చిన్నవి పెద్దవగుటయుఁ బెద్దవి చిన్నవగుటయు, నల్పములని నరు లెంచునవి యనల్పము లగుటయు ననల్పము లని నరు లెంచునవి యల్పము లగుటయును సహజము. తాఁ దలఁచున దొకటి దైవము తలఁచునది వేఱొకటి. దుష్టుఁడు తాఁ ద్రవ్వినగుంటలోఁ దానే పడును. దుర్జనుఁడు వాడిపోవుపుష్పముభాతి వాయుస్పర్శమునకే లేచిపోవు పొట్టుభంగి నతిశీఘ్రగతిని నశించును. కాని సజ్జనుఁ డన్నను అట్లుండక యొకానొక నిర్ఝరసమీప యగుపాదపరీతిని అభివృద్ధినొందుచు తరతరములుగా నిలుచును. పలుసుఖములు పలుబాముల కొఱకే అట్లే పలుబాములును పలుసుఖములకే. మెఱుఁగు తెల్ల - విఱుగుటకే. పడుపడు. కష్టముపడు. పరవాలేదు. ఏనాఁటికైనను సుఖము లభింపక మానను. నీతిగలవానికి దైవ మన్నివిధముల సాయపడును. కష్టసుఖములు పక్షులఁ బోలినవి. ఆరంభమున సుఖమును బొంది కడను కష్టముల గుడుచుటకంటె ఆరంభముననే కష్టము ననుభవించి తుదను సుఖమనుభవించుట శ్రేయస్కరము. వాటి నెట్లు విశ్వసించుట? కడవఱకు నోర్పికఁ గలిగి భగవానునియం దేకచిత్తమున నేమరుచూచువాఁ

డెప్పుడేనియు నేదే నొక యోవినైనను బొందకమానఁడు. నిరాశపడక కడపటికుఁ బూనిన కార్యమును బట్టుదలతో జరుపువాఁ డేనఁడు ఫలమును బొందకుండును? 'ప్రయత్నం పురుషలక్షణం.' అయినను సర్వము దైవచిత్తానుసారము. కాకతాళీయముగా నెదుట దొరకిన నిధియైనను దైవచిత్తముకానిచో లభింపదు. దైవ మన్యాయపక్షుఁడు కాఁడు. సమస్తము నీలోనే ఉన్నది. కన్నెత్తి అపరాత్పరుని చిత్త మేమో గ్రహింపుము. సతిపతుల ప్రేమయే మనుజేశ్వరులయనురాగము. భగవచ్చిత్త మపారపారావారము, అతిసూక్ష్మము. అయినను నిష్ప్రియత్నునకు దైవకృప అతిదూరము సుమా.

ఆ. పట్టు పట్టరాదు పట్టి విడువరాదు
పట్టెనేని బిగియఁ బట్టవలయుఁ
బట్టి విడుటకన్నఁ బరఁగఁ జచ్చుట మేలు
విశ్వదాభిరామ వినుర వేమ.

ఆ. పూజకన్న నెంచ బుద్ధి నిదానంబు
మాటకన్న నెంచ మనసు దృఢము
కులముకన్న మిగుల గుణము ప్రధానంబు
విశ్వదాభిరామ వినుర వేమ.

పాతాళయుద్ధమున అవార్యశౌర్యకార్యధుర్యుఁడును పరమర్మభేదనోపాయధౌరేయుఁడును అనన్యసామాన్యశేముషీమంతుఁడును నిజజాతీయులకు సువ్యాప్తముఁడును అతిసూక్ష్మబుద్ధిబలపరాక్రమములుఁ గలిగి, ఆఱుమూరల ఎత్తును ఆజానుబాహుఁడునై చూపఱకు మరుఁడై తోఁచుచున్న చంద్రారెడ్డిని సుందరసింగ్ తనప్రతాపానలమున దహించెను. ఎవనిని ఆపితూరిదారు శ్లాఘ్యకోలగా నమ్ముకొనిరో ఎవనిపరాక్రమము నణంచి చెలరేఁగి విఱ్ఱవీఁగిరో ఆరెడ్డికులజులచంద్రుఁ డస్తమించెను. అస్తమించెను. దొరను జూచిన దొంగచందమున చంద్రుని యా వెలవెలపాటును జూచియే కాఁబోలు, నింతవఱకును గ్రిందు మీఁదు గానక కెరలిపడుచు మినుకుమినుకుమను నాచిఱునక్షత్రములు కూడ రవిచవిని దమతమ కాంతిపాటవములఁ దప్పి ఎటులో మాయమైనవి. ఇఁక నా నక్షత్రవీథి నొక్క నక్షత్రమైనను లేదు. ఆభానుమండలమున నేమూలఁ జూచినను అంతటను ఆప్రభాకరుని యమోఘానలమే దిఙ్మండలమునఁ బ్రకాశింపఁదొడఁగెను. అల్పులఁ గూడి యమితానుభోగములఁ బొందు. నక్షత్రుని యాస్థానమున సకలశుభోదయనిధి యగు దివాకరుఁ డలంకరించెను. ఆరేయి యాచంద్రుని బొలియించిన ఆమఱునాఁడే ఆయనంతపురమునఁ గలెక్టరొకసభ గావించెను. అందాఁక దుర్గాసనాధిపత్యము వహించి యాతనికడ్డిపై పున వేఱొక శృం

గారాసనమున హెడ్ అసిస్టెంటు కలెక్టరువా రలంకరింప అటునిటుఁ బార్శ్వముల నుచితాసనముల సుందరశూరసింహాలశత్రులకు భీకరులుగను సభ్యుల కతిసంతుష్టాంతరంగులుగను పరివేష్టించియుండిరి. వారికెదురుగా నతిదూరమున చక్కని కుర్చీలపై బాలేసు మొదలగు ప్రభుభక్తిపరాయణులగు సేవకులును వారికివెనుక పౌరప్రధానులును చుట్టును వలయాకారముగా వేయఁబడియుండు బెంచీలపై కుడియెడమల వేర్వేఱుగ చూడవచ్చిన స్త్రీపురుషులును కూర్చుండిరి. ఇంకను వారికి వెనుకను ప్రక్కలను ఎటుఁ జూచినను మనుజులరాపిడిఁ గలిగి పురమధ్యమున నున్న యా మైదానమంతయు "ఏదీ? ఏదీ? ఏఁడి కలెక్టరు? అని కలెక్టరేమిచెప్పునో యనునుత్సాహముతోఁ ద్రోసికొనుచుఁ ద్రొక్కులాడుకొనుచు జనము నిండి నిబిడీకృతమై యుండిరి. పౌరులెల్లరు నాబాలగోపాలము నందఱు విచ్చేసిరి. మధ్యమధ్య గొల్లు మణఁప ప్రయత్నించుపోలీసువారి నివారణలనైన గమనింపక, అందఱిచూపులు ఆశ్వేతశరీరునిపైఁ బ్రసరించుచుండినవి. ఒకప్రక్క గుభగుభయనుధ్వనులు మఱొకప్రక్క మాటలకలకలారావములు వేఱొకప్రక్క అల్లరి నడంప గద్దించు పోలీసువారి అట్టహాసపుఁ గేకలు అచ్చటచ్చటఁ జంటిబిడ్డలయేడ్పు లివియన్నియుఁ గలిగి అది యొక సంతయో యని తోఁప జేయుచుండెను. కొంతసేపటికి హెడ్ అసిస్టెంటు కలెక్టరు పెద్ద కలెక్టరువారి ఆనతిని లేచి నిలువఁబడి మాటాడవలదని చేసైగఁజేసి ఇట్లు చెప్పదొడఁగెను:

"సభ్యులారా! నేటిదినము శ్రీకలెక్టరువారేల సభ గావించుచున్నారో మీలో చాలమందికిఁ దెలిసియే యుండు నని అనుకొనుచున్నాఁడను. చెప్పుదురు—"గంగలేనిదేశము చెడినది. రాజులేని దేశము చెడినది. అప్పిచ్చువారు లేని గ్రామము చెడిన" దని ఏదేనికైనను ఎవఁడేని యొకఁడు మొనగాఁడుగా నుండనిచో నిఁక నాజనాంగముయొక్క గాని మూకయొక్క గాని గతి యెట్లుండునో వేఱే చెప్పవలయునే? దండునకు మొనగాఁ డుండనిచో సాగు టెట్లు? ఒక కుటుంబమునకుఁ దండ్రి లేనిచో దారపుత్రాదులకుఁ గలుగుగతి యెట్టిదో క్షణమాత్ర మాలోచింపుఁడు. ఎట్టిమూకకైన నొకప్రధానుఁ డుండియే తీరవలయును. లేనిచోఁ గలుగు నష్ట మొకఁ డేటి కొకఁడు కోటికిని దీయును. నేను వచించునది వేఱొకని కసమ్మతము కావచ్చును. వేఱొకఁడు వచించునది నా కసమ్మతము కావచ్చును. కావుననే చెప్పుచున్నాను. దేశమునకు రాచటిక మత్యంతోపయుక్తము. ఇవన్నియు మీకు తెలిసిన సంగతులే యైనను నేనిట్లు నొక్కి చెప్పుటకుఁ గల కతము రాఁ జింతముఖ్యుఁ డనియు రాచటిక మత్యంతావశ్యక మనియు రాచటికమన్న బుద్ధిజ్ఞానముల కాలవాలమై శక్తిమంతుఁ డైననే కాని వేఱొకరి కది అలవి కాదనుటది మీకెల్లరకును దెలిసినవిషయమే. అయినను ఈదేశనివాసులగు రెడ్డికులజులు మంచిచెడ్డల నాలోచింపక తమ వైయధికారుల కెదురుతిరిగిరి. కాని వారొనర్చిన అయుక్తవిధేయతకు ఫలము వెంటనే లభించెను. వారీదేశకాలానుకూల్యమును తెలుఁగు తెలిసియున్నవారు కావునను మా కవియన్నియుఁ దెలిసియుం

డక పోవుటచేతను వారున్న తావులను వెదకి కనుఁగొనుట కిన్ని దినములు పట్టెను. గవర్నమెంటువారివల్ల తా మేదే నొకయీవిని బొందఁగోరినయెడల నెట్లప్రకార మధికారులు నియమింపఁబడి యున్నారు. అర్జీలమూలముననో లేక చెప్పుకొనుటవల్లనో వారు తమ సంగతుల నధికారులకుఁ దెలుపుకొనవచ్చును. పోలీసువారిమూలమునఁ గాని మఱి యేయితరులవలనఁగాని మీ కేదేని యొత్తిడి కలిగినచో దానిని వెంటనే తెలియఁజేసినచో మేము సరిచేయుదుము. అంతియ కాని ఎవరితో నేమియుఁ జెప్పక ఎదురుతిరుగుట వారికే నష్టము. కాని వేఱేమియు కాదు. ఇంగ్లీషువారీ హిందూదేశమునకు వచ్చినపిదపఁ గల రాజ్యాంగమునకును అటకు ముందున్న రాజ్యాంగమునకును, హస్తిమశకాంతరము కలదు. ప్రజాపాలనమునం దింగ్లీషువారు సూక్ష్మజ్ఞానులు; అతిసమర్థులు; దయాసత్యశౌచాదిగుణములకు నిలయులు; ధర్మస్వరూపులు; శూరత్వమునం దతిప్రజ్ఞాధురీణులు. దేవతలే మానవరూపముఁ దాల్చి లోకమును బాలింప నేతెంచిరో యన నొప్పు. ఈ నీతికోవిదులగు మహనీయుల పాలనమును బొగడ నావల్ల నగునే? వీరివల్లనే కాదే ఇదివఱ కెన్నఁడునుఁ బొందనిహాయి నిప్పు డనుభవించుచున్నారము? అయినను ఎవరికేనియు మంచి తెప్ప చెడుగే సంభవించుచుండును. ఇందుకే "న్యాయమునకు కూ డెక్కుడిద"ను లోకోక్తి ఉత్పన్నమయ్యెను. తెలివిలేని మూర్ఖులు కొందఱు చెప్పుదురు: "ప్రజలవద్ద పన్నులు గైకొందురు. అయినను మాకా సౌఖ్యము లే దీసౌఖ్యము లే"దని. ఎన్ని సౌఖ్యము లిచ్చుచున్నను తృప్తి లేదు. అయిన నింక నేసౌఖ్యము కోఱుదురో అని తమ అభిప్రాయములు యావత్తును వెలిపుచ్చినచో కాని ఒకరి అభిప్రాయము లొకరి కెట్లు తెలియును? ఇతరులకన్న రాజ్యాంగమువారు తెలివిగలవారు. నా రడుగు మనవులు ఉచితములైనచో నిస్సందేహముగా వారు జరుపుదురు. కాకున్న నవి అమలులోనికి రానేరవు. ఎవఁడైన నొకఁ డొకరిద్దఱకు జవాబులు చెప్పఁగలఁడు. కాని పదిమందికిఁ జెప్పుట కష్టతరమే. అట్లయిన పాలకు లెన్నికోట్లజనులకు జవాబులు చెప్పవలసినవారై యుందురో ఒక్కింత యోజింపుఁడు. ఎవఁడైన నొక్కఁడు దండఁ దృప్తిపఱుపలేఁడని నేను చెప్పనక్కఱయే లేదు గదా? ప్రతిమానవునకును దైవభక్తి ప్రధానము. అది లేనివాఁడు పశువుతో సమానుఁడు. రాజభక్తిలేనివానికి దైవభక్తియు సున్న. దృశ్యుఁ డగు మానవుని ప్రేమింపనివాఁడు అదృశ్యమగు దైవమును ప్రేమించు ననునది అబద్ధము. అధికారులు మీ కన్యాయ్యము చేసినయెడల అధికారులనే అడుగవలయును. కాని నోరెఱుంగని అన్యులే మొనర్చిరి? ఇట్టివారి క్రూరత్వమే వారిని మొత్తెను. ఇప్పుడీరాజద్రోహుల నంటఁబట్టుకొంటిమి. ఇఁక నచిరకాలములోనే మీ కారాజద్రోహుల కగుగతి కనఁబడఁగలదు.

ఇట్టి ద్రోహబుద్ధి చదువెఱుంగని పశుప్రాయులలోనే కాదు. చదువుగలవారిలోనుఁ గలదు. వేయేల? 'వానిసొమ్ము తిని వానిరొమ్మునే గ్రుద్దె' నన్న సామెతప్రకారము ఇట్టి

వారు మాలో నున్నారని చెప్పుటకు మాకే సిగ్గగుచున్నది. ఇట్టి విశ్వాసఘాతుకుల కేమి చేసినను పాపము లేదు, మేమేల ఇటకు వచ్చితిమి? నిర్దోషులగు మీప్రాణములకు మాప్రాణముల నడ్డుపెట్టవలయు ననికాదే? ఎక్కడ ఏరాయి గలదో ఎక్కడ ఏనూయి గలదో ఎవరి కేమి తెలియును? అందుచేత మాలోనే పెక్కురు మడిసిరి. మార్గదర్శులను పెట్టుకొనుటకు మాకు నమ్మకము చాలినది కాదు. ఈయుద్ధమున మా కెక్కు వసాయ మొనర్చిన రాజభక్తవరులగు శ్రీ బాలేసు గారికిని సింహగిరిస్వాములవారికిని మా లెక్కలేని వందనములు. ఇంకను గొంచెముసేపటికి వారు చేసిన మహోపకారములు మీకును విశదమగును. బాలేసుగారిట నే కూర్చుండియున్నారు. సింహగిరిస్వామిగారీసభ కింకను రాకుండుటకు కతం బేమో తెలియదు. ఆయన నిటనుండియే కనఁబడుటలేదు. మీలో ఎవరైన నా మహోపకారిని గాంచియుండిన మేమాయనను గారవించుచున్నట్లు చెప్పుఁడు" అని చేరుమాలును జేబునుండి తీసి ముఖము దుడుచుకొనుచు; అంతటను గరతాళధ్వనులు చెలరేగుచుండ విలాసముగ కూర్చుండెను.

రెండవ భాగము

హెడ్ అసిస్టెంటు కలెక్టరు కూర్చుండగానే, జిల్లాకలెక్టరనుజ్ఞాతులై కొందఱు భటులు సాయుధులై బంధింపఁబడియున్న ఇద్దఱు ఖైదీలను సభామధ్యమునకుఁ దోడి తెచ్చిరి. అయ్యిరువురిలో నొకఁడు దీనానుఁడై శిరస్సుఁ గ్రిందికివంచియున్నను కనుబొమలంతగా లేక పొడుగాటి బక్కపలుచని యా మనుష్యుని అందఱు ఆనవాలుపట్టఁగలిగిరి. మా చదువరులును అతనిని "రాఘవేంద్రరావు" అని గుర్తించియే యుందురు. అంతగొప్ప ఉద్యోగస్థుఁడు ఖైదీ ఎట్లయినాఁడు? చదువరులారా! తొందరపడకుఁడు. ఇప్పుడతని విచారింపఁబోవుచున్నాఁడుగదా? ఇంచుక ఓపిక కలిగి వినుఁడు. మీవలెనే సభికులును చూచుటతోడనే ఆశ్చర్యముతో నిండుకొనిరి. "అందుచేతనే అతఁ డింతవఱకు కనఁబడలేదను వారును, ఈఁడే అందరికన్నా పైయుద్యోగస్థుఁడుగానుండె. ఈఁడి కేటి ఈరిమ్మతెగులు? అనువారును "రాత ఏలాగున్నదో ఆలాగ్ జరిగితిద్ గాని ఇంకొక మోస్తరేంకి అతిది మూడవోయ్? అని అనువారును అయిరి. అందుఁ గొందఱు దొంగను బట్టఁబోయి దొరే దొంగయ్యేడు" అని పండ్లిగిలించి పకపక నవ్వుచుండిరి. ఆయిద్దఱిలో మఱొకఁడు మేఘనాథరావని మేము చెప్పనక్కఱయే లేదు. అతనిముఖమండలమున భయవ్యసనము లేశమైనను లేక గంభీరతగలిగి యుండెను. కలెక్టరు మేఘనాథరావునుఁ జూచి "నీ తండ్రిస్థితిగతులను గూర్చి మేము తెలిసికొనవలయును. కావున చెప్పుము." మేఘనాథరావు ఆవిషయమునుగూర్చి నేను చెప్పుటకు మునుపు ఒకచిన్నమనవిని చేయఁగోరుచున్నాను. నా తండ్రి చంద్రారెడ్డి యొకగొప్పచదువరి కాకున్నను యొక క్రైస్తవబోధకుని సాహాయ్యా

మున కొంచెము నేర్చుకొని ఆవిద్య నాతఁడభివృద్ధిఁ గావించుకొని తన్మూలమున తనదిన చర్యను వ్రాసికొనఁ గలిగెను. చిత్తమయ్యెనేని దానిని ముందుగాఁ దెప్పించుకొనుఁడు. ఆమూలమున మీకు కావలసినసంగతులు తెలియఁగలవు. అటుపై నేమైన నున్నచో నేను చెప్పెదను." వెంటనే కలెక్టరు దానిఁ దేఁబనిచి ఈలోపుగ నాతఁడు రాఘవేంద్రరావు సంగతి నింకను విచారింప సమకట్టి హెడ్ అసిస్టెంటు కలెక్టరుతో "అయ్యా! ఇతనిఁగూర్చి మీరు చెప్పు సమాచార మేమి? దయచేసి చెప్పెదరా?" అని సగౌరవముగా నడిగెను. హెడ్ అసిస్టెంటుకలెక్టరు వెంటనే లేచి ఇట్లు చెప్పఁదొడఁగెను:

"రెండవసారి పటాలములు నాశనమైన ఆదినమున కోటయ్య అను పేరుగల ఒకఁడు నాయొద్దకు వచ్చి, 'అయ్యా పితూరిదార్లిందే యున్నారు. తమకిష్టమయ్యెనేని నేను వారిని పట్టుకొనుటకు మీకు మార్గదర్శినిగా నుందు' ననెను. నేను వెంటనే 'సరే అట్లే. నీవు పట్టియీయఁగలిగినయెడల నీవు మంచిబహుమానముకూడ పొందఁగల' వంటిని. బాలేను రాఘవేంద్రులతో నీసంగతిని ఆలోచింప వారు సమ్మతించిరి. ఆరాత్రియే కోటయ్య తావునకు వెళ్లి ముట్టడించితిమి. వారు చేసి ఉంచుకొనిన ఆరాత్రి మాటసంగతి మాకు ముందుగానే తెలియక ఉండినందున మనకే కొంత నష్టము కలిగినది. అట్లప్పుడిరువాగులవారికిని యుద్ధము జరుగుచుండ, నాదగ్గఱ నున్న కోటయ్యారాఘవేంద్రులఁ దిలకించితిని. కాని వారు లేరు. పిలిచితినిగాని, వారిజాడయే నాకు తెలియలేదు. తత్క్షణమే ఇద్దఱటనుండియో వచ్చి నన్ను గుఱ్ఱమునుండి బలవంతముగా పడలాగి, నాతావున శవము నొకదాని నునిచి, వనొక్క చెట్టుక్రిందికి లాగుకొని, పోయి 'అదిగో ఆచెట్టుక్రింద కూర్చున్నవాని తమాషాను పరికింపు' మని చెవిలో చెప్పిరి. నేను వెంటనే ఉలికిపడి, వారెవరా యని ఇద్దఱిముఖములనుఁ జూచితిని. వారిద్దఱిదిగో ఇట నున్న, సుందరశూరసింహులే. నేనును వారు నాచెట్టుక్రిందివానియొద్దకు నెమ్మదిగా ప్రాఁకిపోయి, ఆతనిచర్యలను చూచితిమి. అతఁడు తనతుపాకి నెత్తి రెండుమూడుసార్లు నాగుఱ్ఱముపైనున్న శవమును వేసెను గాని విధివశమున తుపాకి అవయవములలో నేదో చెడిపోయి యుండినందున అది ప్రేలక పోయెను. తర్వాత మఱొకసారి, అతఁడు తుపాకి వేయనెంచి, దాని గలగల లాడించి జేబున నున్నతూటా తీసి అందుపెట్టి కొట్టెను. ఈసారి తుపాకి ప్రేలెను. గుండు సరిగా శవమునకు తగిలెను. దీనినంతను నిదానించి చూచుచున్న నాకధికకోపము కలిగి, వాని చంపుటకన్న ప్రాణముతో పట్టుకొనుట మేలని యెంచి, అతనిపైఁ బడి అతనిముఖమును గాంచితిని. అతఁడెవరు? అతఁడే ఈరాఘవేంద్రరావు. మేమిరువురము నిట్లు పెనఁగులాడుచు, సహాయమునకై సుందరశూరసింగులఁగూర్చి చుట్టుఁ బరికించితిఁ గాని వారు లేరు. ఆతరువాత శిఖామణి కొందఱుభటులతో నచ్చోటికి రాఁగా వారిసాయమున ఈరాఘవేంద్రుని గట్టించి, పట్టుకొనివచ్చి చెఱ నిడితిని." అని చెప్పి కూర్చుండెను. వెంటనె వారికు గౌరవముగానో లేక దొంగకు అపహాస్యముగానో చప్పట్లు మ్రోఁగెను.

జ.—కలెక్టరు రాఘవేంద్రరావును జూచి, "నీవేమి చెప్పుకొందు" వని యడిగెను.

అతఁడు, ప్రజల కభిముఖుఁడై యిట్లు చెప్పసాగెను: "ఆర్యా, తెగించినవానికి సముద్రము మోఁకాటిలోఁతని వినరే? రానున్న దేమో రాకేవచ్చెను. ఇఁకను భయపడి ప్రయోజన మేమి? నా కావంతైనను భయము లేదు. ఇది యంతయు స్వయంకృతాపరాధమే గాని వేఱుకాదు. మానవమనస్సు అస్థిరము. ఎవఁడైనను తన మనస్సును తానే నమ్ముకొనుటకు కూడ వీలు లేదని నే నిందువల్ల నేర్చుకొనుచున్నాను. నే నారంభమునుండి దేని సాయమున నభివృద్ధికి వచ్చితినో ఏది నాకారంభమునుండి మేలే ఒసఁగుచుండెనో దేని మూలమున నే నీదశకు రాఁగలిగితినో దేనిపై నా కధికశ్రద్ధాభక్తులు కలిగియుండెనో అట్టి యాగవర్న మెంటువారికే నేనే ద్రోహముచేయఁదలచితిని. 'ఎంతచేసినవాని కంతఫలమే గాని, చింతయేటికి రామకృష్ణా' యనునట్లు ఎవఁడు చేసినపాపఫలము వాఁ డనుభవింపక తీఱదు. సర్కారువారిపంపున నేనును హెడసిస్టెంటు కలెక్టరువారును ఈసుందరశూరసింగుగార్లును ఈపితూరిదార్ల నడంచుటకై ఇందు వచ్చితిమి. నేనును శూరసింగుగారును పోలీసు ఇన్స్పెక్టరులము. సుందరసింగుగారు సబ్ఇన్స్పెక్టరు కలెక్టరువారు రంపచోడవరప్రాంతములకు పోయినప్పుడు మేము ముగ్గురము మాత్రమే మిగిలిన సిబ్బందితో నిట నుంటిమి. మే మీయూరు చేరఁగానే ఇట నున్న క్షామాతీ భోజనపు హోటలులో మేము ముగ్గురమును బ్రవేశించితి మని నేను ముందే చెప్పవలసియుండినది. సిబ్బంది కంతటికి మేము ముగ్గురమే అధికారులము. అందుఁ గల లోటుపాటులను సరిచూడవలసినభారము మాయది. ప్రతిదినము మేము మాపారావాండ్ల నతిజాగరూకతతోఁ జూడవలసినవారమై యుండఁగా నే నొకదినము బాగుగా త్రాగి ఒళ్లు తెలియక నా డేరాయందు పండుకొంటిని. అంతే నాకు తెలియును. ఆతరువాత నేను లేచిచూడ అనంతపురమును మా సిబ్బందియును దహింపఁబడియుండుటఁ గనుఁగొంటిని. వెంటనే ఒకభటుని పిలిచి యడుగ వాఁడు జరిగినసంగతి నంతయు చెప్పివైచెను. సుందరశూరసింహులగతి నాకు తెలియులేదని వాఁడే చెప్పినందున నేను సుందరశూరసింహుల నీసంగతినిగూర్చి యడిగితి. వారు 'మేము పురశోధనకుఁ బోయియుంటి' మని వాక్రుచ్చిరి. ఇంతలో నే నీగ్రామమునకు వచ్చినది మొదలు ఇదివఱకు దేని నేను పెండ్లాడవలయునని ఆశించియుంటినో ఆనాకన్నుల అటుకు విచ్చేసి, దరిలేని యోచనాసముద్రమున మునిఁగియున్న నా కొకదరిఁ జూపించెను. ఆమె యిట్లనెను: 'మీరు త్రాగి తందనాలాడిన దెవరికి తెలియదు. నే నందఱి నడిగి కనుఁగొంటిని. అదిమాత్రమే గాక మీరీ నేరమును సుందరశూరసింహులపై మోపి

ఏల తప్పించుకొనఁగూడదు? వారు 'మేము పురశోధనకుఁ బోయి యుంటి'మని చెప్పి కొన్న మాటయు నబద్ధము. ఆదినము శూరసింగు సాయంకాలము వేగమే ఎటకో పోయి చాలసేపటికి తనతమ్మునిఁ గూడ రమ్మని చీటి వ్రాసెను. నేను వారు మాటలాడుకొనుచుండఁగా చాటుననుండి వింటిని. వలయు నందురేని పదియిరువదవనంబరు మాధవరావను పోలీసువానిఁ గూడ పిలిచి అడుగుఁడు. వాఁడే వారితోఁ జనినది. నాబుద్ధిచాకచక్యమున నాచీటిని గల సంగతులను కూడ గ్రహించితిని. అందాతఁడు తన తమ్మునిని 'ఎవరో యొక సన్న్యాసితోఁ గూడ నీవు నతఁ డెక్కడికి పోవునో అక్కడికి పోవలయును.' అని ఆజ్ఞాపించుచు వ్రాసెను. వారిటుక పితూరివారిని వెదకి పట్టుకొనుటకు రాలేదు. పిల్లలను వెదకి పట్టుకొనుటకు వచ్చిరి. సుందరసింగట్లే తన యన్న యానతి ననుసరించి పురతటాకమున కావలియున్న యొక చిన్న పూరియింటఁగల సుందరి యను బాలికను సమావేశించెను. ఆదినము వీరెవ్వరు లేకుండుట గాంచి కావలివా రెక్కడివా రక్కడనే పండుకొని నిద్రించిరి. చూడుఁడు. స్త్రీ యెంతపనినైనఁ జేయనోపు నని నే నింతకాలమున కిప్పుడు గ్రహించుచున్నాను. మఱియు నామె యిట్లనెను: 'నీవు నన్ను మాటిమాటికి పెండ్లాడు, పెండ్లాడుమని బలవంత పెట్టుటేల? నీమదినున్న ఈకోరికను నెరవేర్పవలయునని నేనును పరమకౌతూహలాయత్తచిత్తనై యున్నాను. కాని ఈనీకోరికను నెఱవేర్చుకొనుటకు ముందు నాదొక కోరిక యున్నది. దాని నెఱవేర్పవలయునని నాప్రార్థన. అదియును నీమేలునకే కాని వేఱుకాదు. నన్నును నీతోడిపనివాండ్రను చంప నుద్యమించుచు నావివాహమున కాటంకముగా నున్న సుందరియొక్క తండ్రిని కడతేర్పవలయును. లేనిచో నిఁక నీకు నాకు నీలోకమున వివాహము కానేకాదు. ఆదినము నీవు త్రాగి పడియుండుటయే శ్రేయస్కర మయ్యెను. నీవు బయటికి వచ్చియుండినయెడల ఈపాటికి కాలుని కతిథివై యుందువాఁడవే. ఆపెతండ్రి సుందరశూరసింహులను మంచితనముచేతను నిన్ను బలవంతముచేతను మట్టుపెట్టఁదలఁచుచున్నాఁడు. అతఁడే చంద్రారెడ్డి కుడిభుజము. పురమును పరశురామప్రీతిఁ గావించిన దతఁడే. అతనిపేరు మోహనరెడ్డి. అతఁడు నన్ను బలవంతమునఁ బెండ్లాడ నుద్దేశించుచున్నాఁడు. కాని నామనసు ఎన్నివిధముల నాతనిపైఁ బోక నీవు వచ్చినది మొదలు నీమీఁదనే యున్నది. నే నేమి చేయఁగలను? అతని మొదటిభార్య గతించి రెండేండ్లయినది. నేను నిన్ను కామించిన సంగతి నెట్లో తెలిసికొని సుందరి అతనితోఁ జెప్పివేసినది. అది మొదలుకొని అతఁడు నిన్ను కడతేర్పవలయు ననియే విశ్వప్రయత్నములు చేయుచున్నాఁడు. నీ వతనిని చంపఁదలఁచినను నీ కతఁడు చిక్కుట దుర్లభము. కలలోని మాట. అయినను నీ విట్లే యశ్రద్ధగ నుంటివేని ఇంకను రెండుమూఁడుదినములలో నీ ప్రాణములు పోవుట నిక్కము. నా చెప్పెడిప్రకారము చేసితివేని అన్నియుఁ జక్కపడును. ఇరుదు కొక్కటే దారి. నీవి

నారినిఁ బోయితివేని సఫలుఁడ వగుదువు. దాని కొకసూత్రము గలదు. అసాధ్యబలునిఁ జంపవలయునన్న, మంచితనముచేత సాధింపవలయును. అట్లును సమకూడకున్న అతనియన్నను అస్థిరవ్యసనములతో నింపఁజాలు నేర్పరి యొక యప్రియం బొనర్చితిమేని చావక మానఁడు. నేను జెప్పిన యీరెండుపద్ధతులలో మొదటిది మన కంత అనుకూలము కాదు. కాన రెండవపద్ధతినే యవలంబింపవలయును. సరి అట్లయిన నతనికి అప్రియం బెట్లొనర్చుట? అతనికి ప్రాణముకన్న మిగుల ప్రియమైన దేది? నిజముగా నతనికి ప్రాణసమానమైనది అతనికుమారితయే. ఆసుందరిని మనము చంపితిమేని అతఁడు తనకుఁ దానే మనోదుఃఖమునఁ గృశించి చచ్చును. లేదా మన మీసుందరి నొక్కచో దాఁచి తండ్రికిఁ గబురంపిన నతఁడు వచ్చి మనకుఁ జిక్కిపోవును. ఆగ్రుడ్డిదాని వదలి నాతఁ డొక్కనిమిషమైన నాగఁడు. ఈరెండే ఇందునకు తగినమార్గములు' అని చెప్పెను. అతఁడు రాజద్రోహి వధార్హుఁడు అగుటచే ఈమాటలు నాకు అమృతోపమానము లయ్యెను. 'సుందరిని చిక్కించుకొనుటెట్లు?' అని ఆమె నే నడిగితిని. ఆమె 'అది ఎంతమాత్రపుపని? సుందరసింగ్ వ్రాసిన ట్లొక ఉత్తరమును తయారుచేసి అటకుఁ బంపుము. తీసికొనుపోవువాఁడు మాత్రము కొంచెము తెలివితక్కువవాఁడుగా నుండవలయును. లేనిచో, కార్యము వేఱువిధముగా నడుచునేమో ఎవరు కలఁ గనిరి? రాత్రివేళ ఆమెను ఒకరహస్యస్థలమునకు రమ్మని ఆ ఉత్తరముద్వారా కోరుఁడు. తన ప్రియునిసమావేశమునకు ఎప్పుడెప్పుడా యని ఉవ్విళ్లూరుచుండును గాన నామె ఈమాటకు తప్పక సమ్మతించును. ఈలోపుగా మీరే కొందఱు మనుష్యుల నాయత్తపఱచి ఆస్థలమున నుండ నేమించితిరేని వారామె ననాయాసముగఁ గడతేర్పఁగలరు. మీరుమాత్ర మాసమయమున నాస్థలమునకు పోకుండుటయే సర్వోత్తమము. ఏమో ఏది ఎట్లుగా వచ్చునో?" అని ఉపాయము చెప్ప, నే నట్లే యొకలేఖను సుందరసింగుగారు లిఖించినట్లు లిఖించి ఆమెచేతనే ఏర్పఱుపఁబడ్డ 'పిచ్చివాఁ'డను పేరుగలవానిచే సుందరికిఁ బంపించి ఆదినము మనుష్యుల నాయత్తపఱచుకొని అటకుఁ బంప, వారామె రా వేగమే పట్టి బంధించి యొక అందలమునై నెక్కించి పురమునకుఁ గొంచెము దూరముననున్న అయ్యారణ్యమునకుఁ గొంపోయి, అటనున్న తమదేవతకు బలియీయనుద్యమించిరి. కమల నన్నటకు పోవద్దని బోధించియుండినను నే నామెను వారొనర్చుపనులనుఁ జూడఁ గుతూహలుఁడనై అటకుఁ బోయి కాగడాల వెలుతురున విగ్రహమున కెదురుగఁ బండుకొనియున్న ఆయమదివ్యముఖము కోటిసూర్యప్రభాభాసురంబుగ జాజ్జ్వల్యమాన మోహనాకారమై వెలుఁగుచుంటఁగని, యచ్చెరువడి గ్రుడ్డిదియని కమలచెప్పినమాట కల్లయని గ్రహించి 'ఔరా! ఇట్టి చక్కనిబొమ్మ ఈలోకమునఁ బడి తోఁగిన నిజముగా ఈలోకమున కొక గొప్పకొఱంత ఏర్పడును గదా?" అని అనుకొని ఆమె చచ్చుటకు మనసొప్పక, అంతకుమును నామె నెంతగాఁ జంపకలయు నని కోరుచుంటినో ఇప్పు డంతగ బ్రదికింపవలయు నని కోరితిని

గాని ఏమి చేయఁగలను? మనుష్యు లట్లు త్వరపడుచుండిరి. ఇఁక వారినుండి విడదీయుటఁ గడు నసాధ్యమని గ్రహించి ఎక్కడైన నా దారికి వచ్చెదరేమో? అనుకొని అంతవఱకైన నా త్రాగుఁబోతులాఁగుట అబద్ధమని గ్రహించి “నేను చెప్పువఱకు మీ రామె నేమియుఁ జేయవలదు. నాకు కొంత ధ్యానము కలదు. అది అయినతోడనే, సరే అని నేనందును. అప్పుడే మీ రామెను గడతేర్పుఁడు. అంతవఱకు మీరును ఆమెచుట్టు ప్రదక్షిణ మొనర్చుచు మంత్రములు పఠించుచుండుఁడు.” అని నే నల్లంతదూరమునకుఁ బోయి ఒక చెట్టుక్రిందఁ గూరుచుండి “నే నెట్లీసౌందర్యరాశిని రక్షించి పెండ్లాడఁగలుగుదునా?” అని ఆలోచించుచుంటిని. “కనీమె నెట్లయినఁ గాపాడి ఒక్కచో దాఁచియుంచి ఆమెజనకుని చంపవచ్చును. అప్పుడు దొరతనమువారివల్ల పేరును మర్యాదలును పారితోషకము, అన్నిటికి ముఖ్యముగా ఈమెను వివాహమాడుటయును, కలుగును. కాని ఈవిషయమున సుందరసింగునుగూడ చంపవలసియుండును. లేనిచో ఈమెకు నాపై మనస్సుపడు టెట్లు? అయినను ప్రథమకర్తవ్య మిప్పు డామెను రక్షించుటఁ గదా? ఎట్లు?” అని పలుపలువిధముల నాలో నేనే తర్కించుకొనుచుండ నామెచుట్టు మూఁగియున్నవారిలో కలకలము పుట్టెను. నేను తలెత్తి నిదానించి చూచునప్పటికి ఇంకను మినుకుమినుకు మనుచుండు ఆచిఱుదివ్వె వెలుఁగున ఆ క్రొత్తగావచ్చి గుంపునఁబడి హతమైనవాఁడు సుందరసింగని తెలిసికొని ఆశ్చర్యపడి ఇప్పట్టున మనుష్యులు సుందరసింగుతో కూడ చావవలసినవారై యున్నారు. వాఁడు చచ్చిననేగదా నాకాపిల్ల దొరకుట? వాఁడు తప్పించెనేని దామే మృత్యుముఖమునఁ జొచ్చుచుండ మనమేల ఆమధ్యఁ జొరఁబడి మనలను మనమే గుర్తించుకొనవలయును? వేఱెవ్వరైన నాతో వచ్చియుండిరేని గుర్తించుదురుగదా? గుర్తించినను గుర్తింపకున్నను ఆత్రాఁగుబోతులు కన్నుమిన్నుఁగానక నన్నుఁగూడ ఆగలిబిలిని జంపినను జంపుదురు. ఎవరు నమ్మెదరు! అని యుద్దేశించి నేనటనే యుంటిని. ఎట్లయినను సుందరుని అప్రతిమానశౌర్యాగ్నికి ఎందఱో దహింపఁబడకపోరు. ఎందఱో అననేటికి? అందఱు దహింపఁబడఁగలరు. ఒకవేళ ఒకరిద్దఱు మిగిలినను, నేను వారి నేదో ఒకవిధముగాఁ బాఱఁజేయుదును. అలసియున్న సుందరసింహుని వారే కడతేర్పఁగలరు. అట్లు కాకున్న నేనే చంపుదును.” అని నే నాలోచించుకొని యుంటిని. కాని నే ననుకొన్నట్లుగాక గుంపున ననేకులు కూలసాగిరి. సుందరసింహుఁడే మిగులుచున్నట్లు కనఁబడెను. ఇఁక నందఱు చచ్చిన సుందరసింగును జంపువా రెవరు? అట్లయిన నాపంట పండు టెట్లు? కనుక సుందరు నిప్పుడే చంపి, మిగిలినవారి నేదో ఒకవిధముగా భయపెట్టి పాఱఁజేసి పిల్ల నెత్తుకొని పాఱిపోయెదఁగాక” అని అనుకొని, వెంటనే సుందరసింహునిపై నుఱుక నుద్యమించితిని. కాని ఎవరైన నన్ను గుర్తింతురను భయముమాత్రము నన్ను వదలకుండెను. అప్పుడు మొదటికి మోసమగును గదా? అని అనుకొనుచు ఏమియుఁ దెలియక ఉండి, కడ కొకతలంపు దోఁచి

నేనిక్కడ ఉండియే ఏల సుందరసింహుని చంపఁగూడదనుకొని తుపాకి నెత్తి గుఱిపెట్టి కాల్చితిని. కాని ఆక్షణమే, ఇంకఁ గొంద ఱెందుండిరో వచ్చి ఆదొంగలకు సహాయులైరి. నేను వెంటనే వీరును అందు చేరినవారే అని గ్రహించితిఁగాని ఇంతలోనే ఎటనుండియో వేఱొకపురుషుఁ డశ్వారూఢుఁడై వచ్చి క్రొత్తగా చేరిన సుమా రిరువదియైదుగురు దొంగలలో దగ్గఱదగ్గఱ ఇరువదిమందిని అప్పుడే యమలోకమున కంపి, బంధింపఁబడి నేలపై నున్న ఆయబలను, ఎత్తుకొని ఎటకో పాఱిపోయెను. దొంగ లింకను సుమారు ముప్పది మంది యుండిరి. నాకే ఆశ్చర్య మయ్యెను. దొంగలనాయకులగు దుర్గయ్య వెంటయ్యల తెలివి కాశ్చర్యపడితిని. కాని ఆక్షణమే శూరసింగుగారును కొందఱుపోలీసుభటులును తుపాకులఁ బ్రేల్చుచు వారిపైఁ బడ, చోరులందఱు పలాయితులైరి. సుందరశూరసింహుల కీవార్తను దెలిపినవా రెవరో ఆబాలగంధర్వస్త్రీ ఎవరో తెలియక ఎఱుఁగనటుగ వారితో ఇంటికి వచ్చి చేరితిని.

మూఁడవ భాగము

పురదహన మైనమఱునాఁడు శూరసింగుగారీసంగతిని కలెక్టరువారికిఁ దెలియఁ బఱుపవలయు నని నా కేయాలోచనయుఁ దోఁపక మనస్సు అస్థిరముగా నున్నందున అయ్యా నా కీదినము దేహ మస్వస్థముగా నున్నది. రేపాలోచించి వ్రాయుదమని ఆయనను పంపివైచి నే నొకవాలుకుర్చీపైఁ గూర్చుండియుండ, నే నింతకు మునుపు చెప్పినట్లు కమలవచ్చి నన్నీదరిఁ జేర్చెను. అందుచే ఆమఱునాఁడే మేము మువ్వురముఁ గూడుకొని కలెక్టరువారి కీసంగతులను దెలియఁజేయవలయు నని యోచించుచున్నతఱి ఒకపురుషుఁడు వచ్చి “నేను కలెక్టరువారి రాయబారి ననియు నే నీపనిలో నాయంతట నేనే క్రొత్తగా కుదిరితిననియు తనపేరు ధీరసింగనియు నుత్తరము వ్రాసినచో కీడు మూఁడును కావున నుత్తర మేమియు లేక నోటిమాటలతో నామాటలుగా చెప్పి వారి బాగోగులఁ గనుఁగొని రమ్మని నన్ను కలెక్టరువారు పుత్తెంచి రనియు నే నీదేశపుస్థితిగతుల బాగుగ నెఱిఁగి యుండుటచేతను నమ్మకముగలవాఁడ నగుటచేతను ఆయన నన్నే పంపె” ననియు చెప్పి కలెక్టరువారియొక్క విజయవిలాసమును చక్కఁగా పూసగ్రుచ్చినట్లు చెప్పి మావద్దనుండి కాగితమును గొనిపోయెను. నేను సుందరశూరసింహులపై నేర మారోపింపనెంచి వేలువేలుగా కాగితములు వ్రాయవలయునని పట్టుపట్టి సఫలీకృతుఁడనైతి. నేను కోరినప్రకారముగా నే కతిపయదినములలో నాకు కలెక్టరువారియొద్దనుండి ఉత్తరము వచ్చెను. అందు కలెక్టరువారు నా కధికారమొసంగుచు “నే నిప్పుడే వచ్చుటకు వీలులేదు. ఇంకను గొన్నిదినము లిందేయుండి ఇచ్చటిస్థితిగతులఁ బరీక్షించి మఱి వచ్చెద. ఈలోపుగా నీ వా రాజద్రోహులగు సుందరశూరసింహులను తగినట్లు విమర్శించి వారు ద్రోహు లైనట్లు బల

మైన రుజు వేదే నొకటి కనిపించినచో న్యాయచట్టప్రకారము వారికి ఉరిశిక్షను విధించుటకు అధికార మిచ్చుచున్నాఁడను. అపై నీవనుసరించినచట్టములను నీయేర్పాటులతో కూడ గవర్నమెంటువారికిఁ దెలియఁబఱుపవలసినవాఁడవై యున్నావు. ఒకవేళ నీ వది దీర్పనశక్తుఁడవై యుంటివేని నేను వచ్చునఱకు వారి నట్లే కావలిలో నుంచవలయును. అయినను వీనికన్నిటికి నీవే ఉత్తరవాదివని గ్రహింపుము. గవర్నమెంటువారియెదుట పౌరులను సభగావించి అందు న్యాయము తీర్పుము. ఇట్లే యధికారపత్రిక నిచ్చుటకుఁ గల కారణము. కుళ్లిపోయినవస్తువుల నింక నుంచుకొనుటచే అందువల్ల వచ్చున దధికనష్టమే గాని వేఱు కాదు. వారు నిజముగా ద్రోహ మొనర్చియుండినచో నాలుగువందలయేఁబదిమందికి పైఁగా అనేకుల ఉసురుల నూరక దారఁబోసిన ఆద్రోహుల నప్పుడే ఖండింపకపోవుటయే గొప్పతాపము." అని వ్రాసెను. సుందరసింగుగారెంతత్వరలో వచ్చిన నంతమేలని ఉద్దేశించుకొనుచుండిన నాకీ ఉత్తరము మహదానందముఁ గూర్చెనని వేఱే చెప్పఁబనిలేదు. ఈయుత్తరము నాకు ముట్టినప్పుడు సుందరసింగుగారు జబ్బుగానుండిరి. అందుచేత జబ్బులోనున్నప్పుడే నాయధికారము నుపయోగించుటకంటె బాగైనపిదప నుపయోగించుటయే శ్రేయస్కరమని యెంచితిని. కారణమేమన, బహుశః ఇతఁడీ జబ్బునఁ దప్పక మరణించును. అట్లయినచో తనకై తానే చచ్చుచుండ మధ్య మన మేల చొరఁబడి కలెక్టరు ఆజ్ఞను వెలిపుచ్చి 'కఠినుడు' అను నిందను దెచ్చి పెట్టుకొనవలయును? చావక బ్రదికిన ఈయధికారమును జూపింపవచ్చును. అయినను సుందరసింగుగారు చావక బ్రదికిరి. ఆయన ఆరోగ్యవంతుఁడగుచున్న దినములలో నాకు కనఁబడినసుందరినిగూర్చియు సుందరసింగుగారు జనుదెంచినవిధమును గూర్చియుఁ దెలిసికొనఁ బలుప్రయత్నములు గావించియు నిష్ఫలమనోరథుఁడనైతిని. అప్పుడాయనను బరామర్శించుటకు వచ్చినసుందరిని జూచి ఆశ్చర్యపడితిని. ఆదినము కాగడాల వెలుతురునఁ గనఁబడిన ఆసుందరిముఖమునకు నీసుందరిముఖము చాలభేదముఁ గనిపించుటయే నాయీయాశ్చర్యమునకుఁ గారణము. దేనినైనను నే నొక్కసారి చూచితినేని తదాకారమును నేను మరణపర్యంతము మఱచిపోను. ఎన్నాళ్లకుఁ గనఁబడినను గుర్తింపఁగలను. ఆరాత్రి గనఁబడిన సుందరి ఈసుందరి కానే కాదని నాకు బాగుగా తెలియును. అందుచేత నేనొకవేళ సుందరసింగుగారిని అన్యాయముగాఁ జంపఁబోవుచున్నాఁడ నేమోగదా? కమల కల్లదే. సుందరి గ్రుడ్డిది కాదు. రూపవిహీన కాదు. నే నప్పుడు చూచినదే సుందరసింగ్ కామిని యైనచో వీరిని జంపుట ఏపాటిది? ఏపదిమందికో లంచమిచ్చినచో వారే రుజువై నిలువఁబడఁగలరు. కాని కానన్న నిట్టి నిరపరాధుల నిష్కారణముగాఁ జంపినపాప మెట్లు భరింపఁగలను? ఇట్లు చేసినను నాకీలోకమున నైనను సుఖము కలుగునా?" అని భయపడుచుండుసమయమున కమలయే మరల వచ్చి నన్ను ధైర్యపఱచెను. "లేదులేదు. నీవె పొఱపడుచున్నాఁడవు. ఆ

రాత్రి కనిపించిన దీసుందరియుఁ గాను వేఱు కాదు. నేనుగూడ ఆమె గ్రుడ్డిదని నమ్మలేదు కాని ఇతరులాడుకొనుమాటల మీకుఁ జెప్పితిని." అని చెప్పెను కమల. అందుచే నేనే పొరపడితినేమో యని అనుమానించితిని. కావున నే నా సుందరిని జంపినది మొదలు సుందరసింహులని చంపియే తీరవలయును. ఆమె నే పెండ్లాడవలయును అని నిశ్చయించుకొని, సుందరసింగుగారు సంపూర్ణముగా బాగుచెందినపిదప, ఆయనను ఆయనయున్నను పట్టుకొని ఉరిమ్రాను నొద్దకుఁ గొనిపోయితిని. కాని ప్రజలందఱు గుమికూడి నన్నల్లరిపఱుపసాగిరి. నే నప్పటికి నామనస్సును జెదరనీయక వారి నురిదీయఁబోవుసమయమున, ఒకక్రొత్తపురుషుఁ డటకు వచ్చి నీప్రాణముకూడ పోఁబోవుచున్న దని, భయపెట్టి ఆనిమిషమున వారిని కాపాడెను. ఇంతలో ధీరసింగుగారును, లక్ష్మణుఁడును, రామారావునుఁ గనఁబడి కలెక్టరువారి ముద్రాంకితము గలకాగితము నొక దానిని జూపింప, నే నందున్న ప్రకారము విడిచిపుచ్చితిని. కాని యాక్షణమే, కామేశ్వరసుందరశూరసింహులును, ఈముగ్గురును మాయమగుటచే నేనొకవేళ ఇది మోసకృత్యమేమో యని భయమందితి. ఆతరువాత కలెక్టరువారు విచ్చేసిరి. వారీసంగతు లన్నియు విన్నతత్క్షణమే అత్యాగ్రహులైరి. వారు తేల్చిచెప్పకున్నను వాకిపితూరి అణఁగినపిమ్మట ఈసంగతులనుగూర్చి విమర్శింపకమానరు. నేను నేరస్థుఁడనుగాఁ దీర్పఁబడకమానను. ఈవిషయమున నాకుఁ దగినశాస్తి కాకమానదని గ్రహించితి. అందుచే మిగులవ్యసనముతో నారెండుదినములును గడపితి. కావున సుందరశూరసింహులు బ్రదికియుండుటయే నాకు ప్రాణసంకటముగా నుండెను. వా రెట్లయినను తమ నిర్దోషత్వమును దెలుపుకొనక మానరు. కావున ఇందుల కొక ఉపాయము న్నది. వీనికన్నిటికిని మూలగా నున్న హెడ్ అసిస్టెంటుకలెక్టరును గడతేర్చితిమేని అపై మనల నడుగువారుండరు. కాని నేనాయనను ఎట్లు చంపఁగలను?" అని ఆలోచించుకొనుచు ఒక నాఁడు నాగదియందు పండుకొనియుండుసమయమున ఒకఁడు నాయొద్దకు వచ్చి సలాముచేసి "అయ్యా! నాపేరు కోటయ్య. సెలవయ్యెనేని తమతో నొకమనవిఁ జేసికొనఁ దలఁపుఁగొనియున్నాఁడను అది పరమరహస్యము" అని నాదగ్గఱకు వచ్చి "ఎవరితో నేమియుఁ జెప్పక నావెంటరండు. మీకోరికలన్నియు నెఱవేర్పఁబడ మీ కాశగలదేని యడ్డుఁజెప్పక నావెంటరండు." నే నందులకు, "నీవెవరు? ఎందుండివచ్చితివి? నేను నీవెంట ఏల రావలయును? నాయాశ లేవి? నీకెట్లు తెలియును? అని యనుచుండ, నతఁడు 'అగునగు' నని యొక్కనిట్టూర్పువిడిచి "అయ్యో! దైవాలోచనలు పలువిధములు సుమా? లేనిచోఁ గొందఱవలె నిష్ప్రయత్నులయియే అదృష్టము నందుకొనఁగలుగునట్లు కొందఱేల అందుకొనఁగలుగుటలేదు? భగవద్విధానము కొందఱజీవితమునఁ బ్రయత్నసహిత మగు అదృష్టమును మిళితముచేయుచుండును. నీవ్రాఁతయు నట్టిదే. దానికి నేనేమి చేయుదును? నీ వామొదటితరగతిని జేరక రెండవతరగతిని జేరితివి. అయినను నీకు ధైర్యమే లేనిచో నీ వామొదటితరగతి

నే చేరినవాఁడ వగుదువు. ఈప్రయత్నమును అంత గొప్పది కాదు చూచుకొనుము. వేగిరపడి. నిరాకరింపకుము. ఇచ్చ గలదేని రమ్ము నాయింటికి. అం దొకరహస్యమును జూతువు" అని వెళ్లఁబోయెను. నేను కొంచెము నిదానించి ఏమయినను సరే అని పిస్తోలు నెత్తి బొడ్డున ద్రోపుకొని, అతనివెంట నడువసాగితిని. తలఁచినకొలఁది నం దేమిరహస్య మున్నదో యని కనుఁగొన నాతురత జనించుచుండెను. అతఁ డట్లె పోవుచుండెను. వెనుకకైనను తిరిగి చూడలేదు. పోయిపోయి, ఒక చెట్టుక్రింద ఆఁగి వెనుకకుఁ దిరిగిచూచి, నేను వచ్చువఱకుండి, వచ్చినపిదప చేయిచాఁపి అటకుఁ గొంతదూరమున నున్న ఒకయింటినిఁ జూపి అటకుఁ బొమ్ము. కృతార్థుఁడవగుదువు 'నేనిందుండెదను.' అని చెప్ప, నే నట్లే ఆస్థలమునకుఁ బోయిచూడ, నందొకపురుషుఁడు దృగ్గోచరుఁ డయ్యెను. అతనిఁజూడఁగా నే నే అధికభయాశ్చర్యంబులకు లోనైతి. నే నిదివఱ కెన్నఁడు నట్టిపురుషునిఁ జూచియుండలేదు. భూతమువలె నున్న అతఁడు ఆఱుమూరల ఆజానుబాహుఁడుగా నుండెను. గుండ్రాళ్లవంటి విశాలోన్నతవక్షఃస్థలము, నందుపై వెండిబంగారములతోఁ జేయఁబడినరతులు చిన్నమాలములవంటి బాహుదండలు భుజమున కొక కోదండమును మఱొకభుజమున కొక అంబులపొదియు, మఱికొన్నిబాణములు లా మడివేయఁబడినశిఖను వ్రేలాడుచుండెను. అతఁ డట్లు ధనుర్బాణసహితుఁడై యున్నను, వీఁపున నొకతుపాకియు వ్రేలాడుచుండెను. బొడ్డున నొక పిస్తోలును దోఁపుకొనియుండెను. నడుమున కొక పెద్దపదనైన గండ్రగొడ్డలియు, తుపాకిమందులడబ్బియు వ్రేలాడుచుండినవి. ద్విచక్రశకటారూఢునివలె తనపంచెను విఱిచి కట్టుకొనియుండెను. పంచెయంచులు చీలమండలవఱకు చక్కఁగాదిగి కాళ్లకంటుకొని యుండెను. సువర్ణవర్ణముగల దండధరునివంటి యామహాకాయుని ప్రత్యవయవముఁ గండలు పొంగి ఒక్కొక్కటియొకటికి కదలునప్పుడెల్లను అదరిపడుచు పికపికలాడుచుండినవి. సూర్యోదయమును జ్ఞప్తికిఁ దెచ్చు నాతనిముఖమండలమును గాంచ నం దాఫాలభాగము స్వేదోదయముగా నుండినందున, నతఁ డేదో దీర్ఘాలోచనలో నున్నాఁడని గ్రహించితిని. నేను రా వేగమే అతఁడు నన్ను చూచి, చిరపరిచితునివలె రాఘవా! రమ్ము కూర్చుండుము. విశేషము లేమి?" అని యొకయాసనమును జూపెను. నే నాసీనుఁడనై యాతనిదేహసౌందర్యాదులచే నతఁడొక ఉత్తమకులజుఁడై యుండనోపుననియు నందు నధికుఁడై యుండుననియు నూహించి, అతఁ డడుగుమాటలకు నివ్వెఱపడి, "అయ్యా!" అని గౌరవముగా సంబోధించి "తమరు నన్నెక్కడ చూచితిరో దయచేసి చెప్పవలయునని కోరుచున్నాఁడ" నంటిని. అతఁడు చిఱునవ్వు నవ్వి, "నేను నిన్నిక్కడనే చూచితిని."

"ఎప్పుడు?"

"ఇప్పుడు"

"నే నెవఁడను?"

"ఈప్రశ్నకు వచ్చు జవాబుచే నీకేమియు లాభములేదు. కాని అడుగుచున్నాఁడవు. కాన చెప్పుచున్నాను. అయినను నే నబద్ధికుఁడను గాను." అందులకు నేను "అయ్యా తమరిని నే నబద్ధికు లనుట లేదు. తమరు "నేను నిన్నెఱిఁగియున్నాఁడ" ననుటచే నడుగుచున్నాఁడను. లేనిచో నేటికడిగెదను?"

అతఁడు, "అదియే నే ననుచున్నది. నే నబద్ధికుఁడనో కానో అని పరీక్షించుటకే గదా నీవు న న్నట్లడిగితివి?"

నే నతనిబుద్ధిచాతుర్యములకు అక్కజమంది, "అయ్యా! క్షమింపుఁడు. తెలియక అడిగితిని. అగును. మానవజ్ఞాన మెల్లప్పుడును, నిష్కపటమైనదై యుండవలయును" అని యొక సూటిపోటుమాట నని ఇఁక నొక్కమాట నడుగ సాహసించుచున్నందులకు, క్షమింపఁ బ్రార్థితులు. తమకది యుచితమని తోఁచెనేని తమనామధేయమేమో సెలవీయవేఁడెదను. నే నీమాట ననుచుండుసమయమున నాతఁడు విని విననట్లు మోమొకప్రక్కకుఁ ద్రిప్పి ఏదో ఆలోచించుచున్నట్లుండెను. అందుచే మరల అడిగితిని గాని వెంటనే అతఁడు "నేనడిగినదానికిఁ బ్రత్యుత్తర మియ్యక నీవు మాసుందరి నెఱుఁగుదువుగదా?" అని యడిగెను. ఆమాటమీఁద నే నాకు పోయినప్రాణము మరల వచ్చినట్లయ్యెను. వచ్చినప్రాణములు తిరిగిపోయినట్లును అయ్యెను. శత్రులమధ్యఁ జిక్కితినిగదా యని గ్రహించితి. కోటయ్య చేసినమోసమును గుర్తించితిని. గుండె గుభేలుమనెను. కాని యాగుబులుపాటు ఒక్కనిమిషమునకే తిరిగి అంతర్ధానమై పోయెను. హెడ్డసిస్టంటుకలెక్టరుగారు నాహృదయమునకుఁ బొడసూపఁగా నే గుండెలు మరల గుదుటఁబడెను. నేను చేయఁదలఁచిన ఘోరకార్యము లొక్కసారిగా నాహృదయమునఁ బ్రవేశించి నా కొక్కింతధైర్యమును కలిగించెను. నేను "ఓహో! తమరే నా మోహనరెడ్డిగా" రంటిని. ఆయన నవ్వుచు 'అవు'నని "రాఘవా నేను చెప్పినట్లు చేయుము. అట్లయిన నీకోరికలు సఫలము కాఁగలవు. ఇప్పుడున్నదాని కధికసుఖమును బడయుదు" వనెను. నేను వెంటనే ఆసనమునుండి డిగ్గి ఆయన యెదుట మోకాళ్లూని చేతులుజోడించి, "ఆర్యోత్తమా! ఏ నిదే భవదాజ్ఞానుసరణికి జరుపుటకు సంసిద్ధుఁడనై యున్నాఁడ." నంటిని. అతఁడు నీకోరిక ఏమని యడిగెను. నేను దానికి ఏమి చెప్పవలయునా అని ఆలోచించి కడుపు లోపల నున్న సంతోషము పొంగి పొరలి, "ఉత్తమోత్తమా, తమకు జామాత నగుటకన్న వే రేమున్నది?" మోహనరెడ్డి నన్నాలింగముచేసి లేవనెత్తి నీవట్లడుగుదువని నాకు ఇదివఱకే తెలియును. అయినను నీనోటనే ఆమాటను జెప్పింపవలయునని నేనడిగితిని. ఫరవా లేదు కాని యొక్కటి వినుము. మనోవాక్కాయకర్మలందు మనసే ప్రధానము. నేను మనసున నొక్కటి యుద్దేశించుకొని యున్నాఁడను. అయ్యది నెఱవేఱవలెను. నాకు మేఘనాథుఁడను ఒకకుమారుఁడును సుందరియను నీకుమార్తెతప్ప వేరెవరును బిడ్డలు లేరు. సుందరియన నాప్రాణము. దాని నేను

ఎవరి కిచ్చిన బాగా యని యోచించి నామనసునకుఁ దగినవాఁ డెవ్వఁడును లభింపక పోవుటచే నాకుమార్తెను చేసికొనుటకై నా చరస్థిరాస్తులకును కుమారునితో సహభాగుఁ డగుచున్నాఁడు కావున నట్టివానిని లెస్సగా నాలోచించి మఱి యియ్యవలయును. ఎవరికైన నెవరి కియ్యఁగలరు? ఒకని కిచ్చిన ఒకనికి కష్టము. అందుచే ఇప్పుడు రణమున నెవఁడు నన్ను జయింప నుద్యుక్తుఁ డగుచున్నాఁడో, ఎవఁడు నాతలఁదీయ నిట కేతెంచెనో యట్టి యాకలెక్టరుతలనుగాని లేక ప్రాణముతోఁగాని పట్టి తెచ్చినవానికి నాకుమార్తె నిచ్చి వివాహము చేయుదును. నేనది తప్పఁజాల. వత్సా వేఱొక్కని కియ్యఁజాల" ననిన ఈనాశపథము నెల్లరును విని తమ కది అసాధ్యమని ఒక్కొక్కరుగా వెనుదీయుచున్నారు. బిడ్డా ఈపని నీవలన బహుసులభముగా జరుగును గాన నీ కది నెఱవేర్చుకొని సంతసపడుము. అని అనెను. ఎట్టివానినైనను ముంపఁజాలు ఆశలు రెండే రెండు గలవు. ఈలోకమున అందు మొదటిది ధనాశ. రెండవది స్త్రీయాశ. మొదటిదాని నెట్లో జయింపఁగలుగుచున్నారు. కాని రెండవదానికి ఎట్టి జితేంద్రియుఁడైనను లొంగిపోవును. సభ్యులారా! పంచేంద్రియములఁ జిక్కఁబట్టి నర యక్ష, కిన్నర, కింపురుషాదిభూచరఖేచరులకే యలవిగాని అఖండతపస్సు నాచరించి బ్రహ్మాదిలోకములఁ గాలిపోఁజేసిన విపులజపతపోగరిష్ఠుఁ డగు నావిశ్వామిత్ర మహర్షియే ఈవిషయమున నోడిపోవ నిఁక నేనన నెంత? మోహ మింతగొప్పది యగుటచేతనే లోకమున స్త్రీ లబల లయ్యు బలవంతులగుటయుఁ బురుషులు బలులయ్యు నబలు లగుటయు సంభవించుచున్నది ఈవిషయమున నెంతలేసి కార్యములును నెఱవేఱగలవు. ఇదివఱకే కలెక్టరువారిని జంప నుంకించు, నా క దెట్టిమాటయో మీరె యూహింపుఁడు. "ఆడఁబోయిన తీర్థ మెదురయ్యెఁగదా? వెదకఁబోయినతీఁగ కాళ్లకే తగులుకొన్న ట్లెంచుకొని, అతిసంతోషమున నేనద్దాని నామోదించి 'సరే'యని అతనికడ శపథ మొనరించి నెలవుగైకొని కలెక్టరును జంపుటకె ట్లెప్పుడు సందుదొరకునా యని యోచించుకొనుసమయమున ఆదినమున ఈకోటయ్యయే, పిత్తూరివారిని పట్టియిచ్చెద మని చెప్పి స్థలముఁ జూపి యుద్ధముఁ గలిగించెను. నేనును తదాహవరంగమున సందుదొరకెగదా యని ఎంచి చాటుగఁ బోయి కలెక్టరును చంపఁ దుపాకిని ప్రేల్ప, ఆచెడినతుపాకి నాదికాక వేఱుదై యున్నందున నా తెలివితక్కువతనమును నేనే నిందించి నాఁటవమూఱు సరిగా కొట్టితిని. ఆతుపాకి నాతుపాకియుండవలసినస్థానమున నుండుటచే నిట్టిపొరపాటు కలిగెను. కాని లేనిచో ఈమహనీయునిఁ జంపి పాపము నొడిగట్టుకొని యుందును.

నాలుగవ భాగము

రాఘవేంద్రరావుసత్యవాక్కుల కంతఁ దున్న సభికులందఱును, కలెక్టరుసమేతముగ ఆశ్చర్యమున మునిఁగిరి. అతఁడు ముగించుటతోడనే కలెక్టరు లేచి సభ్యుల కభిముఖు

డై, రాఘవేంద్రరావు చెప్పుకొన్నదాని నిప్పుడు వింటిరిగదా? మే మది విశ్వసించుచున్నారము. కాని ఇతఁడు తాఁ జేసిన నేరమంతయు గమలయను నెవరో యొక స్త్రీపై మోపుచున్నట్లు సూచించుచున్నాఁడని నేను ప్రత్యేకముగా నుడువనక్కఱలేదు. మఱియును కామాంధకారమున మునిఁగి తన్మూలమున ఇంతగొప్పద్రోహము చేయఁదలఁచిన ఈతనిచారిత్ర మొక చక్కని పాఠము నేర్పుచున్నయది. మానవేంద్రుఁడు తన బ్రదుకున నేర్చుకొనవలసిన అంశము లెన్నియో గలవు. భగవద్దూరుఁడై చిన్నతప్పునకు సందిచ్చినచో కడ కెట్టి కార్యమునకు గుఱియగుచున్నాఁడో మనము తెలిసికొనఁగలము. ఆరంభమున చిన్నదిగాఁ గనిపించిన యాతప్పు తుద కెంతవిపరీతముగా, గొప్పదై పోవుచున్నదో తెలుపుచున్నది. ద్రోహములలో గొప్పది విశ్వాసద్రోహమని యందురు. ఇట్టివారికి తుద కిదియే గతి. ఇతఁ డాకామమునకుఁ జోటియ్యనిచో, నిదియంతయు సంభవింపకుండును గదా? అయిన నీచరిత్ర నింకఁ ద్రవ్వితిమేని, మన కింకను కావలసినన్ని రత్నములు దొరకఁగలవు. కావున మన మిట్టినీతులఁ గనుఁగొనుటకై ఈచరిత్రను ఇంకను సవిమర్శగా నాలోచింపవలయును. ఏది ఈతని ఆగోతిని గూల్చినకమల? రాఘవేంద్రా! నీకు మార్గదర్శి యగు కోటయ్య ఎక్కడ? అతఁడు నిన్నుమాత్రమే కాక మమ్మునుగూడ మోసపుచ్చెను. కాదా? అతనిమూలముననె కదా రెండవసారి యుద్ధము జరుగుటయు తన్మూలముఁ బదాతు లందఱు నీల్గుటయుఁ గలిగెను. ఆధీరసింహుఁ డెచట? అతని సహోదర్యాయ మెచట? ఉరిమ్రానిక్రింద ప్రత్యక్షమై సుందరశూరసింహుల ప్రాణములఁ గాపాడిన ఆపుణ్యపురుషుఁ డెక్కడ? మాస్నేహితులగు సింహగిరిస్వాములవా రేలొకో రాలేదు. సభకు ముఖ్యులే లే[illegible] కెవరికైనను తెలియునా? అనియడిగెను. ఎవ్వరును ఉత్తరమియ్యలేదు. అంతటను నిశ్శబ్ద[illegible] నుండెను. వేయేల? అందెవ్వరును ఊపిరి తీయుచుండుట లేదని మాయభిప్రాయము. అప్పుడాజనార్ణవమున నెవరో లేచినట్లు [illegible]డు కాఁగా జను లావైపుఁ జూచిరి. అతఁ డెవరు? త్రిపురాంతకుఁడు. అతఁడు లేచి చెప్పఁబోవుచుండ, భటు లాకాషాయాంబరధారిని ముందునకు రమ్మనిరి. అతఁ డెదురుగా నిలిచి కలెక్టరు కభిముఖుఁడై "అయ్యా! తమరిప్పు డెవరో ఒక కోటయ్య అనువానిఁ గూర్చి "అతఁ డొకద్రోహి" అనియు అతఁ డెక్కడ నున్నాఁడో మీకు తెలియునా యనియు నడిగితిరి. నాకతనిఁగూర్చి యించుక తెలియును. కాని అతఁడు మీ రన్నట్లు ద్రోహి కాఁడు." కలెక్టరాతనివైపు తనదృష్టుల నిగిడించి "ఎట్లు?" అని అడిగెను. "మనుష్యుఁడు పరమాత్మునికంటెను పెక్కురెట్లల్పుఁడు. దైవజ్ఞాన మపారము. మనుజుఁడో అజ్ఞాని. కావున నే దైవేచ్ఛ మానవేచ్ఛకంటె వేఱగుచున్నది. కోటయ్యను ద్రోహుఁ డనుటకంటె భక్తుఁడనుట చాలవఱకుఁ దగియున్నది. కోటయ్యను రాఘవేంద్రరావు నాచంద్రారెడ్డియొద్దకుఁ దెచ్చి[illegible]పుటయం దొకమర్మమున్నది. మఱియు నతఁడు చంద్రారెడ్డియే. కాని ఇతఁడు చెప్పినట్లు

మోహనరెడ్డి కాఁడు. మోహనరెడ్డి యనువాఁడు లేనేలేఁడు. రాఘవేంద్రరా వాతనిఁ దన పేరేమని యడిగినప్పుడు అతఁడు నా పేరు చెప్పుదునా మానుదునా యని యోచించి కడకు నీవు మాసుందరి నెఱుఁగుదువా? అని యడిగి ఇతని మఱపింపఁ జూచెను. కాని ఇతఁడే ఓవర్ సీయరేనా మోహనరెడ్డిగా నున్నప్పు డతఁడు అగునని మఱి యేమనును? కోటయ్య యావిషయమున చాల మంచిపని యొనర్చెను. అతఁడు చమత్కారముగా రాఘవుని ద్రోహబుద్ధిని కనుఁగొని "వ్రణ మిప్పుడు చిన్నదిగా నగపడినను దాని నిప్పుడే సమూలముగ ధ్వంసముచేయకపోతిమేని మీఁదటి కింక నెదిగి గొప్పముప్పు సంభవింపఁగలదు. దీనికిఁ దగు నుపాయ మేది? ఏది ఎట్లయినను ప్రథమకర్తవ్య మిప్పు డాయబలను రక్షింపవలయును. ఆటుతర్వాత తక్కినవి నెమ్మదిగా జరుపవచ్చును. ఎట్లాయబలను రక్షించుట? ఇదియో నిశీథసమయము. సుందరసింగునే ఈయబలసంరక్షణార్థ మంపవలయును. వేఱొకరికై యాలోచించిన వమ్మగును. చివరకు సుందరసింగైనను నమ్మి వచ్చునో కాదో. అయినను ప్రయత్నించుట మానవవిధియై యున్నది. చేయుట భగవద్విధియై యున్నది. నేను వెళ్లి అడిగి చూచెద." అతఁ డిట్లనుకొని త్వరగా వెళ్లి సుందరసింగుగారిని లేపెను. సుందరసింగందుల కియ్యకొని ఆదుష్టులపైఁ బడెను. అతఁ డట్లొంటరియై దెబ్బలాడుచుండుట శత్రువు లెందఱు కూలినను ఇంక నెక్కువగుచుండుటఁ జూచి ఒకప్రాణమునకు రెండవప్రాణమునకు సమ్మతించితి. ఇఁక నీప్రాణి నడ్డగించుటకు వేఱొకప్రాణి నడ్డముగాఁ దేనియెడల మహాపాతకమును గట్టుకొనినవాఁడ నగుదును. కావున నాకు తెలిసిన వారిలో సుందరి యొక్కతెయే. ఆమెను పిలిచెదఁ గాక. ఆమె అబలయయ్యుఁ గార్యము కలిగినప్పుడు అసామాన్యపరాక్రమవంతురాలు. నేనును నాసాధ్యమైనంతమట్టుకు సాయ మొనర్చెద. ఇప్పుడిది ప్రథమకర్తవ్యము. రెండవది ఆదుష్టుల శిక్షింపవలయు. ఎట్లు? అది నెమ్మదిమీఁద జరుపుకొనవచ్చును. త్రిపురాంతకుఁ డిట్లు మాటాడుచు సుందరునివైపుఁ జూచెను. సుందరసింగాతనివైపు తదేకదృష్టిని జూచుచుండెను. త్రిపురాంతకుఁ డిట్లు చెప్పుచుండెను. అట్లా కోటయ్య ఆలోచించుకొని వెంటనే సుందరియింటికిఁ బరుగెత్తుకొనిపోయి, సుందరి కీవార్తను దెలిపి పరుగు పరుగున శూరసింహునియొద్దకుఁ బోయి, "నీ తమ్ముఁ డేకారణముననో మరణావస్థ నున్నాఁడు. శత్రువులు పితూరీవారివలెఁ గనిపించుచున్నారు. వారి కతఁ డెట్లు చిక్కెనో తెలియదు. నేను కార్యార్థమై యొకగ్రామమున కరిగి వచ్చుచు దారిలో దీనిఁ గంటి" నని చెప్పఁగా, శూరసింహుఁడును సంకోచింపక బయలుదేఱెను. కోటయ్య వారికి దారిఁ జూపి జరిగినదంతయు తనపైఁ బడునని, జగడము జరుగుచుండఁగా ఆహడావుడిని మెల్లగా జాఱిపోయెను. ఆతరువాత నిష్కళంకయగు సుందరిపై మనసునిలిపి, అప్రతిహతదేశరాజభక్తాగ్రేసరులును అనింద్యులు నగు సుందరశూరసింహులను జంపఁ బ్రయత్నింప, కోట

య్యకు రాఘవేంద్రునిపై నత్యంతము అలుక వొడమి, ఇన్నిమాఱులు ఎందులకని యూరకుంటిని. కాని ఇఁక నీసారి వీనిఁ జంపక విడువనని తలఁచి, ఎన్నియో ఉపాయముల నారసి విఫలమనోరథుఁడై, కడకుఁ దనంతతానే మృత్యువునోటఁ జొచ్చునట్లొకయుక్తిఁ బన్ని అతనిని చంద్రారెడ్డియొద్దకుఁ బంపించెను. చంద్రారెడ్డికి కోటయ్య నూతవాంతరంగికస్నేహితుఁడుగాఁ గుదుర్పఁబడినను అతఁడు దొరతనమువారిపై నత్యంత భక్తివిశ్వాసములఁ జూపుచుండు గావున చంద్రారెడ్డి తనకు స్నేహితుఁడైయైనను, అతఁ డొనరించు కార్యములు కోటయ్యకు కించిత్తైనను సహింపక నొకకొన్నిమార్లు బుద్ధిచెప్పియుఁ గార్యముగానక కడకుఁ బ్రభుత్వమువారిచేతనే బుద్ధిని జెప్పింపఁదలఁచి వారికి నతఁ డుండు తావుఁ జూపినచో ధీశాలులగు ప్రభువు లాతనిఁ దమశక్తినైపుణ్యాదులచే గెలిచి చంపక ప్రాణముతోనే పట్టుకొందురనియును, నీతివేత్తలగు దొరలు, శరణన్నవారిని జేయెత్తి కొట్టువారు కారనియును, అందుచే పట్టుకొన్నను వారా చంద్రారెడ్డిశక్తియుక్తులకు మెచ్చుకొని, ఇంకను గారవించి విడుతురే కాని, వారొక్కనాటికైనను హానిఁ జేయరనియు నూహించి, వారి కాతఁ డావాసమును జూపెను. చంద్రారెడ్డి కడు జాగరూకుఁడు. అతఁ డేపనినైనను ఒకరిని నమ్మి విడిచిపెట్టువాఁడు కాఁడు. ఏ నిమిషము ఎట్లుగా మాఱునో ఎవ రెఱుఁగుదురు? అని సదా బలసమేతుఁడై యుండుట మాత్రమే గాక అతఁ డిట్లెప్పుడును, రాళ్లమీఁటను పన్నుకొనియుండునని తెలియనందున సిపాయిల కీగతి పట్టెను. అయినను ముందువలె కోటయ్య ఈసారి, భయపడి పారిపోలేదు. కాని ద్రోహబుద్ధిఁ గల రాఘవేంద్రరావును కనిపెట్టుటకు నిశ్చయించుకొని యుండెను. మఱియు నతఁ డాదినము రాఘవేంద్రరావు చావవలెనని కోరి చంద్రారెడ్డియొద్దకుఁ బంపినను, సందర్భానుసారముగా చావక, బ్రదికి బయలుపడుటచే, నతనినే యావత్సంగతుల నడిగికనుఁగొని, అదిమొదలుకొని కలెక్టరును గాపాడ నిశ్చయించెను. కావున నతఁడు రాఘవేంద్రునితో అట్లయిన నేనే చంద్రారెడ్డియొద్దకు కలెక్టరును నడిపించెదను. కావున ఆయన నావిషయమై మిమ్ము నేదైన ఆలోచనను అడిగినను అడుగును. అప్పుడు "సరే" అని అంగీకరింపుఁడు. అందుచే మీకు నతఁడు స్థలమును జూపించును. సమరసన్నాహమునఁ గోటయ్యయే రాఘవేంద్రునియొక్క మంచితుపాకిని దీసివేసి ఆ స్థలమునఁ జెడిపోయిన తుపాకి నునిచెను. అట్లుచేసి యందు కలెక్టరువారిని విడిపోక ఆయనసమీపముననేయుండి, యుద్ధపుగడిబిడిని, ఇరువది నిమిషములు లేమఱి, తిరిగి తెలివిదెచ్చుకొనునప్పటికి, రాఘవేంద్రుఁ డటలేకపోయెను. కోటయ్య దిగులుపడి సమరోత్సాహమున నున్న కలెక్టరునకు చెప్పుటకిది యదనుకాదనుకొని రాఘవేంద్రు నటునిటు వెదకసాగి ఒకచెట్టుక్రింద గనుఁగొని అతనికిఁ దెలియకయే అతనిని సమీపించి యతనిచేత నున్న తుపాకి తాను మార్చిపెట్టిన పాడుతుపాకియో, కాక అతనిదో కనుఁగొనఁగోరి దానిపై నతఁ డానవాలుకై. గీచి

యుండిన సీమసున్నపు తెల్లగోడను ఆవెన్నెల వెలుతురునఁ జూచి, సంతోషించి, పరుగెత్తి పోయి అతనిచే గీయఁబడి, అదికాక కించుకైన నీసంగతులఁగూర్చి తెలియని సుందర శూరసింహుల కీవార్తఁ దెలిపి, ఈద్రోహునిచర్యలను జెప్ప వారతిశీఘ్రమున నటకరుదెంచి ఆయనప్రాణమును కాపాడిరి. ప్రభూ అట్టికోటయ్య ఎట్లు రాజద్రోహియగును?" అని యడిగెను.

కలెక్టరు — "నీ పేరేమని యడిగెను?"

"ఈదాసుని త్రిపురాంతకుఁ డందురు."

"సరే ఇప్పుడు చెప్పినవాని నింకను సవిమర్శగాఁ జూడవలయును. ఈదినము సభ ముగించి మరల రేపు పెట్టెదము." అని అన్నంగానే భూనభోంతరాళము లేకమైనట్లు, కరతాళధ్వనులు మ్రోఁగ నందఱును లేచిరి. ఆశ్చర్యకరమగు నీకథాగీతమును ఇంకను వినఁ దలఁచి పలువురు పలుదెఱఁగుల మాటలాడుకొనుచు నిజనివాసములకుఁ జనిరి.

అయిదవ భాగము

మఱునాఁ డుదయమున మరల సభ కూడెను. ఉద్యోగస్థులు వారివారిస్థలములం దలంకరించిరి. కలెక్టరాసతిని ఖైదీలు నొకప్రక్కకుఁ దేఁబడియుండిరి. సభ మునుపటివలె నిశ్శబ్దముకాఁగా కలెక్టరు శూరసింహునిఁ జూచి "మీ రీవిషయమున నేమి చెప్పఁదలఁచుచున్నారు. మీకును రాఘవేంద్రరావుకును ఎట్లు పొసఁగకపోయెను? అనంతపురదాహదినమున మీ రెచ్చటికిఁ బోయియుంటిరి?" అని యడుగ, శూరసింగ్ లేచి, సభనంతటిని గల[illegible]చెను. హా! అతని నగుమొగము! ఏమి యాకీవి? అతనియాస్యమునకుఁ దగిన ట్లాతని [illegible]పము అతనిబలము! నిజముగా నతఁడు భీముఁడు! లేకున్న అబ్బ! చూడుఁ డతని వక్షోన్నత్యమెట్లున్నదో! చదువరులు అయిరువు రన్నదమ్ములను బాగుగా ఎఱుఁగుదురు. కావున పొరపాటున ఇప్పుడు లేచినవాఁడు శూరసింహుఁడు కాఁడు సుందరసింహుఁడే అని యందురేమో. పాఠకులారా! అది సుందరసింహము కాదు శూరసింహమే. అతఁ డాప్రభువున కిట్లనియె "ఘనతగల అయ్యా! ఆ దినము అనఁగా అనంతపురదహనపు సాయంకాలము నే నొకచోటికి కార్యార్థమై పోయివచ్చినప్పు డొకమనుష్యునిఁ గాంచితిని. అతఁడు విలునంబులు పట్టుకొనియుండుటచే నే నించుక ఇదేమియో అని కనుఁగొనఁ దలఁచి వాని కగపడకుండ నొకచెట్టుచాటున కరిగి, మఱుఁగుగా నుండి, వానిఁ జూచుచుంటిని. వా రెవరి కొఱకో కనిపెట్టుచున్నట్లు కనిపించెను. కాని ఎవరును రాలేదు. అందుచే నా కనుమాన మధికమయ్యెను. వాఁడు కొంచెము సేపటునుండి తిరిగి వెనుకకుఁ బోసాగెను. నేను వానిఁ బొంచి చూచుచుంటిని. వాఁ డొకగుట్టక్రిందికిఁ బోయి అటనున్న యొకచెట్టుచాయఁ

జొచ్చెను. అప్పటికే చీఁకట్లు క్రమ్ముకొన నారంభించెను. కనుక వాఁ డగపడకపోయెను. కాని దారిమాత్రము బాగుగా గుర్తెఱుఁగఁగలిగితిని. అల్లదే అదే ఆగుట్ట, రాఘవుఁ డటనే గదా కలెక్టరువారిని చంపఁ బ్రయత్నించినది? నేను వెంటనే యింటికివచ్చి, అటకుఁ బో నిశ్చయించితిని. "నేను ఒంటరిగాఁ బోవుట క్షేమకరమా? అట్లయిన నాతమ్ముని నావెంటఁ దీసికొనిపోవుదునా? అయ్యో! పోవుట శత్రుమధ్యమునకుఁ గదా? అట్లయిన తలఁచుకొన్నది విఘాతమై వేఱొకటి సంభవించిన, నేను చచ్చినఁ జచ్చెదఁ గాక. నాకూర్మితమ్ముని ఏల చంపుకొందును? ఆ దిక్కులేనిబిడ్డ నటకుఁ దీసికొనిపోవుటకన్న వేఱొక క్రౌర్యము గలదే? ఉపాయ ముండుచోట నపాయము నుండకపోదు. అట్లయినఁ గొంతసిబ్బందిని దీసికొని పోవుట ఉచితమా? ముందువెనుకల నాలోచింపకఁ దీసికొనిపోయినపిదప వమ్మయ్యెనేని అప్పు డేట్లుండును? వలదు వలదు. ఏదియును ఇప్పుడు వలదు. ఆరంభమున నే స్వయముగా వెళ్లి సత్యాసత్యములఁ దెలిసికొనిగాని సిబ్బందిని దెప్పించుకొనుటయో కాక లేకపోవుటయో ఏది ఎట్లయినను నే నిప్పుడ పోయి శోధించుట ప్రథమకర్తవ్యము." ఇట్లనుకొని పదియిరువదవనంబరుమాత్రము నాతోఁ దీసికొని వానితో "నీ వట్లు తిరిగి రమ్ము. అదిగో దూరముగా కనఁబడుచున్న ఆచెట్టుక్రిందికి వచ్చియుండుము. ఎక్కడికినిఁ బోవల" దని ఖండితముగా నాజ్ఞాపించి, వాని ముందుగాఁ బంపి నేను గుడివైపు ఎఱుఁగనట్లుగా పరు లేవారు నన్ను గుర్తింపకుండునట్లు, ఒక నల్లదుప్పటిని ముసుగువైచికొని నే ననుకొన్న స్థలమునకుఁ బోయి, మాధవుని సమీపించి, ఇరువురము నొకవృక్షము నధిరోహించి గుహనుండువారిమాటలను వినసాగితిమి. ఈమాటలచే లోపల ఆజ్ఞల నిచ్చువాఁడే చంద్రారెడ్డి యని గ్రహించితి. చంద్రారెడ్డి మాటికి భీమన్నా యని పిలిచి మాటాడుచుం[illegible] గూఢచారులలో నొకని పేరు భీమన్న యని గ్రహించితి. ఆగూఢచారు లాతనితోఁ జెప్పుకొన్న సంగతులను చెవులార వింటిమి. వారు మేఘనాథునికి దూతలై అనంతపురపు [illegible]గును దీసికొనిపోవుచు దారిలో పోలీసువారికి చిక్కినట్లును వారు కలెక్టరువారిని నమ్మించి తిరిగి పారిపోయినట్లును బాలేసుగారు కలెక్టరువారికి యావత్సంగతుల నొక రిపోర్టుద్వారా తెలియఁజేసినచందమును చెప్పఁగా వింటిమి. అంతపై చంద్రారెడ్డి రుద్రుఁడై మీ రీక్షణమే పల్లంగికిఁ బోయి బాలేసును అతనియింటివారిని వధించి రండని ఆజ్ఞనిచ్చి వారిని వెలుపలికిఁ బంచెను. తత్క్షణమే నేను, "ఇక వీరిని పోనిచ్చిన బాలే సను నెవఁడో ప్రభుభక్తిపరాయణుఁడు కూలును" అని తలంచి మాధవు నటనే యుండ నేమించి నే నొక్కఁడనే వారికి తెలియకుండ వెనుకనే పోయి, వారిని చల్లగాఁ [illegible]గటార్చితిని

శూరసింగ్ మాటలాడునప్పుడు బాలేసు హెడసిస్టంటు కలెక్టరు లొక్కరిమొకము లొకరు చూచుకొనుచుండిరి. శూరసింగ్ చెప్పుచుండెను: "తరువాత వెంటనే ఒక [illegible]గితమును జేబునుండి తీసి, ఆ చిఱువెలుతురున నాతమ్మునికి 'నీ వీయుత్తరమును జూచుకొను[illegible] తత్త[illegible]

ణమే జాగుచేయక రాఘవేంద్రరావు త్రాగియున్నాఁడు కావున నీ వతనితో నేమియుఁ జెప్పక సిబ్బందిలో సగమును వెంటఁబెట్టుకొని నిశ్శబ్దముగా వేగిరమే వచ్చి ఈగుట్టను ముట్టడింపవలయును. ఇట్లు నీయన్న శూరసింగ్' అని వ్రాసి దానిపైన సుందరసింగుగారి కిచ్చునది అని కూడ వ్రాసి మాధవునిచేతి కిచ్చి యంపితి. నే నచ్చటఁ దెల్లవాఱువఱకు ఉంటిని. కాని ఎవరును రారైరి. ఉదయమున అనంతపురము దహనమైయుండుటయు సుందరుఁ డదివఱ కెక్కడికో పోయి, అప్పుడే వచ్చుటయుఁ జూచి 'నాయాజ్ఞప్రకార మేల రావైతి' వని యడిగినప్పుడు వాఁడొక ఉత్తరమును జూపి 'నే నిందున్నప్రకారము జరిపితి' ననెను. అది నేను వ్రాసినది కాదు. వేఱొకఁడు వ్రాసినదిగా నుండెను. ఇదిగో ఇదియే ఆయుత్తరము" అని యొకయుత్తరము జేబునుండి తీసి కలెక్టరుచేతి కీయ, నతఁ డద్దాని నందుకొని బల్లపై పెట్టి అది గాలి కెగిరిపోకుండు నట్లు దానిపై నొక తెల్లని గాజురాయి నిడి కుడిమోఁచేతియెదుట నున్న మేజాపై నిడి అఱచేతిని గడ్డమున కూఁతగా నిలిపి ఎడమచేతిని స్వేచ్ఛగా బల్లపై పడవేసి, "తర్వాత?" అని యడిగెను. శూరసింగ్ "తర్వాత నేమున్నది? చేయున దేమియు లేక, ఊరకుండ, ఒకనాఁటిరాత్రి, ఇతఁడు చెప్పినట్లు కోటయ్య వచ్చి నాతమ్మునిసంగతిని దెలియఁబఱచెను. కాని జరిగినదంతయు నతఁడే కావించినపని యని నాకింతవఱకుఁ దెలియనేలేదు. ఆచొప్పుననే నేను పోయి, నాతమ్ముని ఆదొంగలబారినుండి, తప్పించి, స్మారకములేక పడియున్న వానిని మోయించుకొని వచ్చి ఇలు సేరితిమి. ఈరాఘవేంద్రరావును, మమ్ము నెఱుఁగనివానివలె ఓదార్చుచు వచ్చెనే గాని వాస్తవపుసంగతి ఇప్పుడే తెలిసినది. మాసుందరుఁ డారోగ్యవంతుఁ డగుసరికి, మమ్ము నీరాఘవేంద్రరావు, ఉరిదీయఁ బ్రయత్నించెను. తరువాత ఎవరో ఒక మహాత్ముఁడు వచ్చి మామెడకుఁ ద్రాడువేసి లాగఁ బోవుసమయమున నతని భయపెట్టి మమ్మును రక్షించెను. ఇంతలో ధీరసింగుగారు, ఆయనసహచరులగు రామలక్ష్మణులును ప్రత్యక్షమై మమ్మును విడిపించిరి. ఆయనే మమ్ము నీత్రిపురాంతకునియింట దాఁచి పెట్టెను. మేము బయటికి రావలయునని ఎంత ప్రయత్నించినను అతఁడు మమ్మును 'వలదు పెక్కునాళ్లదొంగ ఒక్కనాఁటికైన పట్టుపడకమానఁడు. అంతవఱకు మీ రోపికఁ గలిగి యుండుఁ' డని నివారించెను." అని మౌని యయ్యెను.

తర్వాత కలెక్టరు, సుందరసింహుని జూచి "ఏమిటి దీనిసంగతి? ఇది మీ యన్న వ్రాసినకాగితము కాదు. మీ రెట్లనాలోచితముగా వేఱొకచోటికి వెళ్లితిరి?" అనియడుగ నతఁడు..."అయ్యా, వాఁడు నాకు తెచ్చియియ్యఁగానే, ఇది మాయన్న వ్రాతయా? కాదా? అని యోచించుటకుఁగూడ అవకాశము లేకపోయినది. కారణమేమన, సంగతి అసందర్భముగా నుండలేదు. అట నేదో పనియుండుటచేత నే నన్నిట్లాజ్ఞాపించుచున్నాఁడు-అని వెళ్లితిని. తర్వాత తెలిసికొంటిని. అయినను ఇది నేను సృజింపలేదు. మాధవునే యడుగుఁడు.

వాఁడేదో చెప్పుచున్నాఁడు" అని అనఁగానే, మాధవుఁ డిట్లు చెప్పసాగెను: "అయ్యా శూరసింగుగా రసత్యవాదులు కారు. నేనును దోషిని కాను. కాని ఏమి చేయఁగలను? విధి నన్నిట్లు చేయించినది. ఆదినము శూరసింగుగారు లేఖను ఇచ్చి జరూరుగా పోవలయుననుటచే, నేనాజరూరు అనుమాటనే మనసునఁబెట్టుకొనుటచేత, కాగితమును మడిచి జేబులోపెట్టుకొనుటకే మఱచిపోతిని అది నాచేతనే ఉండెను. నేను పరుగెత్తుచుంటిని. కాని కొంతదూరము పోవఁగానే, చెట్లక్రింద ఆనిర్జనప్రదేశమున మనుష్యులు నడిచిన ట్లలుకుడై భయపడి, అటు ఇటుఁ జూచి కత్తి దూసి భద్రముగా నడువసాగితిని గాని ఈనా చేతిలోని కాగితము నెవరో లాగిరి. నా కాచీఁకటిలో నేమియుఁ దెలియకపోయెను. జరిగిన కార్యమును తలపోసి భయపడుచుంటిని. కాని కొంచెముసేపటిలోనే ఒకమనుష్యుఁడు నాభుజముపై చేయివైచి 'నేనే నీకాగితమును లాగితి' ననియు 'నీగట్టితనమును పరీక్షించి, రమ్మని, శూరసింగే చెప్పె' ననియుఁ జెప్పి, కాగితము నాకిచ్చెను. ఆసంతోషమున అతని పేరైనను అడుగకపోతిని." అని యాఁగెను. కలెక్టరు సుందరసింహునితో, "సుందరసింగుగారూ అటుపై నేమి నడిచెను? అని యడిగెను. అతఁడు, తర్వాత, నేనిందు వ్రాయఁబడిన ప్రకార మొక యోగిని కలసికొంటిని. అతఁడు తనపేరు కృతవర్మ అని చెప్పుకొనెను. అతఁడు మాయిరువుర పేర్లు నామాఱుపేరును చక్కఁగా చెప్పినందున నే నతని నమ్మి అతని వెంబడింప నతఁడు నన్నొకపూరింటఁ బ్రవేశపెట్టెను. అందు నాప్రియురాలు సుందరి దొరకినందున, నేనారాత్రియంతయు నందే యుండి ముచ్చటించుచుండి, ఉదయము కాఁగానే, అగ్నిదేవునకు సమర్పింపఁబడిన అనంతపురమును దహనమునుఁ జూచితిని."

ఆఱవ భాగము

కలెక్టరు కొంచె మాలోచించి, "ఓ, ఇదియంతయుఁ గృతవర్మపనియై యున్నది. అతఁ డెక్కడ?" అని యడిగెను. ఎవరును నోరు తెఱవలేదు. కలెక్టరు మరల, "ఏమి? ఎవరికిఁ దెలియదా? తెలియనిచో దానియంతట నదే, తెలుపఁబడును. దెబ్బకే దయ్యము వదలును. ఎక్కడ చంద్రారెడ్డికుటుంబము? ఇటు తీసికొని రండు ఆయాఁడువాండ్రను. నిజ మెక్కడ నిలుచుచున్నదో చూచెదఁగాక. కలెక్టరీమాటల ననుచుండు సమయమున మీ రాతనిముఖముఁ జూచితిరేని, అది అవాఙ్మానసగోచరభావములను గ్రహించుచున్న దని వెంటనే తెలిసికొందురు. అది కోపమా? కాదు. శాంతమా? అంతకంటెను కాదు. మఱి ఏమది? ఏమో. ఒకకొంతసేపటి కొకభటుఁడు వచ్చి, "అయ్యా! తమతో మాటలాడుటకు ఒకస్త్రీ వెలుపల కాచుకొనియున్నది. సెలవయ్యేనేని రానిచ్చెద" సెలవయ్యెను. ఆమె ప్రవేశించి "అయ్యా ఈతని సేవకురాలిని రుక్మిణీబాయి అందురు. మాజనకుఁడే చిత్రధా

రెడ్డి" కలెక్టరాశ్చర్యావలోకితుఁ డయ్యెను. తదితరులును విస్మయం బందసాగిరి. కలెక్టరామెను జూచి "అమ్మా! మీపేరు సుందరి యని వింటిమే?" అని యడిగెను. రుక్మిణి "అయ్యా కాదుకాదు. సుందరి వేఱొకతె. ఆమెయు నాయనకూఁతురే. మేమాయనకు మువ్వురము కుమార్తెలమును, ఒకకుమారుఁడును. కుమారుఁడే. మేఘనాథరావు మఱొక కుమార్తె పేరు శ్యామల ప్రస్తుతము నడుచుచుండు కార్యములనుబట్టి మేము తదనుగుణముగా నడువవలసివచ్చెను. మాది యీయూరు కాదు. విశాఖపట్టణము. ఆతరువాత మే మీయూరకాఁపురముచేరితిమి. అయినను కొంతకాలము క్రిందట కార్యార్థమై వచ్చి ఇటనే ఆఁగిపోతిమి. కావున మాప్రస్తుతస్థలము రంపతాలూకాయే. తీర్థముఁ జూచుటకై తొలిదినమున వచ్చి చేరితిమి. ఆదినము మానాయన ఒకమనుష్యునిద్వారా శ్యామాసుందరాంబల నిట దేవాలయముననుండఁబనిచెను. ఆతరువాత కొంతసేపటికి నేనే వచ్చి వీరిని పిలుచుకొనివచ్చి చేరితిని. ఆదినము మొదలుకొని మా సుందరిదేహ మస్వస్థతఁ జెందెను. కారణ మేమో ఊహింపఁజాలక ఎన్నియో మందు లిచ్చితిమి గాని కార్యము కాకపోయెను. అనుదిన మామె జబ్బు వృద్ధియై కృశించి మంచ మెక్కిన పిదపఁ గడ కది మోహానురాగ మని తెలిసికొంటిమి. తదౌషధమా అనుగుణ్యము తప్ప వేఱొకటి కాదని గ్రహించి, కార్యసాఫల్యము చేయునిమిత్తము యోగివేషమున బ్రహ్మానందస్వామి అని పేరు పెట్టుకొని బయలుదేఱితిని. అది మాశ్యామాసుందరులకుఁ దప్ప వేఱెవరికిఁ దెలియదు. ఆరంభమున త్రిపురాంతకుని కడ కేఁగి వరాన్వేషణము నారంభించితిని. నే నట్లాసాయంకాలము నిర్గమనై యుండ, నాకు ముందుగాఁ జనురెండువ్యక్తులఁగని వారేదో పరమర్మభేదార్థమై వచ్చిరని విదితమగుటను నాసమీపముననే దాఁగియుండి, వారిచర్యలఁ గనిపెట్ట సాహసించితి. వారా సమీపవృక్షము నధిరోహించుటయు, అందుండి మజ్జనకుని జాడ లరసి, దూతల నిరువురఁ జంపుటయు తదనంతరకర్తవ్య మొక పత్రికపై లిఖించి యంపుటయు ఇన్ని పనులను జేయుచుండిన ఆముఖ్యుని నేను చంపఁగలిగియుండియు నప్పుడే చంపుటకన్న గుర్తించుకొని ప్రస్తుతము వదలినచో బహుశః ఈప్సితార్థురాల నగుట కేమే నించుక సహాయము దొరకినను, దొరకవచ్చు ననియు, అట్లుగాకున్న వంటయింటికుందేలు కావున, మన యిష్టము వచ్చినప్పుడే యమపురులకుఁ దొలఁగింపవచ్చు ననియు, అనుకొని, అప్పటికి వదలి తా నేమి వ్రాసెనో యని తెలిసికొన నపేక్షించి, పట్టుకొని పోవుచున్న మానవుని కెఱుకలేకుండ, దాని నాతనిచేతినుండి, ఊడలాగి క్షణికములో నొకచెట్టుచాటునకుఁ బోయి, నావద్దనున్న విద్యుద్దీపపుసాయమున, దానినంతను ఒక్కనిమిషమున చదివి, అప్పుడే నాకనుకూలము అగు మఱొక కాగితమును సృజించి, రాత్రిసమయమున వ్రాంత లెవరు గుర్తింపకుండ సమకట్టువారను ధైర్యమున, ఎఱుఁగనిరీతి నాతనిచేతికే యిచ్చి, పంపి, కృతార్థురాలనైతి. ఈతరువుగా నేను, సుందరసింగ్ రాకమునుపే, మాజనకునియొద్ద కేఁగి నీ వీతావు వదలి

సాధ్యమైనంత శీఘ్రమున వే ఱెక్కడికైనను బోవలయు ననియు లేనిచోఁ దప్పక కీడు మూఁడు ననియుఁ జెప్పితిని గాని, దూతలగతి నెఱుకపఱుపలేదు. కాని ఆయన 'ఎక్కడ నన్ను వెదకువారు?' అని అడిగెను. కాని కథకు సూత్రధారునివంటి ఆకార్యనాయకుని అన్న, శూరసింగ్ చంపఁబడుట కిష్టములేక, అతఁ డీతని గనుఁగొనకుండునట్లును ఇతఁ డాతనిఁ గనుఁగొనకుండునట్లును, ఉత్తరాభిముఖుఁడై పోయె నని వేఱొకమార్గమున అతనిని అతనిసైనికులనుఁ బంపివైచి నేనును వేఱొకమార్గమున మా జనకునికిఁ దెలియకుండఁ జని, ఆయనకార్యములను గుర్తెఱిఁగి వెంటనే త్రిపురాంతకునికడ కేఁగి ఈరాత్రి అనంతపురము దహనము కాఁబోవుచున్నట్లున్నది. కావున, పౌరు లతిజాగ్రత్తగా నుండనిచో, పెక్కురు తమప్రాణములను గోల్పోవలసివచ్చును. అందుచే వారందఱకుఁ జెప్పలేకున్నను, వారిలో ఎవరికో ముఖ్యులగు కొందఱకుఁ జెప్పిన, వారువారట్లట్లు ఊరంతయుఁ జెప్పుకొని జాగ్రత్తపడుదురు కావున నీ వట్లు చేయుమని చెప్పి, ఆతనిఁ బంపి, నేను సుందరసింహుని రాకడకొఱకట వేచియుండి, ఆయనను కనుఁగొని, మాయింటికిఁ గొంపోతిని. సుందరసింగుతో నాపేరు, బ్రహ్మానందస్వామి యని అనుకొనక, కృతవర్మ అని చెప్పుకొంటిని. ఇదిగో శూరసింహుఁడు మాధవునిచేతి కిచ్చి సుందరసింగుని కిమ్మన్న చీటి" అని యొక కాగితమును, హెడ్ అసిస్టెంటుకలెక్టరువారిచేతి కిచ్చి క్షమాపణార్థమై చేతుల జోడించుకొని నిలువఁబడ సభికులతోపాటు కలెక్టరును ఆశ్చర్యపడి "ఓహో మీరేనా కృతవర్మ? మీరేనా బ్రహ్మానందస్వామి" అని యడుగ, నామె అగు నవును. అట్లయిన, ప్రజలను తప్పించి పుణ్యముఁ గట్టుకొంటిరే మాసైనికుల కేల ఈసంగతిని దెలుపఁగూడదు?" అని యడుగ, నిదివఱకే, రుక్మిణియే తనస్నేహితుఁడగు బ్రహ్మానందస్వామి అని విన్నప్పుడే మహదాశ్చర్యము నొందుచు చెంతనున్న సుందరసింహునితో కూడ, రుక్మిణివైపు తెగాదిగాఁ జూచుచున్న త్రిపురాంతకుఁడు దిగ్గునలేచి, అయ్యా నేనారాత్రి మీనివాసమునకుఁ జొరఁబడి, ఒకసిపాయితోను నేను పటాలాధికారుల నిమిత్తము వెదకితిమి గాని ఒక్కరునుఁ గనిపింపలేదు. రాఘవేంద్రుఁ డొక్కచోఁ ద్రాగిపడియుండెను. అందుచే మేము కొందఱుసిపాయిల మేల్కొలిపితిమి గాని, వా రెవ్వరును మామాటల లక్ష్యపెట్టక మగలపండుకొనిరి. అప్పటికి నేను ప్రయాసపడి కొంతమందిని మేల్కొలుపుచుండుసమయమున, అరు లరికట్టియుండుటయు, సైనికులలో కోలాహలము పెచ్చుపెరిఁగి చచ్చుచుండుటయుఁ గంటిమి" అని పలికెను. కలెక్టరు రుక్మిణినిఁ ద్రిపురాంతకునిఁ గూర్చుండ నేర్పించెను.

ఏడవ భాగము

కలెక్టరు లేచి, "ఈపట్టున కృతవర్మ, బ్రహ్మానందస్వామి లెవరో అని మనకుండిన సంశయము నివారణమైనది. కథ యంతయు వీరిలోనే యున్నదని కూడ మా యభిప్రా

యము. ఇక నీరుక్మిణీత్రిపురాంతకులే, తక్కినవానికిని సందేహానివర్తకులుగా నెప్పుడు దు రనియును మానమ్మకము. సరి త్రిపురాంతకా! అనంతరకార్యక్రమణము నెట్లు నడిపించితి రి? సుందరశూరసింహుల దాఁచియుంచినవాఁడవు నీవేగదా? అట్లయిన నట ప్రత్యక్షమైన యాసింగములను రక్షించిన, మహాత్మ్రుఁడయ మెవరు? వా రెక్కడ? ముఖ్యముగా నామన మున నొక్కటి బాధించుచున్నయది. సుందరసింహుఁ డేల తనప్రాణమును బోఁగొట్టుకొన సమకట్టెను? సుందరి యను తనప్రియురాలివిషయమైయే కదా? సుందరివిషయమై నీవు చెప్పుచున్నది నాకు వింతగా నున్నది. అందు ననుభవించునది సుందరి యని వింటిమిగదా? కాని అతఁడైనను, నేనైనను, ఎవరైనను ఎవరో వేఱొకయబలహింసింపఁబడుటయుఁ దద్రక్షణార్థము సుందరికిఁ జెప్పెననియు కోటయ్య అన్నట్లు నీవే చెప్పితివి. రాఘవేంద్రుఁడుకూడ తనవ్యాసమున, సుందరియను యబలను జంపఁ బ్రయత్నించుటయు కడ కది సుందరి కాక వేఱొకయబలగా నగపడుటయుఁ జూచి ఇంతవఱకును దెలియక ఆశ్చర్యపరవశుఁడై తబ్బిబ్బుపడుచున్నట్లు సూచించెను. ఇది యేమి? అట్లయిన, సుందరసింగేప్రాణికొఱకుఁ దన ప్రాణమును ఇయ్యఁదలపడెను? చివర కాప్రాణి నెత్తుకొనిపోయిన, అశ్వారూఢుఁ డగు నాక్రొత్తపురుషుఁ డెవ్వఁడు? కోటయ్య చెప్పినపిదప, సుందరి బయలుదేఱినదా?" త్రిపురాంతకుఁడులేచి యిట్లుచెప్పసాగెను. "అయ్యా! సుందరికాక, వేఱిద్దఱుకుమార్తెలు, చంద్రారెడ్డికిఁ గలరని వింటిరిగదా? అందులో నొకతె, చమత్కారిణి యగు నీరుక్మిణియును మఱొకతె, శ్యామల అనియు విదితమయ్యెఁగదా? రుక్మిణి వరాన్వేషణార్థము ఇల్లువిడిచి బయటికిఁ బోయియుండు సమయమున, శ్యామలయేకదా ఆమెకు సహచారిణిగా నుండెను? ... రాఘవేంద్రుఁడు తనఉత్తరమును, పిచ్చివాఁడను నొక తెలివిమాలినవాని చేతి కిచ్చి పంపె నని వింటిమిగదా? పిచ్చోఁడా ఉత్తరము నటుపఁ దీసికొనిపోయి, ఆ వూరింట నెవ్వరు లేకుంటఁ గని పండ్లన్ని బయటపడ టవ్వున నోరుదెఱచుకొని దిక్కులు చూచుచుండుతఱి, నట నెప్పుడును గాచుకొని యుండవలసినదాసి మఱుఁగునుండి వీనిఁ జూచి దగ్గఱకువచ్చి 'ఏనిమిత్త మిందు వచ్చితి?' వని యడుగ వాఁ 'డీయుత్తరమును సుందరి కిచ్చుటకు' అనెను. దాసి మాఱుమాటాడక, ఆ యుత్తరమును లోనికిఁ దీసికొని పోవుచున్నప్పుడు శ్యామల ఎదురుపడి, దానిఁ దీసికొని ఆమెను యథాస్థానమునకుఁ బంపి, తా నది చదువుకొనెను. బయటికి వచ్చి చూచెనుగాని పిచ్చోఁ డప్పుడే అదృశ్యుఁ డయ్యెను. శ్యామల మహాజ్ఞాని. ఆమె ఏపనినైనను, తొందరపడి చేయదు. ఎల్లప్పుడు తనకు ప్రాణపదమైన సుందరి కేదేని కీడువాటిల్లునట్లుండినచో ఆమె తనప్రాణమునైనను, ఇచ్చుటకు సంసిద్ధురాలై యుండును. పాఠకులారా! ఆదినము సాయంకాలము ఉద్యానవనమున శ్యామల ఒంటరిగా కూర్చుండి, పరధ్యానావస్థనుండి చీ! పో అను మొదలగు కలవరింపులతో కూడ ప్రదర్శించిన, ఆచేష్టావిషయములును ఈచీటికి సంబంధించినవే. ఆమె దానిని సుందరికి మఱుఁగుచేయఁదలఁచి ఆమెవచ్చి అడిగినప్పుడు వేఱొకసంగతి నెత్తిమాట్లాడెను."

త్రిపురాంతకుఁడు ఇట్లు చెప్పుచుండెను. "అట్టియెడ సుందరి ఇంత యర్ధరాత్రమునఁ బో నిచ్చగించునా? ఆమె ఒంటరిగా రావలయునని కదా సుందరుఁడు వ్రాసెను? శ్యామల కా యుత్తరమును జూడఁగానే ముఖ మెఱ్ఱఁబాఱి నిప్పుముద్దవలె నాయెను. కండ్ల నిప్పుకణములు రాలెను. మండిపడి ఇంచుకైనను రోచింపక తవవసరసమయమున తన నెచ్చెలిని రమ్మన్న ఆ మూఢుఁడు సుందరసింగునకుఁ దానే తగినబుద్ధిఁ జెప్పఁదలఁచెను. కావున సుందరి కాసంగతి యించుకైనను దెలుపక, అటులనో నిశ్చయించుకొని రాత్రి పడఁగానే ఏరికిఁ దెలియకుండ బయటికి వచ్చి ఎందుకైనను మంచిదే జాగ్రత్త గలిగియుండవలయు నని ఒకచిన్నపిడికత్తిని బొడ్డున దోఁపుకొని దుర్గయ్య పెంటయ్య అనువారల సహవాసులకుఁ జిక్కి ఇద్దఱ నప్పుడే కత్తివాతఁ గూల్చెను. కాని ఏమి చేయఁగలదు? ఆమె అబల.

ఇక ధీరసింగును గూర్చి యడుగుదురేమో? కాని అతనిఁ గూర్చి మీ కెంత తెలియునో, నాకు నంతే తెలియును. వారిచే విడిపింపఁబడ్డ మనుజులను నీచేతికే యిచ్చుట ఎట్లు సంభవించెను నీకును వారికి నేవిధమైన సంబంధమే లేనిచో? అని యడుగుదురేమో? నా కాతనిఁ గూర్చి యించుకైనను తెలియకున్నను నన్నుఁగూర్చి అతని కెట్లు తెలియునో తెలియదు కాని అతఁ డాదినము వీరిని నావద్దకుఁ దీసికొనివచ్చి త్రిపురాంతకా అని నన్ను బాగుగా ఎఱిఁగినవానివలె పిలిచి వారిని నాకుఁ జూపి 'ఇప్పుడు జరిగిన సంగతులు నీకును తెల్లమే కనుక నేను నీకింకేమియుఁ జెప్ప నగత్యము తరుణము లేదు. వచ్చువఱకు వారిని కాపాడుట నీభారమైయున్నది.' అని పలుక నే 'నయ్యా మీ రెవరు నన్నెట్లెఱుఁగుదురు?' అని యడిగినను ఆయన చెప్పక 'నేనెవఁడనో మునుముందు మీకే తెలియఁగలదు. మిమ్ముగుఱించి నేను మీ రొకపరోపకారులని వినియున్నాఁడఁ గావున నిందు వచ్చితిని' అని చెప్పి వెంటనే వెళ్లిపోయెను. అతనిఁగూర్చి వీరిని అడిగితిని. వీరు అతఁ డొకరాయబారి యనియు, పేరు ధీరసింగనియుఁ జెప్పిరి. అంతియ." కలెక్టరు గారాశ్చర్యపడి "అట్లయిన ఎవరికిని తెలియదా?" అని ఇంక నాశ్చర్యపడుచుండు సభవారినిజూచి యడిగెను. "అయ్యా, అదియు నేనే చెప్పెదను. భవత్సమ్ముఖమున నిట్టిమర్మములు దాఁగఁగలవే? నే నింతకుముందు చెప్పినట్లు కార్యానుసారముగా మేము ప్రచ్ఛన్న వేషములతో నుండవలసివచ్చెను. అనంతపురము దహనమైనప్పటినుండియు నేను విశేషముగా రాచకార్యములయందే నామనస్సును వినియోగింప నారంభించితిని. ఇందులోఁ దెలివితేటలను ననుఁగొనవలయు నను తలంపులు మెండయ్యెను. అదియుఁ గాక కార్యము మాకు సంభవించినదే యగుటచేత నిందలి గుట్టుమట్టులను దెలిసికొని తీరవలయు నను స్వాతంత్ర్య చింతనచే నిచ్చట నుత్సాహ మధికమయ్యెను. వీ రీనాశనవిషయమున. కలెక్టరుగారి కేమి

చెప్పుదురో యని, నేనీరాఘవేంద్ర శూరసుందరసింహులయొద్దకుఁ బోయి అచ్చటి కలెక్టరువారికిని పితూరీవారికిని నడచినయుదంతమునంతను బాగుగా నెఱిఁగియుండినదాన నగుటచేత వారికిఁ బూసఁగ్రుచ్చినట్లు చెప్పి నమ్మించి కలెక్టరువారి కందవలసిన యుత్తరములను గ్రహించితి. అట్లే తమపనులయం దతిజాగరూకతఁ గల సుందరశూరసింహులపై రాఘవేంద్రునికిఁ గల ద్వేషమును దెలిసికొంటిని. వేఱొకవేషమున కలెక్టరువారి కా యుత్తరముల నందఁజేసి ఇటు రాఘవేంద్రాదులతో నాపేరు ధీరసింగనియు మా యూరు చోడవరమని చెప్పుకొన్నను అచ్చట బాలేసుగారిని స్నేహముఁ జేసికొని నాపేరు పద్మనాభుఁడనియు నా దద్దేగాము మనియుఁ జెప్పి నమ్మించి అతనిమూలమున అందు సమస్తమును దెలిసికొని ఎప్పటికప్పుడే మాజనకునికిఁ దెలియఁజేయుచు అతనిమూలమునను మా నాయనగారికి నాచే క్రొత్తగా పరిచయము కావింపఁబడిన త్రిపురాంతకుని ద్వారాను ఇచ్చటిసంగతుల గ్రహించుచుయు నిట్లుండు తఱుణమున సుందరశూరసింహుల ఆపత్కా[?] దెలిసికొని తన్నివారణార్థమై బాలేసుగారిమూలమున ఆయన నేమఱించి [కలెక్టరు]వారినామసహిత మగు ముద్రను రెండుమూఁడుకాగితములపై సంగ్రహించి సంగతి [?]చుచున్నదో యనుభయమున అతిత్వరితగతి నిచ్చటు కరుదెంచి సుందరశూర[సింహుల] విడిపించితి. తన విధివిధానమగు కార్యమును జరుపకుండ సుందరసింగ్ గారి నా[?]చిన బ్రహ్మానందస్వామిని నేనే. తన్మూలమున కృతనిశ్చయుఁడగు కృతవర్మ అను [?]నాముఁడు నేనే. అప్పుడే బాలేసుగారి నేమఱించి మహత్తర మగు కలెక్టరు[వా]రి ముద్రను మాయచేసి సంగ్రహించిన పద్మనాభుఁడును నేనే. ఇచ్చటికి వచ్చి [?] నని మోసపుచ్చినధీరసింగును నేనే. కావున దానిదానికి రావలసిన శిక్షలను అను[భ]వింపవలసినవాఁడను నేనే. వేఱెవరును కారు. క్షమింప వేఁడెదను." అని అతిదీనవదనయై నుడువుచు నొక్కయరుణశిలాగ్రమున ఆణిముత్యములరీతి నెడతెగక కాఱు నశ్రుధారలతో శ్వేతాంగునికి కుడిపార్శ్వమున హస్తాంజలియై యున్న చంద్రారెడ్డి పెద్దకుమార్తెయగు రుక్మిణీబాయిని సభికులందఱు మఱొకమాఱు చూచి తదేకదృష్టులతో ఆశ్చర్యమున పరవశత్వము నొందిరి. ఆ సమయమున ఇరువురు కలెక్టరులస్థితి వర్ణనాతీతము. ఔరా! ఇదెట్టివైపరీత్యము! నాప్రాణస్నేహితుఁడగు బ్రహ్మానందస్వామియే ధీరసింగని నే నీవఱకెఱుఁగను. ఆ ధీరసింగే కడకీ యసమానరూపసంపద లవిచ్ఛిన్నముగాఁ గుఱిపించు నవిద యగు రుక్మిణీబాయియే అనియు నెఱుఁగను. ఇంక నీమె ఇట్టివెన్ని మహా[కా]ర్యముల గావించెనో కదా? ఎందఱెందఱకన్నులఁ గప్పెనో కదా? నేనే అను[?] నా తాత ఇతఁ డయ్యెనే! రాకాసి యన్న రాకాసిని మ్రింగుకొక్కాసి యయ్యె[ను]! ఈబాలిక చూపునకు చిన్నదే యైనను బుద్ధికి మిన్నదే సుమా? సెబాస్! ఉన్న నిట్లుండవలయును." అని బహువిధముల స్వాంతమున వింతపడుచు ఆ యిద్దఱు కలెక్టరుల

కంటెను "ఔరా పద్మనాభా! అహా! మేమఱదగినవాఁడవురా. నాలుగునొక్క [వై]దు వేదములు లెస్సగాఁ దెలిసిన వేదవిదుఁడవు వలెఁ గనిపించునీకు మనుష్యులను మాయఁ జేయుటయు నొకవింతయా?" అని తనలోఁ దానే అచ్చెరువొందు బాలేసుకంటెను అధికాశ్చర్యాంబుధి నోలలాడు త్రిపురాంతకునిస్థితి యెట్టిదిగా నుండునో చెప్ప మాతరము కానప్పుడు దండటకంటె నధికముగా నక్కజమందు సుందరశూరసింహులగతి శూరుఁ డెట్లుండెనో కాని నిశ్చలుఁడై యోచనాసమేతముగా తపధ్యానము నెటకో పంపి మేనుమాత్ర మాసనముపై నుండఁజేసి పైపైనె అంతరిక్షమునఁ జూతెంచుచున్న సుందరసింగమును గనిన నద్దాని యప్రస్తుతాకారస్థితిగతు లెట్టివో తెలుప మాశక్తికి మించినకార్య మగుటచే దానిఁ దెలిసికొనఁ జదువరులకే అప్పగింప సాహసించినందులకు పాఠకులు క్షమింతురు గాక.

కలెక్టరడిగెను: "అమ్మా! అట్లయిన మీసహచరులగు ఆరామలక్ష్మణు లెక్కడ?

రుక్మిణి:—"అయ్యా! రామలక్ష్మణులు శ్యామాసుందరాంబలు కావచ్చును. రాముఁడు సుందరి."

కలెక్టరు నవ్వి మీ రిం దేమియుఁ దప్పొనర్పలేదు. మీరు సరిగానే చేసితిరి. అటు నుచంద్రారెడ్డి మీజనకుఁడైనప్పుడు మీ రతనిపక్షమున నుండక మాపక్షమున నెట్లుందురు? ఇంకను ఈరీ సుందరశూరసింగములను గాపాడి మా కమితోపకారమును గావించితిరి. కావున మేమే మీకు వందనము లర్పింపవలసినవారమై యున్నాము. పౌరులఁ గాపాడిన పుణ్యాత్ములు మీరు. భగవదాశీర్వచనము మీపై నుండుగాక! ఈవఱకే మీకు మే మెంతో ఋణస్థులము. ఇంకను క్షమించుటయునా? కాని ఇంకొక్కటి అడుగుచున్నాఁడను. సుందరశూరసింహులమీఁద కుచ్చు దగిలించినప్పుడు రాఘవేంద్రుని భయపఱచి వారిప్రాణములఁ గాపాడినపుణ్యాత్ముఁ డెవరో మీరు తెలియునా?"

రుక్మి:—"ఆమె కమల యని విందును."

కలె:—"ఇంతకుముందు రాఘవేంద్రునిచే ప్రశంసింపఁబడిన కమలయా?"

రుక్మి:—"అగును."

కలె:—అంతయు స్త్రీమయముగాఁ గనఁబడుచున్నయది. స్త్రీ లిట్టివార లని నే నెప్పుడు వినలేదు. దీనికిఁ గారణము స్త్రీవిద్యయే కాబోలు! అయిన శ్యామల నాడినను [ఎ]త్తుకొనిపోయిన అశ్వారూఢుఁ డగు నవ్వీరవరుఁడు సుందరియేనా?

రుక్మి:—"అగును."

ఎనిమిదవ భాగము

కలెక్టరుగారు యథోచితాసనమునఁ గూర్చుండియుండ, బద్ధహస్తయై యెదుర [?]నిలుచుండి, కమల యిట్లు చెప్పసాగెను: "అయ్యా! ఈ రాఘవేంద్ర సుందర శూరసిం

హాలు మాయింటికి వచ్చినది మొదలు, నేను సుందరసింగుగారిని వివాహ మాడఁదలఁచి యుంటిని. అట్లే యతఁడును మొదట ప్రేమించిన ట్లుండెను. కాని క్రమేపి పానకము వంటి యా ప్రేమయో అప్పుడెప్పు డెట్లుండెనో చిదుగులు పడ నారంభించినందున అతఁడా పానకము గడవెల్ల త్రాగక నట్టే విడిచిపెట్టెను. అంతమాత్రమును గదలికగా నుండి యిప్పుడు నిశ్చంచల్యముగనున్న యాపానకము చిదుగు గలసి యడుగంటి కలఁకదేఱి తిరిగి యారసము గ్రోలువానికిఁ దీపిగాఁ దగులవలయునని యత్నించుచుండెను. అది యట్లు విశ్వ ప్రయత్నము లొనర్చియు విఫలయయ్యెను. దానఁబడుచిదుగు లేమో అది చక్కఁగా గ్రహించెను. ఎచ్చటినుండి వచ్చుచున్నవో కూడ తెలిసికొనెను. అది వానినిఁ దీసివేసికొనుటకే, ఇన్ని విధములుగా తిరుగవలసివచ్చెను. నేను రాఘవేంద్రుని స్నేహము చేసికొనిన దిందుకొఱకే కాని వేఱు కాదు. నేనా సుందరసింగుగారిని వశపఱచుకొనుటకే నేనాయన నొక సాధనముగా నేర్పఱచుకొంటిని. ఎన్ని విధములను సుందరసింగుగారి మనసు నాపై మరలకుండుటఁ జూచి, సుందరసింగుగారి కేదేని అపాయ మొనరించి, శూరసింగు నైన వశపఱచుకొనవలయు నను తలంపు గలిగెను. అందుచేత సుందరసింగ్ ప్రియురాలగు సుందరిని జంపిన, సుందరుఁడును జచ్చును. లేక ఆభ్రమ నాపైనైనఁ దిరుగును." అని అనుకొనియే సుందరిని నాశముచేయఁ దలఁచి రాఘవేంద్రునితో నట్లాలోచించితిని. ఒకవేళ రాఘవేంద్రుఁ డీసుందరిని జూచెనేని, అతఁ డాప్రక్క మనస్సు నిలుపును. అప్పుడు తలంచిన దొకటగును. జరిగినది వేఱొకటగును. అని అభిప్రాయపడియే, సుందరిని అతనియెదుర అందవికారముగా వర్ణించితిని. గ్రుడ్డిదని చెప్పితిని. అట్లయినను కడకది వేఱుగానే ఒనగూడెను. నేఁడా జగన్మోహినిని మోహించియే సుందరశూరసింహులకిన్ని వెతలను దెచ్చిపెట్టెను. అయినను సుందరసింగువినాశనము నాకు చాల నసహ్యముగా నగపడెను. అందుచేత సుందరి చచ్చినను జచ్చుఁగాక, సుందరుఁడు బ్రతికియే ఉండవలయు ననుకొని, నిరతమును సుందరసింహ క్షేమధ్యానపరాయణురాలనై యుండుముఁ గావున నే ఆదినము, ఉరిమ్రానునొద్ద నారు నిలుచుండియున్నప్పుడు, "జాగొనరించిన కార్యము వేఱుగా మాఱునని యెంచి, పురుషవేషముఁ దాల్చి సభామధ్యమునకు వచ్చి, రాఘవేంద్రుని కట్లు చెప్పితి" ననెను. కలెక్టరామెను కూర్చుండుమని చెప్పెను. అతఁ "డయ్యా, చదువుఁ" డని బల్లమీఁద నున్న యొకపుస్తకము నెత్తి హెడసిస్టెంటు కలెక్టరుచేతఁ బెట్టెను. అది చంద్రారెడ్డి దినచర్య. ఆయన ఆపుస్తకమును దెఱచి అందుఁ గొన్ని కాగితముల నటునిటుఁ ద్రిప్పి ఒక్కచోట నాఁగి యిట్లు చదువఁదొడఁగెను. "ఉత్తరదిక్చర్య నేను నాయావనములఁ గడపితి. అప్పటికి నాకొకకుమారుఁడును కుమార్తెయు పుట్టియుండిరి కాని పుట్టిన కొన్నిదినములకే నాభార్య మరణించినందున, నేను విరక్తుఁడనై, దేశాటనమున కారంభించితి. నాచిఱుప్రాయమునుండియు దేశాటనాభిలాషమాత్రమే గాక

దెబ్బలాడుటయందును, ధనసంపాదనమందును అధికాభిలాష యుండినందున విపరీత కార్లు కొట్టైరైనను ధనమార్జింపవలయు నని బుద్ధిపుట్టి, కావంటి దేశద్రిమ్మరులఁ గొంతమందిని, సముపార్జుకొని మార్గస్థులను దోచుకొన నారంభించి అవ్వృత్తియందు నిపుణుఁడనైతిని. నాస్నేహితుఁడగు లక్ష్మయ్యాకు నన్నెప్పుడును "మిత్రమా! వర్ణనాతీతమగు దయా సత్యశౌచాదిగుణములు నీకుఁ గరతలామలకములే యైనను ఎట్టివారికిని కొంచెమేనియుఁ గొఱఁతయుండక మానదనునట్లు పట్టింపుగల అభిమాన మొందుండుటచేఁ గొఱఁతగా నున్నది. ఇట్లన నాయభిప్రాయము అభిమానము వలదని కాదు. నిరభిమానుఁడు పశుప్రాయుఁడని కూడ చెప్పఁగలను. నీవు సమయానుసారివి కావు. సమయానుసారివి కావన, సమయానుసారముగా నుండవలయు ననియే నాసిద్ధాంతము కాదు. అన్నిచోట్లను అన్నిసమయములను ఉచితానుచితజ్ఞానములు కలిగి మెలఁగవలయునని నాచెప్పుట. అట్టిది నీలో మందునకైనఁ గానరాదు. నీవెన్నఁడేనియు దేనినైనఁ దలఁచితివేని అది జరిగియే తీరవలయు నని నీమతము. కాని అది యుక్తమా? అయుక్తమా? అని గ్రహింపవు. అది తప్పినను సరే తలంచితిని గనుక నెఱవేఱియే తీరవలయును. మంచిచెడుగుల యోచన లనావశ్యకములు అని నీ వందువు. అట్లుండఁగూడదు. మన మేదేని యొక కార్యమునుఁ జేయ సమకట్టుదుమేని అందుఁ గల మంచిచెడ్డల మరం దరయవలయును. అది గ్రహించినపిమ్మటనే నిర్ధారణపఱచుకొనవలయును." అని అనుచుండువాఁడు. అయినను నాకీగుణము మాఱలేదు. అభిమానములలో నాకు దేశాభిమాన మెక్కువ. మతాభిమాన మమితము. భాషాభిమాన మంతకంటెను. బంధుజనజాత్యభిమానము లన్నిటికంటెను. నేనొకనాఁడు నాసహచరులతోఁ గూడి విఁధ్యాటవిని దిరుగుచుండఁ బెండ్లిగుంపొకటి కనిపించెను. మే మందఱ [illegible] కాఁపై బడి అందు గొందఱవధించి మఱికొందఱఁ జెఱగాఁ గూడ పట్టుకొంటిమి. పట్టువడినవారిలో నలువురుబిడ్డలు ముఖ్యులు. ఇరువురు స్త్రీలు నుండిరి. పైఁజెప్పఁబడిన ఆ నలువురే వధూవరులు. వధూవరులతో దొరకిన స్త్రీలను చంపవలయు నని మా పనివారల కాజ్ఞాపించి వధూవరులను మాత్రము, నేనును నాసహభాగుఁ డగు కామేశ్వరరావును, చీట్లు వేసి పంచుకొంటిమి. మగబిడ్డ లతనికిని, ఆఁడుబిడ్డలు నాకును వచ్చిరి. నాకు వచ్చిన ఆబిడ్డలకు శాంతాప్రఫుల్ల లను పేరులనుదీసి శ్యామలారుక్మిణు లని పేర్లు పెట్టి వారిని తండ్రివలె పెంచుకొంటిని. నాకింతకు మునుపే, ఒకకుమారుడును, ఒకకుమార్తెయును పుట్టియుండిరి గదా? అందుచే ఈనలువురిని పెంచుట కెట్లయినను, ఒక స్త్రీ కావలయు నని ఎంచి మరల వివాహ మాడితిని. కలెక్టరిచటికి రాఁగానే ఆగుంపునుండి యొకఁడు తటాలున లేచి, సలా మొనర్చెను. అందఱా వైపుఁ జూచిరి. అదియెవరు? అతఁడు కామేశ్వరరావు. అతఁడు 'అయ్యా ఇతఁడే నా చంద్రారెడ్డి' అని విస్మితుఁడై యడిగెను? కలెక్టరు.—"ఏమి? ఏమి అడుగుచున్నాఁడవు? నీవేనా ఏమి ఆకామేశ్వరరావు? కామే. "చిత్తము" నేనే, మేమిరువురము

[illegible]దు జరిగానుండి, దాయాదులకొట్టుకృత్తియం డుంటిమి. ఈమాత్రి జనార్దనార్థమైయే కావున, చాలినంతధనము [illegible] గా విడిపోతిమి. మగబిడ్డలే నాపాలికి వచ్చిరి. హేమ రామసింగు లనువా[illegible] పేరులను మార్చి, సుందరకుమారసింహా అని పేర్లువెట్టి సంతాన విహీనుఁడ నగుటచే, కడుగారాబమున పెంచుకొనుచు ఎవ్వరడిగినను, నాబిడ్డలే యని చెప్పుకొనుచున్నాఁడను. ఈమాట అనగానే, సుందరకుమారసింగుల ఆశ్చర్య మింతింతని గాదు.

"అట్లయిన ఈపిల్లల తలిదండ్రు లెవ్వరో మీకు తెలియునా?" అని కలెక్టరడిగెను. కామేశ్వరరావు "అయ్యా తండ్రియెవరో మాకు తెలియదు కాని, ఆదినము మాచేతికిఁ జిక్కిన తల్లినిమాత్రము విడిపింపవలయు నని ప్రయత్నముచేసి, క్రూరులగు మాపరివారమువకుఁ దెలియకుండ, ఆమెను, అపరిమొక స్త్రీని కొందఱు స్నేహితులతో నొక్కచోట పెట్టి రండని, పరివారముఁబంపి, మేము మఱునాఁ డక్కడకు పోయిచూడ, సవారీలు తప్ప వేఱేమియుఁ గనిపింపలేదు. అందుచే వారిపోబడి మాకేమియు తెలియదు. అని ధైర్యముతో కలెక్టరుకాళ్లమీఁద పడిన కామేశ్వరరావును, అతఁడు లేవఁదీసి, కొన్నిహితవాక్యములు చెప్పి కూర్చుండ నేమించెను. కాని హెడసిస్టంటుకలెక్టరేలొకో పరధ్యానమున నుండ జి. కలెక్టరు "అయ్యా ఏమి యాలోచించుచున్నారు?" అని యడిగెను. ఆయన అందు కిచ్చిన ప్రత్యుత్తర మొక నిట్టూర్పు. ఆతరువాత వేడియశ్రుధారలు. అటుపిమ్మట సుందరకుమారసింహుల పైఁబడి ఏడ్చుటయునై యుండెను. అందఱుఁ గలగుండుపడి ఒకరిమొగము లొకరు చూచుకొన సాగిరి. హెడసిస్టంటుకలెక్టరిట్లనెను: "అయ్యా! నేనే ఈపిల్లలతండ్రిని. నాపేరు రూపుసింగ్ కాదా! సిపాయిలకలహమున నాజనకుఁడు దొరతనమువారికి చేసిన సహాయమువలన శత్రువులాయనను అరికట్టి చంప, మామామ యగు భీమసింగ్ నాకు తన కొమార్తె నిచ్చి వివాహము గావించిరి. పిమ్మట నేను తిరిగి నాతండ్రిసింహాసనమును బొంది ఉత్తము గవర్నమెంటువారికి నన్ను నేను కనఁబర్చుకొన నక్కడను నన్ను శత్రువులు తెలిసికొనుటచే అధికారి నన్నింగ్లాండునకు పంపుటకై ప్రయత్నించి త్వరఁజేసి పడ వెక్కించెను. నేనును అంతవఱకు వెదకుచుండిన మాబావమఱఁది కృష్ణసింగుతో యావత్సంగతులును జెప్పి బయలుదేఱితిని. కాని నాదురదృష్టవశమున నే నెక్కిన నౌక మునిఁగిపోయెను. సంపూర్ణముగ నేను రెండుదినము లొకకొయ్యసాయమున నా జలధియందే గడపి మూడవదిన ముదయమున నిరాశపడి కొయ్యమీఁదఁ జక్కఁగాఁ గూర్చుండి తలనెత్తిచూడ అల్లంత దూరమున నావలె ఎవఁడో యొకఁ డొకపడవపలకపైఁ గూర్చుండియున్నట్లు కనఁబడ, నే నతనిఁ జూచికొనఁ బ్రయత్నించి కడకు దగ్గఱ కరుదెంచి చూడ అతఁడు మాపడవకప్తాను. [illegible]పురము గొండొరుల సాయమున నొకదరిఁ జేరి ఆ దినమంతయు కందమూలాదులచే క్షుద్బాధ నొక్కింత యడంచుకొని యొక్కచో మేనుల కొఱంబోవు సమయమున నొక పడవ గనిపింప [illegible] సమీపమున కరిగి దాని నధిష్ఠించి అదియు ఇంగ్లాండునకు

కావున ద[illegible] సంతోషముగా నా [illegible]దేశము [illegible] పరిపాలన [illegible] రాఁగలిగితి" నని అధికముగా శోకించుచు "అయ్యా! ఈ సుందరకుమారసింహులే నా కుమారులు [illegible] హేమరామసింగులని తెలిసియుండిన నే నిట్లుండను. హా కుమారులారా! నే నెట్టి [illegible] మిమ్ము నికష్టములపాలు చేసినది నేనే. మీతల్లిని అన్నియిడుమలఁ ద్రోచి కడపటు మృత్యుదేవత కప్పగించి మిమ్మును అనాథలనుగాఁ జేసినదుష్టుఁడను నేనే. నాయనలారా! నా యీ తప్పిదమును క్షమింపరా! అహా! నే [illegible]పరములందుమఁ దీఱనివ్యథఁ దెచ్చుకొంటిని గాదే. ఔరా ఉత్తరము వ్రాసిన సంగతి బయలుపడ నేమో ఎవరికిఁ దెలియకుండ తప్పిపోయిన బాగని నే ననుకొన్న తలంపునకు ఫలము చక్కఁగా లభించెను. నాయనా! హేమసింగ్! వీఁడు నీతండ్రి కాఁడురా వీఁడొక నీచుఁడు. రామసింగ్! రామసింగ్! హా! నా చిన్నికుమారా! అమ్మ ఎక్కడ? ఛీ! ఇట్టిబెట్టిదంపుబ్రతుకు! బ్రతుకుటకంటె చచ్చుట మేలు." అని పలువిధముల పలవించుచు ఏడ్చురూపుసింగును కలెక్టరు లేవఁదీసి ఓదార్చి అయ్యా! కడచినదానికై వగచి లాభమేమి? కరుణాళుఁడగు దేవునిసహాయమున నందఱు నొక్కటఁ జేరితిరి. కావున కృతజ్ఞులమై యుండవలయును." అని అనుచుండఁ బంట్రోతొకఁడు వచ్చి "అయ్యా ఒక స్త్రీ తమతో మాట్లాడ నేతెంచుచు" అని అనుచుండునంతలో "హా నాథా" యని రూపుసింగ్ కాళ్లపై ఏడ్చుచు ఒక స్త్రీ వచ్చిపడెను. అతఁ డామెను లేవఁదీయు "నాయన అయ్యా! నా పేరు రోహిణి. ఈదురదృష్టురాలే రూపుసింగను నీమహనీయునికి సతి. ఇంతసేపు తమయెదుర నే కూర్చుండియుండిన ఆదేవాలయార్చకుఁడు ఆ త్రిపురాంతకుఁడు నేనే. నేనే త్రిపురాంతకనామాంకితుఁడనై యుండు సమయమున కోటయ్య అనువానిఁగూర్చి నొక్క చెప్పితిని. ఆ కోటయ్యయు నేనే. వీరు ముఖ్యమంత్రిగా నుండి యోగివేషమున రాజకీయవిషయములఁ దెల్పుచు షా[illegible] భవనమున రణ మొనర్చు[illegible] కుమారసింగున కించుక సాయ మొనర్చిన సింహా[illegible] స్వామిని నేనే. విధిప్రేరణమున నా ముద్దుతనయులగు హేమరామసింహులను రాజనకాగ్రజులు పెండిలి గావింపఁ దలఁచి ఈదొంగలబారిని పడితిమి. నాతండ్రి యగు భీమసింహుఁడును అన్న కృష్ణసింహుఁడును అందు మడిసిరి. ఇట్లు బృందమంత [illegible] పోఁగొట్టుకొని పుత్రుల నాదొంగల కప్పగించి వారిని గనుఁగొనఁజాలక యిన్ని నాళ్లును ప్రచ్ఛన్నవేషములతో దేశములు ద్రిమ్మరుచు నేటికి అన్నివిఘ్నములు కలిగించిన ఆభగవంతుని కరుణచేతనే నానాథుని బిడ్డలను చూచుకొనుచున్న రూపుసింగుగారి [illegible] తమసేవకురాలనగు రోహిణిని నేనే. ఒకరిపై నొకరు పడి యేడ్చు నాకుటుంబికుల నందఱుఁ జూచి సంతోషించిరి. కలెక్టరోదార్చి లేచి, సభికులతో "ఈ దినమున నేఁటి సభ సమాప్తమై మరల [illegible] కూడును. సభాఫలితము ఇంకొకదినమునఁ గనిపించును." [illegible] డాక్లిఁగిరి. ప్రజలు మరల పూర్వపుసుస్థితి కలిగెను. ఇఁక నిప్పుడీ నిట్టిది జరుగదని

మాయభిప్రాయము. ఒకవేళ అట్టి దెచ్చటనైనను లేచినచో, దానిని వెంటనే పైవారి [illegible]
పఱుతు రని మా నమ్మకము. మంచివారి కెప్పటికైనను పరాత్పరుఁడు మేలొనగూర్పక
మానఁడు. చూడుఁడీ రాజభక్తులను వీరిచరిత్రయే మనకు ముఖ్యదృష్టాంతము." అని [illegible]
సింగుగారిని జూచి, "అయ్యా మీనాయనపేరేమి?" నే నడుగవచ్చునా?

రూప్:—"దేవసింగ్."

కలె:—"తమగృహిణి ఈరోహిణియే కదా?"

రూప్:—"చిత్తము."

కలె:—అమ్మా! రోహిణి! మీ రెట్లా క్రూరులబాధనుండి తొలగింపఁబడి[illegible]?
చెప్పి ఆశ్చర్యమున నున్న మమ్ము నొకదరిఁ జేర్పుఁడు. మీయందఱసమాగమము మా [illegible]
రో సంతోషము కలుగఁజేసెను. ప్రేమాస్వరూపి యగుదేవునికి మావందనములు" అని
కలెక్టరాసనము నధిష్ఠించెను.

రోహిణి:—అయ్యా! మే మాదిన మాపెండ్లి నట్లు పల్లకీ లెక్కి వచ్చుచుం[illegible]
ణమున త్రోవపై దొంగలుపడి అందఱనువధించి మమ్మును మాత్రము చంపక ఎత్తుకొని[illegible]
ఒక స్థానమున దింపిరి. నాతోఁగూడ ఇంకొక్కపల్లకీమాత్రము వచ్చెను. అందు నా[illegible]
యుండెను. మేము దిగిన దొకదేవాలయపువాకిట. దిగితిమే గాని మాబిడ్డ నైనను [illegible]
చూడలేదు. మాకు భోజనములు పెట్టిరిగాని మేము తిననందున మమ్మును తిరిగి [illegible]
ఎత్తుకొనిపోయి దింపిరి. తరువాత నేను తలుపులను దీసి చూడ అది యొకమహారణ్యము.
నా[illegible] చే నొక్కతె నే నచటుంటిని. అది చీఁకటిసమయ మైనందున భయపడి [illegible]
ఫులు మూసికొని తెల్లవాఱువఱకుండి ఆతరువాత దేశములఁ గ్రుమ్మరసాగితిని. నా[illegible]
న్నట్లు విడుచుటచే దొంగలు దయగలవారని భావించితి. అట్లయిన నాబిడ్డలు కూడ ఎక్క
డనో ఉందురనియే ఆశ జనించెను. ప్రచ్ఛన్నవేషములతో వెదకుచు [illegible]
జేసికొని ఇక్కడికి వచ్చి చేరితిని. ఇక్కడికి వచ్చి రెండు సంవత్సరములు" అని [illegible]
యూరకుండెను.

తొమ్మిదవ భాగము

కలెక్టరామెను జూచి "అమ్మా! మీతల్లిజాడ లేమియుఁ దెలియలేదా?
య[illegible] మీనాయన చనిపోయినట్లేనా?"

రోహి:—అగును. వారిజాడలు నా కీవఱకును దెలియనందున నేనట్లే తలం[illegible]
న్నాను. ఈచంద్రారెడ్డి కామేశ్వరరావులే ఆదొంగ లని కూడ నాకు తెలిసియుండ[illegible]
"నే నిట్లు తిరుగుటకుఁ గలకారణము ముందున కేదేనొక మేలు కలుగనిదే ఇట్టి[illegible]
రావను నొకధైర్యమే. నాతల్లిజాడలు నా కేమియుఁ దెలియవు." అని చెప్పుచుం[illegible]

లో ఒకస్త్రీవచ్చి కలెక్టరువారికి సలామొనర్చి ఏడ్చుచుండెను. సభికులు సుందరసింహాదు
లామె పూఁటకూళ్లమ్మయగు కామాక్షి కమలకుజనని యని ఎఱుఁగుదురు. కలెక్టరామెను
జూచి "మీరెవరు? మీపేరేమి? ఎందుండి వచ్చితిరి?" అని యడుగ, నామె "ఈ తమ
సేవకురాలి పేరు. అహల్య అని అనఁగానే హా! తల్లీ యని యొకపెద్దకేక వైచి రోహిణి
ఆమె కాళ్లపైఁబడి మూర్ఛిల్లెను. పూఁటకూళ్లమ్మగా జీవించుచుండిన కామాక్షి రోహిణి
ప్రియజనని యగు అహల్యయే. అహల్య దుఃఖమున మునింగియున్న తనకుమారితను శీతలో
పచారాదులచే తేఁవదీపి కలెక్టరుముఖమును గాంచెను. అతఁడు "అమ్మా! మీ రెట్లా
దొంగలబారినుండి తప్పించుకొనఁ గలిగితిరి? నే నడుగవచ్చునా?"

అహల్య:—ఆదినమున మమ్మును దొంగ లెత్తుకొని పోయి భోజనము పెట్టి పల్లకీ
తోఁగూడ నొకఘోరారణ్యమున దింపి ఎక్కడివా రక్కడికి వెళ్లిపోయిరి. దీనికిఁ జెప్పక
ముందు మాకుంటుఁగల నోల నారంభముననే చోరు లెత్తుకొనిరనుటకు మఱవకుఁడు. తదరణ్య
మున నొంటరినై శోకాకులితచిత్తనై యయ్యటవి నటునిటుఁ దిరుగులాడుచుండు [illegible]
వనచరులసాయమున నొకగ్రామముఁ జేరి కొంతకాల మందు నివసించి దిక్కు [illegible]
లేని యొకబిడ్డను సంపాదించుకొని,"

కలెక్టరామెమాట కడ్డమువచ్చి "ఎవ రాబిడ్డ? ఎక్కడ? ఎట్లు? ఎప్పు[illegible]
కెను?" అని యడిగెను.

సరస్వతీవిలయ మనఁదగునహల్య ప్రౌఢ. ఆమె యిట్లు చెప్పుచుండె [illegible] సనట్లా
నాఁ డాయందలముపై నుండి దిగి దిగకమున్నే భగవన్నిర్హేతుకజాయమాన కటాక్ష
ములో యన మదీయనేత్రములకు దృశ్యమైన తద్వనచరసముదాయమునఁ గలసి తీయ్యద
ని డస్సి విచారగ్రస్తితంబులగు మామేనులు మందమారుతానీతసౌరభంబులతోఁ గడు
కలసి సొక్కిసోలినవి. ఇట్లాయరణ్యమున దిరుగునపుడు నొకపసిపాప ముద్దుమురిపంబు లుట్టి
పడఁ గన్నుల కగపడె. తద్వీక్షణసుధాకిరణతతిచే సంప్రాప్తహర్ష స్మేరాననై సంతోష
వాహినీమగ్నమానసనై, యబ్బాలామణి నెత్తి యక్కునఁ జేర్చుకొని బహుభంగుల
బుజ్జగించి, తద్వికసితముఖాబ్జమును దద్విద్యుల్లతను సంపూర్ణముగా ముద్దుఁ బెట్టుకొం
టిని." అని చెప్పుచుండ, తటాలున రాఘవేంద్రరావు లేచి "అమ్మా ఆపిల్లపేరు కనకాంగి
కాదా?" అని యడిగెను.

ఆమె:—అగును. ఏమి? మీకెట్లు తెలియును?" ఆశ్చర్యమున మునిఁగి రాఘవుఁ
డాకలెక్టరుముఖమును గాంచ నది చెప్పుమన్నట్లుండె. సభికుల కందఱకు నాశ్చర్యముపై
నాశ్చర్యము జనించుచుండెను. అతఁ డిట్లు చెప్పసాగెను. "అయ్యా! ఆపిల్లపేరు కన

కాంగి దానితండ్రిపేరు హనుమంతరావు. తల్లి నాగవల్లి. నాగవల్లికిని హనుమనికిని జననీ జనకు లొక్కరే. ఊరు రామపురము. వీరికి బాల్యమందే వివాహ మాయెను. కాని కొన్ని కొన్ని కారణములచే వా రిరువురికిఁ గొంతకాలము ఎడఁబాటు కలిగెను. తన్మూలమున నాతఁ డలిగి దేశద్రిమ్మరియాయెను. కొంతకాలమునకు నతఁడట్లు దేశములఁ ద్రిమ్మరుచు కాలా నుసారముగా విద్యాసంపత్తిని మిక్కిలి గడించి నృత్యగీతాదివిద్యలయం దారితేఱిన యువ గాఁడయ్యెను. తుదకాతఁడు ఇంటికివచ్చి భార్యతో కాఁపురము చేయ నారంభించెను. కాని సురూపిణియగు నాయమపై ననేకు లనేకవిధముల గిట్టక పెనిమిటియొద్ద నిందారోపణలు చేయ నారంభించిరి. చాలదినములవఱకు కాతఁడు వానిని లక్ష్యపెట్టలేదు. అయినను 'సాధ నమునఁ బనులు సమకూఱు ధరలోన' అన్నట్లు, తాము పూనిన కార్యమును బట్టువిడువక చేయుచుండినందున, సఫలులైరి. ఇట్లే కార్యమంతయు నొక స్త్రీమూలమునఁ గలిగెను. ఆయన నది తనవలలో వైచుకొని, కృతార్థ యయ్యెను. నిష్కపటియు నమాయకుఁడు నగు హనుమంతరావు ఇప్పుడు కపటియై, నా పినతల్లిపై, ద్వేష మూనెను. అంతకు ముందున్న అనుమాన మంతయు మాసిపోయెను. అతఁ డింటికివచ్చి సంవత్సరమున్నరయైనఁ గాలేదు. అప్పుడే అతఁ డతనిభార్యతోఁ దగవులాడి ఆమె నింటనుండి వెళ్లఁగొట్టెను. అప్పు డామె నిండుచూలాలు. తనపుట్టింటికిఁ బోఁగానే ఆమె యొక ఆఁడుబిడ్డను గని, దానికి కనకాంగి యని పేరుపెట్టెను. కొంతకాలమునకు హనుమంతరావు, గుణవంతుఁ డయ్యెను. తనభార్యపైఁ జాలన్నమాటలు కల్లలని అతఁ డప్పుడు స్పష్టముగా గ్రహించెను. రాఁగా రాఁగా నతఁ డపరిమితదుఃఖ మనుభవించెనని చెప్పవచ్చును. తనమనఃక్లేశముఁ బాపు కొనుటకై, యతఁడు తిరిగి తనభార్య దగ్గఱకు రాఁదలంచెను. కాని యామఱునాఁడే తన భార్య అవమానము సహింపలేక, ఎటకో పాఱిపోయెనని వర్తమానము వచ్చెను. అతఁ డిది విన్నది మొదలు నిద్రాహారములు మాని, వెదక నారంభించెను. కాని ప్రయోజనము లేక పోయెను. తుదకతఁ డొకనాఁ డొక ఊరికిఁబోయి వచ్చునప్పు డొకవనస్థలినున్న యొక పా డునూతిగోడపైనుండి ఎవరో పడుచున్నట్లు దూరమునుండి చూచి దగ్గఱకు వచ్చి, ఆబా విని దొంగి చూడ, నందతనిభార్యశవమే కన్పట్టెను. జరిగిన యుదంతము నంత నొక కాగిత ముపై లిఖించి, మాకందఁజేసి, తా నందు పడి మృతినొందెను. బిడ్డగతి ఏమాయెనో ఇదివఱకు ను, మా కెవ్వరికిని దెలియకపోయెను. వెంటనే మావా రచ్చటికిఁ బోయి చూచిరి. కాని వారి కొక్కటియు నందుఁ గనిపింపలేదు. అందుచే మా కది నిజమో అబద్ధమో, అని [illegible] గ్రహింపఁ గష్టతరమాయెను. అతిచిత్రవిచిత్రముగాఁ ఇందొక్కొక్కరి చరిత్రము లు చ్చరింపఁబడుటచే ఇదియు నొకవేళ అక్కఱకువచ్చునేమో యని, దాని నిటుకుఁ దెచ్చినాఁ డ నని యొక కాగితమును జేబునుండి తీసి, ఇదే హనుమంతరావు మానాయనకు వ్రాసి పం పిన జాబు" అని యిట్లు చదువ నారంభించెను.

సోదరా! భగవల్లీల లతిచిత్రములు. ఏమిచేయఁగలము. సర్వము దైవమాయగా ను న్నవి. దీని నెఱుంగక అది వానియపరాధ, మిది వీనియపరాధము అనియందుము. వాస్తవ మైనను, ఆయపరాధమునకుఁ గలిగిన ఆశతయు దైవపుచేఁతయే గదా? మానవకార్యము లన్నియు దైవపు నెపములని నా అభిప్రాయము. మానవుఁడు పుట్టనేల? గిట్టనేల? అను ఆలోచన నరులలో చాల కొద్దిమందికి మాత్రమే. వాఁడిందున్నప్పుడు లోకాశలపై వాని మనస్సు పోనేల? అందుకై ప్రాయశ్చిత్తము పొందనేల? కడచిన కార్యమునకయి, చిం తింప నగత్యము లేదు. కాని, చిత్తము స్వాధీనము కాకయున్నది. పరిపరివిధములఁ బోవుచు న్నయది. అయ్యో నేను దేనికొఱకు అల్లలాడుచున్నాఁడనో, దేని నేను నిర్నిమిత్తముగా ద్వేషించి యిలు వెడలఁగొట్టితినో ఏది సత్యవంతురాలై నిజపతివ్రతాత్వముఁ జూపి, నన్ను ఘనపఱచెనో, దేనియాశచేత దేశద్రిమ్మరినై యుండియు స్థిరుఁడనైతినో, అట్టి యా గుణరాశి, ఆధీమంతురాలు, నాప్రాణపదము, నాప్రియురాలు, హా నే నెట్లు చెప్పుదు ను. మీనాగవల్లి ఇక మీనాగవల్లి గాదు. అది యీలోకము నప్పుడే దాఁటిపోయినది. నే నింకను వ్రాయుచున్నను నాగవల్లి పే రప్పుడే మాసిపోయెను. ఇంతకుఁ గారకుఁడను నేనే. దానియసువులఁ బోఁగొట్టినవాఁడను నేనే. నేనిఁక నీలోకమున నెట్లు బ్రదుకఁగలను? కావు న నేనును ఆమెవెంటనే పోవుచున్నాను. నాయాశ లన్నియు నాగవల్లితో సమాప్తము లయినవి. ఇఁకపరములందును సదా నేను నాగవల్లినే మది నిడుకొందును. నేను బుద్ధిహీనుఁ డను. పాపాత్ముఁడను. క్రూరుఁడను. ఇట్టివాఁ డీలోకమున బ్రదికిన లోకమున కింకెంతటి ముప్పు కలుగునో? 'ఎంతవారి కంతఫలమే' యనుమాట, సత్యము. నేనీలోకమునకు వచ్చిన ప్పు డేమియుఁ దీసికొనిరాలేదు. అయినను నేనాలోకమునకుఁ బోవునప్పుడు, నాపాప పుణ్యములను రెంటిని వెంటఁబెట్టుకొని పోవుచున్నాఁడను. నే నెట్టి యిక్కట్టులఁ బడఁ బోవుచున్నానో నాకు తెలియదు. అన్నా! దయచేసి మఱచిపొండు. నిన్నటిదినము నేనీ గ్రామముఁ జేరి, ప్రక్క గ్రామమునకేగునప్పుడు, ఎవరో ఈనూతిగోడయెక్కినట్లు పొడసూప, వచ్చి, నాగవల్లిశవము నిందుఁ గనుఁగొంటిని. బిడ్డపోబడి తెలియలేదు. నే నిప్పుడు నా సహ ధర్మచారిణితో నేగుచున్నాఁడను. ఇదే మీకు నా వందనములు.—హనుమంతరావు. అని వ్రాసెను. దీనిఁబట్టి మే మేమని ఊహించుకొనవలయును? చనిపోయి రని లేఖఁ గొని వచ్చినవానిద్వారా మేమానూతియొద్దకుఁబోయి చూచితిమి గాని మీ కెంత తెలియునో, మాకు నంతే తెలియును. నేనప్పుడు చిన్నవాఁడను. జరిగినదంతయు మానాయనవలన విన్నాఁడను."

అహల్య:—"అయ్యో! లేదులేదు. అతఁడుకూడ అందే పడి మృతినొందెను. నే నాముద్దుబిడ్డ నెత్తి కౌఁగిలించుకొనుచుండుటచే నానందాతిశయమున మైమఱచి బిడ్డకాలికిఁ గట్టఁబడియున్న లేఖను చూడలేదు. కాని నాదగ్గఱ ఉన్నవారిలో నొకఁ డద్దాని నాకుఁ

చూపించెను. ఇదిగో ఇదియ ఆకాగిత[illegible] కది చదివి వినిపించెదను."
అని ఆయనచే సెలవు గైకొని యిట్లు చదువఁదొడఁగెను:

"ఈబాల నెత్తుకొను పుణ్యాత్ముల కొఱకు విజ్ఞాపనము."

మహాత్మా!

ఈబిడ్డను మీబిడ్డనుగా నెంచుకొని దీని [illegible] గాపాడుఁడు. దీనిజనకుఁ డొక్కచో నున్నాఁడు. అయిన నిది ఆతనకంటఁ బడఁగూడదు. దీనిజనని యన్ననో ఆమె విస్తారచారిత్రము వింతైనది. విస్తరించి వ్రాయుటకు వీలులేనిది. ఇట్టిచరితను మీ రేల చెప్పుమని కోరుచున్నారు? భావార్థమగు కొన్ని మాటలను మాత్ర మిం దుదాహరించి విరమింపనున్నదానను. చెప్పుటకు నేను మిక్కిలి దురదృష్టరాలను. అనింద్యరాల నయ్యును, నింద్యరాల నైతిని. లోకమున సతిపతుల కొకవివాదము. అయ్యది భగవద్విధానము. నిర్నివారణము. నిగూఢము. ఇం దాయంశముఁ జర్చింప ననగత్యము. ఇయ్యది దైవవిధాన మగుటచే దానఁగలుగుఫలాఫలములు నీశ్వరాధీన మగును. అందుచే దానవచ్చు ఇష్టానిష్టములును, దైవాధీనములే. ఉత్కృష్ట మగు నీ సంసారాశల దిగనివాఁడు అదృష్టవంతుఁడు. భార్యాభర్తృత్వమున దేవుఁడు నియమించిననియమ మతిచిత్ర మైనది. హృదయాగోచర మగు నవ్విధిని భార్య భర్తకు బానిసయై యుండవలయును. ఏదేశమునఁగాని ఏజాతిని[illegible] ఆమె [illegible]. స్వతంత్రతాస్వతంత్రతలు మానవులపాలిటిదైవతమము లని భావింపఁదగు. [illegible] మాత్ర మే స్వతంత్రాభిలాషులు. భార్య భర్తకు బానిసయై యుండుట [illegible] కాని ఎట్టివానికిని దయ అను నదొక టుండవలయును. అది లేనివాఁడు మృగప్రా[illegible] 'పేనుకు పెత్తనమిచ్చిన తలంతయు కొఱికివేసిన' దను సామెత ప్రకార మీ హిందూదేశవాస్తవ్యులు స్త్రీలపై పడు ననుమానములు వారిపై నియమించిన [illegible] ఆహా! మానవులు తమంతఁ దామే నరక[illegible]చున్నారు. పాశ్చాత్యు[illegible] స్త్రీలు బానిసలయ్యును వా రబల లనియు తమకంటె అల్పుల నే ప్రేమించుటు ముఖ్య[illegible]గ్రహించి ఆమెను తమ పూర్ణహృదయముతో ప్రేమింతురు. కాని మహాజ్ఞా[illegible] దయాజ్ఞానవిహీనుల కివి అసహ్యములు. మానవకీర్తి ప్రవాహరూపము. కాని స్త్రీకీర్తికి ఏలాగో అప్రతిష్ఠ కలిగెను. స్త్రీ లెల్లప్పుడు ననుమానముతోఁ జూడఁబడుదురు. అట్టియెడ స్త్రీ కపటియైనచో అనుమాన మావంతయుఁ గలుగనీక తనపురుషునిఁ దన యిచ్ఛానుసారముగాఁ ద్రిప్పుకొనఁగలదు. కాని స్త్రీ నిష్కపటియైనచో సదా నొసటవ్రా[illegible] కర్మ మని చెప్పవచ్చును. సీత శుద్ధచరితయే యైనను నింద తొలఁగలేదు. పురుషు లిట్టియ్యది గుర్తింపరు. స్త్రీమర్మము నెఱుఁగుట బ్రహ్మకైన నలవిగాదు. అట్టియెడ వీరా మర్మజ్ఞులగుట! స్త్రీ బుద్ధిమంతురా లగు నేని అది పురుషునియదృష్టము. అది అట్టిదికాదేని అది వాని తలవ్రాలు. దాని కెవరేమి చేయుదురు? బాధించినమాత్రమున స్త్రీగుణము మాఱు

నా? అట్లయిన 'పుట్టుకతోఁ బుట్టినబుద్ధి పుడకలతో నైనను బోదను లోకోక్తి ఎట్లు కలిగెను? దుష్టురాలగు స్త్రీ తనపురుషుని తనవలలో వైచుకొనును. అయిన నెట్టిబెట్టిదంపుస్త్రీ నైనను పురుషుఁ డించుక జ్ఞానము నుపయోగించుకొననేని అట్టిమాయలో పడఁడు. బుద్ధిలేని తన స్త్రీని బుద్ధి గలదానిఁగాఁ జేసికొనఁగలఁడు. అంతియకాని బాధించుటచే నేమాత్రమును వశపఱచుకొనఁజాలఁడు. స్త్రీనడతను జ్ఞానమును గుర్తెఱిఁగి తదనుగుణముగాఁ బోవలయును ననుసూత్రము నెవ రేటి కాలోచింపరో తెలియకున్నయది. యోచించి చూచిన నంతటికిఁ బురుషుఁడే కారకుఁ డగును. వానినడతతో సాధారణముగా తనస్త్రీనడతయును సంబంధించియుండును. స్త్రీనడతకు పురుషునిజ్ఞాన మొకపడవకు చుక్కానివంటిది. ఉత్తమురాలగు స్త్రీ తనమగఁడు పెట్టు ఎట్టి యిక్కట్టుల నైనను సహనముఁ గలిగి ఓర్చుకొనును గాని లోకనింద ఆమెపైఁ బడెనేని ఆమెకుఁ గల ఓర్పంతయు మాయమగును. ఆమె మనుటయే కష్టము. దయార్ద్రహృదయా! నే నేమిచేయఁగలను? చచ్చియైనను లోకనిందను దొలఁగించుకొనవలయు నను తలంపు నాయది. కాని అట్లు చేసియైనను నేను కృతకృత్యురాలనగుదునో కానో యనుశంక నామనంబును వదలక బాధించుచున్నయది. అయినను నేను సచ్ఛీల నని నన్ను పుట్టించి ఇన్ని కడగండ్ల నేర్పఱచి తుదకు నన్నిబ్భంగిఁ గిట్టింపఁ జేయుచున్న సర్వేశ్వరుఁడే సాక్షి. ఎన్నో విధముల నేను నానాథునికి శుద్ధచారిత్రనని ఎఱుకపఱ[illegible] కొంటిని కాని యవి యన్నియు నిరర్థకము లయ్యె. ఎన్నెన్నియోరీతుల నే నాయ[illegible] నచ్చఁ జెప్పించితి. కాని రోగికి పథ్యము రుచింపనియట్లు [illegible]. ఎ[illegible] భంగుల నామనోహరునకు బోధించి చూచితిఁగాని లాభము లేకపోయె. ఎంద ఱెంద[illegible] చెప్పిచూచిరి. కాని వాని నాయన వినఁడయ్యె. ఎన్నెన్నో విధముల జానకి తనమగనికి తన అనింద్యత్వమును జూపుకొనెను. కాని యా వెఱ్ఱిరాముఁడు వాటిని వినఁడయ్యె. చివరకా మెమరణముతో నాతనికి తెలివికలిగెను. అట్లే నేనును ఈలోకమునుండి పోవుచున్నాను. ఇట్లయినను నాపతి నన్నుఁ దెలిసికొనునేమో? ఆయనమార్గమున కేది అడ్డముగా నుండెనో ఏది ఆయన కొకకంటకమై ప్రక్కలో మెలఁగుచుండెనో దేనివలన ఆయన కీలోకమున దలవంపులు కలిగెనో అట్టినే నీలోకమునుండి దాఁటిపోవుచున్నా నని చెప్పుఁడు. అదిగతించె ననుఁడు. ఇఁక నిరభ్యంతరముగా, నీయిష్టప్రకారమే, జరుపుకొనవచ్చు నని చెప్పెనని చెప్పుఁడు. అగ్నిసాక్షిగాఁ బరిణయమైన, నాభర్తకు, నాకాంతునికి, నాపతికి, ఈమాత్రము చెప్పి, పుణ్యము కట్టుకొనరా? ఇట్లు నేనొక ఉత్తమసతి నని, ఈలోకము[illegible] లయు ననియే నేను మీ కీయుత్తరమును వ్రాయుట. లోకనింద లెన్నెన్నియో నా[illegible] బడినను, నే ననింద్యచరిత నని వెల్లడింపవలెననియే నేను మిమ్ము నిట్లు వేఁడుకొనుట. సర్వజ్ఞుఁడగు దేవునియాన, విధివిధానముగ నన్ను పెండ్లాడిననాథ భర్తయాన, మీచేత నున్న యీ మీబిడ్డయాన, మీయాన, నేనుపతివ్రతను. ఇట్లని ఈప్రపంచమునకు ప్రకటింపవలె

ననియే నే నిట్లు మిమ్ము బ్రతిమాలుకొనుట. మీ రిప్పుడు గ్రహించితి రనుకొనుచున్నాను. ఇంతచేశనే నేనిహము విడుచుట. అమోఘమగు భగవద్దయామృతంబును గ్రోలువా రెందఱెందఱో గలరు. శీతమయూఖుని సుధారసమును చకోరపక్షులట్లు అయ్యానంతుని యీశ్వ లక్ష్మి నిరాటంకముగా జవిచూచువా రెందఱెందఱో ఈలోకమునఁ గలరు. ఎందఱెందఱో ఇహలోకసౌఖ్యము నిచ్ఛాపూర్వకముగా ననుభవించువారు గలరు. కాని నా కట్టియదృష్టము చిక్కలేదు. నేనట్టినోము నోఁచుకొనలేదు. నాదశ చెప్పఁగూడనిది. ఆరంభమున మాకు మావర్తమానభూతభవిష్యత్కాలములును గరతలామలకములే- అని చెప్పుకొని వివాహలగ్నము నేర్పఱచిన ఆమాయజ్యోతిష్కులమాట లిట్లు వమ్మగునని ఎవరెఱుఁగుదురు! అయిన నీసంసారము నాలోచించిన నిస్సారమని తెలియుచున్నది. కించిత్సారమైనను లేని అచప్పిటిచెఱకుపిప్పిని, మరల నోటఁబెట్టి చప్పరించుటకంటె వెఱ్ఱితన మింకొకటి లేదని, నాయభిప్రాయము. సంసారత్వ మారంభమున నింపుగాను కడ కది కంపుగాను కనఁబడుచున్నది. పంచదారయని భ్రమించి, ఇసుకను నోటఁ బోసికొనునట్టిదిగా నున్నది. దైవవిధి ఎట్లు గానున్నదో అట్లగుఁ గాని వేఱొకరీతినగునా? ఉత్తమోత్తమా! ఇంకొకభారమును దమపై నిడుచున్నందులకు క్షమింపఁ బ్రార్థితులు. శ్రీ బ్రదు కింకనైన దిద్దఁబడుట నా కెక్కువయిష్టము. దాన మీసాయ మించుక వలయును. కొద్దియోగొప్పయో యెంతవఱకు చేతనగునో అంతియ చాలును. నా పేరు నాగవల్లి. లోకాపవాదముఁ దలపెనిడుకొనలేక ఏఁగుచున్న దానను. నాకు బంధువులున్నారు గాని వారితో మీకగత్యములేదు. వారికిఁ దెలుపుటకు నాకావంతైన నిష్టములేదు. ఇట్లు చేసి వారిని దుఃఖపఱచుటకంటె వేఱొక పాతకము గలదా? ప్రతిమానవునకుఁ బ్రక్కన ముల్లువలె ఏదే నొకవ్యసన ముండియుండక పోదు. వారికున్న విచారములే చాలు. బిడ్డ పేరు కనకాంగియని తెలిసికొందురుగాక. దీని జనకుని పేరు హనుమంతరావు. ఇఁక నొకమనవిఁ జేసి ఇంతటితో విరమింపనున్న దాన. నేను సంతోషముతో పోవుచున్నాను. నాకు మదినిందు కైనను విచారము లేదు. కనకాంగి పెద్దదగువఱకును, సంగతి నామెకడ నెత్తకుండుట మేలన్న, నాచెప్పకడపటివిజ్ఞాపనము. ఆఁ, వద్దువద్దు ఎప్పటికిని చెప్పవలదు. నన్ను చూడ నభిలషింతురేని, అదిగో ప్రక్కనున్న పాడు నూతియందు ఈదిక్కుమాలినశరీరమును గాంచుఁడు. నేను పోవుచున్నాను. మీకు నాకడపటివందన మాచరించుచు బిడ్డను ఈముద్దుకూనను, విడువలేక విడుచుచున్న ఈపసిపాపను, ఈ నెత్తురుఁగందును ముద్దులుమూటఁగట్టు ఈనాచిలుకను, ఈచిన్నిబుడతను అయ్యో!

ఎందనీ, విధాత నిన్ను నాకేటికియ్యవలయును? ఇచ్చెనిచ్చుగాక. నీకిట్టిగతి నేల కల్పింపవలయును? నీ కీచిట్టిప్రాయముననే, దిక్కులేనితనము కలుగవలయునని విధాత వ్రాసెనుగా! అక్కటా! నీయెడ దేవుఁ డెంతపక్షపాతముఁ జూపెనమ్మా. అయ్యయ్యో నేనన్నతో నిర్భాగ్యురాలను. దిక్కుమాలినదానను. కాని నీ వేమొనర్చితివి? నీ వింకను

ముక్కుపచ్చలైన నారని పసిపాపవే. ఇట్టినీ వేయపరాధము నాయెడలఁ గావించితివి? నే నన్ను వేయియపరాధములగావించి దుష్టనైతి. అగునగును. మానెద్దియో ఫలమనది గానే యయుందునుగదా? ప్రమానొక్కటి ఫలము వేఱొకటగునే? దరిద్రులకడుపున దరిద్రు లుదయింపక అదృష్టవంతు లెట్లుదయింతురు? కళాపూర్ణమా ఇదే నాకడపటిముద్దు వేఁ, అందుకొనుమా! ఇఁక నిన్ను పెంచి పెద్దదానిఁగాఁ జేసి, నీముద్దుముచ్చటలఁ జూచు భాగ్యము మాకు లేకపోయె. అమ్మ, అయ్య, అనిపిలుచుభాగ్యము నీకు లేకపోయె! ఎవరైన నిన్ను నీతలిదండ్రు లెవరని, అడిగిన నీవేమని జవాబిత్తువు? ఆపరమాత్మునిదయ [illegible] ఇంచుక పెరిగి పెద్దదానవై నీజతబాలికలతో నాటలాడుకొనునప్పుడు [illegible] "దిక్కుమాలినదానా" అని ఎత్తిపొడిచినప్పుడు దుఃఖపడకుందువుగదా? [illegible] నీవు నీతలిదండ్రులుగా భావించి జవాబిత్తువేమో? అట్లయిన నీయందు [illegible] కాదు లేమియు లేక భిన్నమైయున్న దేమని యడిగినప్పు డేమందువు? [illegible] గాన కుందువుగదా? నీవు పెద్దదానవై ఈనాసంగతి నీకు తెలిసినపిదప [illegible] యగు ఈదీనురాలిని నీతల్లిని ఆనీజనకుని కోపించి తిట్టవుగదా? తల్లీ! కఠినా [illegible] నీతల్లి ఈనాగవల్లి నీకు తల్లి కాదు. నిన్ను దిక్కుమాలినదానిఁగాఁ జేసి [illegible] అపరాధముఁ గావించిన యీ నీచురాలిని ఈబానిసను ఈ నిష్ప్రయోజకు [illegible] తిట్టుము. బాగుగా తిట్టుము. నీకసి దీఱునందుకుఁ దిట్టుము. ఇఁక నీకు బుద్ధి [illegible] మాటల నేర్పువారు బువ్వపెట్టువారు వారే నీజననీజనకులు కాక వే రెవ్వరు!

దయానిధీ కరుణాకరా అనఘా సెలవిందు. ఇఁకను ఈచిట్టిని మీ [illegible] చుంచుచున్న దానను. దీని మీప్రాణపదముగాఁ జూచుకొందురని నా నమ్మకము [illegible] వ్రాయదేకాని వ్రాయ దెట్లగును? పైనున్న భగవత్ప్రసాదముల నందుకొన [illegible] మున్నదో లేక ఆనిష్కళంకమగు నిర్మలాకాశమున ఉయ్యాలఁ గట్టిన ఆటువస్తువు [illegible] నిర్మలమనస్సునకుఁ గనఁబడుచు, ఊఁగులాడుచున్న భగవంతునిదీవెనల [illegible] నంకించుచున్నదో యన తన చిట్టికాలుసేతులఁ బై కెగురవేయుచున్నందున విడిచిపో [illegible] మున పాప్పరున్నను, నడుమ గాళ్లురాకున్నను దింపఁ జేతులాడకున్నను నే నెట్లయినన గతినాత్మనై విడిచి చనియెద. ఈనాబలవన్మరణము నెవ్వ రడ్డగింతురు? పిల్లకు పాలిచ్చి పోవుచున్నాను. వందనములు. దేవుఁడు మి మ్మాశీర్వదించుఁగాత!

"నాగవల్లి"

అని అహల్య చదివి ముగించి "అయ్యా, ఇట్లొక ఉపేక్షణీయమగు గృహ భూసంచారనక్షత్ర మొకటి ఉదయించె. నే నీయుత్తరముఁ జదివి వెలుపలనే ఆబాలికదరి పోయితిఁ గాని అది యప్పటికే చాల కాలహరణ మయ్యెను. ఆమెను వేఱొకపురుషకళే రమునుఁ జూచి ఆశ్చర్యఖేదంబు లొందితిమి. చనిపోయిన యామెశరీరము [illegible]త్తి చూచి,

అధికాశ్చర్యము నొందితిమి. ఆహా! అసోగసు అనగుమోము ఆముఖకళ ఇప్పటికిని నామ నస్సును బట్టియున్నవి. ఆచారహోపినిరూపమును నేను మఱచిపోవఁజాలకున్నాను. ఆగళీ రత్న, అధీరత, ఆయమకే తగుఁగాని వేఱొకరికిఁ జెంద వీలులేదు. అట్టిసౌమ్యాకారము, నంతవఱకు నే నెక్కడను జూచి యుండలేదు. కనకాంగి నాగవల్లుల మొగములయం దించుకైనను భేదము లేదయ్యె. సుందరమైన కనుబొమలు గల నాయమమోము, అమె యన్నట్లే విచారపూరితమై యుండెను. ఆశృంగారసౌఖ్యలక్షణము లిప్పటికి నామన స్సును కలఁతపఱచుచున్నవి. ఆయమసర్వాంగసౌష్ఠవము మెచ్చఁదగినది. అచ్చెరుపడఁదగినది. ఆనీలవేణిరాశిమనోహరత చూపఱ నాకర్షించుకొనుచుండెను. నే నాధీరురాలిపవిత్రశరీర మును దీయించిచూచితిని ఆమె కట్టుకొనియుండినది తెల్లనివస్త్రము. చక్కఁగా చలువ చేయఁబడిన ఆదానిని ఆయమ మగవారు కట్టినట్లు విఱిచికట్టి ఏదో ఒక సాహసకార్యము ను జేయఁబోవుదానిపగిదిఁ గనిపించుచుండెను. ఆపురుషశరీరముఁ గని, అది ఆమెభర్త దై యుండునని ఊహించితిమి. స్త్రీయదృష్టమును దూషించితిమి. భగవద్విధిని దూఱితిమి. అధికముగా ఖేద మొందితిమి. కన్నీరు గార్చితిమి. వెంటనే ఆరెండుశవముల నొక్క చో, దహనముఁ గావించితిమి. నే నాబిడ్డను గారాబముగాఁ బెంచి పెద్దదానిఁగాఁ జేసి, కనకాంగి యను పేరు మార్చి, కమల అని పెట్టితి" నని చెప్పి, ఆమె రాఘవేంద్రునిఁ గాంచెను. అతనిముఖము వైవర్ణ్యమయ్యెను. ఆకళాహీనమగు ముఖమండలమున నందు రెండు కన్నులశ్రుజలపూరితము లయ్యెను. [illegible] నిచారిత్రముచే, సభికులమనంబు లన్నియు నీనైజ ముఖములు వివర్ణములు కాఁగా క్రిందికి వంచుకొనిరి. గుడగుడధ్వనులు చెలరేఁగ నారంభించినవి. ఇంతకాలమును పూఁటకూళ్లమ్మగా నున్న కామాక్షి ఇప్పు డహల్యయై ఒక యుత్తమరాజకులవంశజ యని తేటపడ నందఱాశ్చర్యమున మునిఁగి ఆమెవిషయమై లోకులు చెప్పిన మాటలు పొల్లు అని గ్రహించి వానిని [illegible] మనమున నొచ్చుకొని పశ్చాత్తాపపడి, చక్కనికమలగతి కించుక వగచిరి."

కలె:—అమ్మా, మీవయ స్సేమి?"

అహల్య:—"ఆఱువది."

చదువరులారా! ఈవిషయమున మమ్మును కోపగింతురేమో అదిగో చూడుఁడు [illegible] రేమనుచున్నాఁడో అతఁడు "అమ్మా నేను ముప్పదియో నలుబదియో అని అన [illegible] అని ఆశ్చర్యముతోఁ బలుకుచుండ ఇఁక మే మన నెంత?

అనంతరము కలెక్టరు లేచి, సభికులతో కొంచెముసేపు ముచ్చటించి మహాశ్చర్య మున మునిఁగినజనము లేచి సలాముపెట్ట నందుకొని పంపివేసెను.

పదునేడవ ప్రకరణము

—:o:—

శ్యామాసుందరము

ఉ. చిప్పిలు చెక్కుఁ జెమ్మటల చిత్తరులన్ గరపల్లవంబునం
గప్పుచుఁ జన్నుఁ గ్రేవ పులకంబులు పుయ్యెద నొత్తి యోరగాఁ
ద్రిప్పినమోము వంచి జగతీపతు చిత్త మపాంగదృష్టిచే
దప్పక చూచి రాజసుతు దానును జిత్తరువయ్యె నత్తఱిన్.

—కవికర్ణరసాయనము

కొన్నాళ్లమిశ కొన్నాళ్లు హింస. ఆహా కన్నీళ్లతో విత్తువా రానందగానములతో పంటఁ గోయుదురనుమా టెంతనిజము. సమస్తమును సృష్టించి పరిపాలన మొనర్చుకొన్న యాపరాత్పరుఁ డెంతమంచివాఁడు. ఈశ్వరదయ యెంతనిష్పక్షపాత మైనది? ఆకరుణామూర్తికన్ను లెంతమంచివి? దైవకార్యము లెంతజ్ఞానానురాగపరిపూర్ణ ములు? మానవజీవితమునకును ఆఫ్రికాఖండపు సహారాయెడారియందు ప్రయాణముచేయు వారి ప్రయాణమునకుఁ బోల్పవచ్చును. అందు ప్రయాణ మొనర్చువారికి, గడ్డి, నీళ్లు నీడ చెట్టుండు ప్రదేశము లెడపదడప అగపడుచుండుట, అత్యావశ్యకము. అవి బొత్తిగాఁ గనిపింపకున్న ప్రయాణికుఁడును వానిమహాంగమును మట్టిపాలు కావలసినదే. అట్లే మనువారి కెడపదడప సంతోషము లుప్పొంగుచుండవలయును. లేకున్న సంతత వ్యసనము వినాశమునకు హేతువగును. జగన్నాథుఁడు జనానురంజకుఁడు. అతికరుణుఁడు. దీన దయాపరుఁడు. పెండ్లిండ్లు పండుగులు ఉత్సవము లివన్నియు మనుజుల కుచితముగా నియ్యఁబడు ఈవులు. ఈశ్వరనియమములు. "ఈదిన మనంతపురమున నొక పెండ్లఁట. అది కాదు పెండ్లి ఇదన్నా డంటు పెదకలక లేరు. ఏది? ఎవరిది? ఎవరింటి కాడ? పద, పోయిచూతా [illegible]చు పురవాస్తవ్యులందఱు నామఱునాఁడు చెప్పుకొనుచుండిరి. అగును. ఆవివాహోత్సవముఁ గూర్చి మాచదువరులకుఁ జెప్పి సంతోషపఱుప మాకిష్టమే కాని అం దొక ఆటంకము [illegible]చు. ఏయొక్క సంగతైనను మన మెవరితోనైనను ముచ్చటింపఁదలఁచుకొన్న దా మొదటినుండి కడవఱకును సంపూర్ణముగాఁ జెప్పవలయును. తత్సంభాషణ కళంకరహితమై యుండవలయును. అనఁగా ఉన్నదున్నట్లే చెప్పవలయు. అప్పుడే అది విన [illegible] కలిగించును. అట్లున్ననే అది వినువారికిని చెప్పువారికిని ప్రీతిదాయకమై [illegible] అట్లుండిననే అది యంతయు శ్రోతకు గోచరమగును. మఱియేమి? మే మాకల్యాణ[illegible] గూర్చి వివరించి చెప్ప నసమర్థులము. ఉన్నదున్నట్లే చెప్పుట కసమర్థులము. శక్తి చాలదు. అట్టిమే మిట్లు సాహసింతుము? అది మహావైభవము. చిత్రవిచిత్రాలంకారసుశోభితము.

ఇంద్రమహేంద్రజాలోపమానము. బహుసంపద్విలసితము, నవవికసితపుష్పరాశివిలసితము, కోమలపత్రసంస్కృతము, బహుజనోత్సాహశబ్దవిలాసము, దేవదాసవసాటకప్రవాలకమ్మునంగు ణవిలాసము, వర్ణనాతీతమగు నామహోత్సవము వర్ణనాతీతము. అనంతపురవర మంతయు పచ్చనిపందిళ్లతో నిండి నేత్రానందదాయకమై యుండెను. పలుజాతుల పుష్పరాసులు కనులపండువు వొనర్చుచుండెను. వివిధగంధమిశ్రితసౌరభము, చదువరీ నీకిష్టముండిన అక్కడికిపొమ్ము. చూడు మచ్చటివేడుకలు. అయారే! చూడుచూడు. ఎట్లాకోమలసుందర యువతీజన మొకరిపై నొక రాకుసుమశరముల విసరుకొనుచున్నదో? పుష్పములు కొన్ని కొందఱుసుందరీమణుల సీమంతములపై నలంకరింపఁబడియుండెను. కొన్ని కొంద ఱకు హారములై చెలఁగుచుండెను. నిశ్చయముగా నది పుష్పోత్సవమై యుండును. కాని కల్యాణమహోత్సవము మాత్రము కాదు. చూడుమటఁ గొందఱు బాలికలు పుష్పాలు ముడుచుకొనుచుండిరి. మఱికొందఱు పుష్పములఁ జేతఁ బట్టుకొని మాకును ముడువుఁడు మాకును ముడువుఁడని వేఁడుచుండిరి. కొందఱు ముడిచినపూలు బాగుగాలేదని యడిగి ధమ్మిల్లములనుండి వానిని దీసి పాఱవైచుచు కసరుకొనుచుండిరి. ఉత్సవము జనులరాపిడిఁ గలిగి కడుసందడిగా నుండెను. ప్రపంచమునఁ గల విచిత్రము లన్నియు నందే యున్న ట్లు తోఁపఁజేయుచుండెను. పలుదేశముల గు లగుమనుజులు గనిపించుచుండిరి. కొంద ఱట [illegible]లుగాఁ గూడి ముచ్చటలాడుకొనుచుండిరి. మరికొందఱు పని ఏమియు [illegible]ను విసువులేక తిరుగులాడుచుండిరి. యువతీయువకులు కొందఱు మనో [illegible]మై చమత్కారహాస్యరసవచనామృతమున నోలలాడుచుండిరి. తనివి దీర [illegible] జూచుచుండిరి. వచ్చిరానినగవుల నవ్వుకొనుచుండిరి. ఒకరికొకరు [illegible]మాటలాడుకొనుచుండిరి. కొందఱు ప్రత్యుత్తరము లిచ్చుటకు వెరవెఱఁ [illegible]చుండిరి. నిర్భరానందప్రేరితులై కొందఱు పాటలు పాడుకొనుచుండిరి [illegible] కొంద ఱేకాంతముగాఁ జిరకాలవియోగదుస్సహావిరహతాపానలముఁ [illegible]నుండిరి. కొందఱు శృంగారరసపూరితము లగు పద్యములఁ బాడుకొ నుండిరి. కొందఱు గూఢప్రద్రత్నముల విలాసచేష్టాదుల కద్భుతమందుచు కనురెప్పలైనను [illegible]యక నిశ్చంచలులై అట్టే చూచుచుండిరి. అగు నచ్చట మోహాంధకారము దట్టము [illegible] సియుండెను. ఓ! అచ్చటఁ జూచినంతనె హృదయాకర్షణము గావింపఁజాలు సుందరీ [illegible] కలరు. వారు తమసుందరగాత్రములకు నలందుకొన్న పరిమళద్రవ్య [illegible]సౌరభతఁ గలుపుకొని తద్దేహసువాసనయే నీకు సోఁకినచో, ఇఁక నీ [illegible]డికిఁ బోలేవు. నిస్తబ్ధుఁడవై పోదువు. పోత మనసొప్పదు. వారి నెగాదిగ నొరకంటు [illegible] జూడకమానవు. అదిగో అదిక్కుఁ జూడుము. అచ్చటచ్చట స్ఫటిక, శిలా, దంత, సువర్ణ, రజితపాత్రములు లెక్కకుమిక్కుటమై కనుపట్టుచున్నవి. వానిపనితనముఁ జూడుము

సూర్యకిరణప్రసారమున, అవి ప్రతిఫలించుచున్నవి. ఇం దొకప్రక్కఁ జూడుము. ఎన్నెన్ని విధములైన అంగళ్లు? బజా అమ్మవారిలోను కొనువారితోను నిండియున్నది. ఏమి? ఇది యంతయు సుందరమయమై కనుపట్టుచున్నదే. వా రూహించిన ట్లిది యొక పెండ్లియే కా? ఎవరి దా పెండిలి. సుందరశూరసింహులదా? చదువరులారా! మీయభిప్రాయ మేమి? సుందరశూరసింహుల దనియా? వారికింతకు మునుపే పెండిలి యయ్యెఁగదా? మఱియేమి? కాదు, కాదు. ఇది పెండ్లి కానేకాదు. రూపుసింగ్ మహారాజునింట శుభకార్యము నడచు చున్నది. అతఁడీదినమును సంతోషమునకేర్పఱచుకొనెను. చెల్లాచెదరైన తనకుటుంబ మొక్కటఁ జేరుకొనెను గదా? రూప్సింగ్ పురజనులకందఱకు నొకవిందు పెట్టి తనసంతోషమును వెల్లడించుకొనెను. మహాసంతోషసాగరమున మునిఁగియున్న సుందరసింగ్ శూరసింగుల ను జూడ మన కిప్పుడు వలనుపడదు. వా రిప్పుడు, పూర్వమున్నట్లు ఇన్స్పెక్టరు, సబ్ఇన స్పెక్టరులు కారు. రాజపుత్రస్థానమున నున్న, చిత్తూరు సంస్థానమునకు యువరాజు లైయున్నారు. వారిని మన మెట్లు చూడఁగలము? మన మచ్చటికి పోయినను, వారు మన లఁ గన్నెత్తియైనఁ జూతురో చూడరోగదా. ఆనందముచే పరవశులైయున్న వారిప్పుడు మన [illegible] లక్ష్యపెట్టుదురా? సుందరశూరసింహు లనునూతననామాంకితులై [illegible] పేరులగు హేమరామసింహు లని పిలుచుటకన్న తత్సుందరశూరసింహ [illegible] క్రొత్తనామములే, వారికి మిక్కిలి తగియున్నందున, వారిని మే మా పే[illegible] చున్నారము. పాఠకులారా! మన మొకవేళ వారి నారంభనామముల [illegible] సర్కారువారిరువుల కొప్పుకొందురా? వారా ఉద్యోగసంబంధాదులయ[illegible] బడియుండిరో ఆపేర్లేగాక వేఱొకపేరు మనము మార్చినను గవర్న[illegible] సమ్మతింతురా? తక్కినవారలో యన, తక్కినవారు నిరుద్యోగులగుట[illegible] ము. అయినను రామలక్ష్మణులపగిది నున్న హేమరామసింహులు [illegible] లేల కారాదు" సర్వము సుందరమయమై యున్నపు డీకథానాయకుని సుందర[illegible] దప్పేమి? అది యట్లుండనిండు. మన మన్నిటిఁ జూచి, యాశ్యామలాసుందరీమణులకడకు బోకుండుట ఉచితముకాదు. రండు పోవుదము. ఓహో ఒక్కసంగతిని చెప్ప మఱచితిమి. హర్షామృతమున నోలలాడుచు యువరాజు లయి యున్న సుందరశూరసింహులకడకుఁ బోలేనప్పు డిఁక యువరాణిపదవి నున్న శ్యామలాదేవికడకు మాత్ర మెట్లు పోఁ గలము ఆమె నెచ్చెలి యగుసుందరికడకు మాత్ర మెట్లు పోఁగలము? మహాధీమ[illegible]కు రుకి రాణికడ కెట్లు చనవగును? నిగర్వులగు నాసుందరశూరసింహులపగిది తీరు నని చెప్పఁగలము? తా నారంభమున, చెప్పినతనమాట తనకు నెఱవేఱినను మనలను చిన్నచూ చూడక, నిజరమ్యహర్మ్యముఁ జొరనిచ్చి, పీతాంబరధారుఁడై తాంబూలచర్వణ మొనర్చుచు, స్వర్ణఖచితవేత్రమును బట్టుకొని, ఎటకో పోనున్న సుందరసిం[illegible]టిదేనా

శ్యామల! ఏమి? ఏల రాఁగూడదు? ఆమె శమదమాది సుగుణోపేత యగు పతివ్రత యని వింటిమే. అయినను సుందరసింహుని సెలవు లేనిదే శుద్ధాంతమును జొరఁగూడదు. అత్యాది మర్యాదల లోపము. అదియుఁగాక స్త్రీలెల్లప్పుడు ననుమానములోఁ జూడఁదగుదురుగదా! ముందుగా మనకు చిరపరిచిత యగు నా సుందరసింగమును సాగనంపి వచ్చెదము గాక. అతఁడు పోవున దెక్కడికో? అల్లదుగో అతఁడు గదివెలుపలకు వచ్చెను. సత్వరంబ రండు. లేనియెడల అతఁడిఁక దొరకుటయే దుస్తరము. ఏదో ఎవరెఱుఁగుదురు! అతఁ డావసారాపై నించుక సేపాఁగి, అటునిటుఁ జూచి ఎవ్వరు లేకుండుటఁ గని, నాలుగడుగులు ముందునకు వైచి, ఏలొకో వెనుకకు తిరిగిచూచి, పైనివేసికొన్న గోరం[illegible] ఖండువా, క్రింద నేలపై జీరాడుచుండుటయే సంతోషాతిరేకమునఁ దెలిసికొనఁజాల[illegible]నందులకు, ఇంచుక నవ్వి, అది ఎత్తి సరిగా వైచుకొని, పోసాగెను. అతఁడు రెండుగదుల దాఁటి మూఁడవగదిఁ బ్రవేశించి, తమవైపున నున్న యొకరమ్యాంగణముపై దృష్టి [illegible]ను. లోపల నొకపెద్దనిలువుటద్దమును దాని కెదుర నొకచక్కనియాసనము నందు నొక్కయువిద ఆసీనయై యుండుటయుఁ జూచెను. ఆమె తలదువ్వుకొనుచున్నది. ఆమె తన కోమలము లగు, అతిదీర్ఘనిబిడనీలాలంకృతమగు వేణీరాశిని వామహస్తమున [illegible] దక్షిణకరపల్లవముతో నొక దంతపుదువ్వెన సాయమునఁ జిక్కు విడఁ దీసికొ[illegible]డెను. ఆమె కేశరాశికి రాచికొన్న, పరిమళతైలముచేఁ గలిగినవాసన ఆగది [illegible]తయు నిండిపోయెను. చిక్కు విడఁదీయుట యైపోయెను. జడవేసికొని [illegible]వైఁ బువ్వుచయ మలంకరించెను. తల నటునిటుఁ ద్రిప్పి త్రిప్పి చూచు[illegible] ముసిముసినవ్వు నవ్వెను. ఇంతలో నెవరో వచ్చి, ఆమెకన్నులు గట్టిగ మూసి[illegible]మెయు వాసన్ముఖియై కన్నులపై నున్న అరచేతులఁ దీసివేసికొనఁ బ్రయత్ని[illegible] ఎవరవ రని మృదుమధురస్వరమున నడుగుచు, మాటాడమి, తనకోమలహ[illegible]మును బైకెత్తి మెల్లగా పైనుండి వెనుకకు వంచి మణిచేతులఁ బట్టుకొనెను. త[illegible] నెలఁత కాచియునగ నంతర్ధానమై పోయెను. ఇది యెఱిఁగి వెనుకటివ్యక్తి [illegible] ఆపూర్ణేందుబింబాననను ముద్దుఁబెట్టుకొనెను. అట్లు ముద్దుగొని శ్యామలా యని న[illegible] మోమున మోముఁ జేర్చి పలికెను. ఎవ రది? ఆవ్యక్తిద్వయమే శ్యామాసుందరులు.

శ్యామల సుందరసింగును గని తటాలున లేచి ఓరగా నిలుచుండి అధో[illegible] యయ్యెను. సుందరుఁ డటునిటుఁ బరికించెను. ఎవరైనను చూతురని కాఁబోలు భయ[illegible] సుందరా! ఇంకను భయ మేటికి? నీవే కదా హక్కుదారుఁడవు?

అందు వా రిరువురు తప్ప వే ఱెవరును లేరు. శ్యామలా! అని మరల పిలిచెను. శ్యా[illegible] యింకొకవైపునకు ముఖముఁ ద్రిప్పి, కాలిబొటనవ్రేలితో నేమో వ్రాయుచుండెను. [illegible] సుందరసింగప్పుడే, అగస్త్యుఁడు సముద్రమునంత నొకేదెబ్బతోఁ బీల్చినట్లు సంగతి[illegible] గ్రహించెను. అతఁడు "శ్యామలా! సుందరివిషయమై నీ కయిష్టమా?" [illegible]గెను. దీని కామె ఏమి చెప్పఁగలదు.? సుందరుఁడు మరల అడిగెను. ఈసారి శ్యా[illegible] [illegible] నవ్వి సుందరుని ముద్దుగొనెను. తదంగీకారసూచనచే సుందరుఁ డపరిమితసం[illegible] షాంతరంగుఁ డయ్యెను.

పదునెనిమిదవ ప్రకరణము

—:o:—

ముగింపు

అక్కట మందభాగ్యునకు నట్టితనూభవగత్న మేటికిన్ ।
దక్కు విధాత నిర్దయుఁ డొడఁబడునే కడు మేలిమిస్త్రుల్
పెక్కుదినంబులుస్కి సరి బృందము పిప్పిచ వోటుబట్టనై
యక్కడి కేల పోయితి మహాగుణభూషణు గోలుపోయితిన్.

—ఉద్యోగపర్వము

అక్కటా! మానవులబ్రతుకేటి బ్రతుకు? ఛీ! యిట్టిబ్రతుకు బ్రతుకుటకన్న ఇంతకు మును నే నిశ్చయించుకొనినట్లు చావేగదా మేలు? నాగవల్లి మంచిపని చేసెను. [illegible]తియుఁ దగినట్లే యవ్వర్చెను. వారిరువురు ఈలోకమున నున్న నావంటినిర్భాగ్యుల కంద[illegible]నను దూర్గదస్కులై యున్నారు. కాక యిట్టిమగవారితోఁ జేరు టేల? కడ కిట్టివెతల పాల్పడుట ఏల? భగవత్కార్యమునకై వారిని వీరిని ననఁనేల? నాతలవ్రాఁ తిట్లుండ పను లను దూర నేల! ఆహా! దైవమా, లోకములో న్యాయమునకు కూడ దెక్కడిది? నీతి గల వాని కావ తర్యైనను సుఖము లేదు. నిజముగా నాయెడల భగవంతుఁడు పక్షపాతముఁ జూపెను. కాఠిన్యము వహించెను. ఏమేమో అనుకొంటిని. ఎన్నెన్నో ఆశలఁ గొంటి [illegible]పాల్పడితి. తిరుగరానిచోటుల నెల్లఁ దిరిగితి. తుద కివి యన్నియు బూడిదను బోసినఘృతముచంద మాయెను. ఇట్లగునని ఎవ రనుకొనిరి? ఎవరు కలఁగనిరి. అయినను ఇందునుబట్టి నే నొక మంచిపాఠము నేర్చుకొంటిని. ఏకార్యమునైనను ముందుగా నే తలంచుకొని సంతోషింపఁగూడదు. అది నెఱవేఱుటకు వచ్చుచున్న సంతసమునైనను బిగఁబట్టవలయును. వటునిమిషమునఁ గలుగఁబోవునది యానప్పుడు వైవచిత్ర్యము నెడ నుంచక [illegible]యిప్పటికే జరిగిపోయినదని అన్నట్లు సంతోషించినచో దాని కేదే నొక విఘ్నము [illegible]కమగును. దీనినిబట్టియే కాఁబోలు పూర్వకాలపు మహామహులు తమ పొత్తము [illegible]దు బ్రహ్మమానసపుత్రు డగు నారదుఁ డను పేరున నొకనిఁ గల్పించి ఈతఁ డెల్లప్పుడు [illegible]డి, ప్రతికార్యమును విఘాత మొనరించువానినిగా నొనర్చిరి. నిజముగా బ్రహ్మమన [illegible]ని యెఱుఁగుటచేతనే ఈకాలపువారును దాని నాక్షేపింపక అగునని తల లూఁచుచుం[illegible]. అవును. బ్రహ్మమన నీక్ష్యాగ్రస్తమే. సందియము లేదు. ఔరా! నాన్నా! [illegible]! నీవాదిన మాపాట్టివానిఁ దీసికొని 'నేను భోజనముచేసి సర్వము నాయ[illegible] [illegible] నీ విందే యుండుము' అని ఆతని నాసీకాయతట్టిం బ్రవేశ[illegible] [illegible]వలివారిని దయఁజూడక వధించి బహుక్రూరుఁడవై [illegible] [illegible] దహనముఁ జేసితివే? నన్ను నం దేల పడవేయకపోయితి? ఇప్పు డీ[illegible] దుస్సహముగా నున్నదే! ఈశ్వరా! న న్నేటి కీనరకమునఁ బడ[illegible]వి?

ఇది నీకు [illegible] నదక [illegible] నాయభిప్రాయము నిప్పని కాదే [illegible]
భయము శరీరమునకే గాని ఆత్మ కెక్కడిది? శారీరకవిషయములో నీకు [illegible]
భయంకరమైన దెద్దియు లేదు. కావునసే నీని నపమానముగా [illegible]
నెమ్మది లేకుండుట. శరీరమున కారోగ్యమే మహాభాగ్యము. ఆత్మకు [illegible]
నెమ్మదియే మహాభాగ్యము.” అని పాలుమానునండి ఎడతెగక బొటబొటం [illegible]
పాలు పండమున ఎంత తుడుచుకొన్నను, ఆగక కాలుకన్నీళ్లను మాటిమాటికి [illegible]
తోం దుడుచుకొనుచు వెక్కి వెక్కి యేడ్చుచు తనలోనిదా నామైమాటలననే [illegible]
యొక్క స్త్రీ కనాంటి ఉదయమున నొక గృహాంతర్భాగమునం గూరుచుండి [illegible]
చదువరు లీకటికి ఆమెను పోల్చుకొనియుందురు. ఆమె ఎవరు? సుందరి! అట్లు [illegible]
ఏ నట్లున్నది? ముందున్నంత శోభగా లేదే! నగ లేవి? ఆమనోహరనీలకేశ [illegible]
నూనెలేక దుమ్ముబడక చిక్కుపడి కంపవలె నున్నది. ఆమె ధరించుకొన్న [illegible]
గనైనది కాదేలొకో? ఆమె కెల యీగతి కలిగెను? ఆమెదుఃఖమునకుం [illegible]
నా? ఏకి ఆమెదాసీలు? ఆమెపాతాళగృహ మెక్కడ? తమప్రాణ [illegible]
శ్యామలాయుక్కిణు లెక్కడ? ఆమెమనోహరుడు సుందరుడు ఎ [illegible]
చేతిబిల్ల మున్న లేకటికే యిట్లలా? శ్యామాసుందర మాదులు దిక్కు [illegible]
గా విడచి స్వదేశమునకుం జనిరా? ఏమో ఆమెయే చెప్పవలెను.... [illegible]
ఏల ఏడ్చెదవు? నీప్రియవర్గ మేమెట? అందఱు నిన్ను విడిచి వెళ్లిరా? ఏమి [illegible]
లటిగినను బక్కడానికైనను ప్రత్యుత్తరమియ్యవు. ఎన్నిదినములనుండి ఇట్లు [illegible]
నివర్తించుకొని యున్నదానవు? దుఃఖించి ఏమి లాభము? లే. లేచి అన్న [illegible]
నిమేమి? కలకట్లమానమేరులై ... కలక్కరుమానులై ... ఏమి? ఏమి! అక్క [illegible]
ందరును వెళ్లిపోయిరా? సుందరసింగ్ వెళ్లెనా? అయ్యో! అతండట్టి [illegible]
ంటివే. సత్యసంధుడే. చదువరులారా! సందు ఆవలికి పోదము. [illegible]
మె వెనుక నుండి ఎట్లు పొంచి పొంచి అతడుగుంజి బద్దమునానియ్యక చిఱ [illegible]
తమాత్రమునకేనా? నీ వింతగా ఏడ్చుచున్నావు? ఇది పరీక్షయే [illegible]
నిన్నిట్లు చేసితిని? దుఃఖపడకుము. లేఅని ముద్దుగొనుచున్నాడు. [illegible]
చుండు, సత్యసంధుండు.

చదువరీ! మన మీ అనంతపుర వాస్తవ్యుల వైపందున నరుటుంబ [illegible]
నికి పోయి, ప్రభుత్వమువారివలన రాజ్యము గైకొని వారిదయచే రా [illegible]
రాజా సింహాసన మధిష్ఠింప ఆవుటునాండే జరిగిన సుందరీసుందరులకళ్యాణ [illegible]
ను జూచుటకు మన కవకాశము లేకపోయినది. ఆ గనను ఆదిన [illegible]
గోపసింగ్ మహారాజా జరిపిన వేడుకకంటె ఈసుందరముని వాహము [illegible]
గా నుండి [illegible] ను నని మాయూహ.

శ్యామాసుందరము

సంపూర్ణము

END OF
TITLE